అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

శనివారం 30-11-2024

సమగ్ర తెలుగు దినపత్రిక



సంపుటి : 10 | సంచిక : 331 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 16 పేజీలు | వెల : 6.50

50 లక్షల పేద కుటుంబాల్లో 'గృహజ్యోతి'

- ప్రభుత్వ విద్యా సంస్థలకు ఉచిత కరెంట్
- పునరుత్పాదక విద్యుత్‌పై ప్రత్యేక దృష్టి
- ఏడాది పాలనలో ప్రజా ప్రభుత్వం నిర్ణయాలు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి నేతృత్వంలో విద్యుత్‌రంగంలో అనేక సంచలనాత్మక నిర్ణయాలు తీసుకున్నారు. ఏడాది పాలనలో ఉప ముఖ్యమంత్రి, విద్యుత్, ఆర్థిక శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క, తన శాఖలపై పూర్తి పట్టు సాధించారు. గత ప్రభుత్వం తీసుకున్న తప్పుడు నిర్ణయాలను సరిదిద్దుతూనే, ఎప్పటికప్పుడు కొత్త నిర్ణయాలు తీసుకుంటూ విద్యుత్‌రంగంలో దుబారాను కట్టడి చేసే చర్యలు చేపట్టారు. ఆరు గ్యారంటీల్లో భాగంగా రాష్ట్రంలో 50 లక్షల పేద కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అందించే గృహజ్యోతి పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నారు. వారందరికీ సున్నా బిల్లులు ఇస్తున్నారు. అదే సమయంలో 39,067 ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, విద్యా సంస్థలకు ఉచిత విద్యుత్ అందిస్తూ ప్రజా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనికోసం ఇప్పటి వరకు ప్రభుత్వం రూ.101.57 కోట్ల సబ్సిడీ సొమ్మును విద్యుత్ సంస్థలకు అందచేసింది. గత ప్రభుత్వ హయాంలో విద్యుత్ సంస్థలు రూ.83వేల కోట్ల అప్పులు చేసిన విషయం తెలిసిందే. దీనిపై ప్రభుత్వం అసెంబ్లీలో శ్వేతపత్రం ప్రకటించింది. పర్యావరణ పరిరక్షణ కోసం రాష్ట్రంలో బొగ్గు ఆధారిత విద్యుత్కేంద్రాలను నియంత్రిస్తూ, పునరుత్పాదక ఇంధనానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నది. దానికోసం ప్రత్యేక విధానాన్ని రూపొందిస్తున్నట్టు పేర్కొన్నారు. మరోవైపు యాదాద్రి, భద్రాద్రి విద్యుత్తు కేంద్రాల నిర్మాణం, గతంలో జరిగిన విద్యుత్ కొనుగోళ్లలో జరిగిన అవకతవకలపై ప్రభుత్వం న్యాయవిచారణ కమిషన్‌ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అందించేందుకు తొలి ఏడాదిలో 29 లక్షల మంది రైతులకు లబ్ది చేకూరుస్తూ, రూ.10,444 కోట్ల సబ్సిడీ భారాన్ని ప్రభుత్వం భరించింది. గడచిన పదేండ్లలో రాష్ట్ర ప్రజలపై అప్పటి ప్రభుత్వం రూ.20 వేల కరెంటు ఛార్జీల భారాన్ని మోపింది. కానీ ప్రజాప్రభుత్వం వచ్చాక 1.85 కోట్ల మంది వినియోగదారులపై ఎలాంటి కరెంట్ ఛార్జీల భారం పడకుండా నిర్ణయాలు తీసుకుంది. విద్యుత్ వినియోగ గరిష్ట డిమాండ్ 15,623 మెగావాట్లకు చేరినా, ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంది. మహిళా శక్తి సంఘాలకు 4వేల మెగావాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను ఇవ్వనున్నారు. ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్‌లకు నూతన వాహనాలను ప్రభుత్వం సమకూర్చింది. అవసరమైన చోట్ల 244 కొత్త సబ్ స్టేషన్లను నెలకొల్పాలని ప్రభుత్వ నిర్ణయించింది.

లగచర్లలో భూసేకరణ నిలిపివేత ప్రజావిజయం

బాధిత రైతుల పక్షాన పోరాడిన సంఘాలకు ధన్యవాదాలు

- తెలంగాణ గిరిజన సంఘం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం లగచర్లలో రాష్ట్ర ప్రభుత్వం ఫార్మా కంపెనీల ఏర్పాటు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవడంతో ఎలాంటి భూసేకరణ చేపట్టబోమంటూ రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్‌ను విడుదల చేయడం గిరిజన, ప్రజాసంఘాలు, వామపక్ష పార్టీల విజయమని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఎం ధర్మ నాయక్, ఆర్ శ్రీరాం నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం పోలీసు నిర్బంధాన్ని ప్రయోగించి ఇష్టారాజ్యంగా పరిశ్రమల పేరుతో భూసేకరణ చేపడితే ప్రజలు ఎలా తిరగబడతారో లగచర్ల ప్రజలు నిరూపించారని పేర్కొన్నారు. అక్కడి బాధిత గిరిజనులు, దళితులు, పేదల పోరాటానికి గిరిజన,ప్రజా సంఘాలు, వామపక్ష పార్టీలు అండగా నిలిచి పోరాటాన్ని ఉధృతం చేశాయని తెలిపారు.

లగచర్ల బాధిత రైతులతో పాటు అండగా వెళ్లిన గిరిజన,ప్రజా సంఘాల నాయకులు ఆప్రాంతానికి వెళ్లనీయకుండా పోలీసులద్వారా రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించి అక్రమ అరెస్టులకు పాల్పడి యుద్ధ వాతా వరణాన్ని సృష్టించిందని గుర్తు చేశారు. పోలీసు నిర్బం ధాలను సైతం లెక్కచేయకుండా ఆందోళనలు కొనసాగించిన గిరిజన, ప్రజా సంఘాలు ,వామపక్ష పార్టీలకు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు.

లగచర్ల భూసేకరణ రద్దు అభినందనీయం

- ఈ విజయం ప్రజా విజయం : వ్యకాస

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వికారాబాద్ జిల్లా లగచర్లలో భూసేకరణను రద్దు చేస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం అభినందనీయమనీ, ఇది ముమ్మాటికీ ప్రజా విజయం అని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.నాగయ్య, ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు పేర్కొన్నారు. శుక్రవారం ఈ మేరకు వారు ఒక ప్రకటన విడుదల చేశారు. బలవంతపు భూసేకరణ నేపథ్యంలో అక్కడ పెద్ద ప్రజా ఉద్యమం జరిగిందనీ, అందులో వ్యవసాయ కార్మిక సంఘం కీలక భూమిక పోషించిందని గుర్తుచేశారు. ఫార్మా కంపెనీలను నిర్మించవద్దు..పచ్చని పొలాలను పాడు చేయొద్దు అని పోరాడి విజయం సాధించామని తెలిపారు. ఈ విజయం స్ఫూర్తితో రానున్న కాలంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం మరిన్ని పోరాటాలు చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణను రద్దు చేయడం అభినందనీయమనీ, ప్రజా సమస్యల పరిష్కారం విషయంలోనూ ఇదే చొరవతో ముందుకు రావాలని కోరారు. ఇందిరమ్మ ఇండ్లు, ఇంటి స్థలాలు వెంటనే ఇవ్వాలని విన్నవించారు. రాష్ట్రంలో భూసేకరణ చట్టం-2013ను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఫారం-బి
బహిరంగ ప్రకటన
(ఇన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ బోర్డు ఆఫ్ ఇండియా (లిక్విడేషన్ ప్రాసెస్) రెగ్యులేషన్స్, 2016 యొక్క రెగ్యులేషన్ 12)
జెట్ ఎయిర్‌వేస్ (ఇండియా) లిమిటెడ్ యొక్క వాటాదారులు శ్రద్ధ వహించుట కొరకు

క్ర.సం.	వివరములు	వివరాలు
1.	కార్పొరేట్ డెటార్ పేరు	జెట్ ఎయిర్‌వేస్ (ఇండియా) లిమిటెడ్
2.	కార్పొరేట్ డెటార్ యొక్క ఇన్‌కార్పొరేషన్ తేది	01 ఏప్రిల్, 1992
3.	కార్పొరేట్ డెటార్ క్రింద ఇన్‌కార్పొరేటెడ్/ నమోదిత అథారిటీ	కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, ఆర్‌ఓసి-ముంబయి
4.	కార్పొరేట్ డెటార్ కార్పొరేట్ గుర్తింపు నెంబరు లిమిటెడ్ లయబిలిటీ గుర్తింపు నెంబరు	L99999MH1992PLC066213
5.	కార్పొరేట్ డెటార్ యొక్క నమోదిత కార్యాలయం & ప్రధాన కార్యాలయం (ఏదైనా) చిరునామా	జెట్ ఎయిర్‌వేస్ (ఇండియా) లిమిటెడ్ రిజిస్టర్డ్ ఆఫీస్: కమర్షియల్ బిల్డింగ్, 2వ అంతస్తు, ప్లాట్ నెం.సి-68, జి-బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్ (తూర్పు), ముంబయి, బాంద్రా (ఈస్ట్) ముంబయి, మహారాష్ట్ర, ఇండియా-400051
6.	ఇన్‌సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ యొక్క ముగింపు తేది	26 నవంబర్, 2024
7.	కార్పొరేట్ డెటార్‌కు సంబంధించి లిక్విడేషన్ ప్రారంభ తేది	26 నవంబర్, 2024
8.	లిక్విడేటరుగా వ్యవహరిస్తున్న ఇన్సాల్వెన్సీ ప్రొఫెషనల్ యొక్క పేరు మరియు రిజిస్ట్రేషన్ నెంబరు	శ్రీ సతీష్ కుమార్ గుప్తా IBBI/IPA-001/IP-P00023/2016-17/10056
9.	బోర్డులో నమోదు చేయబడినట్లుగా లిక్విడేటర్ చిరునామా మరియు ఇ-మెయిల్	ఫ్లాట్ నెం.17012, బిల్డింగ్ నెం.17, ఫేజ్ 2, కోహినూర్ సిటీ, కోహినూర్ హాస్పిటల్ దగ్గర, ఆఫ్ ఎల్‌బిఎస్ రోడ్, కుర్లా, ముంబయి, మహారాష్ట్ర-400070 satishg19@outlook.com
10.	లిక్విడేటర్‌తో సంప్రదించుటకు ఉపయోగించు చిరునామా మరియు ఇ-మెయిల్	జెట్ ఎయిర్‌వేస్ (ఇండియా) లిమిటెడ్ యూనిట్ నెం.401 నుండి 407, 4వ అంతస్తు, స్టెర్లింగ్ సెంటర్, అంధేరి కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబయి-సబర్బన్, మహారాష్ట్ర-400069. liquidation.jet@gmail.com క్లెయింల సమర్పణ కోసం ఇమెయిల్ ఐడి: jetairways.claims@gmail.com
11.	క్లెయింలు దాఖలుచేయుటకు ఆఖరి తేది	26 డిసెంబర్, 2024

ఇందుమూలముగా ప్రకటన ఇవ్వడమేమనగా **26 నవంబర్, 2024**న జెట్ ఎయిర్‌వేస్ (ఇండియా) లిమిటెడ్ యొక్క లిక్విడేషన్ ప్రారంభమైనదిగా నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, ముంబయి బెంచ్ ఆదేశించింది.
జెట్ ఎయిర్‌వేస్ (ఇండియా) లిమిటెడ్ యొక్క వాటాదారులను వారి క్లెయింల ధృవీకరణలు 26 డిసెంబర్, 2024న లేదా ముందుగా ఐటంనెం.10కి ఎదురుగా పేర్కొన్న చిరునామాలో లిక్విడేటర్‌కు దాఖలు చేయవలెనని తెలియజేయడమైనది.
ఫైనాన్షియల్ క్రెడిటర్లు రుజువులతో వారి క్లెయింలను ఎలక్ట్రానిక్ విధానం ద్వారా మాత్రమే దాఖలుచేయాలి. అందరు ఇతర క్రెడిటర్లు రుజువులతో క్లెయింలను నేరుగా, పోస్టు ద్వారా లేదా ఎలక్ట్రానిక్ విధానం ద్వారా దాఖలుచేయాలి.
తప్పుడు లేదా తప్పు ద్రోవపట్టించు క్లెయింలు దాఖలుచేసినచో జరిమానా విధించబడును.
లిక్విడేషన్ ప్రక్రియ సమయంలో వాటాదారు తన క్లెయింలను సమర్పించనట్లయితే, ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ బోర్డ్ ఆఫ్ ఇండియా (ఇన్సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రాసెస్ ఫర్ కార్పొరేట్ పర్సన్స్) రెగ్యులేషన్స్, 2016 క్రింద కార్పొరేట్ ఇన్సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రక్రియలో వాటాదారు సమర్పించిన క్లెయింలు, సెక్షన్ 38 క్రింద సమర్పించినట్లుగా భావించాలి.

తేది: 30 నవంబర్, 2024
ప్రదేశం: ముంబయి
సం/- సతీష్ కుమార్ గుప్తా

తెలంగాణ ప్రభుత్వం
గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అర్బన్ బయోడైవర్సిటీ, ఖైరతాబాద్ జోన్.

ఎల్‌ఆర్. నెం. 90/డిడి/యుబిడి/జిహెచ్‌ఎంసి/2024-25 తేది : 29.11.2024

ప్రైస్ బిడ్స్ కొరకు సీల్డ్ కొటేషన్లను ఆహ్వానిస్తున్నాం/ క్రింద పేర్కొన్న మొక్కల యొక్క ధరల కొరకు.. అభివృద్ధి/ ఖైరతాబాద్ జోన్, జిహెచ్‌ఎంసిలో వివిధ గ్రీనరీ పనుల యొక్క పునరుద్ధరణ., ఎస్టేట్ డిప్యూటీ డైరెక్టర్ (నా-నా నెక్లెస్ పార్క్, మాసబ్ ట్యాంక్, హైద.), అర్బన్ బయోడైవర్సిటీ వింగ్, ఖైరతాబాద్ జోన్, జిహెచ్‌ఎంసి కార్యాలయానికి 30.11.2024 ఉ.10.00 గం. నుండి 02.12.2024 సా.03.00 గం. వరకు చేరాలి. 02.12.2024 సా.03.30 గం.కు బిడ్ తెరవబడును.

క్ర.సం.	మొక్క యొక్క పేరు బ్యాగ్ సైజుతోపాటు	ఒక్కొక్క దాని ధర
1	పొదుగు మొక్కల విలువ 8x10 బ్యాగ్ సైజు : [illegible]	
2	పొదుగు మొక్కల విలువ 13" x 13" బ్యాగ్ సైజు : [illegible]	
3	ప్లాంట్ మెటీరియల్ విలువ 15×16 బ్యాగ్ సైజు : ఫిల్లోడెండ్రమ్, పగోడా	
4	ప్లాంట్ మెటీరియల్ విలువ 18×18 బ్యాగ్ సైజు : ప్లుమేరియా పుడికా, ప్లుమేరియా సింగపూరెన్సిస్	
5	ప్లాంట్ మెటీరియల్ విలువ 21× 21 బ్యాగ్ సైజు : [illegible]	
6	టోపియారీస్ యొక్క విలువ : [illegible]	
7	క్రీపర్స్ 13" x 13" బ్యాగ్ సైజు : [illegible]	
8	సీజనల్ ప్లాంట్స్ 8"x10" బ్యాగ్ సైజు : [illegible]	
9	సీజనల్ ప్లాంట్స్ 6" పాట్స్ సైజులో : [illegible]	

ఈవెంట్స్	తేదీలు
కొటేషన్స్ సమర్పణకు ప్రారంభ తేది	30.11.2024 ఉ.10.00 గం. నుండి
కొటేషన్స్ సమర్పణకు చివరి తేది	02.12.2024 సా.3.00 గం. వరకు
ప్రైస్ బిడ్ తెరిచే తేది	02.12.2024 సా.3.30 గం.కు

వివరాల కొరకు డిప్యూటీ డైరెక్టర్, అర్బన్ బయోడైవర్సిటీ, ఖైరతాబాద్ జోన్, జిహెచ్‌ఎంసి వారిని సెల్ నెం: + 91 8125967109పై సంప్రదించగలరు.
సం./- డిప్యూటీ డైరెక్టర్, అర్బన్ బయోడైవర్సిటీ వింగ్ కెజెడ్, జిహెచ్‌ఎంసి.
DIPR R.O.No.7276-PP/CL/ADVT/1/2024-25, Dt:29.11.2024

Agro Tech Foods Limited

CIN: L15142TG1986PLC006957
నమోదిత కార్యాలయం : 31, సరోజినీ దేవి రోడ్, సికింద్రాబాద్-500 003, తెలంగాణ, టెలిఫోన్: 91-40-66650240, ఫ్యాక్స్: 91-40-2780 0947, వెబ్‌సైట్ : www.atfoods.com.

అసాధారణ సర్వసభ్య సమావేశం యొక్క ప్రకటనకు సవరణ

ఆగ్రో టెక్ ఫుడ్స్ లిమిటెడ్ ("కంపెనీ") వీడియో కాన్ఫరెన్సింగ్ ('విసి') / ఇతర ఆడియో విజువల్ పద్ధతులు ("ఓఎవిఎం") ద్వారా **బుధవారం, 11 డిసెంబర్, 2024న ఉ॥ 11.00 గం॥లకు** (IST) నిర్వహింపబడనున్న కంపెనీ యొక్క సభ్యుల అసాధారణ సర్వసభ్య సమావేశం (ఇజిఎం) ఏర్పాటు కొరకు 19 నవంబర్ 2024న ("ఇజిఎం యొక్క నోటీస్") నోటీసు జారీ చేసినది. తేది 14 నవంబర్, 2024న యొక్క ఇజిఎం యొక్క నోటీసుతో కలిపి కంపెనీ, బిఎస్ఇ లిమిటెడ్ మరియు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్‌లపై ఈ సవరణను చదువుకోవలెను. కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ మరియు సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సర్క్యులర్లతో చదువుకొనే కంపెనీల చట్టం 2013 మరియు అందులో పొందుపర్చబడిన నిబంధనలకు అనుగుణంగా కంపెనీ యొక్క వాటాదారులందరికీ ఇజిఎం యొక్క నోటీసు పంపించబడినది.

ఇజిఎం యొక్క నోటీసుకు సంబంధించి ఈ దిగువ వివరించిన సవరణలను కంపెనీ యొక్క వాటాదారులు గమనించవలసినదిగా అభ్యర్థించడమైనది.

1. ఇజిఎం యొక్క నోటీసు పేరా XII లో డిఎంపిఎల్ ఇండియా లిమిటెడ్ యొక్క 'అల్టిమేట్ బెనిఫిషియల్ స్వంతదారు యొక్క పేరు' వద్ద దీనిని 'పరోక్షంగా స్వంతమైన మరియు ఇంటర్నేషనల్ హోల్డింగ్ కంపెనీ, బ్రిటీష్ వర్జిన్ ఐలాండ్స్ యొక్క చట్టాల ప్రకారం ఏర్పాటు కాబడిన కంపెనీ మరియు సింగపూర్ స్టాక్ ఎక్స్ఛేంజిపై ఇదివరకే లిస్ట్ అయి ఉన్న దానికి నియంత్రించబడుచున్నది' అని తెలుపబడినది, సదరు వాక్యాన్ని మార్చుకొనవలెను మరియు ఈ దిగువ విధంగా చదువుకొనవలెను.
"డిఎంపిఎల్ ఇండియా లిమిటెడ్‌లోని 95.52% డిఎంపిఎల్ ఇండియా పిటిఇ లిమిటెడ్ కలిగి ఉన్నది తదనుగుణంగా డెల్ మాంటె పసిఫిక్ లిమిటెడ్‌చే 100% కలిగి ఉన్నది. డెల్ మాంటె పసిఫిక్ లిమిటెడ్, బ్రిటీష్ వర్జిన్ ఐలాండ్స్ యొక్క చట్టాల ప్రకారం ఏర్పాటు కాబడిన కంపెనీ మరియు సింగపూర్ స్టాక్ ఎక్స్ఛేంజిపై ఇదివరకే లిస్ట్ అయినది. తదనుగుణంగా సెబీ ఐసిడిఆర్ రెగ్యులేషన్స్ యొక్క రెగ్యులేషన్ 163(1)(ఎఫ్) యొక్క నిబంధనల ప్రకారం స్వంతదారుల యొక్క వివరాలు ఇక మీదట తెలియజేయవలసిన అవసరం లేదు.
2. ఇజిఎం నోటీసు యొక్క పేరా IV లో ఒక పోట టార్గెట్ ఎంటిటి యొక్క పేరు (దిగువ హైలైట్ చేయబడినది)నకు సంబంధించిన పొరపాటు జరిగినది మరియు అందువలన సదరు పేరాను మార్చుకొనవలెను మరియు ఈ దిగువ విధంగా చదువుకొనవలెను.
"IV అటువంటి సెక్యూరిటీల ద్వారా కంపెనీచే నిధులను సమీకరించబడనున్న మొత్తం.
ఎన్.ఎ.
కంపెనీ నగదు రూపంలో కాకుండా (అనగా **డెల్ మాంటె ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్** యొక్క జారీ చేసిన మరియు ఔట్ స్టాండింగ్ ఈక్విటీ వాటాల యొక్క 100% స్వాధీన పర్చుకొనుట పరిశీలన కొరకు) ప్రాధాన్యత కేటాయింపు ప్రాతిపదికన ఈక్విటీ వాటాలను జారీ చేస్తున్నది, ప్రాధాన్యత కేటాయింపు ప్రాతిపదికన ఈక్విటీ వాటాల జారీ ద్వారా సమీకరించనున్న మొత్తానికి సంబంధించి కంపెనీ తెలుపలేదు. బిడిఓ వాల్యుయేషన్ అడ్వైజరీ ఎల్ఎల్‌పి, రిజిస్టర్డ్ వాల్యుయర్‌చే ధృవీకరించబడిన విధంగా డెల్ మాంటె ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క విలువ ఆధారంగా డెల్ మాంటె ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క జారీచేయబడనున్న మరియు ఔట్ స్టాండింగ్ ఈక్విటీ వాటాల యొక్క 100 శాతానికి రూ. 1,300.11 కోట్ల విలువగా భావించబడినది".

ఇజిఎం యొక్క నోటీసుకు ఈ సవరణ కంపెనీ యొక్క వాటాదారులకు ఇదివరకే పంపించబడిన నోటీసు యొక్క అంతర్భాగంగా ఉంటుంది మరియు ఈ రోజు నుంచి ఇజిఎం యొక్క నోటీసును ఎల్లప్పుడు ఈ సవరణతో కలిపి చదువుకొనవలెను. ఈ సవరణ బిజినెస్ స్టాండర్డ్ (ఇంగ్లీష్) మరియు నవ తెలంగాణ (తెలుగు)లో ప్రచురించ బడినది మరియు స్టాక్ ఎక్స్ఛేంజిలు అనగా బిఎస్ఇ మరియు ఎన్ఎస్ఇ యొక్క రెండింటి వెబ్‌సైట్లు మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్ (www.atfoods.com) పై కూడా అందుబాటులో ఉంచబడినది. ఇజిఎం నోటీస్ యొక్క అన్ని విషయాలు ఈ సవరణచే మార్చబడినవి మినహా మిగిలినవి ఎటువంటి మార్పు లేకుండా ఉంటాయి.

నమోదిత కార్యాలయం: 31, సరోజిని దేవి రోడ్డు, సికింద్రాబాద్-500003, తెలంగాణ, ఇండియా.

డైరెక్టర్ల బోర్డు యొక్క ఉత్తర్వుల మేరకు
ఆగ్రో టెక్ ఫుడ్స్ లిమిటెడ్ కొరకు
సం/-
జ్యోతి చావ్లా
కంపెనీ సెక్రటరీ & కాంప్లయన్స్ ఆఫీసర్

ప్రదేశం : గుర్‌గ్రాం
తేది : నవంబర్ 29, 2024

ప్రొడక్టివిటీ కౌన్సిల్ ఫర్ ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ

డెవలప్మెంట్ కమిషనర్ (MSME) వారిచే స్పాన్సర్ చేయబడి మరియు ప్రొడక్టివిటీ కౌన్సిల్ వారి ఆధ్వర్యంలో తెలంగాణ టూరిసమ్ అభివృద్ధిలో భాగంగా సంబంధిత ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు మరియు ఆసక్తిగల యువతకు 5 రోజుల ఉచిత "అడ్వాన్స్‌డ్ ఎంటర్‌ప్రెన్యూర్ షిప్ నైపుణ్య శిక్షణా కార్యక్రమము" "నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ టూరిజమ్ మరియు హాస్పిటాలిటీ మేనేజ్మెంట్" గచ్చిబౌలి క్యాంపస్ నందు నిర్వహించబడుతున్నది. ఆసక్తికల అభ్యర్థులు 9052206388 / 9989334067 / 903575657 మరియు app.yvsr@gmail.com & nvraoappc@gmail.com పై సంప్రదించగలరు. **ఉచిత శిక్షణా కార్యక్రమము జరుగు తేదీలు:** 02.12.2024 నుండి 06.12.2024 ఉ॥ 10:00 గం॥ల నుండి సా॥ 5:00 గం॥ల వరకు (ఉచిత భోజనం) అర్హత అనుసారము 20 మంది అభ్యర్థులకు మాత్రమే అవకాశం కలదు.

PITTI ENGINEERING LIMITED
Regd. Office: 6-3-648/401, IV Floor, Padmaja Landmark, Somajiguda, Hyderabad-500082, Website: www.pitti.in, Ph: 040-23312774, Email : shares@pitti.in, CIN: L29253TG1983PLC004141

షేర్ సర్టిఫికేట్లు పోయినవని తెలియజేయు ప్రకటన

కంపెనీ యొక్క దిగువ షేర్‌సర్టిఫికేట్లు పోయినవిగా /తప్పిపోయినవిగా రిపోర్టు చేయబడినది మరియు సదరు షేర్ సర్టిఫికేట్ల యొక్క హోల్డర్లు వాటి డూప్లికేట్ షేర్ సర్టిఫికేట్ల జారీకి కంపెనీని అభ్యర్థించారు. ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 15 రోజుల్లోపు కంపెనీ ద్వారా చెల్లుబాటగు అభ్యంతరం స్వీకరించనియెడల, దిగువ పేర్కొన్నవ్యక్తికి ధృవీకరణ పత్రాన్ని జారీచేయడానికి కంపెనీ ముందుసాగును. వాటి ధృవీకరణ పత్రం జారీ తరువాత ఒరిజినల్ షేర్ సర్టిఫికేట్స్‌కు సంబంధించి కంపెనీ ద్వారా ఏలాంటి క్లెయింలు అనుమతించబడవు.

షేర్‌హోల్డర్ పేరు	ఫోలియో నెం.	సర్టిఫికేట్ నెం.	వరుస సంఖ్యలు	వాటాల సంఖ్య
గఫూర్ మన్సూరి (పేరును అబ్దుల్‌గఫూర్ అహ్మద్‌భాయ్ మన్సూరిగా మార్చబడినది)	00100419	100419	85401 - 85600	200

సదరు సర్టిఫికేట్లకు సంబంధించి క్లెయింలు కలిగియున్న ఎవరైనా వ్యక్తి, రిజిస్టర్డు ఆఫీస్ వద్ద కంపెనీకి అన్ని మద్దతు పత్రాలతో అతని/ఆమె/వారి క్లెయింను దాఖలు చేయాలి. ఈ నోటీసు ప్రచురణ నుండి 15 రోజుల్లోపు చెల్లుబాటయ్యే మరియు చట్టబద్ధమైన క్లెయిం అందనియెడల, పై జాబితాలోనివ్యక్తికి అన్ని అవసరమైన ఫార్మాలిటీస్‌ను పూర్తిచేసిన తరువాత పోయిన షేర్ సర్టిఫికేట్లకు బదులుగా ధృవీకరణ పత్రం జారీకి కంపెనీ ముందుకుసాగును మరియు ఏ ఇతర వ్యక్తుల నుండి ఏలాంటి తదుపరి క్లెయిం స్వీకరించబడదు.

For Pitti Engineering Limited
సం/-
మేరీ మోనికా బ్రాగంజా
కంపెనీ సెక్రటరీ & చీఫ్ కంప్లియన్స్ ఆఫీసర్ (FCS: 5532)
ప్రదేశం: హైదరాబాద్
తేది:29 నవంబర్, 2024

SREI
ఎస్ఆర్ఇఐ ఎక్విప్‌మెంట్ ఫైనాన్స్ లిమిటెడ్
CIN : U70101WB2006PLC109898
రిజిస్టర్డ్ కార్యాలయం: "విశ్వకర్మ", 86సి, తోప్సియా రోడ్డు (దక్షిణం), కోల్‌కత-700046
హెడ్ ఆఫీస్: ఎస్ఆర్ఇఐ టవర్, ప్లాట్ నెం.వై-10, బ్లాక్ ఇపి, సెక్టర్-5, సాల్ట్ లేక్ సిటీ, కోల్‌కత-700091.
ఇ-మెయిల్: sefl@srei.com; వెబ్‌సైట్ : www.srei.com

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా బకాయిలను చెల్లించడంలో విఫలమైన భిన్నమైన కస్టమర్ల నుంచి కాలానుగుణంగా దిగువ పేర్కొన్న ఆస్తులను ఎస్ఆర్ఇఐ ఎక్విప్‌మెంట్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్ఇఎఫ్ఎల్) వారికి అప్పగించడం జరిగింది మరియు/లేదా తిరిగిస్వాధీనం చేసుకోవడం జరిగింది. ఇందుమూలంగా సాధారణ ప్రజలకు, బ్యాంక్‌లకు, ఫైనాన్షియల్ సంస్థలకు తెలియజేయునది ఏమనగా ఒకవేళ వారికి దిగువ పేర్కొన్న ఆస్తులపై ఎలాంటి హక్కును కల్గివున్నట్లయితే ఈ ప్రకటన ప్రచురితమైన తేదీ నుంచి 15 రోజుల్లోపు సంప్రదించాల్సిందిగా కోరుతూ చివరి అవకాశం కల్పించబడుతున్నది. ఒకవేళ విఫలం చెందినట్లయితే ఎస్ఇఎఫ్ఎల్ వారు బహిరంగ ప్రకటన ద్వారా ఆస్తులను విక్రయించెదరని తెలియజేయనైనది. ఒకవేళ హక్కుకు సంబంధించి ప్రచురణ తేదీ నుంచి 15 రోజుల తర్వాత ఏమైనా క్లెయిం వచ్చినట్లయితే దానంతట అది తిరస్కరించబడుతుందని తెలియజేయనైనది.

ఆస్తులకు సంబంధించిన వివరాలు

క్ర.సం.	కస్టమర్ పేరు	ఆస్తుల పేరు	ఆస్తుల వివరాలు
1.	సింహపురి ఎనర్జీ లిమిటెడ్ (మధుకాన్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్)	స్కానియా టిప్పర్ P380 CB8X4	ఛాసిస్ నెం - XLEP8X4R085221824 రిజిస్ట్రేషన్ నెం - MP53HA0877
2.	సింహపురి ఎనర్జీ లిమిటెడ్ (మధుకాన్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్)	స్కానియా టిప్పర్ P380 CB8X4	ఛాసిస్ నెం - XLEP8X4R085221406 రిజిస్ట్రేషన్ నెం - MP53HA0868
3.	సింహపురి ఎనర్జీ లిమిటెడ్ (మధుకాన్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్)	స్కానియా టిప్పర్ P380 CB8X4	ఛాసిస్ నెం - XLEP8X4R085221621 రిజిస్ట్రేషన్ నెం - MP53HA0865
4.	SRK కన్‌స్ట్రక్షన్స్ & ప్రాజెక్ట్స్ ప్రయివేట్ లిమిటెడ్	కేస్ బాక్‌హో లోడర్ 770	ఇంజిన్ నెం - 84594264 ఛాసిస్ నెం - NKJ770EXHGKH01356
5.	Sas ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ లిమిటెడ్	స్వింగ్ స్టెటర్ ట్రాన్సిట్ మిక్సర్-డ్రమ్ AM6 SHC RH	ఇంజిన్ నెం - CM 9885 ఛాసిస్ నెం - HA494
6.	Sas ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ లిమిటెడ్	అశోక్ లేల్యాండ్ ఛాసిస్ 2516	ఇంజిన్ నెం - S1825522 ఛాసిస్ నెం - CNR253674 రిజిస్ట్రేషన్ నెం - AP28TB0084

తేది: 30-11-2024
ప్రదేశం: కోల్‌కత్తా
సం/-
అధీకృత అధికారి
ఎస్ఆర్ఇఐ ఎక్విప్‌మెంట్ ఫైనాన్స్ లిమిటెడ్

తెలంగాణ ప్రభుత్వము
శ్రీ జయ దుర్గా మైసమ్మ దేవస్థానము
దేవాదాయ ధర్మాదాయ శాఖ
హైదర్ నగర్ గ్రా॥ మెయిన్ రోడ్, కూకట్‌పల్లి మం॥ మేడ్చల్ జిల్లా

బహిరంగ వేలం ప్రకటన

ఒక సంవత్సర కాలపరిమితి బహిరంగ వేలం తేది 01-01-2025 నుండి తేది: 31-12-2025 నుండి తేది: 31-12-2025 వరకు దిగువ తెలుపబడిన లైసెన్స్ హక్కుల నిమిత్తం బహిరంగ వేలము కోరడమైనది.

క్రమసం.	వేలముల వివరములు	టెండర్ ధర	ధరవతు
1	కొబ్బరికాయలు & ఇతర పూజా సామాగ్రి అమ్ముకొను హక్కు	500/-	50,000/-
2	పచ్చి కొబ్బరి ముక్కలు (చిప్పలు) సేకరణ	500/-	10,000/-

తేది: 09-12-2024, సోమవారం రోజున మధ్యాహ్నం 10.30 గం॥లకు ఆలయ మండలం నందు బహిరంగ వేలము జరుగును కావున ఆసక్తి గలవారు షరతులకు లోబడి వేలములో పాల్గొనగలరు. పూర్తి వివరాలకు దేవాలయంలో సంప్రదించగలరు-ఫోన్: 9652755061
సం/-వి.ఎస్.వి సత్యనారాయణ) కార్య నిర్వహణాధికారి. సెల్: 8341155549
DIPR. R.O.No. 7230-PP/CL/ADVT/1/2024-25, Dt.29-11-2024

బహిరంగ ప్రకటన

మెదక్ జిల్లా, శంకరంపేట్ (ఆర్) మండలం, కామారం గ్రామము నందుగల శ్రీ అన్న్ ఇస్పాత్ LLP వారు యావన్మందికి తెలియజేయుట ఏమనగా మా కర్మాగారం ఉక్కు బిల్లెట్స్ ఉత్పత్తి సామర్థ్యాన్ని 27,000 TPA నుండి 1,00,000 TPA కి విస్తరించడానికి మరియు ఉక్కు కడ్డీలను 40,000 TPA సామర్థ్యంతో తయారుచేయుట కొరకు పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ (యం.ఓ.ఇ.ఎఫ్ మరియు సి.సి) మరియు స్టేట్‌లెవెల్ ఎన్విరాన్మెంట్ ఇంపాక్ట్ ఎసెస్మెంట్ అథారిటీ వారిచే పర్యావరణ అనుమతి ఇవ్వబడినది.
సదరు పర్యావరణ శాఖ వారి అనుమతి పత్రము తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి/కమిటీ వద్ద లభించును మరియు యం.ఓ.ఇ.ఎఫ్ మరియు సి.సి. వారి వెబ్సైట్ http://www.parivesh.nic.in నందు సందర్శించవచ్చును.

ఇట్లు : సతీష్ కుమార్ అగర్వాల్, Partner
శ్రీ అన్న్ ఇస్పాత్ LLP

బహిరంగ ప్రకటన

మెదక్ జిల్లా, శంకరంపేట్ (ఆర్) మండలం, కామారం గ్రామము నందుగల శ్రీ గర్గ్ స్టీల్ ఉద్యోగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారు యావన్మందికి తెలియజేయుట ఏమనగా మా కర్మాగారం రెగ్యులరైజేషన్ కింద ఉక్కు (సెక్షన్స్, ఏంగిల్స్ మరియు రౌండ్స్) 65 TPD ఉత్పత్తి సామర్థ్యాన్ని తయారుచేయుట కొరకు పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ (యం.ఓ.ఇ.ఎఫ్ మరియు సి.సి) మరియు స్టేట్ లెవెల్ ఎన్విరాన్ మెంట్ ఇంపాక్ట్ ఎసెస్ మెంట్ అథారిటీ వారిచే పర్యావరణ అనుమతి ఇవ్వబడినది.
సదరు పర్యావరణ శాఖ వారి అనుమతి పత్రము తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి/కమిటీ వద్ద లభించును మరియు యం.ఓ.ఇ.ఎఫ్ మరియు సి.సి. వారి వెబ్సైట్ http://www.parivesh.nic.in నందు సందర్శించవచ్చును.

ఇట్లు : సతీష్ కుమార్ అగర్వాల్, డైరెక్టర్
శ్రీ గర్గ్ స్టీల్ ఉద్యోగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్

Chola Enter a better life
చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీసు: "చోళా క్రెస్ట్", 3వ అంతస్తు, సి54 & సి55, సూపర్ బి-4, తిరువికా ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు

మీరు దిగువ పేర్కొన్న రుణగ్రహీత/లాకట్టుదారునకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 క్రింద మీపై ప్రొసీడింగ్స్‌ను కంపెనీ ప్రారంభించింది మరియు రుణగ్రహీత/ల కొరకు రిజిస్టర్డు పోస్టు అక్నాలెడ్జ్‌మెంట్ డ్యూచే చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద మీకు పంపబడిన నోటీసు చేరకుండానే వెనుదిరిగింది. కావున, మిమ్మల్ని కోరడమేమనగా ఈ ప్రచురణ తేది నుండి 60 రోజుల్లోపు వడ్డీతో సదరు ఖాతాపై పేర్కొన్న బాకీపడిన రుణం మొత్తాలను చెల్లించుటకు నోటీసు స్వీకరించగలరు, విఫలం చెందిన విషయంలో, వడ్డీ మరియు ఖర్చులతో దీని బకాయిలను రాబట్టుటకు దిగువ పేర్కొన్న సెక్యూరిటీ ఎన్‌ఫోర్సింగ్ ద్వారా చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్(4) క్రింద దీని హక్కును వినియోగించుట ద్వారా మీ పైన కంపెనీ చర్యలను ప్రారంభించును. కంపెనీకి అందుబాటులోనున్న ఏదేని ఇతర రెమెడీకు దురభిప్రాయం లేకుండా ఈ నోటీసు పంపబడినదని పేర్కొనడం అవసరం.

క్ర సం.	రుణ ఖాతా నెం. & రుణగ్రహీత/సహ-రుణగ్రహీతల పేరు & చిరునామా	రుణం మొత్తాలు	డిమాండ్ నోటీసు తేది & బాకీపడిన మొత్తాలు
1.	మంజూరు నెం./రుణ నెం.: 245/TL/2023-24/TL01CBE00000042692 1) మెసర్స్ అలెక్స్ ఫిషింగ్ నెట్ ప్రైవేట్ లిమిటెడ్, (రుణగ్రహీత) నెం.65/2బి, కాళిపాళయం, వెల్లమడై, కోయంబత్తూర్-641 110. 2) శ్రీ. థామస్ షాజు, (సహ-రుణగ్రహీత) 3) శ్రీ.అలెక్స్ థామస్ షాజు, (సహ-రుణగ్రహీత) నెం.2 &3 నివాసం: విల్లా నం.11, బ్రహ్మ కొలోనియా, ఫేజ్ 2, బాలాజీ నగర్, కాలపట్టి, కోయంబత్తూర్-641 048. 4) శ్రీమతి అలిక్ సన్నీ చిరాయిల్, (సహ-రుణగ్రహీత), బ్లాక్ నెం.3, ఫ్లాట్ నెం.13, పోలీస్ లైన్, యూసఫ్ గూడ, హైదరాబాద్-500 045.	Rs. 3,82,12,620/-	06.11.2024 & 06.11.2024 నాటికి రూ.3,75,92,973/- దానిపై తదుపరి వడ్డీతోకలిపి; ఎన్‌పిఎ- 05.11.2024
	స్థిరాస్తి షెడ్యూల్: చేర్తాల ఉత్తర గ్రామం, చేర్తాల తాలూకా మరియు అలప్పుజ జిల్లాలోని సర్వే నెం.233/33/2 లోగల స్థలం యొక్క 9.19 ఎకరాల విస్తీర్ణం కలిగియున్న స్థలం మొత్తం భాగం, ఎస్‌ఆర్‌ఓ. చేర్తాల యొక్క పార్టిషన్ డీడ్ నెం.158 ఆఫ్ 2017 ద్వారా వాటికి సంబంధించిన అన్ని శాశ్వత అమరికలు మరియు ఫిక్చర్‌లు, విద్యుత్ మరియు నీటి కనెక్షన్‌లు, వాటికి సంబంధించిన డిపాజిట్లు, కాంపౌండ్ వాల్, గేట్, వాటిపై అన్ని అభివృద్ధులు, అన్ని సౌలభ్యాలు మరియు ఇతర సారూప్య హక్కులతో బిల్డింగ్ నెం.లు 28/151, 28/152, 28/153, 28/154, 28/155, 28/156 తోసహా ఉంటుంది. దిగువ విధంగా సరిహద్దులు: తూర్పు: ప్రైవేట్ రోడ్డు, ఉత్తరం: చేర్తాల- అర్థుంకల్ రోడ్, పడమర: బిజు థామస్ ఆస్తి, దక్షిణం: లిస్సీ జోసెఫ్ ఆస్తి.		
2.	మంజూరు నెం./రుణ నెం.: 382/TL/2021-22 / PR00023830 1) మెసర్స్ శ్రీ సాయినాథ్ ఇండస్ట్రీస్ (రుణగ్రహీత), గ్రౌండ్, జి-3, టర్కీ కాంప్లెక్స్, పోస్ట్ ఆఫీస్ రోడ్, బాలా నగర్, మేడ్చల్ మల్కాజిగిరి, తెలంగాణ -500 037. 2) శ్రీ ఎస్. సురేంద్ర కుమార్, (సహ-రుణగ్రహీత) 3) శ్రీమతి కె. రాఘవి, (సహ-రుణగ్రహీత) నెం.2 & 3 కూడా నివాసం: ఫ్లాట్ నెం.138, టీచర్స్ కాలనీ, గన్‌రాక్, తిరుమలగిరి, సికింద్రాబాద్-500 015.	Rs. 78,35,204/-	08.11.2024 & 08.11.2024 నాటికి రూ.47,11,389/- దానిపై తదుపరి వడ్డీతోకలిపి; ఎన్‌పిఎ- 05.11.2024

చరాస్తుల షెడ్యూల్: ఐటం 1: స్పైడర్ కార్పొరేషన్- కోనికల్ ట్విన్ స్క్రూ ఎక్స్‌ట్రూడర్ మెషిన్ మోడల్ ఎస్‌సి 65/132 ఉపకరణాలతో. ఐటం 2: యాక్సెసరీలతో స్పైడర్ కార్పొరేషన్ కేసింగ్ సిఎన్‌సి గ్రైండింగ్ మెషిన్ మోడల్ ఎస్‌సి 80.

తేది: 30-11-2024
ప్రదేశం: చెన్నై
అధీకృత అధికారి
చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరఫున

బహిరంగ ప్రకటన

ICICI Home Finance రిజిస్టర్డు ఆఫీసు: ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (ఇ), ముంబయి- 400051
కార్పొరేట్ ఆఫీసు: ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి టవర్, జెబి నగర్, అంధేరి కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబయి-400059
బ్రాంచ్ చిరునామా: 9వ అంతస్తు, యూనిట్ నెం.1005, వాసవి ఎంపిఎం గ్రాండ్, ఎల్లారెడ్డిగూడ, అమీర్‌పేట్, హైదరాబాద్-500073
బ్రాంచ్ చిరునామా: పార్ట్ ఏ 2వ అంతస్తు, ఎంబిజి, దర్గా రెడ్డి కాలనీ, జెఎన్‌టియు ఎదురుగా, కెపిహెచ్‌బి, హైదరాబాద్-500072
బ్రాంచ్ చిరునామా: గ్రౌండ్ ఫ్లోర్, ఉషా కిరణ్ కాంప్లెక్స్, ఎస్.డి.రోడ్, సికింద్రాబాద్-500003

దిగువ పేర్కొన్న రుణగ్రహీత/లు వారు ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ("ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి") నుండి పొందిన రుణ సదుపాయాలకు సంబంధించి అసలు మరియు వడ్డీని తిరిగి చెల్లించుటలో డిఫాల్ట్ చెందినందున మరియు రుణాలు నాన్-పెర్ఫార్మింగ్ అసెట్స్ (ఎన్‌పిఎ)గా వర్గీకరించబడినవి. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్-2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద నోటీసును వారి గతంలో తెలిసిన చిరునామాలు కలిగిన వారికి నోటీసు జారీచేయబడినది, అయితే, అది వారికి చేరకుండానే వెనుదిరిగింది కావున, ఈ బహిరంగ ప్రకటన రూపేనా తెలియజేస్తున్నాము.

క్ర. సం.	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/ హామీదారు పేరు/ (రుణ ఖాతా నెంబరు) & చిరునామా	సెక్యూర్డ్ అసెట్/ స్వాధీనం చేసుకొను ఆస్తి చిరునామా	నోటీసు పంపిన తేది/ నోటీసు తేది నాటికి బకాయి మొత్తాలు	ఎన్‌పిఎ తేది
1.	మధు తాళ్లపల్లి (రుణగ్రహీత), గుండబోయిన కవిత (సహ-రుణగ్రహీత), ఇ.నెం.21 530 13 4, క్రుషికాలనీ, సాయి బాబా నగర్, సూరారం, హైదరాబాద్, తెలంగాణ -500055. LHHDA00001493191.	కృషి కాలనీ, గజులరామారం గ్రామం, జిహెచ్‌ఎంసి కుత్బుల్లాపూర్ సర్కిల్ కింద, మండలం, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, హైదరాబాద్ తెలంగాణలోని సర్వే నెం.49/2లోని 100 చ.గ.లు లేదా 86.6 చ.మీ.ల విస్తీర్ణపు స్థలంలోని 1600చ.అ.లు (గ్రౌండ్ ఫ్లోర్‌లోని 800చ.అ.ల ఆర్‌సిసి మరియు మొదటి అంతస్తులోని 800చ.అ.ల ఆర్‌సిసి)తో ప్లింత్ ఏరియాతో ప్లాట్ నెం.03లోని జి+2 ఇంటి నెం.21-530/13/4 మొత్తం భాగం. సరిహద్దులు: ఉత్తరం:ప్లాట్ నెం.4, దక్షిణం:ప్లాట్ నెం.2, తూర్పు: 20 అ.ల వెడల్పు రోడ్డు, పడమర: పొరుగువారి స్థలం.	16-11-2024 Rs. 11,30,054.86/-	08-11-2024
2.	మధు తాళ్లపల్లి (రుణగ్రహీత), గుండబోయిన కవిత (సహ-రుణగ్రహీత), ఇ.నెం.21 530 13 4, క్రుషికాలనీ, సాయి బాబా నగర్, సూరారం, హైదరాబాద్, తెలంగాణ-500055. LHHDA00001493192 .	కృషి కాలనీ, గజులరామారం గ్రామం, జిహెచ్‌ఎంసి కుత్బుల్లాపూర్ సర్కిల్ కింద, మండలం, మేడ్చల్ అమలక్‌జిగిరి జిల్లా, హైదరాబాద్ తెలంగాణలోని సర్వే నెం.49/2లోని 100 చ.గ.లు లేదా 86.6 చ.మీ.ల విస్తీర్ణపు స్థలంలోని 1600చ.అ.లు (గ్రౌండ్ ఫ్లోర్‌లోని 800చ.అ.లఆర్‌సిసి మరియు మొదటి అంతస్తులోని 800చ.అ.ల ఆర్‌సిసి)తో ప్లింత్ ఏరియాతో ప్లాట్ నెం.03లోని జి+2 ఇంటి నెం.21-530/13/4 మొత్తం భాగం. సరిహద్దులు: ఉత్తరం:ప్లాట్ నెం.4, దక్షిణం:ప్లాట్ నెం.2, తూర్పు: 20 అ.ల వెడల్పు రోడ్డు, పడమర: పొరుగువారి స్థలం.	16-11-2024 Rs. 18,39,335.02/-	08-11-2024
3.	తాండ్ర సాయిచంద్ (రుణగ్రహీత), పల్లవి వి (సహ-రుణగ్రహీత), ఫ్లాట్ నెం.506 బిఐ బి భవ్యాస్ ఆనందం అపార్ట్‌మెంట్స్, నిజాంపేట్ రోడ్, హైదరాబాద్, తెలంగాణ-500090. LHKKY00001473976.	నిజాంపేట్ గ్రామం మరియు మునిసిపాలిటీ, బాచుపల్లి మండలం, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా హైదరాబాద్ తెలంగాణ-500090లోని సర్వే నెం.223, 224, 225 & 226లోని "భవ్యాస్ ఆనందం" బి-బ్లాక్‌లోని 32చ.గ.లు లేదా 26.75చ.మీ.ల విస్తీర్ణపు విడదీయలేని స్థల భాగంతోసహా (ఉమ్మడి ఏరియాతోకలిపి) 1115చ.అ.ల నిర్మితమైన ఏరియాతో 5వ అంతస్తులోని డి.నెం.3-86/బి/506తో ఫ్లాట్ నెం.506 మొత్తం భాగం. సరిహద్దులు: ఉత్తరం: కారిడార్ మరియు ఒ.పెన్ టు స్కై, దక్షిణం:ఒ.పెన్ టు స్కై, తూర్పు: కారిడార్ మరియు మెట్లు, పడమర: ఓపెన్ టు స్కై	12-11-2024 Rs. 35,83,787.86/-	03-11-2024
4.	తాండ్ర సాయి చంద్ (రుణగ్రహీత), పల్లవి వి (సహ-రుణగ్రహీత), ఫ్లాట్ నెం.506 బిఐ బి భవ్యాస్ ఆనందం అపార్ట్‌మెంట్స్, నిజాంపేట్ రోడ్, హైదరాబాద్, తెలంగాణ-500090. LHKKY00001479612.	నిజాంపేట్ గ్రామం మరియు మునిసిపాలిటీ, బాచుపల్లి మండలం, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా హైదరాబాద్ తెలంగాణ-500090లోని సర్వే నెం.223, 224, 225 & 226లోని "భవ్యాస్ ఆనందం" బి-బ్లాక్‌లోని 32 చ.గ.లు లేదా 26.75 చ.మీ.ల విస్తీర్ణపు విడదీయలేని స్థల భాగంతోసహా (ఉమ్మడి ఏరియాతోకలిపి) 1115చ.అ.ల నిర్మితమైన ఏరియాతో 5వ అంతస్తులోని డి.నెం.3-86/బి/506తో ఫ్లాట్ నెం.506 మొత్తం భాగం. సరిహద్దులు: ఉత్తరం: కారిడార్ మరియు ఒ.పెన్‌టు స్కై, దక్షిణం: ఒ.పెన్ టు స్కై, తూర్పు: కారిడార్ మరియు మెట్లు, పడమర: ఒ.పెన్ టు స్కై	12-11-2024 Rs. 1,41,956.16/-	03-11-2024
5.	మూర్కం మల్లేశం (రుణగ్రహీత), మూర్కం నిత్యశ్రీ (సహ-రుణగ్రహీత), 5 37 డబ్బు తిమ్మయ్యపల్లి, కొడిమల్ మండలం, రాంసాగర్ (డబ్బుతిమ్మయ్యపల్లి), కొడిమల్ మండలం, కరీంనగర్, కరీంనగర్, తెలంగాణ-505501. NHSEC00001499089.	రాయపల్లి గ్రామం, నాగారం మున్సిపాలిటీ, కీసర మండలం, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, హైదరాబాద్, తెలంగాణ-505601 లోని సర్వే నెం.410లోని 275చ.గ.లు లేదా 229.9చ.మీ.ల విస్తీర్ణంతో ఒపెన్ ప్లాట్ నెం.116 మొత్తం భాగం. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.120, దక్షిణం: 25 అ.ల వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం.115, పడమర: ప్లాట్ నెం.117.	16-11-2024 Rs. 99,64,893.84/-	08-11-2024

నోటీసు సరిగా బట్వాడాఅగుట కొరకు తగిన చర్యలు తీసుకోబడుతున్నాయి. పై రుణగ్రహీతలు/ మరియు/లేదా వారి హామీదారులు (వర్తించినట్లుగా) సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 యొక్క నియమాల ప్రకారం తగిన చర్యలు తీసుకోవటంతో పాటు ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులు కాలవ్యవధిలోగా బకాయి మొత్తాలను చెల్లించవలసిందిగా సలహా ఇవ్వబడుచున్నది.

తేది: నవంబర్ 30, 2024, ప్రదేశం: హైదరాబాద్
అధీకృత అధికారి, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

MANJEERA CONSTRUCTIONS LIMITED

MANJEERA Life Elevated
Regd.Office: #711, Manjeera Trinity Corporate, JNTU-Hi-Tech City Road, Kukatpally, Hyderabad – 500072.
CIN No.:L45200TG1987PLC007228; Phones 040 - 6647 9600; Website:www.manjeera.com

30 జూన్, 2024తో ముగిసిన త్రైమాసికం కొరకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం (రూ.లక్షల్లో షేర్ డాటా మినహా)

క్ర. సం.	వివరాలు	స్టాండ్‌అలోన్ ముగిసిన త్రైమాసికం 30.06.2024 (ఆడిట్‌చేయనివి)	స్టాండ్‌అలోన్ ముగిసిన త్రైమాసికం 31.03.2024 (ఆడిట్‌చేసినవి)	స్టాండ్‌అలోన్ ముగిసిన త్రైమాసికం 30.06.2023 (ఆడిట్‌చేయనివి)	స్టాండ్‌అలోన్ ముగిసిన సంవత్సరం 31.03.2024 (ఆడిట్‌చేసినవి)	కన్సాలిడేటెడ్ ముగిసిన త్రైమాసికం 30.06.2024 (ఆడిట్‌చేయనివి)	కన్సాలిడేటెడ్ ముగిసిన త్రైమాసికం 31.03.2024 (ఆడిట్‌చేసినవి)	కన్సాలిడేటెడ్ ముగిసిన త్రైమాసికం 30.06.2023 (ఆడిట్‌చేయనివి)	కన్సాలిడేటెడ్ ముగిసిన సంవత్సరం 31.03.2024 (ఆడిట్‌చేసినవి)
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం (నికర)	133.08	105.68	714.11	1,299.96	1,517.71	1,600.20	1,050.31	5,818.04
2	కాలవ్యవధి కొరకు సాధారణ కార్యకలాపాల నుండి నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంలకు ముందు)	(118.24)	(24.82)	(109.50)	(646.28)	504.16	559.87	(1,322.88)	7.17
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు సాధారణ కార్యకలాపాల నుండి నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	(118.24)	(24.82)	(109.50)	(646.28)	504.16	559.87	(1,322.88)	7.17
4	కాలవ్యవధి కొరకు సాధారణ కార్యకలాపాల నుండి నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	(270.83)	(24.38)	(72.82)	(516.67)	694.09	561.17	(1,291.08)	136.59
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంబైనింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత))	(268.36)	(15.30)	(72.55)	(506.78)	697.70	581.37	(1,290.44)	162.17
6	ఈక్విటీ వాటా మూలధనం	1,250.84	1,250.84	1,250.84	1,250.84	1,250.84	1,250.84	1,250.84	1,250.84
7	ఇతర ఈక్విటీ				7,903.04				(11,438.57)
8	వాటా ఒక్కింటికి రాబడి-బేసిక్ & డైల్యూటెడ్ (ముఖ విలువ వాటాకు రూ.10/- చొప్పున)	(2.17)	(0.19)	(0.58)	(4.13)	5.55	4.49	(10.32)	1.09

గమనిక:
1) పై ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించింది మరియు వారి సమీక్షకు బోర్డుకు సిఫారసుచేయబడినది. వాటిని బోర్డు ఆమోదించింది మరియు అవి 29 నవంబర్, 2024న నిర్వహించబడిన వారి సమావేశంలో ఇంటిరిమ్ రిజొల్యూషన్ ప్రొఫెషనల్ చే ఆమోదించబడినవి.
2) సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజితో దాఖలు చేయబడినట్లు 30.06.2024తో ముగిసిన త్రైమాసికం కొరకు కంపెనీ యొక్క స్టాండ్‌అలోన్ & కన్సాలిడేటెడ్ ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మెట్ యొక్క సారాంశం పై విధంగా ఉన్నవి. స్టాండ్‌అలోన్ & కన్సాలిడేటెడ్ ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజీల వెబ్‌సైట్లు: www.bseindia.com మరియు కంపెనీ వెబ్‌సైట్: www.manjeera.com వద్ద అందుబాటులో ఉంటాయి.
3) 30 జూన్, 2024తో ముగిసిన త్రైమాసికానికి పై పేర్కొన్న ఆడిట్‌చేయని స్టాండ్‌అలోన్ & కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల యొక్క పరిమిత సమీక్షను కంపెనీ యొక్క చట్టబద్ధమైన ఆడిటర్లు నిర్వహించారు. స్టాండ్‌అలోన్ & కన్సాలిడేటెడ్ ఫలితాల కొరకు క్వాలిఫైడ్ రిపోర్టును వారు జారీచేశారు.

బోర్డు తరపున మరియు కొరకు
For Manjeera Constructions Ltd
సం/-
ఇంటిరిమ్ రిజొల్యూషన్ ప్రొఫెషనల్
RP Reg. No.:
IBBI/IPA-001/IP-P00564/2017-18/11040

ప్రదేశం: హైదరాబాద్
తేది: 29-11-2024

అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

శనివారం 30-11-2024

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 10 | సంచిక : 331 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 16 పేజీలు | వెల : 6.50

జీడీపీ ఢమాల్



సెప్టెంబర్ త్రైమాసికంలో 5.4 శాతమే

దాదాపు రెండేండ్ల కనిష్టానికి పతనం

ఆర్‌బీఐ అంచనాలకు బహు దూరం

తయారీ, గనుల రంగాలు డీలా

వ్యవసాయం భళా : ఎన్ఎస్ఓ

వివరాలు 15లో



ఇందిరమ్మ ఇండ్లలో నిరుపేదలకు

తొలి ప్రాధాన్యం

వికలాంగులు, వ్యవసాయ కూలీలు, సాగుభూమి లేని వారు, పారిశుధ్య కార్మికులకు పెద్దపీట

పూర్తిస్థాయి సిబ్బందితో గృహ నిర్మాణ శాఖ బలోపేతం

లబ్ధిదారులు ఆసక్తి చూపితే అదనపు గదుల నిర్మాణానికి అనుమతి : ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో అత్యంత నిరుపేదలకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సూచించారు. వికలాంగులు, వ్యవసాయ కూలీలు, సాగుభూమిలేని వారు, పారిశుధ్య కార్మికులు ఇలా ప్రాధాన్యతా క్రమం ఎంచుకోవాలని సూచించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో సీఎం రేవంత్‌రెడ్డి ఇందిరమ్మ ఇండ్లపై సమీక్ష నిర్వహించారు. తొలి దశలో సొంత స్థలాలున్న వారికే ప్రాధాన్యమిసున్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ విషయంలో గ్రామ కార్యదర్శితో పాటు మండల స్థాయి అధికారులను బాధ్యులను చేయడంతోపాటు అవసరమైన సాంకేతికతను వినియోగించుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల మొబైల్ యాప్‌లో ...15లో

తెలంగాణను నిలబెట్టిన రైతన్నకు ప్రోత్సాహం

సీఎం రేవంత్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

1.53 కోట్ల టన్నుల వరి ధాన్యం పండించి దేశానికే అన్నపూర్ణగా తెలంగాణను రైతన్న నిలబెట్టారని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఆ రైతన్నను ప్రజా ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని శుక్రవారం చేసిన ట్వీట్‌లో పేర్కొన్నారు. ఎకరాకు రూ. 12 వేల బోనస్ ఇవ్వడం ద్వారా వ్యవసాయాన్ని పండగ చేసే ఈ ప్రయత్నం తనకు గొప్ప తృప్తిని ఇస్తోందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

వేగంగా తెలంగాణ తల్లి విగ్రహం

తయారీని పరిశీలించిన సీఎం 15లో


లగచర్ల భూసేకరణ రద్దు

నోటిఫికేషన్ ఉపసంహరించుకున్న ప్రభుత్వం

● ఇండస్ట్రియల్ కారిడార్ పేరుతో మరో ప్రయత్నం ● టెక్స్‌టైల్ కంపెనీలపై సర్కారు దృష్టి

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం వికారాబాద్ జిల్లా లగచర్ల ఫార్మా కంపెనీల భూసేకరణ నోటిఫికేషన్‌ను రద్దుచేసింది. నోటిఫికేషన్‌ను ఉపసంహరించుకుంటూ శుక్రవారం ఉత్తర్వులు ఇచ్చింది. లగచర్లలోని 580 మంది రైతులకు చెందిన 632 ఎకరాలను సేకరించాలని గతంలో సర్కారు నిర్ణయించిన సంగతి తెలిసిందే. గత ఆగస్టు 1న ఈ నోటిఫికేషన్‌ను జారీ చేసిన ప్రభుత్వం రైతుల ఆందోళనల నేపథ్యంలో వెనక్కి తీసుకుంది.



అసలు జరిగిందేంటి ?

ఔషధ పరిశ్రమల ఏర్పాటుకు భూసేకరణ నిమిత్తం వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్ల గ్రామంలో నిర్వహించతలపెట్టిన గ్రామసభ గందరగోళమైంది. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గంలో జరిగిన ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. భూసేకరణకు వ్యతిరేకంగా స్థానిక రైతులు గత కొంతకాలంగా నిరసనలు కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో ప్రజాభిప్రాయ సేకరణ కోసం గ్రామసభ నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. జిల్లా కలెక్టర్ సహా ముఖ్య అధికారులంతా అక్కడికి వెళ్లారు. ఆ సమయంలో వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, సబ్‌కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, కొడంగల్ ఏరియా డెవలప్‌మెంట్(కడా) ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డిని ఆయా గ్రామాల రైతులు ఘేరావ్ చేశారు. ఈ సందర్భంగా ఉద్రిక్తత చోటుచేసుకుంది. దాడిలో పలువురు అధికారులకు గాయాలయ్యాయి. దీనిపై పోలీసులు కేసు నమోదు చేశారు. మాజీ ఎమ్మెల్యేతో సహా పలువురిని అరెస్ట్ చేసి జైలుకు పంపారు. అధికార, ప్రతిపక్షాల మధ్య ఈ విషయమై వాదోపవాదాలు, పరస్పర ఆరోపణల మధ్య రాష్ట్రవ్యాప్తంగా రాజకీయం వేడెక్కింది. ఈ పరిస్థితుల్లో క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్లిన వామపక్షాలు ప్రజలతో నేరుగా చర్చించడం, ఆపైన ప్రజాభిప్రాయాన్ని ముఖ్యమంత్రికి విన్నవించడం జరిగింది. ఈ పరిణామాల నేపథ్యంలో లగచర్ల భూసేకరణ నోటిఫికేషన్‌ను ప్రభుత్వం ...8లో



(ఫైల్)

వామపక్షాల

పోరాట ఫలితమే


ఇది లగచర్ల ప్రజల విజయం : భూసేకరణ రద్దు పట్ల సీపీఐ(ఎం) హర్షం

పెండింగ్‌లో ఉన్న ఇతర డిమాండ్లను పరిష్కరించాలి : తమ్మినేని వీరభద్రం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్ల గ్రామంలో ఫార్మాసిటీ కోసం ఆగస్టు ఒకటిన జారీ చేసిన భూసేకరణ నోటిఫికేషన్‌ను ఉపసంహరించుకుంటున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేయడం పట్ల సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ హర్షం వ్యక్తం చేసింది. మొత్తం 580 మంది రైతులకు చెందిన 632 ఎకరాల భూసేకరణ నోటిఫికేషన్‌ను రద్దు చేయడానికి వామపక్ష పార్టీల ...8లో

అదానీ వ్యవహారంపై సమాచారం లేదు



మొదటిసారి నోరు విప్పిన విదేశాంగ శాఖ ప్రతినిధి

న్యూఢిల్లీ : అదానీలపై అమెరికా నేరారోపణ పత్రాన్ని దాఖలు చేయడంపై కేంద్ర ప్రభుత్వం మొదటిసారిగా శుక్రవారం నోరు విప్పింది. "అమెరికా న్యాయ శాఖకు, ప్రైవేటు సంస్థలు, వ్యక్తుల మధ్య జరిగిన చట్టపరమైన విషయం" అని విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వ్యాఖ్యానించారు. పైగా ఈ దర్యాప్తు గురించి ముందుగా భారత ప్రభుత్వానికి అమెరికా తెలియచేయలేదని వివరణ ఇచ్చారు. ఇప్పటివరకు అదానీల అరెస్టు వారంటు లేదా చట్టపరమైన అభ్యర్థనలకు సంబంధించి ...15లో

ఐదు శాతం ఐఆర్

ప్రభుత్వరంగ సంస్థలు, సొసైటీలు, వర్సిటీ ఉద్యోగులకు వర్తింపు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ఉద్యోగులు, పెన్షనర్లతో సమానంగా అన్ని ప్రభుత్వరంగ సంస్థలు, సహకార సొసైటీలు, విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న బోధనేతర ఉద్యోగులకు మధ్యంతర భృతి (ఐఆర్) వర్తింపజేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. మూలవేతనంపై ఐదు శాతం ఐఆర్‌ను మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు.

సీపీఎస్, యూపీఎస్ వద్దు..ఓపీఎస్‌ను పునరుద్ధరించాలి

ఎన్ఈపీని రద్దు చేయాలి : ఎస్‌టీఎఫ్ఐ మహా ధర్నా

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో



సీపీఎస్, యూపీఎస్ తమకు వద్దని, ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌టీఎఫ్ఐ) ధర్నాలో వక్తలు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం నాడిక్కడ జంతర్ మంతర్ వద్ద ఎస్‌టీఎఫ్ఐ ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు. " సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలి. ఎన్‌పీఎస్, జీపీఎస్, యూపీఎస్, పీఎఫ్ఆర్‌డీఏను వెనక్కి తీసుకోవాలి. జాతీయ విద్యా విధానం-2020ని ఉప సంహరించుకోవాలి. నాణ్యతతో కూడిన తప్పనిసరి ఉచిత విద్యను అందరికీ అందించాలి. తాత్కాలిక, అహడక్, కాంట్రాక్ట్, టెర్మ్ బేసిస్ టీచర్లను, ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి. శాశ్వత ప్రాతిపదికన టీచింగ్, నాన్ టీచింగ్ ఖాళీలను భర్తీ చేయాలి. విద్యా హక్కు చట్టాన్ని 12వ తరగతి వరకు పొడిగించాలి. అందుకు చట్టం చేయాలి. పాఠశాలల మూసివేత, విలీనం ఆపాలి. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులకు కూడా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలి" వంటి డిమాండ్లతో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్‌టీఎఫ్ఐ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కేసీ హరికష్ణన్, సీఎన్ ...15లో



ఈ ఫలితాలు పెద్ద కుదుపే

కఠిన నిర్ణయాలతో పాటు క్రమశిక్షణా అవసరం : కాంగ్రెస్ చీఫ్ ఖర్గే

న్యూఢిల్లీ : మహారాష్ట్ర, జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఊహించని పరిణామాలతో కాంగ్రెస్ లోతుగా విశ్లేషణ చేస్తోంది. శుక్రవారం ఢిల్లీలో జరిగిన సీడబ్ల్యూసీ సమావేశంలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో అంచనాలను అందుకోలేకపోవడానికి మన పనితీరే పార్టీకి పెద్ద సవాల్‌గా మారిందని అన్నారు. ఈ విషయంలో కఠిన నిర్ణయాలతో పాటు క్రమశిక్షణ అవసరమని, ఈ ఫలితాల నుంచి ఇప్పటికైనా పాఠాలు నేర్చుకోవాలని పార్టీ నేతలకు సూచించారు.

పార్టీ బలోపేతానికి క్షేత్రస్థాయి నుంచి మార్పులు తీసుకురావాలి

"కాంగ్రెస్ ఎన్నికల వ్యూహాన్ని మెరుగుపరుచుకోవాలి. క్యాంపెయిన్ మెరుగుదలకు, తప్పుడు సమాచారాన్ని ఎదుర్కొనేందుకు మెరుగైన మార్గాలను అభివద్ధి చేసుకోవాలి. దేశవ్యాప్తంగా ప్రజల ఎజెండాను అమలు చేసేందుకు మనం అధికారంలోకి రావడం చాలా ముఖ్యం. లోక్‌సభ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించినా ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు పెద్ద కుదుపే. ఇందుకు కఠినమైన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. ఈ ఫలితాలతో నిరాశ చెందకుండా పార్టీ బలోపేతానికి క్షేత్రస్థాయి నుంచి ఏఐసీసీ వరకు మార్పులు తీసుకురావాలి" అని ఖర్గే సూచించారు.



ఈవీఎంలతో ఎన్నికల ప్రక్రియ అనుమానాస్పదం!

"ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు ఎన్నికల ప్రక్రియను అనుమానాస్పదంగా మార్చాయి. ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా జరిగేలా ఈసీ వ్యవహరించాలి. లోక్‌సభ ఎన్నికల్లో మహారాష్ట్రలో మహావికాస్ అఘాడీ కూటమి సాధించిన ఫలితాల తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఫలితాలను చూసి రాజకీయ విశ్లేషకులు కన్‌ఫ్యూజన్‌లో ఉన్నారు. ఇప్పటికైనా సమయానుకూలంగా వ్యూహరచన చేసి పార్టీని బలోపేతానికి నేతలంతా మరింత కష్టపడాలి. అసెంబ్లీ ఎన్నికలకు ఏడాది ముందు నుంచే సిద్ధం కావాలి. ఓటర్ల జాబితాలను పరిశీలించాలి."

క్రమశిక్షణే ఆయుధం

"పార్టీలో క్రమశిక్షణ ఎంతో ముఖ్యం. అందరం ఐక్యంగా ఉండాలి. ఇదే మన ఆయుధం. పార్టీ విజయమే తమ గెలుపు అని అనుకోవాలి. పార్టీ బలంపైనే మన శక్తి ...15లో



గుజరాత్ గులాములు..

ఢిల్లీ కీలుబొమ్మలు

ఇలాంటి వారితో తెలంగాణ అస్తిత్వానికి, ఆత్మగౌరవానికి ప్రమాదం

ఆనాడు ఉద్యమంపై గన్నెక్కుపెట్టిన సీఎం రేవంత్

తెలంగాణ ఆనవాళ్లను చెరిపేసేందుకు కుట్రలు పన్నుతున్నడు

ప్రతీ విషయంలోనూ ప్రభుత్వంపై ప్రతిఘటనే : కేటీఆర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గుజరాత్ గులాములు, ఢిల్లీ కీలు బొమ్మలతో తెలంగాణ అస్తిత్వానికి, ఆత్మగౌరవానికి ప్రమాదం పొంచి ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఆనాడు ఉద్యమంపై గన్నెక్కుపెట్టిన వ్యక్తే నేడు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నారంటూ ఆయన వ్యాఖ్యానించారు. అలాంటి సీఎం... తెలంగాణ ఉద్యమ రథసారథి కేసీఆర్ ఆనవాళ్లే లేకుండా చేస్తానంటూ ప్రగల్బాలు పలుకుతున్నారని ఎద్దేవా చేశారు. తద్వారా ...8లో

భగ్గుమన్న పార్లమెంట్

అదానీ, మణిపూర్, సంభాల్ హింసపై చర్చకు ప్రతిపక్షాలు పట్టు



మోడీ సర్కార్ నిరాకరణ

నిమిషాల్లో పార్లమెంట్ వాయిదా

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

అదానీ ముడుపుల వ్యవహారం, మణిపూర్ హింస, ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్‌లో శాంతి భద్రతల ఉల్లంఘన అంశాలపై చర్చించాలని ప్రతిపక్షాల నినాదాల హోరుతో పార్లమెంట్ దద్దరిల్లింది. ఈ అంశాలపై ప్రభుత్వం చర్చకు నిరాకరించడంతో పార్లమెంట్ నిమిషాల్లోనే సోమవారానికి వాయిదా పడింది. శుక్రవారం తొలుత లోక్‌సభ ప్రారంభం కాగానే ప్రతిపక్ష సభ్యులు వెల్‌లోకి దూసుకెళ్లి నినాదాల హోరెత్తించారు. అదానీ ముడుపులు, లంచం వ్యవహారంపై ప్రధాని మోడీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్షాల ఆందోళన నడుమ స్పీకర్ ఓం బిర్లా ...15లో



తటస్థంగా వ్యవహరించాలి

శాంతి సామరస్యతలను కాపాడాలి : యూపీ పోలీసులకు, సంభాల్ జిల్లా యంత్రాంగానికి సుప్రీం ఆదేశాలు

వివరాలు 15లో

ఫుడ్ పాయిజన్ ఘటనల్లో ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ హస్తం

హాస్టళ్లలో ఘటనలపై సమగ్ర విచారణ చేయిస్తున్నాం

సైకోరావు కుట్రలెన్ని చేసినా ఐదేండ్లు రేవంతన్న పాలనే

కేసీఆర్ కుటుంబంలోనే పదవుల కోసం గొడవలు

టైం వచ్చినప్పుడు కేసీఆర్, కేటీఆర్ అరెస్టు : సచివాలయంలో మీడియాతో మంత్రి కొండా సురేఖ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్



ఫుడ్ పాయిజన్ ఘటనల్లో ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ హస్తం ఉందనీ, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని బదనాం చేసేందుకు హాస్టళ్లల్లో ఉన్న ఆయన అనుచరులు కావాలనే సమస్యలను సృష్టిస్తున్నారని రాష్ట్ర అటవీ, పర్యాటక, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆరోపించారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌తో కలిసి గురుకులాలపై సైకోరావు ఎన్ని కుట్రలు చేసినా ప్రయోజనం ఉండదనీ, ఐదేండ్లు రేవంతన్న ప్రజాపాలన ఉంటుందని స్పష్టం చేశారు. గురుకుల విద్యార్థి శైలజ మృతి బాధాకరమన్నారు. నిమ్స్‌లో ప్రత్యేక చికిత్స అందించినా ఆమె చనిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి రూ.2 లక్షల పరిహారం, ఇందిరమ్మ ఇల్లు, ఒకరికి ఉద్యోగం ఇస్తున్నామని తెలిపారు. గురుకుల విద్యార్థి మరణాన్ని రాజకీయంగా వాడుకోవాలని బీఆర్ఎస్ చూస్తున్నదని విమర్శించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీలో కవిత, హరీష్ ఏకమై కేటీఆర్‌ని పక్కనబెడుతున్నారనీ, కేటీఆర్‌తో పార్టీకి నష్టం జరుగుతున్నదనే భావనలో కేసీఆర్ ఉన్నారని చెప్పారు. ప్రస్తుతం కేసీఆర్ కుటుంబంలోనే పదవుల కోసం గొడవలు జరుగుతున్నాయన్నారు. అధికారం కోల్పోవడంతో కేటీఆర్‌కు పిచ్చిపట్టి సైకోరావుగా ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. తాను తప్పులు చేశానని కేటీఆర్‌కు తెలుసనీ, అందుకే జైలుకు పోతా..పోతా..అని కలువరిస్తున్నారని దెప్పిపొడిచారు. సరైన సమయం వచ్చినపుడు కేటీఆర్, కేసీఆర్ అరెస్టు అవుతారన్నారు. కేటీఆర్ తన పేయిడ్ సోషల్ మీడియాతో ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చేలా కుటీల యత్నాలు పన్నుతున్నారని విమర్శించారు. తమ ప్రభుత్వంపై తప్పుడు వార్తలు ప్రచారం చేస్తున్న పెయిడ్ సోషల్ మీడియా వాళ్లకు, యూట్యూబర్లకు భార్యలు, తల్లులు లేరా? అని ప్రశ్నించారు. కించపరిచే వ్యాఖ్యలు చేసేవారిపై కచ్చితంగా చర్యలుంటాయని స్పష్టం చేశారు. ఇంకా నాలుగేండ్లు తమకు అవకాశం ఉందనీ, ఇచ్చిన హామీలు అమలు చేస్తామని ...6లో

ఈ ఏడాది పాత పద్ధతిలోనే

టెన్త్ పరీక్షలు

వచ్చే విద్యాసంవత్సరంలో ఇంటర్నల్ మార్కుల ఎత్తివేత

గ్రేడింగ్ విధానంలో మార్పులేదు : విద్యాశాఖ సవరణ ఉత్తర్వులు జారీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పదోతరగతి వార్షిక పరీక్షల నిర్వహణలో మార్పులు చేసిన రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తగ్గింది. ప్రస్తుత విద్యాసంవత్సరంలో పాత పద్ధతిలోనే పదో తరగతి పరీక్షలను నిర్వహిస్తామని స్పష్టం చేసింది. 20 ఇంటర్నల్ మార్కులుంటాయని వివరించింది. 80 మార్కులకే వార్షిక పరీక్షలను నిర్వహిస్తామని వివరించింది. ఈ మేరకు విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ...15లో

నవతెలంగాణ

గెలుస్తానన్న నమ్మకం లేనివాడు, ఓడిపోతాననే అనుమానం ఉన్నవాడు కచ్చితంగా పరాజయం పాలవుతాడు - నెపోలియన్

శనివారం 30 నవంబరు 2024
www.navatelangana.com

సంపాదకీయం

నేడు అజ్మీర్ షరీఫ్.. రేపు..?



మొన్నటిదాకా అయోధ్య, బాబ్రీ మసీదు, రామమందిరం...! ఆ వివాదం ముగిసిందో లేదో వారణాసి, జ్ఞానవాపి మసీదు, విశ్వేశ్వరాలయం...!! తాజాగా ఆ జాబితాలో రాజస్థాన్‌లోని అజ్మీర్ షరీఫ్ చేరింది. అసలీ దేశంలో ఇవి తప్ప ఇంతకు మించిన సమస్యలే లేవా? అంతులేని అసమానతలు, అదుపులేని ధరలు, అంతకుమించిన ఆకలి, నిరుద్యోగంతో ప్రజాజీవితం అంతకంతకూ అగాథంలోకి జారుతుంటే, ఇవేవీ కనీస చర్చకు నోచుకోకపోవడం వైచిత్రి! మన ప్రయాణం ఏవైపునకు సాగుతుందో తెలుసుకోడానికి ఇంతకంటే ఉదాహరణలేం కావాలి? పాలకులు మనుషుల్ని మతాలుగా చీల్చేస్తున్నారు. 2024 ఎన్నికల ముందు జ్ఞనవాపి వివాదం తెరమీదికి వచ్చింది. త్వరలో మరి కొన్ని రాష్ట్రాల్లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అజ్మీర్ షరీఫ్ దర్గా శివాలయం అన్న అర్జీ దాఖలైంది. రాజస్థాన్ కోర్టు ఆ పిటిషన్ విచారించడానికి అంగీకరించింది. దర్గా కమిటీకి, భారతీయ పురాతత్వశాఖకు, మైనారిటీశాఖకు సైతం నోటీసులు జారీ చేసింది. సర్వే చేయించడానికి సిద్ధపడింది. ప్రజల భావోద్వేగాలతో చెలగాట మాడటం, వారి నెత్తుటి ధారలతో పీఠాలకు బాటలు వేసుకోవడం ఈ పాలకులకు కొత్తేమీకాదు గానీ, ఈ ఉన్మత్త రాజకీయాల పట్ల ప్రజల ఉదాసీనతే అవాంఛనీయం. న్యాయస్థానాలు కూడా ఇది గుర్తించక పోవడం ఆందోళనాకరం. అందుకే కండ్లకు కాషాయం పులిమి మరీ సామరస్యాన్ని కూల్చేస్తున్నారు.

1947 ఆగస్టు 15నాటికి దేశంలోని దేవాలయాలు, మసీదులు, చర్చిలు, ఇతర ప్రార్థనా స్థలాలన్నీ ఎలా ఉన్నాయో అలాగే ఉంచాలి తప్ప వాటిలో ఎలాంటి మార్పులకు, వివాదాలకు చోటివ్వరాదని నిర్దేశిస్తుందీ చట్టం. ఇప్పుడు అలాంటి వాటి గురించే వివాదాలు లేవనెత్తుతూ పిటిషన్లు దాఖలు చేస్తే వాటిని విచారణకు స్వీకరించడం ఆ చట్టాన్ని ఉల్లంఘించడమేనని జడ్జీలకు ఎందుకు తట్టదో అంతుపట్టదు. 1991 నాటి చట్టాన్ని ఉల్లంఘిస్తే మూడేండ్లు జైలు శిక్ష, జరిమానా విధించే అవకాశం చట్టంలోనే ఉంది. అర్జీలు పెటుకున్నవారికి, వాటిని విచారించిన జడ్జీలకు ఈ చట్టం కింద శిక్ష పడ్డ దాఖలాలు ఎక్కడా లేవు.

అజ్మీర్ షరీఫ్ ఖాజా మొయినుద్దీన్ చిష్టీ దర్గా కింద దేవాలయం ఉందని మధ్యాహ్నం అర్జీ దాఖలు చేస్తే వెంటనే కోర్టు దాన్ని విచారణకు స్వీకరిస్తుంది. పురాతతత్వ శాఖ సర్వే ప్రారంభిస్తుంది. కానీ, ముస్లింలపై దాడులు, మూక హత్యలు గత పదేండ్ల నుంచి కొనసాగుతూనే ఉన్నాయి. వీటి పట్టించుకున్న దాఖలాలు లేవు. ఇది సంఘ్ పరివార్ ఎజెండా అని ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. అజ్మీర్ దర్గా కింద శివాలయం ఉందన్న వాదన మూడేండ్ల నుంచి కొనసాగుతూనే ఉంది. ప్రకటనల మీద ప్రకటనలు జారీ చేస్తూనే ఉన్నారు. అజ్మీర్ షరీఫ్ దర్గా దాదాపు 400 ఏండ్ల నుంచి ఉంది. అన్ని మతాలవారు ఈ దర్గా సందర్శిస్తారు. ఒక రకంగా దర్గాలు భిన్నత్వంలో ఏకత్వానికి తార్కాణం. ఈ దర్గాను "సంకట్ మోచన్ మహాదేవ్" దేవాలయంగా ప్రకటించాలని హిందూ సేనకు చెందిన విష్ణు గుప్తా పిటిషన్ దాఖలు చేశారు. సదరు విష్ణు గుప్తాకు దర్గా కింది హరిహర దేవాలయం ఉన్నట్టు కల వచ్చిందట. ఆ కల ఆధారంగా ఆయన పిటిషన్ దాఖలు చేశారు. విజ్ఞత గల కోర్టు దాన్ని విచారించ డానికి అంగీకరించడం విషాదం.

ఇందులో విష్ణు గుప్తా మత రాజకీయ చదరంగంలో చిన్నపావు కావొచ్చు. దీని వెనక పెద్ద ప్రణాళిక ఉందనడం మాత్రం సత్యం. ఈ దర్గాకు సంబంధించిన రిజిస్ట్రేషన్లన్నింటీ రద్దు చేయాలని కూడా అభ్యర్థించారు. ఈ దర్గా పర్యవేక్షణ ప్రధాన ద్వారం హిందూ వాస్తుశాస్త్రానికి అనుగుణంగా ఉన్నట్టు కనిపిస్తోందని ఈ పిటిషన్‌లో పేర్కొన్నారు. సంభాల్లో ఇటీవలే మత కలహాలు జరిగాయి. అక్కడ కూడా వివాదం మసీదు కింద మందిరం ఉందనేదే.

అయితే, ఇలాంటి పిటిషన్‌ను పరిగణనలోకి తీసుకోగలిగిన కోర్టులు, 1991 ప్రార్థనా స్థలాల చట్టాన్ని మాత్రం విస్మరించడం విడ్డూరం! 1947 ఆగస్టు 15నాటికి దేశంలోని దేవాలయాలు, మసీదులు, చర్చిలు, ఇతర ప్రార్థనా స్థలాలన్నీ ఎలా ఉన్నాయో అలాగే ఉంచాలి తప్ప వాటిలో ఎలాంటి మార్పులకు, వివాదాలకు చోటివ్వరాదని నిర్దేశిస్తుందీ చట్టం. ఇప్పుడు అలాంటి వాటి గురించే వివాదాలు లేవనెత్తుతూ పిటిషన్లు దాఖలు చేస్తే వాటిని విచారణకు స్వీకరించడం ఆ చట్టాన్ని ఉల్లంఘించడమేనని జడ్జీలకు ఎందుకు తట్టదో అంతుపట్టదు. 1991 నాటి చట్టాన్ని ఉల్లంఘిస్తే మూడేండ్లు జైలు శిక్ష, జరిమానా విధించే అవకాశం చట్టంలోనే ఉంది. అర్జీలు పెటుకున్నవారికి, వాటిని విచారించిన జడ్జీలకు ఈ చట్టం కింద శిక్ష పడ్డ దాఖలాలు ఎక్కడా లేవు.

హిందూ రాజులే హిందూ దేవాలయాలను కొల్లగొట్టిన సందర్భాలు కూడా కోకొల్లలు. ఈ దేశంలో దేవాలయాల విధ్వంసం ఓ కాదనలేని చారిత్రక సత్యం. ఇందుకు ఏ మతానికీ మినహాయింపు లేదు. అదే సమయంలో ఈ విధ్వంసాలు, మత విద్వేషాలు మధ్యయుగాల నాటి అజ్ఞానానికీ, అనాగరికానికీ, రాజ్యవిస్తరణ కాంక్షకూ ప్రతీకలు అనడం కూడా అంతే వాస్తవం. కానీ ఈ తరతరాల మూఢత్వాన్నీ మూర్ఖత్వాన్నీ ఛేదించుకుని శాంతీ, సహజీవనం, సామరస్యాలను సాధించింది పరిణామం. వీటిని కాపాడుకోవడం, మరింత ముందుకు తీసుకుపోవడం నేటి ఆధునిక సమాజ లక్ష్యాలు కావాలి తప్ప, తిరోగమనంలోకి నడవడం కాదు కదా..?!

'దేశమును ప్రేమించమన్నా,మంచి అన్నది పెంచమన్నా, వొట్టి మాటలు కట్టిపెట్టోయ్, గట్టి మేలు తల పెట్టవోయ్, పాడి పంటలు పొంగి పొరలె దారిలో నువ్వుపాటు పడవోయ్,తిండి కలిగితే కండ కలదోయ్,కండ కలవాడె మనిషోయ్" ఈ దేశభక్తి గీతం ఎవరు రాశారని అడిగితే ఇట్టే చెప్పే సమాధానం గురజాడ అప్పారావు. తన రచనల ద్వారా వాడుక భాష వ్యాప్తికి, సమాజ సంస్కరణకి కృషి చేసిన ఆయన అభ్యుదయ కవితా పితామహుడిగా కీర్తి గడించారు. తెలుగు సాహిత్య రంగంలో తన కంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్న సాహితీకారుడు.1862 సెప్టెంబర్ 21న ఉమ్మడి ఏపీలోని విశాఖపట్నం జిల్లా యలమంచిలి మండలం రాయవరం గ్రామంలో జన్మించిన ఆయన 1915 నవంబర్ 30న 53 ఏండ్ల వయసులో మృతిచెందారు. విజయనగరంలోనే స్థిరపడ్డ గురజాడ తన రచనల ద్వారా సాంఘిక పరివర్తనకు ప్రయత్నించిన

తెలుగు వెలుగుల నీడ 'గురజాడ'



మహాకవి. తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన గొప్ప సాహితీకారులలో ఒకరు, హేతువాది. 19వ, 20వ శతాబ్ది మొదటి దశకంలోనూ అతను చేసిన రచనలు ఈనాటికీ ప్రజల మన్ననలను పొందుతున్నాయి. అతను ప్రజలందరికీ అర్థమయ్యే జీవభాషలో రచనలు చేశారు. వీరి కన్యాశుల్కం నాటకానికి సాహితీ లోకంలో ఒక ప్రత్యేకమైన స్థానం. ఈ నాటకంలో అతను సృష్టించిన గిరీశం, మధురవాణి రామప్ప పంతులు మొదలైన పాత్రలు ప్రఖ్యాతి పొందాయి. అభ్యుదయ కవితా పితామహుడు అని బిరుదు పొందిన అప్పారావు, తెలుగు సాహిత్యంలో వాడుక భాష ఒరవడికి కృషి చేసిన వారిలో ముఖ్యుడు. విజయనగరంలో ఆయన డిగ్రీ చదువుతున్నప్పుడు వాడుక భాషా ఉద్యమ నాయకుడు గిడుగు రామమూర్తి అతనికి సహాధ్యాయి.వారిద్దరూ ప్రాణస్నేహితులు. గిడుగు రామమూర్తితో కలిసి వాడుక భాషా వ్యాప్తికి ఉద్యమించారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన కన్యాశుల్కము నాటకాన్ని 1890 ప్రాంతాల్లో పూర్తి వాడుకభాషలో రచించారు. ఆ రోజుల్లో ప్రబలంగా వున్న కన్యాశుల్కం, వేశ్యావృత్తి వంటి దురాచారాలపై విమర్శ ఈ నాటకానికి కథావస్తువు. ఇప్పుడు మనకు దొరుకుతున్న కన్యాశుల్కం రెండవ కూర్పును 1909లో రచించారు.1892లో గురజాడ వారి కన్యాశుల్కము నాటకాన్ని తొలిసారిగా ప్రదర్శించారు. మొదటి ప్రదర్శనకే ఎంతో పేరు వచ్చింది. దీంతో సాహిత్యంలో వాడుక భాష ప్రయోగానికి ఒక రకంగా నాంది పలికినట్టయింది. గురజాడ, గిడుకు ఇద్దరూ కలిసి పత్రికల్లో, సభల్లో, మద్రాసు విశ్వవిద్యాలయంలో గ్రాంథిక భాషావాదులతో అలసట ఎరగకుండా తలపడ్డారు. గిడుగు వాదనాబలానికి, గురజాడ రచనాశక్తి వ్యవహారిక భాషోద్యమానికి వినియోగ పడ్డాయి.వీరు నాడు తెలుగు భాషకు చేసిన కృషికి మరింత వన్నెతెచ్చే విధంగా నేడు కవులు, రచయితలు రచనలు చేయాలి. తెలుగు భాషకు సాటి ఏదీ లేదని చాటిచెప్పాలి.

(నేడు గురజాడ వర్ధంతి)

- కామిడి సతీష్‌రెడ్డి, 9848445134

'ప్రజాపాలన'లో కార్మికవర్గానికి ఒరిగిందేమిటి?



భూపాల్
9490098034

రాష్ట్రంలో కాంగ్రెసు అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి కావస్తున్నది. ఈ సందర్భంగా ఆ పార్టీ ప్రజాపాలన పేరిట విజయోత్సవాలు జరుపుకుంటున్నది. అన్ని స్థాయిల్లోని ఉద్యోగులను, కార్మికులను, ప్రజలను భాగస్వామ్యం చేస్తున్నది. సంవత్సర కాలంగా ప్రభుత్వం సాధించిన విజయాలను ఏకరువు పెడుతున్నది. వాస్తవంగా పదేండ్ల బీ(టీ)ఆర్ఎస్ పాలనతో విసిగిపోయిన ప్రజానీకం కాంగ్రెస్‌కు పట్టంగట్టింది. కాంగ్రెస్ ఆరుగ్యారంటీల పథకం కూడా ఇందుకు దోహదం చేసింది. మరి రాష్ట్ర ప్రభుత్వ పయనం ప్రజా ఆకాంక్షలకు అనుగుణంగా ఉందా? తీసుకుంటున్న నిర్ణయాలు, అమలు చేస్తున్న విధానాలు ప్రజాపాలనేనా?

ప్రధానంగా కార్మికవర్గం సమస్యల్ని ఈ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా విస్మరిస్తున్నది. ఎన్నికల మేనిఫెస్టోలో కొన్ని కీలకమైన వాగ్దానాలు చేసింది. వాటి గురించి ముఖ్యమంత్రి గానీ, మంత్రులు గానీ ఎక్కడా ప్రస్తావించింది లేదు. విజ్ఞప్తులు చేస్తున్నా కార్మిక వర్గం పట్ల నిర్లక్ష ధోరణితో వ్యవహరిస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పిఆర్‌సి, కాంట్రాక్ట్ - ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల క్రమ బద్ధీకరణ, రెండు లక్షల ఉద్యోగాల భర్తీ, స్కీమ్ వర్కర్లలో అంగన్‌వాడీ టీచర్లకు నెలకు రూ.18వేలు, ఆశాలకు వేతనాల పెంపు, మధ్యాహ్న భోజనం కార్మికులకు రూ.10వేలు, బీడీ కార్మికులకు జీవిత బీమా, ఈఎస్ఐ, పరిధి వర్తింపు లాంటి హామీలనిచ్చింది. ఇంకా నిరుద్యోగుల కోసం నెలకు రూ.4వేల భృతి, వికలాంగుల నెలవారీ పెన్షన్ రూ.6వేలకు పెంపు, చక్కెర కర్మాగారాలు, పసుపు బోర్డుల ఏర్పాటు, పద్దెనిమిది సంIIలు పైబడిన ప్రతి విద్యార్థికి స్కూటీ, ఆడపిల్లల పెండ్లికి రూ.లక్షతో పాటు తులం బంగారం తదితర ముఖ్యమైన వాగ్దానాలు చేసింది. ఇవన్నీ కార్మికవర్గానికి వారి కుటుంబాలకు ప్రయోజనం కలి గించే హామీలు. వీటితో పాటు రాష్ట్రంలో కోటి ఇరవై లక్షల మంది కార్మికవర్గానికి వేతనాల సవరణ, సింగరేణికి కొత్త బొగ్గుబావులు, ఆర్టీసీ కార్మికుల హక్కుల పరిరక్షణకు కూడా హామీల్లోని ముఖ్యమైన అంశాలు. వీటిలో ఏ ఒక్కటీ కూడా అమలు చేయకపోవడం కార్మికవర్గాన్ని తీవ్ర అసంతృప్తికి గురిచేస్తున్నది. ఈ పరిస్థితిలో కొత్తసర్కార్ కార్మికవర్గానికి చేసిన మేలేంటి అనేది ఆత్మావలోకనం చేసుకోవాల్సిన అవసరం ఉన్నది. ఏడాది కాలంలో పెట్టుబడిదారి వర్గానికి రెడ్ కార్పెట్ పరుస్తూ ఆర్థికరంగంలో బీజేపీ విధానాలనే కొనసాగిస్తున్నది.

రాష్ట్రంలో తొమ్మిది లక్షల మంది ప్రభుత్వ శాఖల్లో పనిచేసే కార్మికుల నుండి ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు ఉన్నారు. వీరికి ప్రతి ఐదేండ్లకోసారి పిఆర్‌సి ఇవ్వాల్సి ఉంది. ఇప్పటికే పదహారు నెలలు గడిచినా ఎప్పుడిస్తారన్నది తేల్చ లేదు. ఐదు డిఏలలో ఒక డిఏ ఇచ్చి చేతులు దులుపుకున్నది. ఇంకా నాలుగు డిఏలు బకాయి పెట్టింది. ఎప్పుడిస్తారన్నది చెప్ప డం లేదు. ప్రభుత్వ శాఖల్లో రెండులక్షల ఖాళీలుంటే అరకొరగా నోటిఫికేషన్లు వేసి పోలీసులు, టీచర్లు, వైద్యశాఖ తదితరాలలో కొన్ని పోస్టులు మాత్రమే భర్తీ చేసింది. నిరుద్యోగుల ఆకాంక్షలకనుగుణంగా ఖాళీ పోస్టుల భర్తీలేదు. నిరుద్యోగుల కోసం యూత్ కమిషన్ పేరిట రూ.పది లక్షల వడ్డీ లేని రుణం ఊసేలేదు. కాలేజీలకు వెళ్లే విద్యార్థులకు విద్యాభరోసా కింద ఇస్తామన్న రూ.ఐదు లక్షల హామీ అటకెక్కింది. ఇవన్నీ అమలు చేస్తే కార్మిక కుటుంబాలకు పరోక్షంగా మేలు జరిగేది. రెండు లక్షల మంది కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులున్నారు. 1995 నుండి పనిచేస్తున్న వారు కూడా ఉన్నారు. వీరందరూ ప్రత్యేక రాష్ట్రం ఏర్ప డితే తాము పర్మినెంట్ అవుతామని ఆశించిన వారిని బీఆర్ఎస్ సర్కార్ మోసం చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేస్తుంద 'నుకుంటే స్పందించడం లేదు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఏజెన్సీలను రద్దుచేయాలని కోరుతున్నా పట్టించుకోవడం లేదు. వీరందరినీ పర్మినెంట్ చేయడం వల్ల ప్రభుత్వంపై అదనపు భారమేమి పడదు. నిరుద్యోగుల ఉద్యోగాలకు సంబంధం ఉండదు. కానీ హైకోర్టు కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేయరాదని ఉత్తర్వులిచ్చింది. దీన్ని ప్రభుత్వం సమీక్షించి అందర్నీ పర్మినెంట్ చేయాల్సిన అవసరం ఉన్నది.

రాష్ట్రంలో క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాలను అమలు చేయడంలో స్కీమ్ వర్కర్లది కీలక పాత్ర. నేషనల్ హెల్త్ మిషన్‌లోని పదిహేడు వేల మంది ఉద్యోగులను పర్మినెంట్ చేయాలనే డిమాండ్ ఉన్నది. కాంట్రాక్ట్ ఏఎన్ఎంలు తమ సర్వీసులను పరీక్షా విధానం లేకుండా క్రమబద్ధీకరించాలని పోరుబాటలో ఉన్నారు. 104 ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కరువైంది. ఆరోగ్యమిత్రలకు హామీనిచ్చిన డిఇఒ కేడర్ వేతనాలు పెంచడం లేదు. కాంట్రాక్ట్ పారామెడికల్ ఉద్యోగులందర్నీ పర్మినెంట్ చేయాల్సి అవసరం ఉన్నది. కాంగ్రెస్ పార్టీ 70 వేల మంది అంగన్‌వాడీలకు నెలకు రూ.18వేలు జీతం ఇస్తామని చెప్పినా, నేటికీ చర్యలు తీసు కోలేదు. అలాగే రిటైర్మెంట్ బెనిఫిట్ టీచర్‌కు రూ.2 లక్షలు, ఆయాకు రూ.లక్ష ఇస్తామని ఇవ్వకుండా మోసం చేసింది. వీరికి సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ప్రకారం గ్రాట్యుటీ ఇవ్వాలి. 26వేల మంది ఆశాలకు ఫిక్స్‌డ్ వేతనంతో పాటు వీరికి రూ.18వేల వేతనమివ్వాలి. మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు హామీ నిచ్చిన వేతనం రూ.10వేలకు పెంచనేలేదు. ఐకెపి విఓఏలకు కనీస వేతనాలు పరిస్థితి కూడా అంతే. ఫీల్డ్ అసిస్టెంట్లకు పేస్కేల్ ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నది. 52 వేల మంది గ్రామ పంచాయితీ కార్మికులకు వేతనం పెంచలేదు. మున్సిపల్ కార్మికులకు పక్క రాష్ట్రం మాదిరిగా రూ.21వేలు ఇవ్వాలని డిమాండ్ చేసినా పట్టింపు కరువైంది. అలాగే యూనివర్సిటీలలో పనిచేస్తున్న టైమ్‌స్కేల్ ఉద్యోగుల పర్మినెంట్ గురించి ఆలోచించడం లేదు. రాష్ట్ర ప్రభుత్వంపై ఎటువంటి భారం లేని ప్రయివేటు ఇంజనీరింగ్ కాలేజీల నాన్‌టీచింగ్ స్టాఫ్‌కు పిఆర్‌సి వర్తింపజేస్తూ ఉత్తర్వులు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నది. వేలాదిమంది సర్వశిక్షా అభియాన్ ఉద్యోగులు, స్కూల్ స్వీపర్లు, ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ, గురుకుల కార్మికులు, కస్తూర్బా గాంధీ, మోడల్ స్కూల్స్ ఉద్యోగులకు నెల నెలా జీతాలు చెల్లిస్తూ ఉద్యోగ భద్రత కల్పించాల్సి ఉంది.

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో కీలకపాత్ర పోషిస్తున్న విద్యుత్ రంగంలోని 23 వేల మంది ఆర్టిజన్ల సర్వీసులను జూనియర్ లైన్‌మెన్లుగా కన్వర్షన్ ఇవ్వాలని జెఏసిగా పోరాడుతున్నది. టీజీఎస్ఆర్టీసీలోని ఉద్యోగులకు పనిభారం పెరిగింది. మహాలక్ష్మి పథకం వల్ల మహిళలకు ఉపయోగపడినా బస్సుల సంఖ్య పెంచకపోవడం, ఉద్యోగులను రిక్రూట్ చేసుకోకపోవడంతో తీవ్ర ఇబ్బంది ఎదురవు తున్నది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నియంతృత్వ ధోరణి వల్ల ఉద్యోగ సంఘాలకు ప్రాతినిధ్యం లేకుండా పోయింది. ఆర్టీసీలో ఎన్నికలు వెంటనే నిర్వహించాలనే డిమాండ్ రోజురోజుకూ పెరుగుతోంది. తెలంగాణకు ఆదాయాన్ని సమకూర్చే నల్ల బంగారం (బొగ్గు) ఉత్పత్తి చేస్తున్న సింగరేణి సంస్థకు కొత్త బొగ్గు బావులు సాధించకుండా, వాటి కోసం కేంద్రంతో పోరాడకుండా లోపాయికారిగా వ్యవహరిస్తున్నది.



తెలంగాణ బొగ్గు సింగరేణి హక్కు. కేంద్రం వేలంపాటలను వ్యతిరేకించడం లేదు. రాబోయే పదేండ్లలో సింగరేణి పూర్తిగా ప్రయివేటీకరణ అయ్యే ప్రమాదమున్నది. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సింగరేణి ఉద్యోగుల సభలో పాల్గొని సొంతింటి కల నెరవేరుస్తామన్నారు. కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని చెప్పారు. అలవెన్సులపై ఇన్‌కమ్‌టాక్స్‌ను కోలిండియా మాదిరిగా సింగరేణి ఉద్యోగులను రీయంబర్స్‌మెంట్ చేస్తామన్నారు. వీటిన్నింటిని 'ప్రజా పాలన'లోనే మర్చిపోయారు.

అసంఘటిత రంగంలోని భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ మండలిలోని వందల కోట్ల రూపాయలు కార్మికుల కోసం కాకుండా ఇతర అవసరాలకు వాడుతున్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం ఖర్చు చేయాలి. ప్రయివేట్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్‌కు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయలేదు. ఐదు లక్షల మంది హమాలీలకు కూడా వెల్ఫేర్ బోర్డు లేదు. కార్మిక సంక్షేమ నిధి రుసుము యాజమాన్యం వాటా కనీసం రూ.వందలకు ఆదుకోవాల్సి ఉంది. పవర్‌లూమ్, హ్యాండ్‌లూమ్ వర్కర్స్ ఐదు లక్షల వరకు ఉంటారు. వీరి సబ్సిడీలు, కూలీరేట్లు పెంచడం లేదు. నెలకు 26 రోజులు పని కల్పించాలి. రాష్ట్రంలో ఏడు లక్షల మందిలో నాన్‌పీఎఫ్ సమస్య పరిష్కరించాలి. అందరికీ జీవనభృతినివ్వాలి.మరో కీలక సమస్యను కాంగ్రెస్ సర్కార్ విస్మరించింది. తన పెట్టుబడిదార్ల సభ్యత్వాన్ని చాటుకున్నది.

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో కీలకపాత్ర పోషిస్తున్న విద్యుత్ రంగంలోని 23 వేల మంది ఆర్టిజన్ల సర్వీసులను జూనియర్ లైన్‌మెన్లుగా కన్వర్షన్ ఇవ్వాలని జెఏసిగా పోరాడుతున్నది. టీజీఎస్ఆర్టీసీలోని ఉద్యోగులకు పనిభారం పెరిగింది. మహాలక్ష్మి పథకం వల్ల మహిళలకు ఉపయోగపడినా బస్సుల సంఖ్య పెంచకపోవడం, ఉద్యోగులను రిక్రూట్ చేసుకోకపోవడంతో తీవ్ర ఇబ్బంది ఎదురవు తున్నది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నియంతృత్వ ధోరణి వల్ల ఉద్యోగ సంఘాలకు ప్రాతినిధ్యం లేకుండా పోయింది. ఆర్టీసీలో ఎన్నికలు వెంటనే నిర్వహించాలనే డిమాండ్ రోజురోజుకూ పెరుగుతోంది. తెలంగాణకు ఆదాయాన్ని సమకూర్చే నల్ల బంగారం (బొగ్గు) ఉత్పత్తి చేస్తున్న సింగరేణి సంస్థకు కొత్త బొగ్గు బావులు సాధించకుండా, వాటి కోసం కేంద్రంతో పోరాడకుండా లోపాయికారిగా వ్యవహరిస్తున్నది. తెలంగాణ బొగ్గు సింగరేణి హక్కు, కేంద్రం వేలంపాటలను వ్యతిరేకించడం లేదు.

ప్రజాపాలన పేరిట ప్రభుత్వం ప్రజావాణిని నిర్వహిస్తున్నది. అధికారంలోకి వచ్చిన రోజే ప్రగతి భవన్ గేట్లు కూలగొట్టింది. కానీ ప్రజాస్వామ్యం కనబడటం లేదు. సమ్మెలను నిషేధిస్తున్నది. పోరాటాల పట్ల కఠిన వైఖరి అవలంభిస్తున్నది. ఇటీవల లగచర్ల ఫార్మా బాధితులు, దామగుండం ప్రాజెక్ట్ నిరసనకారులు, దిలావర్‌పూర్ ఇథనాల్ పరిశ్రమను రద్దు చేయాలని జరిగిన పోరాటం అణచివేయడానికి తీవ్రంగా ప్రయత్నం చేసింది. ప్రజల తిరుగుబాటుతో కొన్నింటిలో వెనక్కి తగ్గడం అనివార్యమైంది. రాష్ట్రంలో పేదలు ఇండ్ల స్థలాల కోసం గుడిసెలు వేసుకుంటే నేటికీ పట్టాలివ్వాలని స్పష్టంగా ఉత్తర్వులివ్వలేదు. గృహలక్ష్మి పథకంతో పాటు ఆరు గ్యారంటీలు అమలు పట్ల నేటికీ స్పష్టత లేదు. రాష్ట్రంలో రైతు, కూలీ సమస్యల పరిష్కారంలో పారదర్శకత లేదు. వ్యవ సాయ కూలీలు, కౌలు రైతుల రక్షణ గురించి పట్టింపు లేదు. మధ్యతరగతి ప్రజల్లోనూ అసంతృప్తి పెరుగుతున్నది.

రాష్ట్రంలో 1.20 కోట్ల మందికి వర్తించే 73 షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్స్ కనీస వేతనాలు పెంచకుండా సవరించి మోసం చేసింది. 2024 జనవరి 30న 73 జీఓలు ఇస్తూ పాత బేసిక్, డిఏలను కలిపి "కొత్త సీసాలో పాత సారా" మాదిరి వేతనాలు నిర్ణయించింది. కనీస వేతనాల సలహా మండలి వేయకుండా చైర్మన్‌ను నియమించడం విడ్డూరం. ఒక వర్కర్స్ పాలసీ అంటూ ఏమీలేదు. పెట్టుబడిదారులకు అన్నిరకాల రాయితీలిస్తూ గత ప్రభుత్వ విధానాల్ని కొనసాగిస్తున్నది. పారిశ్రామిక కార్మికుల హక్కులు కాపాడటం లేదు. నాలుగు లేబర్ కోడ్‌లను వ్యతిరేకించడం లేదు. వలస కార్మిక చట్టం అమలు ఊసే లేదు.

ప్రజాపాలన పేరిట ప్రభుత్వం ప్రజావాణిని నిర్వహిస్తున్నది. అధికారంలోకి వచ్చిన రోజే ప్రగతి భవన్ గేట్లు కూలగొట్టింది. కానీ ప్రజాస్వామ్యం కనబడటం లేదు. సమ్మెలను నిషేధిస్తున్నది. పోరాటాల పట్ల కఠిన వైఖరి అవలంభిస్తున్నది. ఇటీవల లగచర్ల ఫార్మా బాధితులు, దామగుండం ప్రాజెక్ట్ నిరసనకారులు, దిలావర్‌పూర్ ఇథనాల్ పరిశ్రమను రద్దు చేయాలని జరిగిన పోరాటం అణచివేయడానికి తీవ్రంగా ప్రయత్నం చేసింది. ప్రజల తిరుగుబాటుతో కొన్నింటిలో వెనక్కి తగ్గడం అనివార్యమైంది. రాష్ట్రంలో పేదలు ఇండ్ల స్థలాల కోసం గుడిసెలు వేసుకుంటే నేటికీ పట్టాలివ్వాలని స్పష్టంగా ఉత్తర్వులివ్వలేదు. గృహలక్ష్మి పథకంతో పాటు ఆరు గ్యారంటీలు అమలు పట్ల నేటికీ స్పష్టత లేదు. రాష్ట్రంలో రైతు, కూలీ సమస్యల పరిష్కారంలో పారదర్శకత లేదు. వ్యవ సాయ కూలీలు, కౌలు రైతుల రక్షణ గురించి పట్టింపు లేదు. మధ్యతరగతి ప్రజల్లోనూ అసంతృప్తి పెరుగుతున్నది.

ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ఏడాది పాలనలో కార్మిక రంగం పట్ల ప్రదర్శిస్తున్న వివక్షను ప్రభుత్వం ఆత్మవిమర్శ చేసుకోవాలి. అంబానీ, ఆదానీ, టాటా, బిర్లా లాంటి బడాపెట్టుబడిదారుల స్వప్రయోజనాలు, కాంట్రాక్టర్ల లాభాలకన్నా రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడం కోసమే కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకొచ్చారన్నది గమనంలో పెట్టుకోవాలి. ఏడాదికాలంలోనే ప్రజల్లో ఎందుకింత వ్యతిరేకత వచ్చిందనేది విషయాన్ని కూడా సమీక్షించుకోవాలి. ప్రధానంగా కార్మికవర్గాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించడమే ప్రధాన కారణమని గుర్తెరగాలి. ఇకనైనా కార్మిక,కర్షక వర్గాలకు న్యాయం చేసే విధంగా నిర్ణయాలు తీసుకుని అమలు చేయాలి. అదే అసలు సిసలైన 'ప్రజాపాలన' అనిపించుకుంటుంది.

చావడానికేనా...ఈ చదువులు?

'రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ కేసులు పెరుగుతున్నాయి. ఇటీవల కాలంలో వరుస ఘటనలు జరుగుతున్నా అధికారులు మొద్దు నిద్రపోతున్నారా?' అంటూ రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ప్రభుత్వాన్ని మందలించే స్థితికి విద్యా వ్యవస్థ చేరింది. సాక్షాత్తూ రాష్ట్ర ముఖ్యమంత్రే 'విద్యార్థులకు పోషకాహారం అందించడంలో రాజీపడే ప్రసక్తే లేదని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం' అని ఇటీవల ప్రకటించారు. ఆయనే కాదు,రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధికారులూ ఘటన జరిగిన ప్పుడు హడావుడి చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రకటించడం నిత్యకృత్యమైంది. ఆ తర్వాత షరామామూలే.



టి. నాగరాజు
9490098292

ఆర్థిక స్థోమత లేనివారు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల్లో చేర్పిస్తారు. అక్కడైనా వారికి కడుపునిండా తిండి, నాణ్యమైన విద్య, భవిష్యత్తుకు భరోసా అందుతుందని వారి ఆశ. కానీ, గురుకులాలు, పాఠశాలల్లో ఫుడ్ పాయిజన్ వల్ల తమ పిల్లలు ఆస్పత్రుల పాలయ్యారని తెలియగానే ఎక్కడో స్వగ్రామాల్లో కూలోనాలో చేసుకుని బతికే తల్లిదండ్రులు ఎంత వేదనకు గురవుతారో చెప్పనక్కర్లేదు. వారి స్థానంలో ఉండి ఒక్కసారి ఆలోచిస్తేనే కడుపు తరుక్కుపోతోంది. పేద విద్యార్థులు చదువుకుంటున్న ఈ విద్యాసంస్థల పట్ల పాలకులు తమ బాధ్యతను మరచిపోతున్నారని చెప్పడానికి ఫుడ్‌పాయిజన్ ఘటనలు నిదర్శనం. ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నుండి రాష్ట్రంలో ఇలాంటివి అనేకం వెలుగుచూశాయి. ఈ ఏడాదిలోనే 38 సార్లు ఫుడ్ పాయిజన్ కేసులు నమోదయ్యాయి. నలుగురు విద్యార్థులు చనిపోయారు. 938 మంది విద్యార్థులు ఆస్పత్రుల్లో చేరారు. జగిత్యాల, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్‌నగర్, వనపర్తి, ఖమ్మం, నారాయణపేట, కరీంనగర్, కుమురం భీం, మంచిర్యాల, నిర్మల్, ఆదిలాబాద్, భువనగిరి జిల్లాల్లో అనేక ఘటనలు గురుకుల విద్యాసంస్థల్లో ఈ కాలంలో జరిగాయి. దీన్ని ప్రభుత్వం ఒక రాజకీయ అంశంగా కాకుండా ఉన్నత చదువుల కోసం వచ్చి పిట్టల్లాగా రాలిపోతున్న పేద విద్యార్థుల భవిష్యత్ గురించి ఆలోచించాలి. అసలెందుకు ఫుడ్ పాయిజన్ అవుతుంది? విద్యార్థుల ఆత్మహత్యలు ఎందుకు జరుగుతున్నాయో? తెలుసుకుని పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి లేదా? ఉంటే ఈ ఘటనలు పునరావృతం ఎందుకవుతున్నాయి.

కొత్తమెనూ అమలుపై పర్యవేక్షణేది?

2016 నుండి మెస్‌చార్జీలను గత సర్కార్ పెంచలేదు. రెండు నెలల క్రితం మెస్‌చార్జీలను ప్రస్తుత ప్రభుత్వం పెంచింది. ఈ పెంచిన ఛార్జీల ప్రకారం మెనూ అందుతుందా, లేదా అనే పర్యవేక్షణ అధికార యంత్రాంగంలో లేదు. గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల్లో కాంట్రాక్టులు తీసుకున్న వారు నాణ్యమైన వస్తువులు సరఫరా చేయడం లేదనే విమర్శలు అనేకం. ధరలు తక్కువగా ఉన్నవి, కుళ్లిపోయిన కూరగాయలు, పండ్లు అందిస్తున్నరనేది కూడా నిజం. పూర్తిస్థాయిలో మెనూ పాటించక పోవడం వలన తరచుగా ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతున్న మాట కూడా వాస్తవం. కేవలం ఘటన జరగ్గానే కొందర్ని బాధ్యులను చేస్తూ సస్పెన్షన్ చేస్తున్నది ప్రభుత్వం.ఈ అంశంపై మూలాల్లోకి వెళ్లకపోవడం విచారకరం. ఫుడ్ పాయిజన్ జరగటానికి నాణ్యమైన భోజనం అందకపోవడం ఒక్కటే కారణం కాదు. అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న గురుకులాల్లో పరిశుభ్రత లేకపోవడం, సరిపడా గదులు లేకపోవడం, అపరిశుభ్రమైన మూత్రశాలలు, మరుగుదొడ్లు, స్నానాలు చేయడానికి కూడా నీళ్లు దొరక్క అంటువ్యాధుల బారిన పడుతున్నారు విద్యార్థులు. కొంతమంది దీర్ఘకాల వ్యాధులతో బాధపడుతున్నారు. మరో పక్క చెత్తాచెదారం, పిచ్చి మొక్కలు, పాములు, తేళ్లకు నిలయాలుగా మారి అధ్వాన పరిస్థితిలో సంక్షేమవసతి గృహాలు నెట్టబడ్డాయి. ఇందులో వసతిపొందే విద్యార్థుల బతుకులకు మరీ భద్రత లేకుండా పోయింది. ఇన్ని సమస్యలున్నా సర్కార్ ఎందుకు దృష్టి పెట్టటం లేదని ప్రశ్నిస్తే సమాధానం ఉండదు.

అధిక సమయపాలన..మానసిక ఒత్తిడి



దీనికితోడు ఈ మధ్య గురుకులాల్లో తీసుకొచ్చిన అశాస్త్రీయమైన సమయపాలన విద్యార్థులను, ఉపాధ్యాయులను తీవ్ర మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నాయి. ఉపాధ్యాయులు సైతం పర్యవేక్షణ చేసే అవకాశం లేకుండా చేసేలా ఉదయం నుండి సాయంత్రం వరకు తీవ్ర ఒత్తిడితో ఉన్న పనిగంటల్ని అమలు చేయడంతో విద్యార్థులు మానసికంగా బలహీనంగా ఉండి ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. వీరికి చదువు భారమనే ఫీలింగ్ రాకుండా ధృఢంగా ఉంచేందుకు కౌన్సిలింగ్‌లు కూడా లేదు. దీంతో కొత్తగా చేరినవారు, చదువులో ఒత్తిడిని అధిగమించనివారు బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. ఈ ఆత్మహత్యల పరంపర ఓవైపు రాష్ట్రంలో కొనసాగుతుండగానే జగిత్యాల జిల్లా పెద్దాపూర్‌లో, కుమరం భీం జిల్లా వాంకిడిలో ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థులు మరణించడం శోచనీయం. ఇంటర్నేషనల్ స్థాయి విద్యను అందిస్తామన్న ప్రభుత్వం వీటి నిర్వహణను మాత్రం గాలికొదిలేసింది. రాష్ట్రంలో ఈ సమస్యలు పరిష్కరించడానికి, సమీక్షలు నిర్వహించడానికి విద్యాశాఖ మంత్రిని నియమించలేదు. స్వయంగా ముఖ్యమంత్రే ఈ శాఖను చూస్తున్నారు. అంటే, విద్యారంగం మరింత ఉన్నతమైన స్థితిలో ఉంటుందని ఎవరైనా ఆశిస్తారు.కానీ క్షేత్రస్థాయిలో చూస్తే ఫలితం శూన్యం. ఈ విద్యాశాఖ ఒక్కటే కాదు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ శాఖలకు మంత్రులు లేరు. మరి ఎవరు ఈ సంబంధిత శాఖలకు సంబంధించిన విద్యార్థులను పట్టించుకోవాలి, వీరి సమస్యల్ని ఎవరు తీర్చాలి? దీనికి ప్రభుత్వమే సమాధానం చెప్పాలి.

మధ్యాహ్న భోజనం విద్యార్థుల హక్కు

రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లోనూ ఈ ఘటనలు పెరుగుతున్నాయి. వారికి పెట్టే ఒక్కపూట భోజనం కూడా సరిగ్గా అందిం చడం లేదు. పాఠశాలల్లో ప్రవేశపెట్టిన మధ్యాహ్న భోజన పథకం ఎవరి దయా దాక్షిణ్యాలతో అమలు చేస్తున్నది కాదు. రాజకీయ నాయకులు ఓట్ల కోసం ప్రకటించే పథకం అంతకన్నా కాదు. అది విద్యార్థులు జీవించే హక్కులో భాగంగా వచ్చినదే. విద్యార్థుల ఆకలి తీర్చేందుకు మధ్యాహ్నభోజన పథకం తీసుకొచ్చామని చెబుతున్న పాలకులు, ఇదిఇది వారి హక్కు అని తెలుసుకోవడంలో విఫలమవుతున్నారు. రాష్ట్రంలో 27 వేలకు పైగా ప్రభుత్వ పాఠశాలలున్నాయి. వాటిలో 23లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. అందులో 80 శాతం వరకు విద్యార్థులు మధ్యాహ్న భోజన పథకంతో లబ్ధి పొందుతున్నారు. ఇంతమంది విద్యార్థుల ఆకలి తీర్చడానికి 52 వేల మందికి పైగా వంట కార్మికులు పనిచేస్తున్నారు. రాష్ట్రంలో మధ్యాహ్న భోజన పథకం అమలు, పర్యవేక్షణలో ఎన్నో సమస్యలు తలెత్తుతు న్నాయి. పాఠశాలల్లో మౌలిక వసతులైన వంటగదులు, వంట పాత్రలు, తాగునీరు లేని పాఠశాలలెన్నో ఉన్నాయి. పాఠశాలకు బియ్యం ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సరఫరా చేస్తే.. పప్పు, నూనె, కూరగాయలు, గుడ్లు వంటి వాటిని ఏజెన్సీవారు కొనుక్కొంటున్నారు.

వడ్డీకి తెచ్చి వండుతున్న కార్మికులు

ఇందుకోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 1నుంచి 5వ తరగతి చదివే ఒక్కో విద్యార్థికి రూ.5.70, 6-8వ తరగతి చదివే విద్యా ర్థులకు రూ.8.40, 9-10 తరగతులు చదివే విద్యార్థులకు రూ.10.40 కేటాయిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం 1 నుంచి 5వ తరగతి విద్యార్థులకు మొత్తం చెల్లిస్తున్నది. 6 నుంచి 8వ తరగతులు చదివే విద్యార్థులకు కేంద్రం 60 శాతం చెల్లిస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం చెల్లిస్తున్నది.9, 10 తరగతుల విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం మొత్తం చెల్లిస్తున్నది. విద్యార్థులకు వారానికి మూడు గుడ్లు ఇవ్వాలి. ఒక్కో గుడ్డు ధర మార్కెట్‌లో రూ.7 నుంచి 8 వరకు ఉన్నది. అయితే,

రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లోనూ ఈ ఘటనలు పెరుగుతున్నాయి. వారికి పెట్టే ఒక్కపూట భోజనం కూడా సరిగ్గా అందిం చడం లేదు. పాఠశాలల్లో ప్రవేశపెట్టిన మధ్యాహ్న భోజన పథకం ఎవరి దయా దాక్షిణ్యాలతో అమలు చేస్తున్నది కాదు. రాజకీయ నాయకులు ఓట్ల కోసం ప్రకటించే పథకం అంతకన్నా కాదు. అది విద్యార్థులు జీవించే హక్కులో భాగంగా వచ్చినదే. విద్యార్థుల ఆకలి తీర్చేందుకు మధ్యాహ్నభోజన పథకం తీసుకొచ్చామని చెబుతున్న పాలకులు, ఇదిఇది వారి హక్కు అని తెలుసుకోవడంలో విఫలమవుతున్నారు.

ఇందుకుగాను ప్రభుత్వం నెల నెలా బిల్లులు సరిగా చెల్లించకపోవడంతో వంటకార్మికులే వడ్డీకి అప్పులు తెచ్చి ఆ ఖర్చులను భరిస్తున్నారు.ధరలు పెరగడం, జీతాలు సమయానికి రాకపోవడం వంటి సమస్యలతో నాణ్యమైన భోజనం అందించలేని పరిస్థితి కూడా ఓ కారణంగా కనిపిస్తోంది. వీటికి ప్రభుత్వం అధిక నిధులు కేటాయించాలి. అలాగే మధ్యాహ్న భోజనాన్ని స్వచ్ఛంద సంస్థలకు, అక్షయపాత్ర లాంటి సంస్థలకు, సెంట్రలైజ్ కిచెన్‌కు ఇవ్వాలని చేస్తున్న ఆలోచనలు మానుకోవాలి. ప్రభుత్వమే నేరుగా ఈ బాధ్యతల్ని తీసుకుని నిర్వహించాలి.

ఈ ఘటనల నుండి ప్రభుత్వం ఇప్పటికైనా నివారణా చర్యలు తీసుకోవాలి. విద్యావ్యవస్థ బలోపేతానికి తగిన నిధులు కేటా యించడం, రోజువారీగా ప్రభుత్వం ఇస్తున్న మెనూ అమలయ్యేలా చూడటం, ఈ పర్యవేక్షణ కోసం అవసరమైతే ప్రత్యేకంగా అధికారులను నియమించడం చేయాలి. సంక్షేమ వసతిగృహాలు, గురుకులాల్లో సమస్యలు పరిష్కరించేందుకు చొరవ తీసుకోవాలి. బలహీన వర్గాలు చదువుతున్న ఈ విద్యాసంస్థలపై ప్రత్యేకంగా దృష్టి సారించకపోతే ఫుడ్ పాయిజన్ ఘటనలు భవిష్యత్తులోనూ పునరావృతమయ్యే ప్రమాదం ఉంది. ఇలాంటి ఘటనల వల్ల విద్యార్థులు చదువుకోవాలన్నా, వారి తల్లిదండ్రులు పాఠశాలల్లో చేర్పించాలన్నా సంశయించే పరిస్థితి వస్తుంది. విద్య అంటే బరువు కాదని, భవిష్యత్తుకు భరోసా అనే చైతన్యాన్ని సమాజానికి కలిగించాలి. దీనికి కావాల్సింది పాలకుల పర్యవేక్షణ, ప్రదర్శించాల్సింది చిత్తశుద్ధి.

యూఎస్‌ఏకు మాజీ ఐజీ ప్రభాకర్‌రావు అర్జీ

- ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో మలుపు

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్‌ట్యాపింగ్ కేసు మరో మలుపు తిరిగింది. ఈ కేసులో ప్రధాన నిందితుడైన ఎస్‌ఐబీ మాజీ ఐజీ ప్రభాకర్‌రావు తాజాగా అమెరికా ప్రభుత్వాన్ని రాజకీయ శరణు కోరారు. ఈ మేరకు అక్కడి ప్రభుత్వానికి అర్జీ పెట్టుకున్నారు. దీంతో ఇప్పటి వరకు అమెరికా నుంచి ప్రభాకర్‌రావు ను ఇంటర్‌పోల్ సహాయంతో రాష్ట్రానికి తీసుకొస్తారనే ఊహలకు తెరపడినట్టేనా అనే అనుమానాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. రాష్ట్రంలో ఫోన్‌ట్యాపింగ్ కేసు వెలుగు చూడకముందే మాజీ ఐజీ ప్రభాకర్‌రావుతో పాటు ఈ కేసులో మరో నిందితుడైన ఐ న్యూస్ సీఈఓ శ్రవణ్‌కుమార్‌లు అమెరికాకు వెళ్లిపోయారు.

ఒకవైపు, ఈ కేసులో నిందితులుగా చేర్చబడిన నలుగురు పోలీసు అధికారులను అరెస్ట్ చేసిన దర్యాప్తు అధికారులు.. మరోవైపు, అమెరికాకు వెళ్లిపోయిన మాజీ ఐజీ ప్రభాకర్‌రావు, శ్రవణ్ కుమార్‌ల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. వీరిద్దరు కూడా అమెరికాలో ఉన్నారనే సమాచారంతో ఇక్కడికి తీసుకు రావటానికి ఇంటర్‌పోల్ సహాయాన్ని కోరారు. ఒకపక్క, ఈ ప్రక్రియ సాగుతుండగానే ప్రభాకర్‌రావుకు చెందిన పాస్‌పోర్ట్‌ను రద్దు చేస్తూ రాష్ట్రంలోని ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం అమెరికాలోని న్యూ జెర్సీలో తన కుమారుడి వద్ద ప్రభాకర్‌రావు ఉన్నట్టు సమాచారం.

దీంతో తనకు అమెరికాలోని రాజకీయ శరణు ఇవ్వాలని కోరుతూ అక్కడి ప్రభుత్వానికి అర్జీ పెట్టుకున్నట్టు తెలిసింది. దీనిపై యూఎస్ ప్రభుత్వం ఏ విధంగా స్పందిస్తుందోననే ఉత్కంఠ రాష్ట్ర పోలీసు అధికారుల్లో నెలకొన్నది. అయితే, ఫోన్‌ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడైన ప్రభాకర్‌రావుతో పాటు శ్రవణ్ కుమార్‌లను తీసుకురావటానికి తమ ప్రయత్నా లు కొనసాగుతూనే ఉంటాయనీ, ఇందుకు అవసర మైన సహాయాన్ని విదేశాంగశాఖ అధికారుల నుంచి తీసుకుంటామని రాష్ట్ర పోలీసు అధికారులు తెలిపారు.

ఉద్యోగులకు రుణమాఫీ చేయాలి

- మంత్రి తుమ్మలకు టీజీవో వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉద్యోగులకు రైతు రుణమాఫీని పరిశీలించి తగు ఆదేశాలను జారీ చేయాలని టీజీవో కేంద్ర సంఘం ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును శుక్రవారం హైదరాబాద్‌లో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ఎ సత్యనారాయణ కలిసి వినతిపత్రం సమర్పించారు. చాలా మంది ఉద్యోగులు గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన పేద రైతు కుటుంబాలకు చెందిన వారేనని తెలిపారు.

వారి జీవనోపాధి వ్యవసాయ ఆదాయంపై ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు. వ్యవసాయ పెట్టుబడుల కోసం బ్యాంకులు, ప్రభుత్వ రుణాలను తీసుకున్నారని వివరించారు. తక్కువ వేతనం పొందే ఉద్యోగులు, అసిస్టెంట్ క్యాడర్, క్లాస్-4 ఉద్యోగులకు పంట రుణాల మాఫీ సమస్యను పరిష్కరించాలని కోరారు. అర్హత, దరఖాస్తుల ప్రక్రియ కోసం మార్గదర్శకాలను ప్రభుత్వం విడుదల చేయాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగి కావడం వల్ల ఆ కుటుంబం రుణాలను మాఫీపై ప్రభావం చూపడం వల్ల ఆ కుటుంబంలో వివాదాలకు దారితీస్తుందని తెలిపారు.

ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

రాష్ట్రంలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిం చాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి టీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ఎ సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు. పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని కోరారు. ఈహెచ్‌ఎస్‌ను పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. 317 జీవో బాధితుల సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని పేర్కొన్నారు.

హైదరాబాద్ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిలో

అధిక ధరలకు మందుల అమ్మకం

డీసీఏ దాడుల్లో పట్టివేత



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హైదరాబాద్ మలక్‌పేట జడ్జెస్ కాలనీలో ఉన్న హైదరాబాద్ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిపై డ్రగ్ కంట్రోల్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో సదరు ఆస్పత్రిలో అధిక ధరలకు మందులను విక్రయి స్తున్నట్టు గుర్తించారు. బిల్లులను, మందులను స్వాధీనం చేసుకుని ఎసెన్షియల్ కమాడిటీస్ యాక్ట్, 1955, డ్రగ్స్ (ప్రైస్ కంట్రోల్) ఆర్డర్, 2013 కింద కేసు నమోదు చేశారు. జోఫర్ ఇంజెక్షన్‌తో పాటు ఏడు రకాల మందులను నిర్దేశించిన ధర కన్నా ఎక్కువగా అమ్మినట్టు సేల్స్ బిల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. మందులను విక్రయిస్తున్న మెడికల్ షాపు ఆ ఆస్పత్రి ప్రాంగణంలోనే ఉన్నది. విశ్వసనీయ సమాచారం మేరకు హన్మకొండ ఎల్కతుర్తి మండలం, గోపాలపూర్ గ్రామంలో రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్ గా చెప్పు కుంటున్న నకిలీ వైద్యులు చిదురాల మార్కండేయ, శ్రీపతి మధుకర్ క్లినిక్కులపై అధికారులు దాడి చేశారు. డ్రగ్ లైసెన్స్ లేకుండా మందులను నిల్వ ఉంచినట్టు గుర్తించారు. చిదురాల నుంచి 25 రకాలు, శ్రీపతి నుంచి 17 రకాల మందులను స్వాధీనం చేసుకు న్నారు. వీటి విలువ రూ.27 వేలు. కేసు నమోదు చేసిన అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

ఫుడ్ లైసెన్స్ తీసుకుని తయారు చేసిన మెడ్ ఫోర్డ్-ఎక్స్‌టి టాబ్లెట్లను మెదక్ జిల్లాలో పట్టుకున్నారు. వీటిని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఐడీఏ ఉప్పల్, ఎల్.ఎస్.కాలనీలోని క్రియేటివ్ న్యూట్రిషన్స్ తయారు చేస్తున్నది. ఉత్తరాఖండ్‌లోని టెస్కో ఫార్మా మార్కెటింగ్ చేస్తున్నది. డ్రగ్‌లైసెన్స్ కింద మాత్రమే దీనిని ఉత్పత్తి చేయాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. కంటి ఇన్ఫెక్షన్లకు చికిత్సకంటూ తప్పుడు ప్రచారం చేస్తూ అమ్ముతున్న సాఫ్ట్ మైసిటిన్ క్లోరంఫెనికాల్ ఐ ఆయింట్‌మెంట్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. దీనిని రంగారెడ్డి జిల్లాలోని బాలాపూర్ మండలం, జిల్లెలగూడ గ్రామంలోని ఒక మెడికల్ షాపులో పట్టుకున్నారు.

మాలలంటే ఎందుకంత చులకనా?

మా సంఖ్యను తక్కువ చేసి చూపెడతారా?

- మాల, మాదిగలకు సమానవకాశాలొచ్చాయి
- దుష్ప్రచారాలు తిప్పికొట్టేందుకే మాలల సింహగర్జన : కాంగ్రెస్ ఎమ్మెల్యే గడ్డం వివేక్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మాలలంటే చులకనగా చూస్తూ రాష్ట్రంలో వారి సంఖ్యను తక్కువ చేసి చూపిస్తున్నారని చెన్నూరు కాంగ్రెస్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉమ్మడి రిజర్వేషన్లలో మాలలకు ఎక్కువ అవకాశాలు, మాదిగలకు తక్కువ అవకాశా లొచ్చాయనే వాదన సరికాదన్నారు. మాలలకు, మాదిగలకు రాష్ట్రంలో సమాన అవకాశాలొచ్చాయని చెప్పారు. మాలలపై సమాజంలోకి పంపించిన దుష్ప్రచారాన్ని తిప్పికొట్టేం దుకే డిసెంబర్ 1న హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో మాలల సింహ గర్జన ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు జి.చెన్నయ్యతో కలిసి ఆయన మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఆర్టికల్ 341 ప్రకారం ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకి స్తున్నామని తెలిపారు. కుల వివక్ష లేదని సుప్రీంకోర్టు పేర్కొందనీ, సమాజంలో ఇంకా కులవివక్ష ఉందని చెప్పారు. క్రిమిలేయర్ కు వ్యతిరేకంగా తాము పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎక్కువ పోస్టులు మాలలకే వస్తున్నాయంటూ తప్పుడు ప్రచారం మానుకోవాలని కోరారు. అందుకే ఆత్మగౌరవం కోసం తమ పోరాట మని తెలిపారు. కులవివక్ష, ఆర్థిక వెనుకబాటు ఒక్కటి కాదని రాజ్యాంగంలో అంబేద్కర్ పేర్కొన్నారని గుర్తు చేశారు. జనాభా ఆధారంగా రిజర్వేషన్లు ఇవ్వాలనీ ఎక్కడా లేదనీ, దళితుల్లో విభజన తెచ్చే ప్రయత్నాలు చేయొద్దని కోరారు. రాజ్యాంగంలో దళితులందరిని కులవివక్ష ఎదుర్కొనేవారిగానే పేర్కొన్నారే తప్ప వేరు వేరుగా కాదని గుర్తుచేశారు. ప్రభుత్వం సేకరిస్తున్న వివరాలు వచ్చాక, మాలల సంఖ్యపై అందరికి ఒక స్పష్టత వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తమ కుటుంబంలో ముగ్గురికి ప్రజా ప్రతినిధులు గా అవకాశాలు రావడంపై వస్తున్న విమర్శలను వివేక్ తిప్పికొట్టారు. ప్రజలు కోరుకుంటున్నందునే ముగ్గురం గెలిచామని తెలిపారు. పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లో మాదిగలను తాము అణచివేస్తున్నామన్న దాంట్లో వాస్తవం లేదనీ, ఆ జిల్లాల్లో వారు తమతో సఖ్యతతో ఉన్నారని చెప్పారు. తనను సస్పెండ్ చేయాలని కాంగ్రెస్‌నేత సంపత్ కుమార్ డిమాండ్ చేసిన తర్వాత తాను ఆయనతో మాట్లాడినట్టు తెలిపారు. పార్టీకి వ్యతిరేకంగా తాను ఎక్కడా మాట్లాడలేదని స్పష్టం చేశారు. పైపెచ్చు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేకు వ్యతిరేకంగా మాట్లాడిన వారున్నారని చెప్పారు.

నేటి వామపక్ష విద్యార్థి సంఘాల బడుల బంద్‌కు డీవైఎఫ్ఐ మద్దతు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వామపక్ష విద్యార్థి సంఘాల అధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా శనివారం తలపెట్టిన ప్రభుత్వ పాఠశాలల బంద్‌కు భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) మద్దతు ప్రకటించింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, కార్యదర్శి ఆనగంటి వెంకటేశ్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో వరుసగా జరుగుతున్న ఫుడ్ పాయిజన్ ఘటనలు, విద్యార్థుల మరణాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తక్షణమే సమీక్షా సమా వేశాన్ని ఏర్పాటు చేసి తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు, హాస్టళ్లలో వరుస ఘటనలు జరుగుతున్నా అధికారు లపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదని విమర్శించారు. మధ్యాహ్న భోజనానికి ప్రస్తుతం ప్రభుత్వం ఇస్తున్న నిధులు సరిపోవడం లేదని పేర్కొన్నారు. నిధులు పెంచాలని కోరారు. సంక్షేమ వసతి గృహాలు, గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలో ప్రధానంగా జీసీసీ ద్వారా నాసిరకం సరుకులు సరఫరా చేస్తున్నారని తెలిపారు. జీసీసీపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. సరుకుల సరఫరాలో నిర్లక్ష్యం చేస్తున్న జీసీసీ మేనేజర్లపై చర్యలు తీసుకో వాలని కోరారు. పెంచిన మెస్, కాస్మోటిక్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని తెలిపారు.

టెన్త్‌లో మార్పులు ఈ విద్యాసంవత్సరం అమలు చేయొద్దు

- గ్రేడింగ్ స్థానంలో మార్కులతో అసమానతలు పెరిగే ప్రమాదం
- ప్రభుత్వ నిర్ణయాన్ని వాయిదా వేయాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పదో తరగతి పరీక్షల్లో రాష్ట్ర ప్రభుత్వం చేసిన మార్పులను ప్రస్తుత విద్యాసంవత్సరంలో అమలు చేయొద్దని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. వార్షిక పరీక్షలకు 90 రోజుల ముందు నిర్ణయించడం వల్ల విద్యార్థులు తీవ్ర గందరగోళం చెందే అవకాశముందని తెలిపింది. ఈ మేరకు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, కార్యదర్శి టి నాగరాజు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పరీక్షల పద్ధతిలో ఎలాంటి నిర్ణయం తీసుకున్నా వచ్చే విద్యాసంవత్సరం నుంచి అమలు చేస్తే విద్యార్థులు ఆ రూపంలోనే సన్నద్ధం కావడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. విద్యార్థులను పరీక్షల ముందు ఇలాంటి గందరగోళం సృష్టించకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. మార్కులను తీసుకుని వచ్చి జీపీఏను రద్దు చేస్తామంటూ ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. ఈ మార్పుల వల్ల గ్రేడింగ్ స్థానంలో మార్కులను తీసుకురావడం వల్ల విద్యార్థుల్లో అసమానతలు పెరిగే అవకాశముంటుందని పేర్కొన్నారు. మార్కుల వేటలో విద్యార్థులు పోటీపడి మార్కులు, ర్యాంకుల కోసం ప్రయివేట్, కార్పొరేట్ విద్యా సంస్థల చుట్టూ విద్యార్థులు వెళ్లే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం విద్యా సంస్థలు కూడా ఈ మార్కుల వేటలో నష్టపోయే అవకాశముంటుందని వివరించారు. విద్యార్థులను గందరగోళపరిచే నిర్ణయాలు కాకుండా ఎఫ్ఏ-1, ఎఫ్ఏ-2, ఎస్ఏ-1 పరీక్షలు రాశారని తెలిపారు. వార్షిక పరీక్షలను వేరే పద్ధతిలో రాస్తే ఇబ్బందులు ఎదురవుతాయని పేర్కొన్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఇప్పుడున్న విధానంలోనే పరీక్షలను నిర్వహించాలని సూచించారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి పరీక్షల విధానంలో మార్పులను అమలు చేయాలని కోరారు.

ఉపసంహరించాలి : ఏఐఎస్ఎఫ్

పదో తరగతి పరీక్షల్లో ప్రభుత్వం చేసిన మార్పుల నిర్ణయాన్ని ప్రస్తుతం ఉపసంహరించుకోవాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠరెడ్డి, కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గ్రేడింగ్ స్థానంలో మార్కుల విధానాన్ని తేవడం వల్ల విద్యార్థులపై ఒత్తిడి పెరుగుతుందని తెలిపారు. మార్కులు, ర్యాంకుల వేధింపులు ఎక్కువవు తాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆకస్మాత్తుగా నిర్ణయాలు చేయడం సరైంది కాదని తెలిపారు. కొత్త నిర్ణయం తీసుకునే ముందు విద్యావేత్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థు లతో చర్చించాలని కోరారు. ఈ నిర్ణయాన్ని ప్రస్తుత విద్యా సంవత్సరానికి వాయిదా వేసుకోవాలని సూచించారు. విద్యార్థులు ఇబ్బందుల్లేకుండా నిర్ణయాలు చేయాలని తెలిపారు.

టర్కీ - తెలంగాణ మధ్య ద్వైపాక్షిక సంబంధాలు

- మంత్రి దామోదర రాజనర్సింహ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

టర్కీ - తెలంగాణ మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలపడాలని రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆకాంక్షించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయంలో ఇండియాలోని టర్కీ రాయబారి ఫిరాట్ మంత్రితో మర్యాదపూ ర్వకంగా సమావేశమయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు ఎంతో ప్రాధాన్యతనిస్తున్నదని తెలిపారు. 34 ప్రభుత్వ మెడికల్ కళాశాలలు, 28 నర్సింగ్ కళాశాలలు, పారామెడికల్ కాలేజీలు వైద్యవిద్యనందిస్తున్నాయని చెప్పారు. పారామెడికల్ కళాశాలలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. 74 ట్రామా కేర్ సెంటర్ల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు వెల్లడించారు. ఈ సమావేశంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ ప్రభుత్వ కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలకు తోకరా

ఇథనాల్‌పై బీఆర్ఎస్ ఇష్టారాజ్యం

- స్థానిక సంస్థలకు మోసం
- యథేచ్ఛగా మార్గదర్శకాల ఉల్లంఘన

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

ఇథనాల్ కంపెనీకి అనుమతుల వ్యవహారంలో బీఆర్ఎస్ ప్రభుత్వం స్థానిక ప్రజానీకాన్ని నిలువు నా మోసం చేసిందనే ప్రచారం ప్రభుత్వ వర్గాల్లో జరుగుతున్నది. పర్యావరణ శాఖ ఇచ్చిన అనుమతుల ను ఉల్లంఘించి నిబంధనలను తుంగలో తొక్కినట్టు గా తెలుస్తోంది. నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్‌లో కేంద్ర ప్రభుత్వం ఫ్యూయల్ ఇథనాల్‌కు అనుమతి ఇస్తే, దాన్ని పట్టించుకోకుండా ఇథనాల్, ఎక్స్‌ట్రా న్యూటల్ ఆల్కహాల్, ఇండస్ట్రియల్ స్పిరిట్స్, అబ్జల్యూట్ ఆల్క హాల్ తదితర ఉత్పత్తులకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం అనుమతి ఇచ్చిందనే విమర్శలు వస్తు న్నాయి. ఫ్యూయల్ ఇథనాల్ సాకు చూపించి ఏకంగా ప్రజాభిప్రాయ సేకరణ లేకుండానే మినహాయింపు పొందేందుకు ఈ కంపెనీ అడ్డదారులు తొక్కింది. అప్పటి ప్రభుత్వం సదరు కంపెనీకి అనుకూలంగా మంత్రివర్గంలోనే అడ్డగోలు నిర్ణయాలు తీసుకుని అమలుచేసినట్టుగా ప్రచారం జరుగుతున్నది. కేంద్రం ఇచ్చిన పర్యావరణ అనుమతి ప్రకారం అక్కడి స్థానిక సంస్థలైన గ్రామ పంచాయతీ లేదా మున్సిపాలిటీ నుంచి ఈ కంపెనీ నిరభ్యంతర పత్రం (ఎన్‌వోసీ) తీసుకోవటం తప్పనిసరి. కానీ పీఎంకే డిస్టిలేషన్స్ ప్రయివేటు లిమిటెడ్ కంపెనీ స్థానికంగా అనుమతి తీసుకోకుండానే కాంపౌండ్ వాల్ నిర్మించింది. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం అండ దండల నేపథ్యంలో పర్యావరణ అనుమతుల నిబం ధనలను యథేచ్ఛగా ఉల్లంఘించింది. ఈ వ్యవహా రాంలో మాజీ సీఎం కేసీఆర్ చురుగ్గా వ్యవహరిం చారని సమాచారం. రెడ్‌జోన్‌లో ఉన్నప్పటికీ, అత్యవసరంగా అనుమతులు ఇవ్వడం ద్వారా స్థానిక ప్రజల్లో వ్యతిరేకత వ్యక్తమవుతున్నది.

లెటర్ ఆఫ్ ఇండెంట్

2022 అక్టోబరులో 600 లక్షల లీటర్ల ఇథనాల్ / ఎక్స్ట్రా న్యూట్రల్ ఆల్కహాల్/ ఇండస్ట్రియల్ స్పిరిట్స్ / అబ్సల్యూట్ ఆల్కహాల్ తయారీకి రాష్ట్ర ప్రభుత్వం లెటర్ ఆఫ్ ఇండెంట్ జారీ చేసింది. అప్ప టి ప్రభుత్వం రాష్ట్ర కేబినేట్ ఆమోదం లేకుం డానే అత్యవసరం పేరిట ఆదేశాలిచ్చింది. 2022 డిసెం బర్‌లో కేబినెట్ ఈ నిర్ణయాన్ని ర్యాటిఫై చేసింది.

పర్యావరణ అనుమతి

ఇథనాల్ తయారీకి కేంద్ర ప్రభుత్వం పర్యావరణ అనుమతి తీసుకోవటం తప్పనిసరి.ఇథనాల్ / ఎక్స్ట్రా న్యూట్రల్ ఆల్కహాల్ / ఇండస్ట్రియల్ స్పిరిట్స్ / అబ్సల్యూట్ ఆల్కహాల్ తయారీకి పీఎంకే డిస్టిలెషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ లెటర్ ఆఫ్ ఇండెంట్ తీసుకుంది. కానీ కేంద్ర పర్యావరణ శాఖకు "ఫ్యూయల్ ఎథనాల్" కోసమే దరఖాస్తు చేసింది. అక్కడ ప్రతిపాదించిన 300 సామర్థ్యం మొత్తం "ఫ్యూయల్ ఎథనాల్" తయారీకేనని కంపెనీ స్వీయ ధ్రువీకరణ పత్రం సమర్పించింది.

ప్రజాభిప్రాయ సేకరణ చేయలేదు

కంపెనీ సమర్పించిన స్వీయ ధ్రువీకరణ ఆధారంగా ఈ ఫ్యాక్టరీ బీ2 కేటగిరీకి వస్తుందనీ, ప్రజాభిప్రాయ సేకరణ నుంచి మినహాయించారు.

మరోసారి ఎల్‌వోఐ

2023, ఫిబ్రవరి 24న కేంద్ర పర్యావరణ శాఖ "ఫ్యూయల్ ఇథనాల్" ఉత్పత్తికి మాత్రమే అనుమతి ఇచ్చినప్పటికీ, అప్పటి రాష్ట్ర ప్రభుత్వం 2023 ఏప్రిల్ ఒకటిన ఈ ఫ్యాక్టరీకి ఇచ్చిన లెటర్ ఆఫ్ ఇండెంట్లో ఫ్యూయల్ ఇథనాల్‌కే పరిమితం కాలేదు. మిగతా ఉత్పత్తులన్నీ జోడించిన లెటర్ ఆఫ్ ఇండెంట్ మరోసారి ఇచ్చింది.

లైసెన్స్ కోసం దరఖాస్తు

కేంద్రం పర్యావరణ శాఖ కేవలం "ఫ్యూయల్ ఇథనాల్" ఉత్పత్తికి మాత్రమే అనుమతి ఇచ్చింది. కానీ పీవోకే కంపెనీ దానికి పరిమితం కాకుండా, కొత్త లెటర్ ఆఫ్ ఇండెంట్‌ను చూపించి 2023 జూన్ ఏడున ఇథనాల్ / ఎక్స్ట్రా న్యూట్రల్ ఆల్కహాల్/ ఇండస్ట్రియల్ స్పిరిట్స్ / అబ్సల్యూట్ ఆల్కహాల్ ఉత్పత్తుల తయారీ లైసెన్స్‌కు దరఖాస్తు చేసుకుంది.

పర్యావరణ నిబంధనల ఉల్లంఘన

పర్యావరణ అనుమతి ప్రకారం అక్కడి స్థానిక సంస్థలైన గ్రామ పంచాయతీ లేదా మున్సిపాలిటీ నుంచి నిరభ్యంతర పత్రం (ఎన్‌వోసీ) తీసుకోవటం తప్పనిసరి. కానీ పీఎంకే డిస్టిలేషన్స్ ప్రయివేటు లిమిటెడ్ కంపెనీ స్థానికంగా అనుమతి తీసుకోకుం డానే కాంపౌండ్ వాల్ నిర్మించింది. పర్యావరణ అనుమతుల మార్గదర్శకాలను పక్కనబెట్టింది. ఇష్టానుసారం వ్యవహరించింది.

నీటి అనుమతి

ప్రభుత్వం ఇచ్చిన లెటర్ ఆఫ్ ఇండెంట్ ఆధారంగా 2023 జూన్ 15న ఇరిగేషన్ డిపార్టు మెంట్ ఆదిలాబాద్ చీఫ్ ఇంజినీర్ విభాగం నీటి కేటాయింపులకు అనుమతి ఇచ్చింది. అలాగే 2023 డిసెంబరు ఏడుకు ముందే ఈ కంపెనీకి అనుమతులన్నీ జారీ అయ్యాయి.

కేంద్ర ఓబీసీ జాబితాలో లేని కులాలను చేర్చాలి: బీసీ కమిషన్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల జాబితాలో ఉండి కేంద్ర ఓబీసీ జాబితాలో చేర్చని 40 కులాలను వెంటనే కేంద్ర జాబితాలో కలిపేలా చర్యలు తీసుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరాలని బీసీ కమిషన్ తీర్మానించింది. ఇటీవల పాత ఉమ్మడి జిల్లా కేంద్రాలలో జరిపిన బహిరంగ విచారణల్లో వచ్చిన వినతులను శుక్రవారం హైదరాబాద్‌లోని కమిషన్ కార్యాలయంలో సమీక్షిస్తూ ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర బీసీ జాబితాలో 130 కులాలు ఉండగా, కేంద్ర ఓబీసీ జాబితాలో రాష్ట్రానికి చెందిన 90 కులాలు మాత్రమే ఉన్నాయని తెలిపింది. ఆ జాబితాలో చేర్చబడని 40 కులాలను కేంద్ర జాబితాలో కలిపేందుకు రాష్ట్రం ప్రభుత్వం ఇదివరకే ప్రతిపాదనలు పంపినప్పటికీ, ఇంతవరకు కేంద్ర ప్రభుత్వం ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయలేదని పేర్కొన్నది.

తొలి విడతలో అక్టోబరు 28 నుంచి నవంబరు 2 వరకు, రెండో విడతలో నవంబరు 18 నుంచి 26 వరకు కమిషన్ బహిరంగ విచారణ జరిపిన విషయం తెలిసిందే. మరోవైపు, దొమ్మర, పిచ్చకుంట్ల, బుడబుక్కల, తమ్మలి తదితర కులాల పేర్లలో మార్పులను కోరుతూ వచ్చిన వినతులపట్ల సానుకూలంగా స్పందించిన కమిషన్ ప్రజాభిప్రాయ సేకరణ తరువాత ప్రభుత్వానికి తమ సిఫారసులు అందించాలని నిర్ణయించింది. ఈ విషయంలో ప్రజాభిప్రాయాలు కోరుతూ కమిషన్ ఒక నోటిఫికేషన్ జారీ చేసి నెల రోజుల పాటు అభిప్రాయాలను స్వీకరించనుంది. ఇంకా వివిధ అంశాలపై తగు పరిశీలనలు చేసి ప్రభుత్వానికి నివేదించాలని నిర్ణయిం చింది. అంతకుముందు బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఇ. శ్రీధర్ చైర్మెన్, సభ్యులతో భేటీ అయి వివిధ అంశాలపై చర్చించారు. కమిషన్ సమావేశం అనంతరం అక్బరుద్దీన్ నేతృత్వంలో ఎం.ఐ.ఎం ప్రజాప్రతినిధుల బృందం కమిషన్‌తో భేటీ అయి ముస్లింలలో వెనుకబడిన తరగతుల రిజర్వేషన్ల పెంపు తదితర అంశాలపై విజ్ఞాపన పత్రం సమర్పించారు.

పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలి

- టీఎన్జీవో అధ్యక్షులు జగదీశ్వర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలని టీఎన్జీవో అధ్యక్షులు మారం జగదీశ్వర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లో తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల సెంట్రల్ ఫోరమ్ రాష్ట్రస్థాయి కార్యవర్గ సమావేశాన్ని ఈ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సందిల బలరాం అధ్యక్షతన నిర్వహించారు. జగదీశ్వర్ మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులకు క్యాడర్ స్ట్రెంత్‌ను నిర్ధారణ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉన్న ఖాళీల్లో పదోన్నతులను కల్పించాలని సూచించారు. 2019లో నియామకం అయిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు రెండేండ్లకు ప్రొబేషన్ నిర్ణయం చేయాలని చెప్పారు. ఓపీఎస్‌లను జేపీఎస్‌లాగా కన్వర్షన్ చేయాలన్నారు. 317 జీవో బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యదర్శులపై సోషల్ ఆడిట్ రికవరీల గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో టీఎన్జీవో ప్రధాన కార్యదర్శి ఎస్ఎం ముజీబ్ హుస్సేనీ, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, సత్య నారాయణగౌడ్, కొండల్ రెడ్డి, ములుగు జిల్లా అధ్యక్షులు పోలు రాజు, పంచాయతీ కార్యదర్శి ఫోరం కార్యదర్శి వెంకట రమణ, అసోసియేట్ అధ్యక్షులు శ్రావణ్, సదానందం, రఫీ, కోశాధికారి నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

అదానీ వ్యవహారంపై జేపీసీ వేయాల్సిందే

- హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలం
- 9న బస్ భవన్ ముందు ధర్నా : సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ కార్యదర్శి రంగారావు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అదానీ వ్యవహారంపై జేపీసీ వేయాల్సిందేనని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు డిమాండ్ చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని మార్క్స్ భవన్‌లో ఆ పార్టీ నేతలు కె సూర్యం, ఎం హన్మేశ్, కె స్వరూప, కెఎస్ ప్రదీప్‌తో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అదానీతో మోడీ, అమిత్‌షాకు విడదీయలేని బంధం ఉన్నదనీ, అందుకే ఆయన వ్యవహారంలో జేపీసీ వేసేందుకు జంకుతున్నారని ఆరోపించారు. ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయటంలో రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి సర్కార్ విఫలమయిందని విమర్శించారు. ఉచిత బస్సు ప్రయాణమంటూ గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం మూడు వేల బస్సులను ఎందుకు తగ్గించిందో చెప్పాలని ప్రశ్నించారు.

బస్సులు సరిపోక ఘర్షణలు జరుగుతున్నాయని తెలిపారు. తక్షణమే బస్సుల సంఖ్యను పెంచాలనే డిమాండ్‌తో వచ్చేనెల నాలుగున రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ డిపోల ముందు ఆందోళనలు, 9న హైదరాబాద్‌లోని బస్సు భవన్‌ముందు ధర్నా నిర్వహించనున్నట్టు ప్రకటించారు. సంక్షేమ వసతి గృహాలు, గురుకులాల్లో కలుషిత ఆహారంతో విద్యార్థులు అస్వస్థతకు గురికావటం ఆందోళన కలిగిస్తుందన్నారు. దీనిపై ప్రభుత్వం తగిన విధంగా స్పందించటంలో విఫలమయిందన్నారు. ఇలాంటి ఘటనలను సాకుగా చూపించి వంట బాధ్యతను స్వచ్ఛంద సంస్థలకు అప్పగించే కుట్ర జరుగుతున్నదని ఆరోపించారు. శ్రీచైతన్య, నారాయణలాంటి ప్రయివేటు విద్యా సంస్థలకు లబ్ది చేకూర్చేందుకు చర్యలు చేపడుతున్నట్టు విమర్శలున్నాయని గుర్తు చేశారు.

ఈ నేపథ్యంలో విద్యార్థి సంఘాల ఆందోళనకు మాస్‌లైన్ మద్దతు ప్రకటిస్తున్నదన్నారు. ఆటో వర్కర్స్‌కు ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చాలనీ, ఆటో మోటారు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఆటో వర్కర్స్ బందుకు వచ్చే నెల 7న బంద్‌కు పిలుపునిచ్చామని చెప్పారు. మూసీ, హైడ్రా విషయంలో పేదలకు ప్రత్యామ్నాయం చూపించిన తర్వాతనే ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రైతుల నుంచి బలవంతంగా భూములను లాక్కోవడం పట్ల తీవ్ర నిరసన వ్యక్తంచేస్తున్నామన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రయివేటు మెడికల్ షాపుల దందా పెరుగుతున్నదనీ, వాటిని అరికట్టాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని పోటు రంగారావు చెప్పారు.

మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డికి హైకోర్టులో ఊరట

- రెండు ఎఫ్ఐఆర్‌లు కొట్టివేత

నవతెలంగాణ-కొడంగల్

కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. ఆయనపై నమోదైన మూడు ఎఫ్ఐఆర్‌లో రెండు ఎఫ్ఐఆర్‌లను హైకోర్టు కొట్టివేసింది. వికారాబాద్ జిల్లా లగచర్ల దాడి ఘటనలో బొంరాస్‌పేట పోలీసులు పట్నం నరేందర్‌రెడ్డిపై 3 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. ఒకే ఘటనపై పోలీసులు మూడు కేసులు నమోదు చేయడాన్ని సవాల్ చేస్తూ మాజీ ఎమ్మెల్యే హైకోర్టును ఆశ్రయించారు. నిబంధనలకు విరుద్ధంగా ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఒకే ఘటనపై వేర్వేరు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయొద్దని సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పును ఈ సందర్భంగా ప్రస్తావించారు. పోలీసుల తరపున ఏఏజీ రజనీకాంత్ వాదన వినిపిస్తూ లగచర్లలో జరిగిన దాడి ఆధారంగా పోలీసులు వేర్వేరు కేసులు నమోదు చేశారని కోర్టుకు వివరించారు. ఇరువైపులా వాదనలు విన్న హైకోర్టు ఈ నెల 25న తీర్పును రిజర్వ్ చేసింది. తాజాగా శుక్రవారం తీర్పు వెలువరించింది. పట్నం నరేందర్‌రెడ్డి తరపు లాయర్ వాదనలతో ఏకీభవించిన హైకోర్టు రెండు కేసులను కొట్టివేయాలని తీర్పు ఇచ్చింది.

తెలంగాణ వ్యతిరేకులతో కేటీఆర్ సంబురాలా?

- ఫిషరీస్ చైర్మెన్ మెట్టుసాయికుమార్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర విభజన వ్యతిరేకులైన మాజీ మంత్రులు తలసాని శ్రీనివాసయాదవ్, గంగుల కమలాకర్ పక్కన పెట్టుకుని కేటీఆర్ దీక్షా దివస్ సంబురాలా? అని ఫిషరీస్ చైర్మెన్ మెట్టు సాయికుమార్ ఎద్దేవా చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. బీఆర్ఎస్ నేతల జీవితమంతా అబద్ధాలేనని విమర్శించారు. కేసీఆర్ లేకపోతే కేటీఆర్ ఎవరు? ఆయన స్థాయి ఎంత? బతుకెంత? అని ప్రశ్నించారు. కేటీఆర్ లాంటి కంచరగాళ్లకు తాము బయపడుతామా? కేటీఆర్ డ్రగ్స్ తీసుకోకుండా బయటకు వస్తాడా? కేటీఆర్ అనుకోకుండా లీడర్ అయ్యారని ఎద్దేవా చేశారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ ఉండదనీ, కేటీఆర్ కూడా ఉండబోరని తెలిపారు. పదేండ్ల పాలనలో విద్యార్థులను, రైతులను అరెస్టు చేసి జైళ్లకు పంపించారని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌పై ఇంకోసారి పిచ్చిపిచ్చిగా మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఎవరు, ఎవర్ని ఉరికిస్తారో చూసుకుందామా? అని సవాల్ విసిరారు. బీఆర్ఎస్ పేరు పెట్టుకున్న రోజే తెలంగాణతో మీకు పేగు బంధం తెగిపోయిందని తెలిపారు. ఇప్పటికైనా కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు.

ఫుడ్ పాయిజన్ ఘటనల్లో ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ హస్తం

(మొదటిపేజీ తరువాయి)

చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో హాస్టళ్లలో ఫుడ్‌పాయిజన్ అయినప్పుడు ఎవరినైనా ఆదుకున్నారా? ఒక్కసారైనా బాధిత కుటుంబాలను పరామర్శించారా? అని నిలదీశారు. వాంకిడి ఘటన జరిగిన వెంటనే తాము స్పందించామనీ, మంత్రులుగా తానూ, సీతక్క, పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ బాధిత కుటుంబాన్ని పరామర్శించామని గుర్తుచేశారు. నిజంగా బాధ ఉంటే ఆ అమ్మాయి కుటుంబానికి సైకోరావు ఒక కోటి రూపాయలు ఇవ్వాలని సూచించారు. గురుకులాలకు బాధ్యులుగా ఉన్న సమయంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కోట్ల రూపాయలు దుర్వినియోగం చేశారనీ, గతంలో ఆయనపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే బాల్క సుమన్, గ్యాదరి కిషోర్‌లు స్వయంగా అసెంబ్లీలోనే ఫిర్యాదు చేశారని గుర్తు చేశారు. రాష్ట్రంలో 103 గురుకుల పాఠశాలల భవనాలు బీఆర్ఎస్ నేతల బంధువుల బిల్డింగ్‌లలోనే నడిచాయనీ, వాటికి సంబంధించిన కమిషన్ ఎవరి జేబుల్లోకి వెళ్ళిందో అందరికీ తెలుసు అని చెప్పారు.

ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అనుచరగణం లక్షల రూపాయలు వసూలు చేసి ఆయన ఖర్చులకు ఇచ్చేదని ఆరోపించారు. బీఆర్ఎస్‌పై వ్యతిరేకతతో ఉన్న దళిత ఓటర్లను కాంగ్రెస్ వైపు రాకుండా చూసేందుకే ఆర్ఎస్‌పీ ప్రవీణ్‌కుమార్ బీఎస్పీలో చేరి పోటీచేశారని విమర్శించారు. ఎన్నికలు అయిపోగానే తిరిగి బీఆర్ఎస్‌లో చేరిన విషయాన్ని గుర్తుచేశారు. ఇప్పుడు అన్ని గురుకులాల్లోనూ ఆయన పెట్టుకున్న టీములు పనిచేస్తున్నాయన్నారు. కమ్యూనిటీ రిలేషన్ ఆఫీసర్ ను పెట్టుకుని పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారనే ఆరోపణలు వినిపిస్తున్నాయన్నారు. దీనిపై కూడా లోతుల్లోకి వెళ్లి ఆరా తీస్తున్నామన్నారు. నిబంధనల మేరకు కొత్తగా టెండర్లు వేసి కొత్తవారికి కాంట్రాక్టులు ఇస్తున్నామని చెప్పారు. పులిదాడి ఘటనలో చనిపోయిన మహిళ కుటుంబానికి రూ.10 లక్షల పరిహారాన్ని వెంటనే వర్తింపజేశామని తెలిపారు. కవ్వాల్ అటవీ ప్రాంతంలోని వ్యవసాయ పనులకు వెళ్లే కూలీలు ఉదయం 10 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు మాత్రమే పనులకు వెళ్లాలని సూచించారు.

పార్లమెంటులో 'కుటుంబాల' హవా

నెహ్రూ-గాంధీ ఫ్యామిలీ నుంచి 14 మంది ప్రాతినిధ్యం

- డీఎంకే, ఎన్సీపీ, జేడీఎస్ పార్టీల నుంచి కూడా యాదవులు, సింధియాలు సైతం







న్యూఢిల్లీ : కేరళలోని వాయనాడ్ లోక్‌సభ స్థానం నుంచి విజయం సాధించిన కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ గురువారం పార్లమెంటులో అడుగు పెట్టారు. తద్వారా నెహ్రూ-గాంధీ కుటుంబం నుండి పార్లమెంటులో ప్రమాణస్వీకారం చేసిన 14వ వ్యక్తిగా రికార్డు సృష్టించారు. ఉత్తరప్రదేశ్‌లోని రాయబరేలీ, కేరళలోని వాయనాడ్ స్థానాల నుండి లోక్‌సభకు ఎన్నికైన ప్రియాంక సోదరుడు, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వాయనాడ్ స్థానాన్ని వదులుకోవడం, అక్కడ జరిగిన ఉప ఎన్నికలో ప్రియాంక గెలుపొందడం తెలిసిందే. ప్రియాంక ఎన్నికతో ప్రస్తుతం నెహ్రూ-గాంధీ కుటుంబానికి చెందిన ముగ్గురు ...సోనియా, రాహుల్, ప్రియాంక... పార్లమెంట్ సభ్యులుగా కొనసాగుతున్నారు.

నెహ్రూ-గాంధీ కుటుంబ సభ్యులు వీరే

రాహుల్, ప్రియాంక తల్లి సోనియా గాంధీ లోక్‌సభకు ఆరుసార్లు ప్రాతినిధ్యం వహించారు. ఆమె ఐదుసార్లు రాయబరేలీ నుండి, ఒకసారి అమేథీ నుండి ఎన్నికయ్యారు. ఇక రాహుల్ గాంధీ ఐదుసార్లు ఎంపీ అయ్యారు. ఆయన గతంలో ఒకసారి వాయనాడ్ నుండి, మూడుసార్లు అమేథీ నుండి విజయం సాధించగా ఇప్పుడు రాయబరేలీకి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. పార్లమెంటుకు ప్రాతినిధ్యం వహించిన నెహ్రూ-గాంధీ కుటుంబానికి చెందిన ఇతర నేతల్లో జవహర్‌లాల్ నెహ్రూ, విజయలక్ష్మి పండిట్, ఉమా నెహ్రూ, ఇందిరా గాంధీ, ఫిరోజ్ గాంధీ, శ్యామ్ కుమారి నెహ్రూ, అరుణ్ నెహ్రూ, రాజీవ్ గాంధీ, సంజయ్ గాంధీ ఉన్నారు. మరో ఇద్దరు గాంధీలు కూడా ఎంపీలుగా ఎన్నికైనప్పటికీ వారు బీజేపీ పక్షాన గెలుపొందారు. మేనకా గాంధీ, వరుణ్ గాంధీ బీజేపీ అభ్యర్థులుగా గెలుపొంది లోక్‌సభ సభ్యులయ్యారు.

కాంగ్రెస్, డీఎంకే నుండి...

నెహ్రూ-గాంధీ కుటుంబానికి చెందిన వారే కాకుండా ఇతర కుటుంబాలకు చెందిన సభ్యులు కూడా ప్రస్తుతం ఉభయ సభల్లో ఉన్నారు. కాంగ్రెస్ విషయానికి వస్తే కేంద్ర మాజీ మంత్రి పి.చిదంబరం రాజ్యసభలో, ఆయన కుమారుడు కార్తి చిదంబరం లోక్‌సభలో సభ్యులుగా ఉన్నారు. కాంగ్రెస్ మిత్రపక్షమైన డీఎంకే అధ్యక్షుడు స్టాలిన్ కుటుంబం నుండి ఆయన సోదరి కనిమొళి, బంధువైన దయానిధి మారన్ లోక్‌సభకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మారన్ తండ్రి మురసోలీ మారన్ డీఎంకే వ్యవస్థాపకుడు కరుణానిధి మేనల్లుడే.

చట్టసభల్లో యాదవ నేతలు

ఇక యాదవ్ కుటుంబం నుండి చాలా మంది పార్లమెంట్ సభ్యులయ్యారు. సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్, ఆయన భార్య డింపుల్ యాదవ్‌తో పాటు పార్టీ వ్యవస్థాపకుడు ములాయం సింగ్ యాదవ్ సోదరుల కుమారులు ధర్మేంద్ర యాదవ్, ఆదిత్య యాదవ్ లోక్‌సభ సభ్యులుగా కొనసాగుతున్నారు. ములాయం సోదరుడు రాంగోపాల్ యాదవ్ రాజ్యసభకు, ఆయన కుమారుడు అక్షయ్ యాదవ్ లోక్‌సభకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బీహార్ నుండి రాజేష్ రంజన్ అలియాస్ పప్పూ యాదవ్ స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందగా ఆయన భార్య రంజీత్ రంజన్ రాజ్యసభ సభ్యురాలు. ఆమెను కాంగ్రెస్ పార్టీ ఛత్తీస్‌గఢ్ నుండి ఎగువసభకు నామినేట్ చేసింది.

సింధియాలు కూడా...

సింధియా రాజ కుటుంబానికి చెందిన ఇద్దరు సభ్యులు కూడా పార్లమెంట్ సభ్యులుగా కొనసాగుతున్నారు. రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి వసుంధర రాజే కుమారుడు దుష్యంత్ సింగ్ ప్రస్తుతం లోక్‌సభలో బీజేపీ ఎంపీ. రాజే మేనల్లుడు జ్యోతిరాదిత్య సింధియా కూడా లోక్‌సభ సభ్యుడే. ఆయన ప్రస్తుతం కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ మంత్రిగా కొనసాగుతున్నారు.

శరద్, దేవెగౌడ కుటుంబాల నుండి...

మహారాష్ట్ర విషయానికి వస్తే ఎన్సీపీ వ్యవస్థాపకుడు శరద్ పవార్ కుటుంబానికి చెందిన ముగ్గురు సభ్యులు పార్లమెంటుకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. శరద్ ప్రస్తుతం రాజ్యసభ సభ్యుడు. ఆయన కుమార్తె సుప్రియా సూలే లోక్‌సభ ఎంపీ. ఆయన మేనల్లుడు అజిత్ పవార్ భార్య సునేత్ర పవార్ రాజ్యసభ సభ్యురాలు. కర్నాటకలో గౌడ కుటుంబానికి చెందిన ఇద్దరు సభ్యులు చట్టసభల్లో ఉన్నారు. మాజీ ప్రధాని, జేడీఎస్ అధినేత హెచ్‌డీ దేవెగౌడ రాజ్యసభ సభ్యుడు కాగా ఆయన కుమారుడు, కర్నాటక మాజీ ముఖ్యమంత్రి కుమారస్వామి ప్రస్తుతం లోక్‌సభ సభ్యుడు. ఆయన కేంద్రమంత్రిగా కూడా వ్యవహరిస్తున్నారు.

నండూరి ప్రసాదరావు విజ్ఞాన గని

ఆయన ఆశయబాటలో ముందుకెళ్దాం : ప్రసాదరావు వర్ధంతి కార్యక్రమంలో ఎం. సాయిబాబు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కార్మిక నేత నండూరి ప్రసాదరావు అన్ని అంశాలపైనా పట్టున్న విజ్ఞానగని అని సీఐటీయూ అఖిల భారత కోశాధికారి ఎం.సాయిబాబు అన్నారు. ఆయన ఆశయబాటలో కార్మికులంతా ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సీఐటీయూ రాష్ట్ర కార్యాలయంలో ఆ యూనియన్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నండూరి ప్రసాదరావు 23వ వర్ధంతిని నిర్వహించారు. ఎం. సాయిబాబుతో పాటు సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్కరాములు, ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, సీనియర్ నేత పి.రాజారావులు ప్రసాదరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సాయిబాబు మాట్లాడుతూ భారతదేశంలో విప్లవోద్యమానికి కావాల్సిన సిద్ధాంతాన్ని తయారు చేసిన అగ్రగణ్యుల్లో నండూరి ఒకరని కొనియాడారు. అఖిల భారత కిసాన్ సభలో పనిచేస్తూనే కార్మికవర్గ ఉద్యమ నిర్మాణం కోసం సీఐటీయూ వైపు వచ్చారని గుర్తుచేశారు. ఆయన సుదీర్ఘకాలం సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, అధ్యక్షులుగా పనిచేశారని తెలిపారు. అనేక ప్రభుత్వరంగ సంస్థల్లోనూ, ప్రయివేటు రంగ సంస్థల్లోనూ, తిరుపతి దేవస్థానంలోనూ కార్మిక హక్కుల కోసం పోరాటాలను రూపొందించడంలో ప్రసాదరావు కృషి మరువలేనిదన్నారు. కార్మికవర్గ విషయంలో ఎంతటి జఠిలమైన సమస్యలెదురైనా అంతే వేగంగా పరిష్కారం చూపిన నేర్పరి అని కొనియాడారు. సిఐటియుగా ఆర్థిక పోరాటాలపై కేంద్రీకరించడమే గాక కార్మికుల్లో రాజకీయ, సామాజిక చైతన్యం కల్పించి అంతిమంగా సోషలిస్టు వ్యవస్థను సాధించే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నొక్కిచెప్పారు. నాయకత్వ స్థాయిని పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నయా ఉదారవాదం పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల్లో అసంతృప్తి పెరుగుతున్నదనీ, వారు రోడ్లెక్కుతున్నారని చెప్పారు. ఇలాంటి తరుణంలో వారిని విప్లవోద్యమం వైపు నడిపించాల్సిన బాధ్యత సిఐటియుపై ఉందన్నారు. చుక్కరాములు, పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ ప్రసాదరావు సీనియర్ కమ్యూనిస్టు అగ్రనేత అని అన్నారు. ఆయన ఆశయ సాధనలో ముందుకు నడవాలని కార్మికవర్గానికి పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో వచ్చే సమస్యలను పరిష్కరించడంలోనూ, తత్వశాస్త్రాన్ని బోధించడంలోనూ నండూరి కృషి మరువలేనిదని కొనియాడారు. దేశంలో మతతత్వం, అస్థిత్వ ధోరణులు పెరుగుతున్న తరుణంలో శాస్త్రీయ, భౌతికవాద దృక్పథాన్ని అలవర్చుకోవాల్సిన అవసరం ఉందనీ, ఆ దిశలో నండూరి ప్రసాదరావు రచనల్ని విస్తృతంగా అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు.

సీనియర్ నేత పి. రాజారావు మాట్లాడుతూ ఉద్యమ అవసరాల రీత్యా పనిచేయాలనే నిబద్ధతను, నమ్రతను నాయకులు కలిగి ఉండాలని సూచించారు. కార్మికవర్గంలోనూ ఆర్థిక చైతన్యాన్నే కాకుండా రాజకీయ, సామాజిక చైతన్యాన్ని కల్పించాల్సిన బాధ్యత సీఐటీయూపై ఉందని నొక్కిచెప్పారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ ఉపాధ్యక్షులు ఎస్వీ రమ, భూపాల్, కార్యదర్శి కూరపాటి రమేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు వై. సోమన్న, ఎ. సునీత, ఎస్ఎస్ఆర్ఎ. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

13 జిల్లాల్లో స్పౌజ్ బదిలీలు చేపట్టాలి : టీపీటీఎఫ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో 317 జీవోపై మంత్రివర్గ ఉపసంఘం ఆమోదం పొందిన 13 జిల్లాల స్పౌజ్ టీచర్ల బదిలీలను వెంటనే చేపట్టాలని టీపీటీఎఫ్ ప్రభుత్వాన్ని కోరింది. శుక్రవారం హైదరాబాద్‌లో టీపీటీఎఫ్ రాష్ట్ర కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ అనిల్‌కుమార్, ప్రధాన కార్యదర్శి ఎన్ తిరుపతి ఒక ప్రకటన విడుదల చేశారు. ఎస్జీటీలకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలని తెలిపారు. సీపీఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన వ్యవహారంలో హెచ్ఎంలు, ఉపాధ్యాయుల సస్పెన్షన్లను ఎత్తేయాలని కోరారు.

టెన్త్‌లో గ్రేడింగ్‌ను ఈ ఏడాది కొనసాగించాలి : టీఆర్టీఎఫ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పదో తరగతి పరీక్షల్లో ఇంటర్నల్ మార్కుల తొలగింపు, గ్రేడింగ్ విధానాన్ని ఈ విద్యా సంవత్సరం కొనసాగించాలని టీఆర్టీఎఫ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేష్, ప్రధాన కార్యదర్శి మారెడ్డి అంజిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పదో తరగతి పరీక్షల్లో ప్రభుత్వం చేసిన మార్పులను వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రవేశపెట్టాలని కోరారు. పదో తరగతి సిలబస్ పూర్తికావస్తున్న సమయంలో విద్యా సంవత్సరం దాదాపు చివరలో ఉన్నపుడు పరీక్ష విధానాన్ని మార్చడం సరైంది కాదని తెలిపారు. నిరంతర సమగ్ర మూల్యాంకనం, అందుకనుగుణంగానే రూపొందింపబడిన పాఠ్యపుస్తకాలు, విద్యార్థులపై పరీక్షల ఒత్తిడి, తదితర అంశాలపై ఉపాధ్యాయ సంఘాలు, విషయం నిపుణులతో చర్చించిన తర్వాతే తదుపరి సంవత్సరం మార్పు చేర్పులతో అమలు చేయాలని కోరారు.

పోస్టాఫీసుల ద్వారా ఆధార్ సేవల విస్తరణ

- స్కూళ్లు, అపార్ట్‌మెంట్లు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రత్యేక కేంద్రాల ఏర్పాటు
- పాస్‌పోర్ట్ సేవా కేంద్రాల్లో స్లాట్ల పెంపు : తెలంగాణ సర్కిల్ చీఫ్ పోస్ట్‌మాస్టర్ జనరల్ డాక్టర్ పీవీఎస్ రెడ్డి



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

పోస్టాఫీసుల ద్వారా ఆధార్ సేవల్ని మరింత విస్తృతం చేయాలని తెలంగాణ సర్కిల్ చీఫ్ పోస్ట్‌మాస్టర్ జనరల్ డాక్టర్ పీవీఎస్ రెడ్డి నిర్ణయించారు. ఈ మేరకు రాష్ట్రంలోని ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు, ప్రభుత్వ కళాశాలలు, అపార్ట్‌మెంట్లు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహించాలని భావిస్తున్నారు. గతంలో ఈ తరహా సేవల్ని అందించామనీ, ఇప్పుడు మళ్లీ వాటిని పునరుద్ధరిస్తామని చెప్పారు. హైదరాబాద్ ఆబిడ్స్‌లోని డాక్ సదన్‌లో ప్రాంతీయ పాస్‌పోర్ట్ అధికారి స్నేహజా జొన్నలగడ్డ, ఆధార్ (ఉదయ్) డైరెక్టర్ ఆర్వీఎస్ శ్రీనివాస్, హైదరాబాద్ రీజియన్ పోస్ట్‌మాస్టర్ జనరల్ శ్రీమతి సుమిత అయోధ్య తదితర ఉన్నతాధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. తెలంగాణలోని 14 పోస్టాఫీస్ పాస్‌పోర్ట్ సేవాకేంద్రాలు (పీఓపీఎస్‌కే), 265 పోస్టాఫీస్ ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ సెంటర్లలో (పీఓఏఈసీ) వినియోగదారుల సేవల్ని విస్తరించి, మెరుగుపర్చనున్నట్టు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పాస్‌పోర్టులకు డిమాండ్ పెరుగుతున్న దృష్ట్యా పోస్టాఫీస్ పాస్‌పోర్ట్ సేవా కేంద్రాల్లో స్లాట్‌బుకింగ్స్ సంఖ్యను పెంచేందుకు ప్రాంతీయ పాస్‌పోర్ట్ అధికారి అంగీకరించారని చెప్పారు. అలాగే ఆధార్ సేవల విస్తరణకు కూడా ఉదయ్ డైరెక్టర్ ఆమోదం తెలిపారన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులు 'ఆధార్' అప్‌డేట్స్, సవరణలు చేసుకోకపోవడం వల్ల పలు సమస్యలు వస్తున్నట్టు తమ దృష్టికి వచ్చిందన్నారు. అందువల్ల స్కూళ్లు, కాలేజీల్లో ప్రత్యేక ఆధార్ సేవా శిబిరాలు నిర్వహించాలని నిర్ణయించామన్నారు. 0 నుంచి ఐదేండ్ల వయస్సు కేటగిరీలో పిల్లల నమోదు కోసం పెండింగ్‌లో ఉన్న ఆధార్ కవరేజీ, 5-7 ఏండ్లు, 15-17 సంవత్సరాల పిల్లలకు బయోమెట్రిక్ అప్‌డేట్స్ తప్పనిసరి అని చెప్పారు. అవసరాలను బట్టి రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ల విజ్ఞప్తి మేరకు కూడా ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేస్తామన్నారు. దీనికోసం యూఐడీఏఐ పూర్తి సహాయ సహకారాలు అందించేందుకు అంగీకరించిందన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ ఆఫ్ పోస్టల్ సర్వీసెస్ (హెచ్‌క్యూ) బీ ఆర్ముగం, అక్కౌంట్స్ పోస్టల్ డైరెక్టర్ యూ సాయిపల్లవి తదితరులు పాల్గొన్నారు.

కోర్టు కేసుల సత్వర పరిష్కారానికి అన్వేషించాలి

- మంత్రి దామోదర రాజనర్సింహ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కోర్టు కేసుల సత్వర పరిష్కారం కోసం తగిన మార్గాలను అన్వేషించాలని వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన హైదరాబాద్‌లోని సచివాలయంలో సీజనల్ వ్యాధుల నిర్మూలన, తెలంగాణ వైద్య విధాన పరిషత్ ను డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్‌కేర్‌గా బలోపేతం చేయడంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌తో పాటు ఇంటిగ్రేటెడ్ హెల్త్ ఫెసిలిటీ మేనేజ్మెంట్ సిస్టంపై ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతాలలో సీజనల్ వ్యాధులు విస్తరించకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని మంత్రి ప్రజారోగ్య శాఖ డైరెక్టర్‌ను ఆదేశించారు. తెలంగాణ వైద్య విధాన పరిషత్ ను డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్‌కేర్ విభాగంగా బలోపేతం చేయడానికి అధికారులు రూపొందించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ను మంత్రి పరిశీలించారు. బోధన ఆస్పత్రుల్లో ఏజెన్సీలు, వాటికి చెల్లించే పేమెంట్‌లకు సంబంధించిన కోర్టు కేసుల విషయంపై ఆరా తీశారు. త్వరలో ప్రారంభించే నర్సింగ్ కళాశాలల ఏర్పాట్లు, ట్రాన్స్ జెండర్ల క్లినిక్‌లు, కొత్తగా 108, 102 అంబులెన్స్ సేవలను ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆ శాఖ కార్యదర్శి డాక్టర్ క్రిస్టీనా తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక విచారణే లేకుండా కేసుల నమోదు ఎలా?

కొత్త క్రిమినల్ చట్టాల్లో రాజ్యానిదే తుది నిర్ణయాధికారం

- రాజద్రోహం స్థానంలో దేశద్రోహ చట్టం
- కోర్టుల పాత్ర పరిమితం
- 'ఐలూ' సదస్సులో జ్యుడీషియల్ అకాడమీ మాజీ డైరెక్టర్ డాక్టర్ మంగారి రాజేందర్



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన మూడు క్రిమినల్ చట్టాల్లో రాజ్యానిదే తుది నిర్ణయాధికారంగా ఉందనీ, కోర్టుల పాత్రను పరిమితం చేశారని తెలంగాణ రాష్ట్ర జ్యుడీషియల్ అకాడమీ మాజీ డైరెక్టర్ డాక్టర్ మంగారి రాజేందర్ తెలిపారు. కేంద్రం తెచ్చిన భారతీయ న్యాయసంహిత, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత, భారతీయ సాక్ష్య అధినయం చట్టాలకు ముందు ఇండియా అనే పదాన్ని తీసేసి, భారతీయ అని ఎందుకు పెట్టారో అర్థంకాలేదన్నారు. బహుశా భారతీయ జనతా పార్టీని గుర్తుచేసేలా, ఆ చట్టాలకు ముందు భారతీయ అని పెట్టారేమో అని సంశయం వ్యక్తం చేశారు. ఆలిండియా లాయర్స్ యూనియన్ (ఐలూ) ఆధ్వర్యంలో శుక్రవారంనాడిక్కడి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 'క్రిమినల్ మేజర్ యాక్ట్స్' అంశంపై సదస్సు నిర్వహించారు. దీనిలో ఆయన ప్రధాన వక్తగా మాట్లాడారు. కేసు నమోదుకు ముందు ప్రాథమిక విచారణే లేకుండా ఎఫ్ఐఆర్‌లు ఎలా నమోదు చేస్తారని ప్రశ్నించారు. కొత్త క్రిమినల్ చట్టాల ప్రకారం కేవలం విశ్వసనీయ సమాచారం, సాంకేతిక రుజువులను కారణాలుగా చూపితే ఎవరిపైనైనా కేసులు పెట్టే అవకాశం ఉందనీ, అలా జైలుపాలైతే, సదరు బాధితుడే నిర్దోషిగా నిరూపించుకోవాల్సి ఉంటుందని వివరించారు. అదే సమయంలో పోలీసుస్టేషన్‌లో ఎవరైనా ఫిర్యాదు చేస్తే, ఎఫ్ఐఆర్ నమోదుపై స్టేషన్ హౌస్ ఆఫీసర్‌దే తుది నిర్ణయమనీ, 90 రోజుల లోపు ఎప్పుడైనా ఎఫ్ఐఆర్ నమోదు చేయొచ్చని పేర్కొన్నారని తెలిపారు. దీనివల్ల కేసుల్లో కేవలం ఎఫ్ఐఆర్ నమోదు కోసమే న్యాయవాదులు ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు, ఎంపీల చుట్టూ తిరిగే పరిస్థితులు దాపురిస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. కరోనా సమయంలో ఎలాంటి శాస్త్రీయత లేకుండా కేంద్ర ప్రభుత్వం తాను అనుకున్న వాటికి చట్టబద్ధత కల్పిస్తూ, చట్టాలకు ఆమోదం తెలుపుకుందని చెప్పారు. కొత్త క్రిమినల్ చట్టాల్లో అనేక లోపభూయిష్ట నిబంధనలు, సందేహాలు ఉన్నాయన్నారు. పోలీసులకు అపరిమితమైన అధికారాలను కట్టబెట్టడం వల్ల సమాజంలో అశాంతి, అవినీతి పెట్రేగుతుందని అభిప్రాయపడ్డారు. కొత్త చట్టాల్లో సాంకేతికతకు ప్రాధాన్యత ఇచ్చారనీ, దాని అమల్లో అనేక లోపలు ఉన్నాయని వివరించారు. రాజద్రోహం చట్టాన్ని తొలగించి, అంతకంటే కఠినమైన దేశద్రోహం చట్టాన్ని తెచ్చారనీ, ఈ చట్టం ద్వారా ఎలాంటి విచారణ లేకుండా ఎవర్ని, ఎప్పుడు, ఎక్కడ, ఎలాగైనా అరెస్టు చేసి, ఎన్నిరోజులైనా నిర్బంధించే అధికారాలు పోలీసులకు కల్పించారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది చాలా దుర్మార్గమైన చట్టమనీ, దాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాది సీవీఎల్ఎన్ మూర్తి, ఐలూ రాష్ట్ర కార్యదర్శి కే పార్థసారథి, హైదరాబాద్, రంగారెడ్డి, మల్కాజ్‌గిరి కార్యదర్శులు సీ ప్రవీణ్, ఏ వెంకటేశ్వర్లు, ఏవీఎస్ శర్మ తదితరులు పాల్గొన్నారు.





అభివాదం చేస్తున్న తమ్మినేని, జూలకంటి, మల్లు నాగార్జున రెడ్డి, మల్లు లక్ష్మి, నెమ్మాది వెంకటేశ్వరులు, కొలిశెట్టి యాదగిరి రావు, శేఖర్ రావు తదితరులు

అదానీతో దోస్తీ వద్దు..

రూ.1200 కోట్ల ఒప్పందాన్ని రద్దు చేయండి | అన్ని వర్గాలకు అండగా ఎర్రజెండా

- ఫార్మా కంపెనీ రద్దు నిర్ణయం పట్ల హర్షం
- హామీలను పూర్తి స్థాయిలో అమలు చేయాలి: సీపీఐ(ఎం) సూర్యాపేట జిల్లా 3వ మహాసభలో రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం



నవతెలంగాణ- నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

అదానీతో దోస్తీ వద్దని, ఫార్మా కంపెనీ కోసం చేసుకున్న ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం సీఎం రేవంత్‌రెడ్డికి సూచించారు. సీపీఐ(ఎం) సూర్యాపేట జిల్లా మూడో మహాసభ సందర్భంగా శుక్రవారం పట్టణంలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ కుటుంబ పాలనలో ప్రజలకు స్వేచ్ఛ లేకుండా పోయిందని, అందుకే కాంగ్రెస్‌కు పట్టం కట్టారని అన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఆరు గ్యారంటీ స్కీములు ఇవ్వడంతో పాటు ఏడో గ్యారంటీ కూడా ఇస్తున్నాం.. అదే స్వేచ్ఛ అని ప్రకటించి ప్రగతిభవన్ చుట్టూ కంచెను తొలగించిందని చెప్పారు. లగచర్లలో కలెక్టర్‌పై దాడిని ఖండించామన్నారు. ఫార్మా కంపెనీ కోసం భూములు అమ్మం అని ఆ గ్రామస్తులు తిరగబడితే వారిపై కేసులు నమోదు చేశారన్నారు. ఈ క్రమంలో వామపక్ష పార్టీల నేతలు ఆ గ్రామాన్ని సందర్శించి ఇంటింటికీ తిరిగి వాస్తవాలను తెలుసుకున్నామని చెప్పారు. ప్రతిఏటా రెండు పంటలు పండే పచ్చని పొలాలు ఉన్నాయని గ్రామస్తులు చూపించారని తెలిపారు. ఆ పర్యటనంతరం ముఖ్యమంత్రిని కలిసి వాస్తవాలను వివరించిన తర్వాత రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెనక్కు తగ్గి ఫార్మా కంపెనీ పెట్టడం లేదని ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అదే క్రమంలో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేస్తామని చెబుతున్నా.. పేదల భూములు తీసుకోవద్దని కోరారు. వృథాగా ఉన్న భూములు, మాజీ ఎమ్మెల్యే గురునాథ్ రెడ్డి ఆధీనంలో ఉన్న వందల ఎకరాలను స్వాధీనం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వానికి ఆ భూములు కనిపించకపోతే సీపీఐ(ఎం)గా ఎర్రజెండాలు పాతి చూపిస్తామన్నారు. ప్రపంచంలో అన్ని వర్గాల ప్రజలకు ఎల్లప్పుడూ ఎర్రజెండా అండగా ఉంటుందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల్లోని ఆరు గ్యారంటీల్లో ఏ ఒక్క గ్యారెంటీ పూర్తిస్థాయిలో అమలు జరగలేదన్నారు. ఉచిత బస్సు పథకం పూర్తిస్థాయిలో అమలైనప్పటికీ తగినన్ని బస్సులు లేక ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు.

రూ.1200 కోట్ల ఒప్పందాన్ని రద్దు చేయండి

రాష్ట్రంలో సిల్క్ యూనివర్సిటీ ఏర్పాటు కోసం అదానీ ఇస్తానన్న 100 కోట్ల రూపాయలను తిరస్కరిస్తున్నట్టు పకటించడం పట్ల సీపీఐ(ఎం) హర్షం వ్యక్తం చేస్తోందని తమ్మినేని అన్నారు. అదే క్రమంలో రూ.1200 కోట్లతో ఫార్మా కంపెనీ ఏర్పాటు చేసేందుకు చేసుకున్న ఒప్పందం సంగతి ఏంటని ప్రశ్నించారు. 100 కోట్లను తిరస్కరించినట్లే ఫార్మా కంపెనీ ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. లగచర్లలో పేదలపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

మోడీ మాటలు విడ్డూరం



ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులకు అదానీ రూ.1750 కోట్లు లంచం ఇచ్చినట్టు అమెరికాలో అభియోగాలు రాగా, చట్టాల ప్రకారం ఆయన దోషి అని ప్రపంచం కోడై కూస్తుంటే ప్రధాని మోడీ మాత్రం దేశం హర్షించే వ్యక్తి అదానీ అని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. అమెరికా చట్టాల ప్రకారం దోషిగా ఉన్న అదానీతో దోస్తీ వద్దని, రాష్ట్రంలో పెట్టుబడులకు ఎక్కడి నుంచి అయినా డబ్బులు వస్తాయని, ప్రభుత్వానికి మచ్చ తెచ్చుకోవద్దని తమ్మినేని సీఎం రేవంత్ రెడ్డికి హితవు పలికారు. ఈ మహాసభలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, మల్లు లక్ష్మి, జిల్లా కార్యదర్శి నాగార్జున రెడ్డి, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, నెమ్మాది వెంకటేశ్వరరావు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, పారెపల్లి శేఖర్‌రావు, నాగారపు పాండు, కోట గోపి, మట్టిపల్లి సైదులు, చెరుకు ఏకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ట్రంప్ ప్రకటనలతో ఆసియాన్ దేశాల్లో భయాందోళనలు

పెట్టుబడులపై, అభివృద్ధిపై ప్రభావం చూపుతుందంటున్న విశ్లేషకులు



వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడుగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నికైన నేపథ్యంలో ఎగుమతుల ఆధారిత ఆగ్నేయాసియా దేశాల్లో భయాందోళనలు నెలకొన్నాయి. దిగుమతి చేసుకున్న వస్తువులపై టారిఫ్‌లను పెంచుతామంటూ ట్రంప్ తన ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ కారణంగా ప్రాంతీయ దేశాల ఆర్థిక వ్యవస్థలన్నీ పోటీ పడాల్సి వుంటుందని విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఈసారి ట్రంప్ తన రెండో పదవీ కాలంలో ఆగ్నేయాసియా దేశాలతో తన కార్యకలాపాలను పెంచుతారని భావిస్తున్నారు. ట్రంప్ తిరిగి వైట్‌హౌస్‌కు వచ్చినందున ఎదురయ్యే కొత్త భౌగోళిక, రాజకీయ సవాళ్లను ఎదుర్కొనడానికి ఆసియాన్ కూడా తన దౌత్య సంబంధాలను ఉపయోగిస్తుందని కూడా భావిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో అమెరికాకు ఆసియాన్ ఎగుమతులు బలమైన ప్రతికూలతలను ఎదుర్కొంటున్నందున టారిఫ్‌లను పెంచుతామన్న ప్రతిపాదన కచ్చితంగా చెడ్డ వార్తే, అందులో ఎలాంటి సందేహం లేదని సింగపూర్ అంతర్జాతీయ వ్యవహారాల సంస్థకు చెందిన ఓ ఇ సన్ వ్యాఖ్యానించారు. 'అమెరికాను మహత్తంగా తీర్చిదిద్దాలి' అన్న ట్రంప్ డిమాండ్, ఆయన నినాదానికి అనుగుణంగా బహుశా ఆగ్నేయాసియా దేశాల్లోని పెద్ద పెద్ద తయారీ సంస్థలు అమెరికాలో ఫ్యాక్టరీలను ఏర్పాటు చేసే యోచన చేయాల్సి వుంటుందని అన్నారు. మరింత రక్షణవాదంతో కూడిన అమెరికా విధానాల వల్ల ఆసియాన్ ఎగుమతులు దెబ్బ తినగలవని మే బ్యాంక్ తన నోట్‌లో పేర్కొంది. ఆగ్నేయాసియాకు పెట్టుబడుల రాక కూడా తగ్గుతుందని, ప్రతి ద్రవ్యోల్బణ షాక్ తగులుతుందని పేర్కొంది.

ఎక్కువ మందికి పకోడీలు.. కొద్ది మందికే హల్వా

న్యూఢిల్లీ : మోడీ ప్రభుత్వ పాలనలో అదానీలకు హల్వాలు, పేద ప్రజలకు పకోడీలు అని కాంగ్రెస్ నాయకులు జై రాం రమేష్ విమర్శించారు. భారత్‌లో వేతన అసమానతలు అత్యంత తీవ్రంగా ఉన్నాయని అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ) విడుదల చేసిన నివేదికను ప్రస్తావిస్తూ ఆయన ఈ విమర్శలు చేశారు. నివేదిక ప్రకారం దేశంలో టాప్ 10 శాతంలో ఉన్న ఆదాయాన్ని సంపాదించే వారు దిగువన ఉన్న 10 శాతం కంటే 6.8 రెట్లు ఎక్కువగా సంపాదిస్తున్నారని జైరాం రమేష్ తెలిపారు. 'దేశంలో వేతన అసమానత పాకిస్థాన్, బంగ్లాదేశ్, భూటాన్, నేపాల్, మయన్మార్‌లతో సహా మన పొరుగు దేశాలు కంటే తీవ్రంగా ఉంది' అని ఎక్స్‌లో జైరాం రమేష్ పోస్టు చేశారు. 'ఇది మన నాన్-బయోలాజికల్ ప్రధాని సృష్టించిన పకోడా-నామిక్స్ యొక్క ప్రత్యక్ష పరిణామమని గుర్తుంచుకోండి. ఎక్కువ మందికి పకోడీలు, ఎంపిక చేసుకున్న కొద్ది మందికి హల్వాలు' అని జైరాం రమేష్ విమర్శించారు.





మతోన్మాదాన్ని రెచ్చగొడుతున్న బీజేపీ

అంబేద్కర్‌ను పొగుడుతూనే రాజ్యాంగ ధ్వంసానికి యత్నం

దేశ సంపదను కార్పొరేట్లకు అప్పగిస్తోంది : సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ.. రాజకీయ పబ్బం గడుపుకుంటోందని, హిందూ దేశంగా మార్చేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తోందని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన సీపీఐ(ఎం) జిల్లా 13వ మహాసభలో ప్రారంభోపన్యాసం చేశారు. బీజేపీ ప్రమాదాన్ని ప్రజలు పసి గట్టాల్సిన అవసరముందని చెప్పారు. దేశంలో బీజేపీ ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాన్ని అమలు చేస్తోందని తెలిపారు. రాజ్యాంగ మౌలిక సూత్రాలకు తూట్లు పొడుస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ సంపదను అదానీ, కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతోందని విమర్శించారు. అంబేద్కర్‌ను ఒకపక్క పొగుడుతూనే మరోవైపు రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తోందని అన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఒకలా.. ఇతర రాష్ట్రాల్లో మరోలా వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఆదిలాబాద్‌లో సీసీఐని తెరిపించాలని, ఆదిలాబాద్-ఆర్మూర్ రైల్వేలైన్ ప్రారంభించాలని డిమాండ్ చేశారు. పత్తి అధికంగా పండించే ఆదిలాబాద్ జిల్లాలో టెక్స్‌టైల్ పార్కును ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకుండా హైడ్రా పేరుతో ఇండ్లు కూల్చడం, ఫార్మాసిటీ కోసం రైతుల భూములు లాక్కుంటూ కేసులు నమోదు చేస్తోందని అన్నారు. మహాసభలో మాజీ ఎంపీ మిడియం బాబురావు, సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్, ఆశాలత, జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్, కార్యదర్శివర్గ సభ్యులు లంక రాఘవులు, అన్నమొల్ల కిరణ్, పూసం సచిన్, జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ ఆశన్న, మంజుల, భీంరావు, నాయకులు జమున, విష్ణు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య పునరుద్ధరణ అంటే నిర్బంధాలా..?

- యేడాది పాలనలో ప్రజలకు మార్పులు.. బడాబాబులకు మూటలు
- సీఎం రేవంత్‌రెడ్డి ఎవరి పక్షమో చెప్పాలి
- బీఆర్ఎస్ ప్రజాస్వామ్యంపై మాట్లాడడం హాస్యాస్పదం
- బీజేపీ మతం పేరుతో విధ్వంసం
- ప్రభుత్వాలను నిలదీసేది ఎర్ర జెండానే.. : సీపీఐ(ఎం) వరంగల్ జిల్లా 20వ మహాసభలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య



బహిరంగ సభలో మాట్లాడుతున్న ఎస్ వీరయ్య, వేదికపై జి. నాగయ్య, పోతినేని సుదర్శన్ తదితరులు

నవతెలంగాణ-నర్సంపేట

"ప్రజాపాలన.. ప్రజాస్వామ్య పునరుద్ధరణ అంటే రైతుల నిర్బంధాలు.. మహిళలపై చిత్ర హింసలు.. రోజుల తరబడి జైల్లో పెట్టడమా..? కాంగ్రెస్ యేడాది పాలనలో ప్రజలకు మార్పులు.. బడాబాబులకు మూటలు చేరాయి" అని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి పేదల పక్షమా.. యజమాన్యాలు, కాంట్రాక్టర్లు, రియల్ ఎస్టేట్ బ్రోకర్‌ల పక్షమో చెప్పాలి అని అన్నారు. ఆరు గ్యారంటీల అమలుపై వెంటనే శ్వేత పత్రం ప్రకటించాలని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) వరంగల్ జిల్లా 20వ మహాసభ శుక్రవారం నర్సంపేటలో ప్రారంభమైంది. అంగడీ రోడ్డు సెంటర్‌లో సీపీఐ(ఎం) జిల్లా కమిటి సభ్యులు హన్మకొండ శ్రీధర్ అధ్యక్షతన నిర్వహించిన బహిరంగ సభలో వీరయ్య ప్రసంగించారు.

భారత దేశం చుట్టూ ఉన్న దేశాల్లో ఎర్ర జెండా రెపరెపలాడుతోందని, ప్రజా సమస్యల పరిష్కారానికి, ప్రభుత్వాలను నిలదీసేది ఎర్ర జెండానే అని అన్నారు. పేదలు, కార్మికులు ఐక్యంగా పోరాడితే భవిష్యత్ అంతా ఎర్ర జెండాదే అని చెప్పారు. వీర తెలంగాణ పోరు గడ్డ.. పోరాటాలు పురుడు పోసిన ఓరుగల్లు గడ్డపై ఎర్ర జెండా రెపరెపలాడాలని, ప్రజా ఉద్యమాలకు ప్రజలు సన్నద్ధం కావాలని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేసిందని ప్రజాపాలన సంబురాలు చేసుకోవాలని పాలకులు పిలుపునివ్వడం విడ్డూరంగా ఉందన్నారు. ధాన్యంపై బోనస్ రూ.500 ఇస్తామని హామీనిచ్చి అధికారంలోకి రాగానే కేవలం సన్న రకం ధాన్యానికే ఇస్తామని చెప్పి మెలికపెట్టారన్నారు. రైతులు అడ్డికి పావుశేరులా వ్యాపారులకు అమ్ముకోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.

పదేండ్ల కేసీఆర్ పాలనలో ప్రగతి భవనంలోకి సామాన్యుడు రాలేకపోయాడని, ఇక తాము ముండ్ల కంచెలను తొలగించి ప్రజాసామ్య పునరుద్ధరణ చేశామని సీఎం రేవంత్‌రెడ్డి గొప్పలు చెప్పారన్నారు. నాడు ప్రగతి భవనంలో కేసీఆర్ ఉన్నా ప్రజలు పోలేకపోయారని, నేడు ప్రజలు వెళ్లడానికి అవకాశం ఉన్నా అక్కడ సీఎం లేకుండా పోయారని అన్నారు. హైదరాబాద్ మహానగరమే కాదు రాష్ట్రం మొత్తం పోలీసు నిర్బంధాలు విధిస్తున్నారన్నారు. నాడు కేసీఆర్ మల్లన్న సాగర్ రైతులను అరెస్టు చేసి జైళ్లు, నిర్బంధాలు పెట్టి రాచరిక పాలన సాగించారని గుర్తు చేశారు. నేడు లగచర్లలో ఫార్మాసిటీ పేరిట సీఎం రేవంత్‌రెడ్డి రైతులను భయభ్రాంతులకు గురిచేశారని చెప్పారు. రైతుల వ్యతిరేకతతో వెనక్కి తగ్గి పారిశ్రామిక కారిడార్ పేరిట భూములను లాక్కోవాలని చూస్తున్నారని విమర్శించారు. పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ఏకంగా సుప్రీం కోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించిందని, ఇందుకు విరుద్ధంగా రేవంత్ సర్కార్ 20జిల్లాల్లో 60 కేంద్రాలలో పేదల గుడిసెలను తొలగించిందని ఆవేదన వ్యక్తం చేశారు. కౌలు రైతుకు గుర్తింపు కార్డు కూడా ఇవ్వలేదని విమర్శించారు. కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డిని కోరగా ఉన్న ఆ కాస్తా 5జీవోలను బుట్టదాఖలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

కేసీఆర్ నిజస్వరూపం అర్థం చేసుకోవడానికి పదేండ్లు పట్టిందని, కానీ కాంగ్రెస్ పాలనలో పది మాసాలు కూడా పట్టలేదని రేవంత్ రెడ్డి అర్థం చేసుకోవాలన్నారు. ఇప్పుడు బీఆర్ఎస్ నాయకులు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతుండటం హాస్యాస్పదంగా ఉందన్నారు. పదేండ్లలో కేసీఆర్ అవలంబించిన రాజరిక, అప్రజాస్వామిక పద్ధతిని ప్రజలు మరిచిపోలేరన్నారు. ప్రజలు తిరస్కరించి ఓడించినా కేసీఆర్‌కు బుద్ధి రాలేదని, కనీసం పశ్చాత్తాపం చెందడం లేదని అన్నారు.

తెలంగాణలో బీజేపీ మతతత్వ చిచ్చు చెల్లదు

మహారాష్ట్రలో గెలవడాన్ని ఆదర్శంగా తీసుకొని తెలంగాణలో అధికారంలోకి రావాలని ప్రధాని మోడీ బీజేపీ నాయకులకు హితబోధ చేయడం సిగ్గుచేటు అని వీరయ్య అన్నారు. అప్రజాస్వామ్య పద్ధతిలో తెలంగాణలో బీజేపీ అధికారంలో రావడం కోసం ప్రజల్లో మతచిచ్చు రేకెత్తించే ప్రయత్నంలో ఉందన్నారు. అడ్డదారిలో అధికారంలోకి రావడానికి అర్రులు చాస్తోందన్నారు. విషబీజాలు నాటడానికి మత చిచ్చుపెడుతుందని ఇటీవల మెదక్, ఆదిలాబాద్ జిల్లాల్లో జరిగిన దుర్మార్గపు విధ్వంసమే నిదర్శమన్నారు. కానీ, తెలంగాణలో బీజేపీ ఎత్తుగడలు పారవని, ప్రజలు తిప్పికొట్టడానికి సిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ సభలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, జి.నాగయ్య, సీనియర్ నాయకులు జి.రాములు, జిల్లా కార్యదర్శి సీహెచ్‌రంగయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఫారెస్ట్ అధికారుల సమన్వయ లోపంతోనే పులి దాడి

రక్షణ కల్పించడంలో అధికారులు విఫలం | టీఏజీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మిడియం బాబురావు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఫారెస్ట్ అధికారుల సమన్వయ లోపం వల్లే పెద్దపులులను పట్టుకోవడంలో అలసత్వం ప్రదర్శిస్తున్నారని మాజీ ఎంపీ, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మిడియం బాబురావు అన్నారు. ఉమ్మడి జిల్లాలో ఇప్పటికే పులి దాడిలో ముగ్గురు ప్రాణం కోల్పోయారని, ఇంకా ఎంత మంది చనిపోవాలని ప్రశ్నించారు. శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవనంలో టీఏజీఎస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లాలో కవ్వాల్ ఇతర ఫారెస్ట్‌లో ఎక్కడా పులి జాడ లేదన్నారు. మహారాష్ట్ర తిప్పేశ్వర్, తడోబా నుంచి వస్తున్న పులులను ఆపడంలో, ప్రజలకు రక్షణ కల్పించడంలో ఫారెస్ట్ అధికారులు విఫలమవుతున్నారని అన్నారు. అందువల్లే అమాయక ప్రజలు పులుల దాడిలో ప్రాణం కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే ఈ ప్రాంతంలో తిరుగుతున్న పెద్దపులిని వెంటనే బంధించి తడోబా పులుల సంరక్షణ ప్రాంతానికి తరలించాలని కోరారు. అదేవిధంగా ఏనుగు దాడిలో ఇద్దరు మరణించినా ఫారెస్ట్ అధికారుల నుంచి ఎటువంటి స్పందనా లేకపోవడం బాధాకరమన్నారు. జంతువుల ప్రాణాలకు ఇచ్చిన విలువ మనుషుల ప్రాణాలకు



ఇవ్వడం లేదని వాపోయారు. పెద్దపులి దాడిలో మరణించిన మొర్లె లక్ష్మీ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. 1972 వైల్డ్ లైఫ్ ప్రొటెక్షన్ యాక్ట్ 1980 ఫారెస్ట్ ఎన్విరాన్‌మెంట్ కన్జర్వేషన్ యాక్ట్ ప్రకారం రూ.45లక్షల ఎక్స్‌గ్రేషియా, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, ఇందిరమ్మ ఇల్లు, 5ఎకరాల సాగుభూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. పంటలు చేతికి వస్తున్న సమయంలో పులి దాడి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తోందని, మరొక ప్రాణం పోక ముందే చర్యలు చేపట్టాలని అన్నారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూసం సచిన్, జిల్లా అధ్యక్షులు ఉయిక విష్ణు, నాయకులు ఆత్రం తనుష్, కిష్టన్న, బైరి సోమేశ్, మేస్రం నర్మద, నాగోరావ్, తొడసం మోతీరామ్ పాల్గొన్నారు.



మహారాష్ట్రలో బస్సు బోల్తా 12 మంది మృతి

గోండియా : మహారాష్ట్ర రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఎంఎస్ఆర్‌టిసి)కి చెంది బస్సు బోల్తా పడిన ప్రమాదంలో 12 మంది మరణించగా, 30 మంది గాయపడ్డారు. గోండియా జిల్లాలోని దవ్వ గ్రామంలో ఉదయం 11:30 గంటలకు ఈ ప్రమాదం జరిగింది. ఈ సమయంలో 40 మంది ప్రయాణీకులు ఉన్నారు. మీతిమీరిన వేగంతో వెళ్తతున్న బస్సుపై డ్రైవర్ నియంత్రణ కోల్పోవడమే ఈ ప్రమాదానికి కారణంగా ప్రాథమిక దర్యాప్తులో వెల్లడయింది. డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రజీత్ నాయర్ తెలిపారు. గాయపడిన వారిని సమీప ఆసుపత్రులకు తరలించారు. వీరిలో ముగ్గురి పరిస్థితి తీవ్రంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు.

ఉమర్ ఖాలీద్ బెయిల్ పిటిషన్ విచారణ 6న

- విద్యార్థి నాయకులు గుల్ఫిషా ఫాతిమా, ఖాలీద్ సైఫీలవి కూడా..



న్యూఢిల్లీ : చట్టవ్యతిరేక కార్యకలాపాల (నిరోధక) చట్టం(ఉపా) కేసులో.. విద్యార్థి నాయకులైన ఉమర్ ఖాలీద్‌తో పాటు గుల్ఫిషా ఫాతిమా, ఖాలీద్ సైఫీల బెయిల్ పిటిషన్‌పై వచ్చే నెల 6న విచారణ జరగనున్నది. న్యాయమూర్తులు జస్టిస్ నవీన్ చావ్లా, జస్టిస్ శైలిందర్ కౌర్‌లతో కూడిన ఢిల్లీ హైకోర్టు ధర్మాసనం దీనిని చేపట్టనున్నది. 2020లో ఢిల్లీ అల్లర్లకు సంబంధించి ఉపా కింద ఈ ముగ్గురూ కేసులను ఎదుర్కొంటున్నారు. అయితే, తాము సుదీర్ఘ కాలం జైలులో ఉన్నామనీ, దానిని పరిగణలోకి తీసుకొని బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ వారు ఈ పిటిషన్‌ను వేశారు. వాస్తవానికి ఉమర్ ఖాలీద్ బెయిల్ పిటిషన్‌ను ఈ ధర్మాసనం అక్టోబర్ 7న చేపట్టాల్సి ఉన్నది. కానీ, బెంచ్ సమావేశం విఫలం కావటంతో అది సాధ్యపడలేదు. ఆ తర్వాత పిటిషన్ విచారణ నవంబర్ 25కు జాబితా చేయబడింది. ఈ ఏడాది సెప్టెంబర్ 14తో ఉమర్ ఖాలీద్ నాలుగేండ్లు జైలులో గడిపినట్టయ్యింది. బెయిల్ కోసం దిగువ కోర్టు నుంచి సుప్రీంకోర్టు వరకు పలుమార్లు ఉమర్ ఖాలీద్ పిటిషన్లు దాఖలు చేశారు. ఈ ఏడాది మే 28న దిగువ కోర్టు ఆయన బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించింది. నాలుగేండ్లలో సుప్రీంకోర్టులో ఆయన బెయిల్ పిటిషన్ 14 సార్లు ఆలస్యమైంది. ఆ తర్వాత ఆయన ట్రయల్ కోర్టును ఆశ్రయించారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఉమర్ ఖాలీద్ తరపు న్యాయవాది కపిల్ సిబల్.. దిగువ న్యాయస్థానంలో తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సుప్రీంకోర్టు నుంచి పిటిషన్‌ను వెనక్కి తీసుకున్నారు.



కేసీఆర్‌ది దొంగదీక్ష

- ప్రజల ఆకాంక్షను గౌరవించి సోనియానే

తెలంగాణ ఇచ్చారు : మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నవతెలంగాణ-ధర్పల్లి

కేసీఆర్ వల్లనే తెలంగాణ వచ్చిందని బీఆర్ఎస్ నాయకులు అబద్ధాలు చెబుతున్నారు. కానీ కేసీఆర్ చేపట్టింది దొంగ దీక్ష. ఆ దీక్ష వల్ల తెలంగాణ రాలే.. ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకున్న సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారు" అని రోడ్లు భవనాల శాఖ మంత్రి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. ఆయన నిజామాబాద్ జిల్లాలో శుక్రవారం పర్యటించారు. డిచ్‌పల్లి, ధర్పల్లిలో రోడ్ల విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో జిల్లా అభివృద్ధిపై అధికారులతో సమీక్షించారు. అంతకుముందు ధర్పల్లిలో నిర్వహించిన సభలో ప్రసంగించారు. తెలంగాణ కోసం కోట్లాది మంది ప్రజలు ఉద్యమించారని, వేల మంది యువకులు బలిదానాలు చేసుకున్నట్టు తెలిపారు. శ్రీకాంతాచారి, కానిస్టేబుల్ కిష్టయ్య ఇలా ఎందరో ప్రాణ త్యాగాలతో పాటు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులు తమ పదువులను తృణప్రాయంగా వదిలి సోనియాకు తెలంగాణ ఆకాంక్షపై వివరించామని, దీంతోనే సోనియమ్మ చలించి తెలంగాణ ఇచ్చారని తెలిపారు. అలాంటి కాంగ్రెస్ పార్టీని నేడు బావ, బామ్మర్దులు పిచ్చి కుక్కల్లా ప్రతిరోజూ తిట్ల పురాణం మొదలు పెట్టారని విమర్శించారు. రాష్ట్ర ప్రజలు అన్నీ గమనిస్తున్నారన్నారు.

చివరి గింజ వరకు ధాన్యాన్ని కొంటాం :

వ్యవసాయ కమిషన్ సభ్యులు కేబీఎన్ రెడ్డి

- రైతులు మోసపోకుండా చర్యలు తీసుకుంటాం



నవతెలంగాణ-వంగూరు

రైతులు పండించిన వరి ధాన్యాన్ని చివరి వరకు పూర్తిగా మద్దతు ధరతో కొంటామని వ్యవసాయ కమిషన్ సభ్యులు కేబీఎన్ రెడ్డి అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలో సింగిల్ విండో సహకార సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైతులు దళారుల చేతిలో మోసపోకూడదనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఏ-గ్రేడ్ రూ.2,320 మద్దతు ధరతోపాటు సన్నాలకు రూ.500 బోనస్ అందిస్తూ కొనుగోలు చేస్తోందన్నారు. అందువల్ల రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లోనే అమ్ముకునేందుకు ముందుకు రావాలని సూచించారు. ఐకేపీ ఆధ్వర్యంలో మరిన్ని కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బంది లేకుండా ఎక్కడికక్కడ కొనుగోళ్లు చేస్తామన్నారు. రైతులకు రుణమాఫీ చేయడంతోపాటు రైతు భరోసా కూడా త్వరలోనే అమలు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మెన్ సురేంద్రరెడ్డి, వేమారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా అధికారులు సాయిబాబు, రాఘవేందర్, సీఈవో విష్ణుమూర్తి, గిరి, సురేష్, అశోక్, రైతులు పాల్గొన్నారు.

మాడిపోయిన అన్నం పెడితే ఎట్లా తింటారు..?

ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

- మెస్ చార్జీలు పెంచినా భోజనం నాణ్యత లేకపోవడంపై ఆగ్రహం
- గురుకుల హాస్టల్ ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-మునుగోడు

మాడిపోయిన అన్నం పెడితే విద్యార్థులు ఎలా తింటారని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఏజెన్సీ నిర్వాహకులను ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని మెస్ చార్జీలు పెంచినప్పటికీ నాణ్యతలేని కూరలు, సాంబారు ఎందుకు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం నల్లగొండ జిల్లా మునుగోడు మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే బీసీ బాలికల గురుకుల వసతి గృహాలను ఆయన తనిఖీ చేశారు. భోజన సమయంలో అన్నం, కూరలను పరిశీలించి అన్నం మాడిపోవడంతో వంట ఏజెన్సీ నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలు, పెరుగు ఎక్కడి నుంచి వస్తున్నాయని, పెరుగు ఇంత పుల్లగా ఎలా ఉంటుందని అధికారులను ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని మెస్ చార్జీలు, కాస్మొటిక్ చార్జీలు పెంచిందని, పెంచిన తర్వాత కూడా భోజనం నాసిరకంగా ఉంటే ఊరుకోమని హెచ్చరించారు. హాస్టల్లో స్వయంగా విద్యార్థినులకు అన్నం, కూరలు వడ్డించి ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా అని అడిగారు. మరోమారు హాస్టల్‌కి వస్తానని, భోజనం నాణ్యతతో లేకపోతే ఊరుకోబోమని హెచ్చరించారు. ఆయన వెంట డీసీసీబీ చైర్మెన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, చండూర్ ఆర్డీవో శ్రీదేవి, తహసీల్దార్ నరేందర్, ఎంపీడీవో విజయ్ భాస్కర్, పాఠశాల ప్రిన్సిపాల్ సంధ్యారాణి, రాష్ట్ర నాయకులు పటీకోటి శేఖర్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు భీమనపల్లి సైదులు, బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి, జిట్టగోని యాదయ్య, పాల్వ జితేందర్ రెడ్డి, మేకల ప్రమోద్ రెడ్డి, ఎండి అన్వర్, నాయకులు ఆరేళ్ల సైదులు, మార్నేని గ్రాగోరి, సాగర్, జంగిలి నాగరాజు, జిట్టగోని సైదులు, పాపయ్య, దుబ్బ ప్రభాకర్ ఉన్నారు.

పేదలకు కష్టమొస్తే అండగా నిలిచేది కమ్యూనిస్టులే..

దేశంలో, రాష్ట్రంలో పెరుగుతున్న వామపక్షాల ప్రాధాన్యత

- ఓట్ల కోసం మతరాజకీయాలతో ఎంతకైనా తెగిస్తున్న బీజేపీ
- రాష్ట్రంలో ఫ్రీ బస్సు తప్ప ఏమీ అమలు కాలే..
- కమ్యూనిస్టుల ఉద్యమ ప్రారంభంతోనే లగచర్ల భూసేకరణ రద్దు..
- సీపీఐ(ఎం) కరీంనగర్ జిల్లా పదో మహాసభలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు టి.జ్యోతి



నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

'ఎక్కడ పేదలకు కష్టమొచ్చినా.. ఎక్కడ పీడితవర్గాలకు ఆపదొచ్చినా.. వారికి అండగా మొదట నిలిచేది కమ్యూనిస్టులే. ప్రజల మధ్య వైషమ్యాలు రగుల్చుతూ ఓట్ల కోసం మత రాజకీయాలు చేస్తున్న బీజేపీ ఆగడాలను ప్రశ్నిస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకొస్తుందీ ఎర్రజెండాలే. ప్రజాసామ్యంగా ఉంటామని రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజావ్యతిరేక విధానాలను అడ్డుకుంటుందీ వామపక్షాలే. పేదల సంక్షేమం, వారి హక్కుల రక్షణ కోసం నిరంతరం ప్రజల మధ్యనే ఉంటూ ఉద్యమించేది ఎర్రజెండా పార్టీలే. అందులోనూ ముందు వరుసలో సీపీఐ(ఎం) ఉంటుంది' అని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు టి.జ్యోతి వివరించారు. సీపీఐ(ఎం) కరీంనగర్ జిల్లా పదో మహాసభ కరీంనగర్ పట్టణంలో శుక్రవారం ప్రారంభమైంది. రెండ్రోజులపాటు సాగే ఈ మహాసభలో తొలి రోజు ఎన్టీఆర్ చౌరస్తా నుంచి ముకుందలాల్ మిశ్రాభవన్ (కామ్రేడ్ సీతారాం ఏచూరినగర్) వరకు భారీ ప్రజాప్రదర్శన జరిగింది. అనంతరం కామ్రేడ్ బుద్ధదేవ్ భట్టాచార్య వేదికగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన బహిరంగసభలో టి.జ్యోతి ప్రసంగించారు.

కష్టజీవులు, శ్రామికుల పని ప్రదేశాల్లో ఎక్కడా మత విశ్వాసాలు ఉండవని, అందరూ కలిసే పని చేసుకుంటారని జ్యోతి తెలిపారు. అలాంటి పేదల్లో కూడా విద్వేషాలు రెచ్చగొట్టేలా కేంద్రంలోని బీజేపీ వ్యవహరిస్తోందన్నారు. ఇందుకు ఉత్తర భారతదేశంలోని 'గంగాజల కావడియాత్ర'నే అద్దం పడుతోందన్నారు. దేశ సమగ్రత అనే అంశాన్ని జోడించి ఉపా చట్టం కింద రాజద్రోహం కేసులు పెడుతూ తమను ప్రశ్నించిన న్యూస్‌క్లిక్ ఎడిటర్‌ను, పౌరహక్కుల ఉద్యమ నేత ప్రొఫెసర్ సాయిబాబాను జైళ్లో పెట్టిందని గుర్తు చేశారు. అయితే, గుజరాత్ అల్లర్లలో బిల్కిస్‌భాను కేసులో హత్య, లైంగికదాడిన చేసి జైల్లో ఉన్న దోషులకు క్షమాభిక్ష పేరుతో బయటకు తీసుకొచ్చి ఊరేగించారని అన్నారు.



ఒలంపిక్స్‌లో బంగారు పతకాలు తీసుకొచ్చిన మహిళా రెజ్లర్లు తమపై లైంగిక దాడికి పాల్పడుతున్న బీజేపీ నేతను శిక్షించాలని విరోచితంగా పోరాడితే చివరకు ఆ నేతకే వత్తాసుపలికిన తీరు అందరికీ తెలిసిందేనన్నారు. రాజ్యాంగ, లౌకిక హక్కులపైనా, రాష్ట్రాల అధికారాలపైనా కేంద్రం దాడులు చేస్తోందన్నారు. ఇలా ఎన్నో ఘటనల్లో దోషుల పక్షాన నిలబడుతూ ప్రశ్నించే గొంతులను అణచివేస్తున్న తీరు బీజేపీ రాక్షస పాలనకు అద్దం పడుతోందని వివరించారు. ఇలాంటి పరిస్థితుల్లో వామపక్షాల ప్రాధాన్యత ఎంతగానో పెరిగిందని, కమ్యూనిస్టు ఉద్యమం బలపడితేనే బీజేపీలాంటి రాక్షస పార్టీకి చరమగీతం పాడగలుగుతామని అన్నారు.

మహాసభలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు జె.వెంకటేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వర్ణ వెంకటరెడ్డి, గీట్ల ముకుందరెడ్డి, గుడికందుల సత్యం, జి.భీమాసాహెబ్, జిల్లా కమిటీ సభ్యులు యు.శ్రీనివాస్, ఎస్.సంపత్, ఎడ్ల రమేష్, వెల్మారెడ్డి రాజిరెడ్డి, జి.రాజేశం, నరేష్ పటేల్, మక్కపల్లి పూజ, శీలం అశోక్, సీనియర్ న్యాయవాది సత్యనారాయణ పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీల్లో ఫ్రీ బస్సు ఒక్కటే అమలు

రాష్ట్రంలో గత ప్రభుత్వ నిరంకుశ పాలనను కాదనుకుని, ప్రజాస్వామ్య పాలన అందిస్తారని ఆశించి ఆరు గ్యారంటీలు ఇచ్చిన కాంగ్రెస్‌కు ప్రజలు పట్టం గట్టారని జ్యోతి అన్నారు. అధికారంలోకి వచ్చి ఏడాది అయినా మహిళలకు ఫ్రీ బస్సు ఒక్కటే అమలు చేస్తోందని, రూ.500కే సిలిండర్, 200యూనిట్లలోపు ఫ్రీ కరెంటు, రూ.2లక్షల్లోపు రైతు రుణాల మాఫీ పూర్తిస్థాయిలో అమలు కాలేదన్నారు. ఫార్మాసిటీ పేరుతో లగచర్లలో గిరిజన బిడ్డలపై లాఠీ ఝులిపించి అక్కడ నిర్బంధకాండను ప్రయోగించిందన్నారు. అక్కడి ప్రజానీకానికి తాము ఉన్నామంటూ మొదటగా వెళ్లింది కమ్యూనిస్టులేనన్నారు. కమ్యూనిస్టుల రాకను అడ్డుకునేందుకు రాష్ట్ర సర్కారు శతవిధాలా ప్రయత్నించిందన్నారు. అయినా ఆ భూసేకరణను ఆపితేగానీ ఉద్యమం ఆపబోమంటూ తేల్చిచెప్పడంతో ప్రభుత్వం ఫార్మాసిటీ భూముల సేకరణను రద్దు చేసుకుందని తెలిపారు. ఈ ఘటనే కమ్యూనిస్టుల బలానికి అద్దం పడుతోందన్నారు.

గుజరాత్ గులాములు.. ఢిల్లీ కీలుబొమ్మలు

(మొదటిపేజీ తరువాయి)

తెలంగాణ ఆనవాళ్లే లేకుండా చేసేందుకు కుట్రలు పన్నుతున్నారని వాపోయారు. ఈ నేపథ్యంలో ప్రజా సమస్యలపై ప్రతిఘటనకు పూనుకోవటం ద్వారా రేవంత్ సర్కార్ చర్యలను ఎక్కడికక్కడ ఎండగట్టాలని పిలుపునిచ్చారు.

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దీక్ష చేపట్టిన సందర్భాన్ని పురస్కరించుకుని ఆ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం 'దీక్షా దివస్' పేరిట రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో సంబురాలు నిర్వహించారు. అంతకుముందు బంజారాహిల్స్‌లోని బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తెలంగాణ భవన్‌లో కేటీఆర్... తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలలేసి ఘన నివాళులర్పించారు. అనంతరం పార్టీ శ్రేణులనుద్దేశించి ఆయన ప్రసంగిస్తూ... కాంగ్రెస్ పార్టీపైనా, రేవంత్ సర్కార్‌పైనా తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను తూర్పారబట్టారు. తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమాలకు సంబంధించిన వివిధ ఘట్టాలను ప్రస్తావిస్తూ భావోద్వేగంతో ప్రసంగించారు. లగచర్లలో భూ సేకరణను ప్రభుత్వం నిలిపేయటం బీఆర్ఎస్ విజయంగా ఆయన అభివర్ణించారు.

తెలంగాణ కోసం ఆనాడైనా, ఏనాడైనా కొట్లాడేది తమ పార్టీయేనని అన్నారు. రాష్ట్రం నుంచి కాంగ్రెస్ తరపున ఎనిమిది మంది, బీజేపీ తరపున మరో ఎనిమిది మంది ఎంపీలున్నా... తెలంగాణ కోసం పార్లమెంటులో ఏనాడూ కొట్లాడలేదని విమర్శించారు. కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు అదానీ, ప్రధాని... ఇక్కడ అడుగు పెట్టే సాహసం చేయలేకపోయారని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు తెలంగాణ మీద పట్టుకోసం ఆ రెండు పార్టీలు రాబందుల్లా వస్తున్నాయని హెచ్చరించారు. అంతేతప్ప రాష్ట్ర ప్రయోజనాల కోసం పట్టుబట్టే వాళ్లే లేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని మామూలుగా తీసుకోకూడదని అన్నారు. రాష్ట్రంలోని కవులు, కళాకారులు, మేధావులంతా తెలంగాణపై జరుగుతున్న దాడిని గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. భవిష్యత్ తరాల వారిలోనూ ఆత్మగౌరవ స్ఫూర్తిని రగిలించాలని పిలుపునిచ్చారు.

లగచర్ల భూ సేకరణకు సంబంధించి ప్రభుత్వం వెనక్కి పోవటమనేది బీఆర్ఎస్ విజయంగా కేటీఆర్ అభివర్ణించారు. అక్కడ బ్రిటీషర్ల కంటే ఎక్కువగా రేవంత్ సర్కార్ వ్యవహరించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళల పట్ల పోలీసులు బందిపోట్లలాగా వ్యవహరించారని వ్యాఖ్యానించారు. అయినా ప్రజలు, బీఆర్ఎస్ పోరాట పటిమ ముందు ప్రభుత్వం తలవంచక తప్పలేదని తెలిపారు. రియల్ ఎస్టేట్ వ్యాపారి అయిన రేవంత్‌ను తక్కువగా అంచనా వేయొద్దనీ, మరో రూపంలో భూములు లాక్కోనేందుకు వస్తారని హెచ్చరించారు. అందువల్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు.

కాకతీయలో హాస్టల్ విద్యార్థి మృతి

అనారోగ్యానికి గురికాగా.. టాబ్లెట్స్ ఇచ్చిన వార్డెన్

- ఒకటో అంతస్తులో కుప్పకూలిన విద్యార్థి
- యాజమాన్యం తీరుపై తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల ఆగ్రహం

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ నగరంలోని కాకతీయ విద్యాసంస్థల హాస్టల్‌లో ఉండి చదువుకుంటున్న 9వ తరగతి విద్యార్థి శివజాస్విత్‌రెడ్డి మృతిచెందాడు. అనారోగ్యానికి గురికావడంతో సిబ్బంది టాబ్లెట్స్ ఇచ్చి సరిపెట్టగా.. శుక్రవారం స్కూల్ 3వ అంతస్తు నుంచి కిందకు నడుచుకుంటూ వస్తుండగా ఒకటో అంతస్తులో కుప్పకూలాడు. వెంటనే పక్కనే ఉన్న ప్రతిభ ఆస్పత్రికి తరలించగా.. అప్పటికే మృతిచెందినట్టు వైద్యులు ధ్రువీకరించారు. యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగానే తమ కొడుకు మృతిచెందాడని కుటుంబీకులు, విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే.. నిజామాబాద్ జిల్లా బోధన్‌కు చెందిన శివ జాస్విత్‌రెడ్డి నిజామాబాద్ నగరంలో కాకతీయ స్కూల్లో హాస్టల్‌లో ఉంటూ తొమ్మిదో తరగతి చదువుతున్నాడు. అనారోగ్యంతో వాంతులు కాగా, బాలునికి వార్డెన్ టాబ్లెట్ ఇచ్చారు. గురువారం రాత్రి 7 గంటల సమయంలో కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో ఉదయం వస్తామని తెలిపారు. శుక్రవారం ఉదయం తల్లిదండ్రులు రావడంతో.. మూడో ఫ్లోర్‌లో ఉన్న శివ జాస్విత్ నడుచుకుంటూ వస్తుండగా.. ఒకడో ఫ్లోర్‌కు రాగానే కుప్పకూలాడు. వెంటనే తండ్రి బాలున్ని ఎత్తుకొని పక్కనే ఉన్న ప్రతిభ ఆస్పత్రిలో చేర్పించారు. కాగా బాలుడు మృతిచెందినట్టు వైద్యులు ధ్రువీకరించారు.



కుటుంబీకుల, బంధువుల ఆందోళన

పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యంతోనే బాలుడు మృతిచెందాడని కుటుంబీకులు, బంధువులు ఆందోళన చేపట్టారు. యాజమాన్యం రాకుండా వార్డెన్‌ను పంపించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాలుడు వాంతులు చేసుకుంటే ఆస్పత్రికి తీసుకెళ్లకుండా టాబ్లెట్లు మాత్రమే ఇచ్చానని, ఆ తర్వాత ఏమైందో తమకు తెలియదని వార్డెన్ చెప్పినట్టు తెలిపారు. ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థి చనిపోతే కనీసం చూసేందుకు కూడా యాజమాన్యం రాలేదన్నారు. కాగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా 4వ టౌన్ ఎస్ఐ శ్రీకాంత్, నగర సీఐ శ్రీనివాస్ రాజ్ ఘటనా స్థలానికి చేరుకొని బందోబస్తు నిర్వహించారు. శివ జాస్విత్ రెడ్డి మృతిపై అనుమానాలు వ్యక్తం చేస్తూ తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సమగ్ర విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని, పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ నగర సీఐ శ్రీనివాస్ రాజ్, ఎస్ఐ శ్రీకాంత్‌కు ఫిర్యాదు అందించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేపట్టినట్టు పోలీసులు తెలిపారు.

కాకతీయ విద్యాసంస్థల నిర్లక్ష్యం :ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి విగ్నేష్

కాకతీయ విద్యాసంస్థల నిర్లక్ష్యానికి ఓ విద్యార్థి బలయ్యాడని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి విగ్నేష్ అన్నారు. ఎస్ఎఫ్ఐ నాయకులు ఆస్పత్రికి చేరుకొని కుటుంబీకులతో మాట్లాడారు. స్కూల్‌కు కూత వేటులో మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ ఉన్నా కాకతీయ యాజమాన్యం సమయానికి స్పందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించి విద్యార్థి మృతికి కారణమైందని విగ్నేష్ అన్నారు. యాజమాన్యంపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.

వామపక్షాల పోరాట ఫలితమే...

(మొదటిపేజీ తరువాయి)

ఆధ్వర్యంలో జరిగిన పోరాట ఫలితం, కృషి కారణమని తెలిపింది. ఇది లగచర్ల ప్రాంత ప్రజల విజయమని పేర్కొంది. ఈ మేరకు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. భూసేకరణ ప్రజాభిప్రాయం సందర్భంగా లగచర్ల వెళ్లిన అధికారులు, రైతుల మధ్య జరిగిన తోపులాట, ఘర్షణ ఫలితంగా ప్రభుత్వం ఆ ప్రాంతంలో నిర్బంధం విధించిందని తెలిపారు. ఈ నేపథ్యంలో ఈనెల 21న 10 వామపక్ష పార్టీల రాష్ట్ర బృందం లగచర్ల, సమీప గ్రామాలను సందర్శించి, ప్రజలను ప్రత్యక్షంగా అనేక విషయాలను అడిగి తెలుసుకుందని పేర్కొన్నారు. ఈనెల 23న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి అక్కడ పరిస్థితులను వివరిస్తూ వినతి పత్రం సమర్పించామని వివరించారు. ముఖ్యమంత్రి స్పందించి తక్షణమే ఫార్మాసిటీని రద్దు చేస్తున్నట్టు ప్రకటించారని తెలిపారు.

ప్రస్తుతం నోటిఫికేషన్‌ను రద్దు చేసినట్టుగానే ఇతర సమస్యలు కూడా పరిష్కరించాలని గతంలోనే విజ్ఞప్తి చేశామని పేర్కొన్నారు. రైతులపై పెట్టిన కేసులను రద్దు చేయాలనీ, పోలీస్ క్యాంపులను ఎత్తేయాలనీ, వరికోత యంత్రాలకు అనుమతులు ఇవ్వాలని కోరారు. వ్యవసాయానికి ఉపయోగపడే భూముల్లో పరిశ్రమల నిర్మాణాన్ని విరమించుకోవాలనే డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న ఇతర డిమాండ్లను కూడా తక్షణమే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

లగచర్ల భూసేకరణ రద్దు

(మొదటిపేజీ తరువాయి)

ఉపసంహరించుకోవడం గమనార్హం.

మరో పేరుతో నోటిఫికేషన్ ?

ఫార్మా పరిశ్రమలను వ్యతిరేకిస్తూ ఆందోళన చేసిన రైతులను మెప్పించేందుకు సర్కారు ప్రయత్నిస్తున్నట్టు సమాచారం. లగచర్ల, హకీంపేట్, పోలేపల్లి గ్రామాల్లో చేసేందుకు మరో రూపంలో భూసేకరణ నోటిఫికేషన్ జారీచేయనుందని తెలిసింది. ఇండస్ట్రీయల్ కారిడార్ పేరుతో ఇతర పరిశ్రమలను ఏర్పాటుచేసేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తున్నది. ఇతర కంపెనీలైతే పర్యావరణ కాలుష్యం ఉండబోదనీ, యువతకు భారీగా ఉద్యోగావకాలు వచ్చే అవకాశంముంటుందని ప్రభుత్వం భావిస్తున్నట్టు ప్రచారం జరుగుతున్నది. ప్రధానంగా టెక్స్‌టైల్ కంపెనీలకు ప్రాధాన్యత ఇచ్చే యోచనలో ప్రభుత్వం ఉన్నట్టు తెలిసింది.

పెద్దపులి దాడిలో మహిళ మృతి

- కాగజ్‌నగర్ డివిజన్‌లో నాలుగేండ్లలో ముగ్గురిని చంపిన పులులు



నవతెలంగాణ-కాగజ్‌నగర్

కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ అటవీ డివిజన్ పరిధిలో శుక్రవారం పెద్దపులి దాడిలో ఓ మహిళ మృతిచెందింది. పత్తి ఏరేందుకు చేనుకు వెళ్లిన ఆమెపై పెద్దపులి వెనుక నుంచి దాడి చేయడంతో తీవ్రంగా గాయపడింది ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే ప్రాణం కోల్పో యింది. వివరాలిలా ఉన్నాయి. కాగజ్‌నగర్ మండలం గన్నారం గ్రామానికి చెందిన మోర్లె లక్ష్మి(22), ఇతర కూలీలతో కలిసి ఈజ్‌గాం బెంగాళీ క్యాంప్ నెంబర్-6 నుంచి 11కు వెళ్లే దారిలో పత్తి ఏరేందుకు వెళ్లింది.

పత్తి ఏరుతుండగా.. చేనులో అప్పటికే మాటు వేసి ఉన్న పెద్దపులి ఒక్కసారిగా లక్ష్మిపై దాడి చేసింది. మెడ భాగంలో పంజాతో దాడి చేయగా కేకలు వేసింది. ఈ కేకలు విన్న తోటి కూలీలు పెద్దపులిని చూసి భయపడి పరుగులు తీశారు. కొద్దిసేపటికి గ్రామస్తులు, పక్క చేల వారు రావడంతో అందరూ కలిసి చేనులోకి వెళ్లి చూడగా అప్పటికే లక్ష్మి తీవ్ర గాయాలతో ఉంది. వెంటనే కాగజ్‌నగర్‌లోని ప్రయివేట్ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్టు వైద్యులు చెప్పారు. బాధిత కుటుంబసభ్యులు, గ్రామస్తులు కాగజ్‌నగర్ అటవీ డివిజన్ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. వీరికి సీపీఐ(ఎం), కాంగ్రెస్, బీజేపీ నాయకులు సంఘీభావం తెలిపారు. జిల్లా ఎస్పీ శ్రీనివాస్‌రావు, అటవీ అధికారి నీరజ్ టోబ్రేవాల్ వచ్చి బాధిత కుటుంబానికి హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో అటవీ డివిజన్ కార్యాలయం ముందు భారీ బందోబస్తు చేపట్టారు.

ఇప్పటి వరకు ముగ్గురు మృతి

2020 నుంచి ఇప్పటి వరకు కాగజ్‌నగర్ డివిజన్‌లో పులుల బారిన పడి ముగ్గురు మృతిచెందారు. నాలుగేండ్ల కిందట ఇదే రోజున పెంచికల్‌పేట మండలం కొండపల్లి గ్రామానికి చెందిన పసుల నిర్మల పులి దాడిలో మృతి చెందింది. దీనికి ముందు అదే ఏడాది నవంబర్ 11వ తేదీన దహెగాం మండలం దిగిడ గ్రామానికి చెందిన విఘ్నేష్ పులి బారిన పడి ప్రాణం కోల్పోయాడు. ప్రస్తుతం లక్ష్మి మృతితో కాగజ్‌నగర్ అటవీ డివిజన్‌లో పులుల బారిన పడి ప్రాణం కోల్పోయిన వారి సంఖ్య మూడుకు చేరుకుంది.

సాగర్ డ్యాంపై ఆక్టోపస్ బలగాల మాక్ డ్రిల్

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జునసాగర్ ప్రధాన డ్యాంపై శుక్రవారం ఆక్టోపస్ బలగాలు మాక్ డ్రిల్ నిర్వహించాయి. అత్యవసర పరిస్థితుల్లో, ఉగ్రవాదులు ప్రాజెక్టులపై దాడులను నిర్వహిస్తే ఎలా ఎదుర్కోవాలని అంశంపై ప్రధాన ప్రాజెక్టుల వద్ద, దేవాలయాలు, అత్యంత సున్నితమైన ప్రదేశాల వద్ద ఆక్టోపస్ దళాలు మాక్ డ్రిల్ నిర్వహిస్తుంటాయి.

ఈ సందర్భంగా సాగర్ ప్రధాన డ్యాంపై, డ్యామ్ గ్యాలరీస్ వద్ద, ప్రధాన డ్యామ్‌కు ఇరువైపులా, 420 గ్యాలరీ వద్ద, ప్రధాన జల విద్యుత్ కేంద్రం పరిసరాలలో ఆక్టోపస్ దళాలు పలు విధాలుగా మాక్ డ్రిల్ నిర్వహించాయి. ఈ మాక్ డ్రిల్‌లో స్థానిక పోలీసులు, నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ భద్రత దళాలు పాల్గొన్నాయి.

రికార్డు స్థాయిలో వరి దిగుబడి

66.7 లక్షల ఎకరాల్లో సాగు

నూతన సాంకేతిక పరిజ్ఞానంతో ముందుకు : నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి

నవ తెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

దేశంలో ఎన్నడూ ఏ రాష్ట్రంలో పండని విధంగా ఈ వానాకాలంలో రాష్ట్రంలో రికార్డు స్థాయిలో ధాన్యం దిగుబడి వచ్చిందని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. 66.7లక్షల ఎకరాల్లో 153 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం పండిందని, ఇది జీవిత కాల రికార్డు అని చెప్పారు. మహబూబ్‌నగర్ జిల్లాలో ఏర్పాటు చేసిన మూడ్రోజుల "రైతు పండుగ"లో శుక్రవారం ఆయన పాల్గొన్నారు. స్టాళ్లను పరిశీలించారు. అనంతరం అవగాహన సదస్సులో మంత్రి మాట్లాడుతూ.. దేశంలోనే అత్యధికంగా వరిసాగు చేసి రాష్ట్రం మొదటి స్థానం సాధించిందన్నారు. రైతులు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వం ధాన్యం కొంటుందని తెలిపారు. రైతు పండుగ ఏర్పాట్లు, స్టాళ్ల చాలా అద్భుతంగా ఉన్నాయని, ఇందుకు కారణం వ్యవసాయ శాఖ మంత్రి అనుభవం, వారి దక్షత అని కొనియాడారు. రాష్ట్ర పరిస్థితులు ఎలా ఉన్నా ప్రభుత్వం పూర్తిగా రైతు పక్షపాతి, వ్యవసాయ పక్షపాతిగా ముందుకెళ్తుందని చెప్పారు. నూతన సాంకేతిక పద్ధతులు, పరిజ్ఞానంతో సాగును ముందుకు తీసుకెళ్తామన్నారు. గత పాలకులు రుణమాఫీ చేస్తామని చెప్పి మొదటి ఐదు సంవత్సరాల్లో వడ్డీ మాత్రమే మాఫీ చేశారని, తర్వాత అరకొర రుణమాఫీ చేసి చేతులెత్తేశారని విమర్శించారు. తమ ప్రభుత్వం 18 వేల కోట్లతో 21 లక్షల మంది రైతుల రుణమాఫీ చేసిందని, మిగిలిన కొంత మంది రైతుల రుణమాఫీపై సీఎం ఒక ప్రకటన చేస్తారని తెలిపారు.

రైతులకు అండగా ఉండేందుకే ఈ సదస్సు
వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఏది మంచిదో రైతులే చెప్పాలని, మీ సలహాలు సూచనలు వినడానికే ఈ రైతు సదస్సును ఏర్పాటు చేసినట్టు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైతుల అభిప్రాయం మేరకు వారికి మేలు చేసే పథకాలనే కొనసాగిస్తామన్నారు. రైతులు పామాయిల్ సాగు చేయాలని, నాలుగేండ్లు ప్రభుత్వమే పెట్టుబడి భరిస్తుందని చెప్పారు. ఈ నాలుగు సంవత్సరాలు అంతర పంటలు సాగు చేసి అత్యధిక లాభాలు పొందొచ్చని సూచించారు. మహబూబ్‌నగర్ జిల్లాలో రెండు పామాయిల్ మిల్లులు ఏర్పాటు చేస్తామని, పామాయిల్ పంటను రైతు ఇంటి వద్దనే కొంటామని అన్నారు. వలస జిల్లాగా పేరు పడిన మహబూబ్‌నగర్ జిల్లాకు పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు చాలా ముఖ్యమైనదని, దీనికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి త్వరగా పూర్తి చేయించాలని నీటిపారుదల శాఖ మంత్రిని కోరారు. ఎండాకాలం పంట కోతలు మార్చి లోపలే ప్రారంభిస్తేనే నూకలు తక్కువ అవుతాయని, లేకుంటే బియ్యలో నూకల శాతం అధికంగా ఉంటుందని అన్నారు. అందువల్ల ఎండాకాలం పంటకు నీరు ఎప్పుడు విడుదల చేస్తారో త్వరగా నిర్ణయం తీసుకోవాలని మంత్రిని కోరారు.



ఈ కార్యక్రమంలో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డా. జి.చిన్నారెడ్డి, ఎమ్మెల్యేలు జి.మధుసుధన్ రెడ్డి, యెన్నం శ్రీనివాసరెడ్డి, అనిరుధ్‌రెడ్డి, వీర్లపల్లి శంకర్, తూడి మేఘారెడ్డి, వాకిటి శ్రీహరి, డా.వంశీకృష్ణ, పర్ణిక రెడ్డి, కసిరెడ్డి నారాయణ రెడ్డి, రాష్ట్ర రైతు సంఘాల అధ్యక్షులు కోదండరెడ్డి, వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రఘునందన్‌రావు, కమిషనర్ గోపి, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్, జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి, శాస్త్రవేత్తలు, రైతులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
9
ఎల్బీనగర్ -మహేశ్వరం
శనివారం | నవంబర్ 30, 2024 | www.navatelangana.com



తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు కిషన్ రెడ్డి తలపెట్టిన గురుకుల పాఠశాలల ముట్టడి కార్యక్రమంలో భాగంగా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్‌గుల్ 8వ డివిజన్ కార్పొరేటర్ గుడేపు ఇంద్రసేనతో పాటు చిత్రం నరేష్, చిత్రం హరీశ్, పార్టీ నాయకులు తదితరులను శుక్రవారం ఉదయం ముందస్తుగా అరెస్టు చేశారు.

నవతెలంగాణ-బడంగ్‌పేట్

సోనూసూద్‌ను కలిసిన దోసపాటి రాము

నవతెలంగాణ-ఎల్బీనగర్



సినీ యాక్టర్ సోనూసూద్‌ను హైదరాబాద్‌లో రైస్ ఏటీఎం ఫౌండర్ దోసపాటి రాము కలుసుకున్నారు. యశస్విని జొన్నలగడ్డతో కలిసి రాము గత కొంత కాలం నుండి ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటూ..పేదలకు ఉచితంగా బియ్యం, కూరగాయలు, నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్నారు.ఈ సందర్భంగా దోసపాటి రాము మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారిని ఆదుకున్నప్పుడు కలిగే అనుభూతి మాటల్లో చెప్పలేమన్నారు. రైస్ ఏటీఎం వ్యవస్థాపకులు దోసపాటి రాము, ప్రాజెక్ట్ ప్రిష వ్యవస్థాపకురాలు యశస్విని జొన్నలగడ్డను మరోమారు కలుసుకుంటాను అని సోనూసూద్ తెలిపారు.

పోటు ప్రసాద్‌కు ఘన నివాళులు



నవతెలంగాణ-ఎల్బీనగర్

భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఎల్బీనగర్ నియోజకవర్గం సహాయ కార్యదర్శి బాతరాజు నరసింహ అధ్యక్షతన కామ్రేడ్ పోటు ప్రసాద్‌కు శుక్రవారం ఎల్బీనగర్ రింగ్ రోడ్ చౌరస్తాలో నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎల్బీనగర్ నియోజకవర్గ కార్యదర్శి సామీ శేఖర్ రెడ్డి హాజరై కామ్రేడ్ పోటు ప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రసాద్ ఏఐఎస్ఎఫ్ విద్యార్థి నాయకుడిగా, ఏఐటీయూసీ కార్మిక నాయకుడిగా అనేక పోరాటాలు నిర్వహించి.. భారత కమ్యూనిస్టు పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శిగా పని చేసారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా విద్యుత్ పోరాటంలో పాల్గొని బషీర్బాగ్ చౌరస్తా వద్ద అనేక లాఠీ చార్జీలకు తట్టుకొని ఉద్యమంలో పాల్గొన్న కామ్రేడ్ పోటు ప్రసాద్ అని కొనియాడారు. నివాళు లర్పించిన వారిలో ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వంశీ వర్ధన్ రెడ్డి, వనస్థలిపురం డివిజన్ కార్యదర్శి బోయపల్లి రాములు గౌడ్, మన్సురాబాద్ డివిజన్ కార్యదర్శి కందుల సుధాకర్సి, పిఐ నాయకులు ఆర్ లింగస్వామి, విక్రమ్, నర్సింగ్, అరుణ్, కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రైతును రాజు చేయడమే సీఎం లక్ష్యం

చిలుక మధుసూదన్ రెడ్డి



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్‌మెట్

రైతును రాజు చేయడమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యమని గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మెన్ చిలుక మధుసూదన్ రెడ్డి అన్నారు. బాటసింగారం పరిధిలోని గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో పాలకవర్గం, వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం రైతు పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా రైతులకు రుణమాఫీ చేసి రైతుల జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కిందన్నారు. మిగతా రైతులకు కూడా ఈ నెల 30న రుణమాఫీ జరుగుతుందన్నారు. దేశంలోనే వరి దిగుబడిలో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో నిలిచిందని, రైతులు పండించిన సన్నాలకు రూ.500 బోనస్ ఇచ్చిన చరిత్ర మన ప్రజా ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. కొహెడ ప్రాంతంలో దాదాపు 2 వేల కోట్ల రూపాయలతో సీఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావుల సహకారంతో సమీకృత మార్కెట్ నిర్మాణం ప్రతిపాదనలు తుది దశలో ఉన్నాయని, త్వరలో శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. సంక్రాంతి లోపు ఎకరానికి 7,500 చొప్పున రెండు పంటలకు కలిపి 15 వేల రూపాయలు అందిస్తామన్నారు. రైతును రాజు చేసే దిశగా ప్రజా ప్రభుత్వం ముందుకు వెళ్తుంటే ప్రతిపక్షాలు బురద జల్లే రాజకీయాలు చేస్తున్నాయన్నారు. బీఆర్ఎస్ పాలనలో రైతులకు ఒరిగింది ఏమిలేదన్నారు. పై గా ఎటువంటి రుణమాఫీ చేయకుండా రైతు పండించిన పంటకు మద్దతు ధర ఇవ్వకుండా రైతును మోసం చేసిన చరిత్ర కల్వకుంట్ల కుటుంబానికి దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ భాస్కరా చారి, మార్కెట్ డైరెక్టర్లు జైపాల్ రెడ్డి, అంజయ్య, మేకం లక్ష్మి, మచ్చేందర్ రెడ్డి, రఘుపతి రెడ్డి, గణేష్ నాయక్, బండి మధుసూదన్ రావు, నవరాజ్, గోవర్ధన్ రెడ్డి, వెంకట్ గుప్త, మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి శ్రీనివాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రతిరోజూ వ్యాయామం తప్పనిసరి



కార్పొరేటర్ చింతల అరుణా సురేంద్రనాథ్ యాదవ్

నవతెలంగాణ- నాగోల్

దైనందిన జీవితంలో శారీరకంగా, మానసికంగా, చురుకుగా ఉండేందుకు ప్రతినిత్యం వ్యాయామం తప్పనిసరని నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ నాథ్ యాదవ్ అన్నారు. శుక్రవారం నాగోల్ డివిజన్ పరిధిలోని సహ భావన టౌన్ షిప్ సి బ్లాక్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను కార్పొరేటర్ ప్రారంభించి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ తమ రోజువారి పనులలో భాగంగా కొంత సమయాన్ని వ్యాయామానికి కేటాయిస్తే.. వచ్చే ప్రయోజనాలు ఎన్నో ఉంటాయని వివరించారు. నాగోలు డివిజన్లోని సహ భావన టౌన్షిప్ సి బ్లాక్‌లో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయడం ఎంతో సంతోషకరమని, సి బ్లాక్ యజమానులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల సురేంద్రనాథ్ యాదవ్, సి బ్లాక్ ప్రెసిడెంట్ శ్రీనివాస రావు, నల్ల మునిందర్, చంద్ర శేఖర్, శ్రీనివాస్ రావు, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, రాజశేఖర్, విక్రమ్ రెడ్డి, సరోజీ, నరేష్, నాగరాజు, అజయ్, రాకేష్, నవీన్, సాయి కిరణ్, ప్రవీణ్, సాయి కిషోర్, చంద్రశేఖర్, సోమ రెడ్డి, రాజు, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యాసంస్థల బంద్

ఎస్ఎఫ్ఐ ఎల్బీనగర్ డివిజన్ అధ్యక్షుడు కానుగుల అరుణ్

నవతెలంగాణ-నాగోల్



ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించే ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల బంద్‌లో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ ఎల్బీనగర్ డివిజన్ అధ్యక్షుడు కానుగుల అరుణ్ కోరారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ప్రాణాలు పోతున్నా ఈ ప్రభుత్వానికి పట్టదా అని ప్రశ్నించారు. విద్యార్థుల ప్రాణాలు పోవడానికి కచ్చితంగా ప్రభుత్వ వైఫల్యమే కారణమని ఆరోపించారు. విద్యాశాఖ మంత్రి లేకుండా సంవత్సరం పాటు జరిగిన పాలనా విద్యావ్యవస్థపై సమీక్షా ఏది అని అన్నారు. గురుకుల, సంక్షేమ హాస్టల్స్, జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంలో నాణ్యత లేని కారణంగా రాష్ట్ర వ్యాపితంగా విద్యార్థులు కలుషిత ఆహారంతో అస్వస్థకు గురవుతూ ప్రాణాలను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వరుస ఘటనలకు ముఖ్యమంత్రి బాధ్యత వహించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం కావస్తున్నా నేటికీ విద్యాశాఖ మంత్రి లేకపోవడం పట్ల ఆయా ప్రభుత్వ పాఠశాలలో, సంక్షేమ హాస్టల్లో ఉండే విద్యార్థులు తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో తెలియక అయోమయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని వాపోయారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ శనివారం తలపెట్టిన విద్యాసంస్థల బందులో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని సంపూర్ణ మద్దతు పలికి.. ఈ బందును విజయవంతం చేయాలని కోరారు.

'దీక్షా దివస్ తెలంగాణ ఉద్యమాన్ని మలుపుతిప్పిన చారిత్రక రోజు'

నవతెలంగాణ - మీర్‌పేట్



తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పిన రోజు కేసీఆర్ దీక్షా దివాస్ అని మీర్‌పేట్ మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు జమాల్‌పూర్ సునీత బాల్ రాజ్ అన్నారు. మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నందీహిల్స్ చౌరస్తాలో శుక్రవారం బీఆర్ఎస్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, హరీష్, ప్రవీణ్ రెడ్డి, హము నాయక్, పోల రమేష్, సింగం రాజ, రామ చారి తదితరులు పాల్గొన్నారు.

'ప్రతి కార్మికుడూ లేబర్ కార్డు పొందాలి'



నవతెలంగాణ-హయత్‌నగర్

ప్రతి కార్మికుడు లేబర్ కార్డులను పొందాలని ఐఎన్‌టీయూసీ రంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సామిడి శేఖర్ రెడ్డి, ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు రామావత్ సక్రు నాయక్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం వారు మాట్లాడుతూ హయత్ నగర్ మండల పరిధిలో ఉన్న కార్మిక సోదరీ సోదరీమణులందరూ లేబర్ కార్డులను పొందాలన్నారు. సంక్షేమ బోర్డులో ఉన్న సంక్షేమాలను ప్రతి కార్మికుడు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా సమితి సభ్యులు మందుల కృష్ణ, భవన నిర్మాణ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి చెంది వెంకట్, బీటీసీ రంగారెడ్డి జిల్లా సమితి సభ్యులు సల్వాద్రి రమేష్, బీటీసీ నాయకులు రామచంద్రు, మల్లేష్, చంటి, సురేష్, ఉపేందర్, మురళి, లింగమ్మ, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

8 నెలల్లో ఓ బైక్‌కు 55 చలాన్లు



నవతెలంగాణ-హయత్‌నగర్

8 నెలల కాలంలో కేవలం ఒక్క బైక్‌పై 55 పెండింగ్ చలాన్లు ఉన్నాయని ఎల్బీనగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఎల్బీనగర్ రింగ్ రోడ్డు వద్ద పార్కింగ్ జోన్ లో పార్కింగ్ చేసిన పిల్లి కిశోర్‌కు చెందిన బజాజ్ పల్సర్ పై రూ.11,605 జరిమానా ఉందని తెలిపారు. అత్యధిక ట్రాఫిక్ ఉల్లంఘన కేసులు పెండింగ్‌లో ఉండటంతో ఆ వాహన్నాన్ని స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. నో పార్కింగ్ జోన్‌లో వాహనాలు పార్కింగ్ చేయవద్దని, అలా చేసినట్టయితే చట్టపరంగా తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, ఎస్ఐ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

మందకృష్ణ మాదిగకు బహిరంగ క్షమాపణ చెప్పాలంటూ ధర్నా



నవతెలంగాణ -మలక్‌పేట్

ఈ నెల 26న జరిగిన వికలాంగుల అలాయి బలాయిలో మందకృష్ణ మాదిగపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వికలాంగుల సహకార సంస్థ చైర్మెన్ ముత్తినేని వీరయ్య బహిరంగ క్షమాపణ చెప్పాలని వికలాంగుల పోరాట సమితి చైర్మెన్ అందె రాంబాబు డిమాండ్ చేశారు. మలక్‌పేట్‌లోని వికలాంగుల సంక్షేమ భవన్ ఎదుట వికలాంగుల హక్కుల పోరాట సమితి నేతలు శుక్రవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా వికలాంగుల పోరాట సమితి చైర్మెన్ అందె రాంబాబు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ చేసిన ఉద్యమ ఫలితమే వికలాంగుల పింఛన్ పెంపు అని గుర్తుచేశారు. బీజేపీ మద్దతు దారుడు అంటూ చెప్పడం దారుణమని అన్నారు. ఇప్పటికైనా బహిరంగ క్షమాపణ చెప్పకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ ధర్నాలో వికలాంగుల పోరాట సమితి జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్యవంశీ, సంక్షేమ సంఘ సభ్యులు, పీహెచ్‌పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

కాలనీ సమస్యలు పరిష్కరిస్తా : కమిషనర్

నవతెలంగాణ-బడంగ్‌పేట్

జల్‌పల్లి మున్సిపల్ పరిధిలోని కాలనీల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని జల్‌పల్లి మున్సిపల్ కమిషనర్ బి.వెంకట్రాం అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపల్ పరిధిలో ఉన్న శ్రీరాం కాలనీ 19వ వార్డులో స్థానిక కౌన్సిలర్ పల్లపు శంకర్ తో కలిసి శుక్రవారం కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు డ్రైనేజీలు, రోడ్డు సౌకర్యం, తదితర సమస్యలతో ఇబ్బందులు పడుతున్నామని కమిషనర్ దృష్టికి తీసుకవచ్చారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడి ప్రణాళిక ప్రకారం సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. డ్రైనేజీకి అవుట్ లెట్ లేకపోవడం వలన వర్షా కాలంలో ఎగువ ప్రాంతం నుండి వచ్చిన వర్షపు నీరు కాలనీలో చేరి ఇండ్లకు వెళ్ళటంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



దీక్షాదివస్‌కు తరలిన నాయకులు



నవతెలంగాణ -ఎల్బీనగర్

దీక్షాదివాస్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి శంషాబాద్‌లో ఉన్న బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చింతల రవి, రాజి రెడ్డి, రమేష్ ముదిరాజ్, విఠల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ -బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు బడంగ్‌పేట్‌లోని పార్టీ కార్యాలయం ముందు పార్టీ జెండాను ఆవిష్కరించారు. తర్వాత కార్యాలయం నుండి భారీ ఎత్తున రంగారెడ్డి జిల్లా రాజేంద్ర నగర్‌లో జరిగిన దీక్షా దివాస్ కార్యక్రమానికి తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ సూర్డగంటి అర్జున్, కార్పొరేటర్లు పెద్దబావి శ్రీనివాస్ రెడ్డి, ఏనుగు రాంరెడ్డి, యాత్తం పవన్ కుమార్ యాదవ్, సీనియర్ నాయకులు బిమిడి జంగారెడ్డి, బోయపల్లి శేఖర్ రెడ్డి, జెనిగ శ్రీనివాస్ యాదవ్, వంగేటి లక్ష్మరెడ్డి, కళ్లెం ఎల్లారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ పొరెడ్డి వెంకట్ రెడ్డి, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు పి.సంతోష్ కుమార్, బొట్టు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి



నవతెలంగాణ-చంపాపేట్

విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లోనూ రాణించాలని కేజీఎం సతీష్ అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలో కర్మాన్ఘాట్ శ్రీ చైతన్య పాఠశాలలో సాంఘిక శాస్త్ర వేడుకల్లో భాగంగా వివిధ రాష్ట్రాలకు సంబంధించిన వస్త్రా మరియు నృత్య ప్రదర్శనలను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజాభివృద్ధి విద్యార్థులతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం సతీష్, ఆర్ఐ రవీందర్ రెడ్డి, ప్రిన్సిపల్ ఫణి మాధవి, వైస్ ప్రిన్సిపల్ సుందర్ సింగ్, ప్రాథమిక కార్యనిర్వహణాధికారి లక్ష్మీ, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు కావ్య శ్రీ, గీత, ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం : రాఘవేందర్ రెడ్డి

నవతెలంగాణ- బడంగ్‌పేట్



సీఎం సహాయ నిధి పేదలకు ఓ వరం అని మహేశ్వరం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న అల్మాస్‌గూడ గ్రామానికి చెందిన పద్మారెడ్డి గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అతనికి ముఖ్యమంత్రి సహాయ నిధి రూ.60వేల రూపాయల చెక్కు మంజూరైంది. ఈ మేరకు శుక్రవారం మహేశ్వరం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దిండు శ్రీనివాస్ గౌడ్‌లు లబ్దిదారుడికి సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సీసీ రోడ్డు పనులను పరిశీలించిన క్యానం రాజ్యలక్ష్మి



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

వినాయక్ నగర్ డివిజన్ ఎన్‌టీహెచ్ కాలనీ జరుగుతున్న సీసీ రోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్‌లోని అన్ని కాలనీలలో మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ సత్యలక్ష్మి, సూపర్వైజర్ వెంకటేష్, కాంట్రాక్టర్, కాలనీ ప్రెసిడెంట్ విజయ్, కాలనీ వాసులు, బీజేపీ సభ్యులు జ్యోతిర్మయి, హీరా, తదితరులు పాల్గొన్నారు.

హీరో అల్లు అర్జున్‌పై పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు



నవతెలంగాణ-కాప్రా

గ్రీన్‌పీస్ ఎన్విరాన్‌మెంట్ అండ్ వాటర్ హార్వెస్టింగ్ ఫౌండేషన్ సభ్యులు టాలీవుడ్ స్టార్ అల్లు అర్జున్‌పై జవహర్‌నగర్ పీఎస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సైదులుకు ఫిర్యాదు చేశారు. అల్లు అర్జున్ తన అభిమానుల పేరును అల్లు అర్జున్ ఆర్మీగా చెప్పుకుంటున్నారని, ఇది అత్యంత ఖండించదగినది, అభ్యంతరకరమైనదని పేర్కొన్నారు. ఆర్మీ అంటే జాతీయ సమగ్రత, జాతీయ భద్రతకు చిరునామ అని తెలిపారుర. కానీ అల్లు అర్జున్ పలు వేదికలపై తన ఆర్మీని కలిగి ఉన్నారని ప్రకటించాడని తెలిపారు. . తక్షణమే ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరారు. అల్లు అర్జున్ నుండి ఆర్మీ పేరు ట్యాగ్‌ను తొలగించాలన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో గ్రీన్‌పీస్ ఎన్విరాన్‌మెంట్ అండ్ వాటర్ హార్వెస్టింగ్ ఫౌండేషన్ అధ్యక్షులు బైరి శ్రీనివాస్ గౌడ్, సభ్యులు రాఘవేందర్ గౌడ్, బి. వినయ్ గౌడ్, రమేష్ యాదవ్ పాల్గొన్నారు.

మహిళా ఐటీఐ కళాశాల పరిశీలన



- మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావనీ జంగయ్య యాదవ్

నవతెలంగాణ-ఘట్కేసర్

ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో నిర్మిస్తున్న మహిళా ఐటీఐ కళాశాలను త్వరలోనే ప్రారంభించనునట్లు ఘట్కేసర్ మున్సిపల్ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ అన్నారు. ఘట్కేసర్ మున్సిపాలిటీలో ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న మహిళా ఐటీఐ కళాశాలను శుక్రవారం ఆమె పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. (హిందుస్తాన్ ఆరోనాటికల్ లిమిటెడ్ హైదరాబాద్) హెచ్‌ఏఎల్ ఆధ్వర్యంలో రూ.7 కోట్లతో ఘట్కేసర్ మున్సిపాలిటీ కేటాయించిన 3ఎకరాల ప్రభుత్వ భూమిలో నూతనంగా ఏర్పాటు చేసిన మహిళా ఐటీఐ కళాశాలను డిసెంబర్ 10లోపు ప్రారంభించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా చుట్టుపక్కల ప్రాంతం ఎలాంటి పిచ్చి మొక్కలు, చెత్తా చెదారం లేకుండా పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి చేసి వచ్చే నెల నాటికి ప్రారంభోత్సవానికి సిద్ధంగా కళాశాల ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ చందుపట్ల వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ చిలుగురి గోపాల్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ శంకరయ్య డీటీఓ సత్యనారాయణ, జూనియర్ అసిస్టెంట్ అనిల్, ఇన్‌చార్జి సురేందర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

గణితంపై ఆసక్తిని పెంచడానికి పోటీ పరీక్షలు



- తెలంగాణ గణిత ఫోరం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు పంబల్ల రాజు

నవతెలంగాణ-కీసర

గణితం పట్ల ఆసక్తిని పెంపొందించడానికి విద్యార్థులకు పోటీ పరీక్షలు నిర్వహించినట్లు తెలంగాణ గణిత ఫోరం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు పంబల్ల రాజు అన్నారు. శుక్రవారం తెలంగాణ గణిత ఫోరం మేడ్చల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు పోటీ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల్లో గణిత సామర్థ్యాలను వెలికి తీయడానికి, గణితం పట్ల ఆసక్తిని పెంపొందించడానికి ఉపయోగపడేలా ప్రతీ ఏడాది ప్రతిభా పరీక్షలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ ఏడాది కూడా మండల స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయిలో నిర్వహించడం జరుగుతుందన్నారు. శుక్రవారం జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో మధ్యాహ్నం పరీక్షలు నిర్వహించామని తెలిపారు. ప్రతి మాధ్యమం నుండి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో ఉన్న విద్యార్థులకు మెడల్, సర్టిఫికెట్‌ను బహుకరించామని తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఇందిర, గౌరవ అధ్యక్షులు గోవింద్ వివిధ మండలాల బాధ్యులు ఉన్నారు.

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజనం పరిశీలన



నవతెలంగాణ-ఉప్పల్

రామంతపూర్ ప్రభుత్వ పాఠశాలను సీపీఐ(ఎం), ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ నాయకులు భీష్మచారి, ఎర్రం శ్రీనివాస్, సీపీఐ(ఎం)నాయకులు కుమారస్వామి, మైత్రి ఎస్సీ ఎస్టీ సంఘం నాయకులు విజయ్ కుమార్, డాస్ భిక్షపతి సందర్శించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన స్కూల్ ప్రధానోపాధ్యాయులు నరేందర్‌ను కలిసి పలు విషయాలు తెలుసుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జడ్పీహెచ్ఎస్ స్కూల్ ప్రాంగణంలో మండల ప్రాథమిక పాఠశాల విద్యార్థులు 307, హై స్కూల్ విద్యార్థులు 715 మంది విద్యార్థులు చదువుతున్నారని తెలిపారు. ఈ స్కూల్‌లో చదువుకోడానికి సరిపడే క్లాస్ రూం లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. మంచినీటి నల్లా ఉన్నప్పటికీ నీరు సరిపోక అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తాగునీరు లేకపోవడంతో విద్యార్థులు చాలా అవస్థలు ఆడుతున్నారని వాపోయారు. మధ్యాహ్నం భోజనం వండడానికి వంట గది లేకపోవడంతో బహిరంగ ప్రదేశంలో వంట చేస్తున్నారని తెలిపారు. దీంతో వర్షం వచ్చినప్పుడు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. మధ్యాహ్న భోజనం బాగా ఉన్నప్పటికీ కొంత క్వాలిటీ పెంచి క్వాంటిటీ పెంచాలన్నారు. ఇప్పటికైనా అధికారులు సమస్యలను పరిష్కరించాలని ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ నాయకులు డిమాండ్ చేశారు.

మున్సిపల్ చైర్మెన్ పల్లె ప్రకృతి వనాల పరిశీలన



నవతెలంగాణ - పోచారం

పోచారం మున్సిపల్ పరిధిలోని కచవాని సింగారంలో బృహత్ పల్లె ప్రకృతి వనం, పల్లె ప్రకృతి వనాలను మున్సిపల్ చైర్మెన్ బోయపల్లి కొండల్ రెడ్డి కమిషనర్ వీరారెడ్డితో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ.. చెట్లకు నీరు సమయానికి పెట్టాలని, శానిటేషన్ పనులను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హరితహారం ఇన్‌చార్జి శ్రీనివాస్, బిల్ కలెక్టర్లు సుదర్శన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కాచవాని సింగారంలో తాగు నీటికి కటకట..





నవతెలంగాణ - పోచారం

పోచారం మున్సిపల్ పరిధిలోని కాచవాని సింగారంలో తాగునీటి కష్టాలు తీవ్రంగా మారాయి. పంపు మోటార్లు రెండు నెలల క్రితం చెడిపోవడంతో తాగునీటి సరఫరా నిలిచిపోయింది. మోటార్లు చెడిపోయి రెండు నెలలు గడుస్తున్నా ఇంతవరకు ఎవరూ పట్టించుకోవడంలేదని, మోటార్లకు రిపేర్లు చేయించి నీటి సరఫరాను చేయడం లేదని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మొన్నటి వరకు ఈ గ్రామం పంచాయతీగా ఉండడంతో తమకు ఎటువంటి ఇబ్బందులు రాలేదని స్థానిక సర్పంచ్, కార్యదర్శులు సమస్య ను వెంటనే పరిష్కరించే వారని గ్రామస్తులు తెలిపారు. కానీ ప్రస్తుతం తమ పంచాయతీ పోచారం మున్సిపాలిటీలో కలవడంతో తమ సమస్యలపై ఎవరూ పట్టించుకోవడంలేదని వాపోయారు. తాగునీటి సమస్యపై కమిషనర్‌కు, ఇతర అధికారులకు తెలిపినా ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తాగునీటి సరఫరాను ప్రారంభించాలని కోరారు. లేదంటే ఆందోళన బాట పడతామని గ్రామస్తులు, బీజేపీ ఘట్కేసర్ మండల ప్రధాన కార్యదర్శి కోటగిరి ప్రభంజన్ గౌడ్ తెలిపారు.

పాదయాత్రలో అయ్యప్ప స్వాములు పాల్గొనండి



నవతెలంగాణ-కీసర

డిసెంబర్ 1న కార్తీక అమావాస్య సందర్భంగా కీసర గుట్ట రామలింగేశ్వర స్వామి ఆలయం వరకు నిర్వహించే పాదయాత్రలో అయ్యప్ప స్వాములు పాల్గొనాలని సుమేష్ గురుస్వామి తెలిపారు. అయ్యప్ప కాలనీ వెంకటేశ్వర స్వామి ఆలయం నుండి సుమేష్ గురుస్వామి, శ్రీను గురు స్వామి, బాబు రావు గురు స్వామి, రేగల సతీష్ రెడ్డి గురుస్వామి, యాదిలాల్ స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములు అందరూ కలిసి దమ్మాయిగూడ నుండి కీసర గుట్ట రామలింగేశ్వర స్వామి ఆలయం వరకు పాదయాత్ర నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉదయం 7:45 గంటల నుండి పాదయాత్ర ప్రారంభమవుతుందని తెలిపారు. మధ్యాహ్నం కీసర ఆలయంలో భిక్ష కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

కేసీఆర్ చిత్తశుద్ధితోనే రాష్ట్రం సాధ్యమైంది



- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి
- ఘనంగా దీక్షా దివాస్

నవతెలంగాణ నేరేడ్‌మెట్

తెలంగాణ స్వరాష్ట్ర సాధన కేసీఆర్ చిత్తశుద్ధితోనే సాకారం అయ్యిందని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర సాధనలో మలుపు తిప్పిన దీక్ష దివాస్ ఆమరణ నిరాహార దీక్ష పూర్తయి నేటికీ 15 ఏండ్లు నిండిన సందర్భంగా మల్కాజిగిరి చౌరస్తాలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని దుండిగల్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన దీక్ష దివాస్ కార్యక్రమానికి బీఆర్ఎస్ నాయకులు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి మాట్లాడుతూ నవంబర్ 29వ రోజు అంటేనే తెలంగాణ చరిత్రను మలుపులిప్పిన రోజు, తెలంగాణ వచ్చుడో, కేసీఆర్ సచ్చుడో అని నినాదమిచ్చి రాష్ట్ర సాధన కోసం మృత్యువును సైతం ముద్దాడేందుకు కేసీఆర్ తెగించిన రోజు అని అన్నారు. ఇన్నేండ్లు గడిచినా ఆ నాటి పరిస్థితులు ఇంకా మన ముందు కదలాడుతూనే ఉన్నాయన్నారు. కేసీఆర్ చిత్తశుద్ధి, నిబద్ధత వల్లే రాష్ట్రం సాధ్యమైందన్నారు. ప్రజల ఆకాంక్షను నెరవేర్చేందుకు తన ప్రాణాలను పణంగా పెట్టేందుకు సిద్ధమైన ఉద్యమ నేత కేసీఆర్ పోరాట స్ఫూర్తిని స్మరించుకున్నారు. యావత్ ప్రజానీకాన్ని జాగృతం చేసి 'దీక్షా దివాస్' నిర్వహించడం శుభపరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఉద్యమకారులు, మల్కాజిగిరి బీఆర్ఎస్ కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమ చరిత్రపై చెరిగిపోని సంతకం కేసీఆర్



బోడుప్పల్‌లో..

బీఆర్ఎస్ పిలుపు మేరకు మేడ్చల్ జిల్లా దుండిగల్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఇన్‌చార్జి స్వామి గౌడ్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు శంభీపూర్ రాజు అధ్యక్షతన దీక్షా దివాస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో అని నినాదమిచ్చి రాష్ట్ర సాధనకు మృత్యువును సైతం ముద్దాడేందుకు కేసీఆర్ తెగించినందునే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని, పదేండ్లపాటు ఆయన పాలనలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి సాధించిందని పలువురు నేతలు కొనియాడారు. తెలంగాణ ప్రజలే శ్వాసగా, ప్రజల ప్రయోజనాలే పరమావధిగా ఉద్యమం సాగించి..స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసిన సందర్భంగా ఉద్యమ క్షణాలను నెమరేసుకొని మరోమారు తెలంగాణ ఉజ్వల భవిష్యత్తుకై పునరంకితమవుదామని పిలుపిచ్చారు. అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే కాంగ్రెస్ నాయకులు రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలయ్యేవరకు పోరాటం చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు చామకుర మల్లారెడ్డి,కేపీ వివేకానంద్, మాధవరం కృష్ణారావు,బండారి లక్ష్మారెడ్డి,మర్రి రాజశేఖర్ రెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి రాగిడి లక్ష్మారెడ్డి, పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్కవెంకట్ రెడ్డి, బోడుప్పల్ బీఆర్ఎస్ అధ్యక్షులు మంద సంజీవ రెడ్డి,నందికంటి శ్రీధర్,జహంగీర్ పాషా, సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి,కార్పొరేటర్ కొల్తూరిమహేష్, నాయకులు లేతకుల రఘుపతి రెడ్డి, పీర్జాదిగూడ ప్రధానకార్యదర్శి రఘువర్ధన్ రెడ్డి,మనోరంజన్ రెడ్డి,జావీద్ ఖాన్, నిర్మల,ప్రభు,సీనియర్ నాయకులు, ఉద్యమకారులు, మహిళ నాయకురాలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమర్జెన్సీ అండర్ బ్రిడ్జి కోసం స్థల పరిశీలన



- కార్పొరేటర్ శ్రవణ్

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మల్కాజిగిరి డివిజన్ సఫిల్‌గూడ గేట్ పరిసరాల్లో ఎమర్జెన్సీ అండర్ బ్రిడ్జి (దీనినిలో హైట్ సెక్షన్ అని అంటారు) నిర్మాణ స్థలాన్ని జీహెచ్ఎంసీ, రైల్వే అధికారులతో కలిసి కార్పొరేటర్ శ్రవణ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సఫిల్ గూడ స్టేషన్‌లో మరో నూతన ట్రాక్ రావాల్సి ఉందని, ఎమర్జెన్సీ వెహికల్స్ అంటే అంబులెన్సు లాంటి వెహికల్స్ వెళ్లడం కోసం అండర్ బ్రిడ్జి కావాలంటే మిలిటరీ వారి స్థలంలో కొంత భాగం కావాల్సి వస్తుందన్నారు. ఇవతల ఉన్న స్థలాలలో కట్టడానికి నాణ్యత, సేఫ్టీ ప్రమాణాలకు అనుకూలంగా స్థలాలు లేవన్నారు. దీనికి సంబంధించిన పూర్తి నివేదిక ఇవ్వాలని రైల్వే అధికారులను కోరారు. నివేదిక ఆధారంగా డిఫెన్స్ మినిస్ట్రీ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు విష్ణు చౌదరి, రాజిరెడ్డి, జీహెచ్ఎంసీ అధికారులు సుదర్శన్, రజిత, బలరాం నగర్, వెస్ట్ శ్రీకృష్ణ నగర్, సీతారాం నగర్ కాలనీ వాసులు సూరజ్ సింగ్, రామకృష్ణ, గోపాల్ సింగ్, నిరంజన్, రమేష్, రాజు, శశాంక్ తదితరులు పాల్గొన్నారు.

అన్యాయంపై మాట్లాడితే బెదిరిస్తారా : ధర్మారెడ్డి



నవతెలంగాణ-ఘట్కేసర్

ఘట్కేసర్ రైతు సేవా సహకార సంఘంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై నిలదీస్తే తన పట్ల సంఘం చైర్మెన్ సింగిరెడ్డి రామిరెడ్డి దురుసుగా ప్రవర్తించారని ఆ సంఘం డైరెక్టర్ చందుపట్ల ధర్మారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఘట్కేసర్‌లోని ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సహకార సంఘ సమావేశంలో ఓ డైరెక్టర్‌గా హాజరైన తన పట్ల చైర్మెన్ సింగిరెడ్డి రామిరెడ్డి అడ్డగోలుగా మాట్లాడుతూ అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంఘానికి చెందిన షెడ్డును డిఫెన్స్ అకాడమీకి నిబంధనలకు విరుద్ధంగా అగ్రిమెంట్ చేయడం, కుటుంబ సభ్యులను ఉద్యోగంలోకి తీసుకోవడంపై, వేతనాల విషయంలో చైర్మెన్‌ను ప్రశ్నించగా సమాధానం చెప్పాల్సిన ఆయన బెదిరింపులకు పాల్పడ్డాడని వాపోయారు. రిజిస్టర్ లో సంతకం చేయకుండా తనను అక్కడి నుండి పంపారని ఆరోపించారు. సంఘంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై ఉన్నత అధికారులకు అనేకమార్లు ఫిర్యాదు చేసినా కనీస చర్యలు తీసుకోలేదని వాపోయారు.

అవినీతికి తావులేకుండా పని చేస్తున్నాం.. ఎవరినీ బెదిరించలేదు

సంఘంలో అవినీతి అక్రమాలకు తావు లేకుండా అహర్నిశలు కృషి చేస్తున్న తన పట్ల డైరెక్టర్ ధర్మారెడ్డి అసత్య ఆరోపణలు చేయడం సరికాదు. డిఫెన్స్ అకాడమీ అగ్రిమెంట్ వ్యవహారంపై తప్పుగా ప్రస్తావించడం సరికాదని పదేళ్ల అగ్రిమెంట్‌లో ఐదేళ్ల అగ్రిమెంట్, అనంతరం మరో ఐదేళ్ల మ్యూచువల్ అండర్ స్టాండ్ కింద అగ్రిమెంట్ చేయడం జరిగింది. దీనిలో ఏదైనా పొరపాటు జరిగితే సరి చేయిస్తా. సహకార సంఘం గత పాలకవర్గం హయాంలోనే నియామకాలు జరిగాయి. ఒక్క నియామకం చేపట్టలేదు.

-ఘట్కేసర్ సహకార సంఘం చైర్మెన్ సింగిరెడ్డి రామిరెడ్డి

మ్యాక్స్ ఫ్యాషన్ 36వ స్టోర్ ప్రారంభం



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రముఖ ఫ్యాషన్ బ్రాండ్ మ్యాక్స్ ఫ్యాషన్ తమ 36వ స్టోర్ నగరంలో బండ్లగూడ జాగీర్‌లో ఉన్న వాంటేజ్ మాల్‌లో ప్రారంభించింది. ఈ సందర్భంగా మ్యాక్స్ ఫ్యాషన్ యాజమాన్యం మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణాలో ఇది 75వ స్టోర్‌గా పేరు గాంచిందని తెలిపారు. సువిశాలమైన విస్తీర్ణం గల ఈ నూతన మ్యాక్స్ స్టోర్ అత్యాధునిక రూపంతో మంచి నాణ్యత, ఆకర్షణీయమైన దుస్తుల శ్రేణిని కలిగి ఉందనీ, ఈ స్టోర్ హైదరాబాద్ ఫ్యాషన్ వినియోగదారుల అభిరుచికి తగిన విధంగా ఉందని తెలిపారు. అన్ని వర్గాల వారికి అందుబాటులో ధరలు ఉండటం విశేషం అని పేర్కొన్నారు. వినియోగదారులు తాము చెల్లించిన ధరకు తగిన నాణ్యమైన దుస్తులను మ్యాక్స్ స్టోర్లలో పొందొచ్చు అని తెలిపారు. కస్టమర్లు సంతృప్తికరమైన ధరలకు ఆధునిక ఉమెన్స్‌వేర్, మెన్స్‌వేర్, కిడ్స్‌వేర్, ఫ్యాషన్ యాక్సరీస్ కోసం, విలక్షణమైన, ప్రత్యేక గొప్ప షాపింగ్ అనుభవం కోసం మ్యాక్స్ స్టోర్‌ను సందర్శించవచ్చు అని తెలిపారు. ప్రత్యేకమైన ప్రారంభోత్సవ ఆఫర్ కింద 3 రోజులపాటు ప్రతి ఒక్కరికీ రెండు కొంటే ఒకటి ఉచితం (బీ2జీ1). అంతేకాకుండా అతి తక్కువ ధర రూ.149 నుంచి ఫ్యాషన్ దుస్తులును అందిస్తున్నదని అనిమ్యాక్స్ ఫ్యాషన్ యాజమాన్యం తెలిపింది.

'కార్పొరేట్ రీడింగ్ రూమ్ చైన్' 27వ కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-సిటీబ్యూరో

దేశంలోనే మొదటి, అతిపెద్ద కార్పొరేట్ రీడింగ్ రూంను కమ్యూనిటీ మేనేజ్‌మెంట్ సంస్థ అయిన క్యాబిన్‌మేట్ కింగ్ కోఠి, కంచన్ జంగా కాంప్లెక్స్, 2వ అంతస్తులో తన 27వ శాఖను ప్రారంభించింది. ఈ కేంద్రాన్ని అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ మహేశ్ ఎం.భగవత్ ప్రారంభించి మాట్లాడారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు లేదా వృత్తి నిపుణులు, సినిమా రచయితలు, వ్యాపార నిపుణులకు ఇదో ప్రశాంతమైన, అనుకూలమైన వాతావరణం అన్నారు. ఈ కేంద్రం ఉద్యోగాలు సాధించాలనే కృషితో చదువుకోవాలి అనుకునే వారికి, వృత్తిపరంగా అభివృద్ధి చెందాలనుకునే వారికి తోడ్పాటునందిస్తుందని తెలిపారు. క్యాబిన్‌మేట్ మంచి ఇన్నోవేటివ్ ప్రాజెక్ట్‌గా నిలుస్తుందనీ, సమర్థత, ఉత్సాహం, విజయాన్ని పెంపొందించేందుకు సరైన వాతావరణాన్ని కలుగచేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. క్యాబిన్‌మేట్ వ్యవస్థాపకులు, డైరెక్టర్ సురేష్ కట్టా మాట్లాడుతూ "2012లో విశాఖపట్నంలో డీపాస్ రీడింగ్ రూంగా ప్రారంభించిన క్యాబిన్‌మేట్, ఇవాళ దేశంలో అతిపెద్ద కార్పొరేట్ రీడింగ్ రూమ్ చైన్‌గా ఆవిర్భవించిందన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాల్లో 30 శాఖలతో తాము విజయవంతంగా ఈ సంస్థను నిర్వహిస్తున్నామని తెలిపారు. క్యాబిన్‌మేట్ డైరెక్టర్ సిషిర్ కుమార్ అప్పికట్ల మాట్లాడుతూ వినియోగదారుల అనుభవాన్ని పెంచడానికి, క్యాబిన్‌మేట్ ఒక ప్రత్యేక మొబైల్ అప్లికేషన్‌ను ప్రారంభించడానికి ప్లాన్ చేస్తోందన్నారు. ఈ అప్లికేషన్ వినియోగదారులకు ముందుగా స్థలం, కేబిన్లు బుక్ చేసుకోవడానికి, రోజువారి లేదా నెలవారీ ప్యాకేజీలను సబ్‌స్క్రైబ్ చేసుకోవడానికి, వారి రంగాల్లో ఒకే ఆలోచన ఉన్న వ్యక్తులతో కనెక్ట్ అవడానికి వీలు కల్పిస్తుందన్నారు. తమ కార్యాలయ సేవలు 24/7 గంటలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. తమ కేంద్రాలు వినియోగదారుల సౌలభ్యం కోసం ప్రత్యేకమైన కేబిన్లు, లాకర్ సదుపాయాలు, హై-స్పీడ్ వైఫై, ఎయిర్-కండీషన్డ్, నాన్-ఎయిర్-కండీషన్డ్ ఆప్షన్లను అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కామినేని హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ శశిధర్ కామినేని పాల్గొన్నారు.

రాంపల్లి దయార చెరువుపై హైడ్రాకు ఫిర్యాదు

నవతెలంగాణ-కీసర

రాంపల్లి రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 457/1/ఆ లో విస్తీర్ణం 2.17 గుంటల చెరువు భూమిని అక్రమంగా మట్టితో నింపి, ప్రికాస్ట్‌వాల్ నిర్మించి తన పొలంలోకి నీరు రాకుండా చేసిన కందాడి వెంకట్ రెడ్డిపై చర్య తీసుకోవాలని రాంపల్లి దాయరా గ్రామస్తుడు కందాడి అంజిరెడ్డి హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు ఫిర్యాదు ఫిర్యాదు చేశారు. చెరువులో పోసిన మట్టి తొలిగించి చెరువును అభివృది చేయాలని కమిషనర్‌ను కోరారు. ధరణిలో సర్వే నంబర్ 457/1/ఆ లోని విస్తీర్ణం 2.1700 గుంటలు గల భూమికి సేల్ ట్రాన్సక్షన్ కాకుండా బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలని వివరించారు.

మాలల సింహ గర్జన పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-చర్లపల్లి

డిసెంబర్ 1న హైదరాబాదులో జరిగే మాల సింహగర్జన సమావేశానికి మాలలు అందరూ తరలి రావాలని విద్యార్థులు, మేధావులు, మహిళలు పాల్గొనాలని పలువురు మాల నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా ఉప్పల్ నియోజకవర్గం నాచారం 6వ డివిజన్‌లోని బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద డిసెంబర్ 1న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే మాలల సింహ గర్జన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దళితులందరూ కలిసి ఉంటేనే దళిత జాతి అభివృద్ధి చెందుతుందన్నారు. దళితుల రిజర్వేషన్ పెంచుకొనుటకు కలిసికట్టుగా ఉండాలన్నారు. తెలంగాణలో మాలలు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని, దళితుల్లో కొందరు వారి స్వార్థం కోసం వర్గీకరణ పేరుతో దళిత జాతిని విడగొట్టాలని చూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమం లో భూపతి గణేష్, బండరి రఘు, సుధాకర్, అప్పు రమ్, గద్ద క్రాంతి కిషోర్, చిలుక నరేష్, రాకేష్, సుమన్, హరీష్, శేఖర్, చందు, సుజాత తదితరులు పాల్గొన్నారు.


బీజేపీ నేతల ముందస్తు అరెస్టు



నవతెలంగాణ-పోచారం

పోచారం మున్సిపల్ పరిధిలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకులాలో విద్యార్థులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు, కలుషిత ఆహారంతో విద్యార్థులు ప్రాణాలుపోతున్నా రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసిస్తూ బీజేపీ ఆధ్వర్యంలో నిరసన చేశారు. బీజేపీ రాష్ట్ర కమిటీ పిలుపుతో శుక్రవారం తెలుగు సంక్షేమ భవన్ ముట్టడికి పిలుపు ఇవ్వడంతో ఉదయం 6 గంటలకు పోచారం మున్సిపాలిటీ పోలీసులు బీజేపీ నేతలను ముందస్తు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. అరెస్టు అయిన వారిలో ఎస్టీ మోర్చా జాతీయ నాయకులు బిక్కునాథ్ నాయక్, ఎస్. సురేష్ నాయక్, థావు నాయక్, గోంగల బాలేష్, రాజ రమేష్, శ్రీకాంత్, తదితరులున్నారు.

పూలే ఆశయాలను సాధించాలి



నవతెలంగాణ-చర్లపల్లి

మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వక్తలు పిలుపునిచ్చారు. చర్లపల్లి డివిజన్ పరిధిలోని ఈసీనగర్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చనమోలు వరప్రసాద్, ఉపాధ్యక్షులు ఎం.జగ్గరాజు, కార్యదర్శి ఎస్.సత్తిరెడ్డి ఆధ్వర్యంలో పూలే వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల దండ వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. సమాజంలో కుల, లింగ వివక్షతకు తావు లేకుండా అన్ని వర్గాలకు విద్య అందాలని, విద్య ద్వారానే బలహీన వర్గాలు సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని పూలే భావించారన్నారు. మానవతావాదిగా సమాజంలో ప్రతిఒక్కరికీ విజ్ఞానం పంచాలని ఆలోచించిన వ్యక్తి పూలే అని కొనియాడారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రావణ్ కుమార్, కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి, మహిళాసంఘంఅధ్యక్షురాలు వివి.లక్ష్మి, కార్యదర్శి సిహెచ్ పద్మిని, భానుకుమార్, బాలిరెడ్డి, లోకేశ్వర రావు, గోవర్ధన్, రాఘవాచారి, డేవిడ్, పాల్, నాగ రత్నం, యాదయ్య, సిద్దయ్య, కె.జె.మోహన్ రావు, వివి రత్నం, ఎల్‌కెవీ రావు, కాలనీవాసులు ఉన్నారు.

పారిశుధ్య కార్మికులకు ప్లేట్లు గ్లాసులు పంపిణీ



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు శుక్రవారం మగ్దుమ్ నగర్‌లోని శ్రీ సాయి కళ్యాణమండపం ఆవరణలో స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్(శివ గురుస్వామి)ఆధ్వర్యంలో సుమారు 20 మందికి ప్లేట్లు గ్లాసులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో ఎంతో ఓర్పుగా పనిచేసే పారిశుధ్య సిబ్బంది పట్ల ప్రతి ఒక్కరు గౌరవంగా వ్యవహరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు,శివస్వాములు,తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోదరుని కుమార్తె వివాహంలో శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కోలన్ హన్మంత్ రెడ్డి, బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ముత్యాల సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.
నవతెలంగాణ-దుండిగల్

దీక్షా దివస్‌కు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు







నవతెలంగాణ-కూకట్‌పల్లి

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేర కు.. దీక్ష దివస్ కార్యక్రమంలో కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు పాల్గొన్నారు. తెలంగాణ వచ్చుడో కేసీఆర్ సచ్చుడో అనే నినాదంతో.. ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి తెలంగాణ సాధించిన గొప్పదినం. దీక్ష దివస్ సందర్భంగా..వివేకానంద నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ కుటుంబ సభ్యులతో కలిసి, పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేశారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం దుండిగల్‌లో జిల్లా అధ్యక్షులు శంభీపూర్ రాజు, స్వామి గౌడ్‌ల ఆధ్వర్యంలో.. కూకట్‌పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్లతో కలిసి కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దీక్షా దివస్ అనేది, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం.. మలిదశ తెలం గాణ ఉద్యమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర సమితి అధి నేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు చేసిన, నిరవధిక నిరాహార దీక్ష ప్రారంభించిన రోజు.. 2009, నవంబరు 29న నిరాహార దీక్ష మొదలుపెట్టిన కేసీఆర్.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని నిరసిస్తూ.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఎన్నో ఉద్యమాలు ఉవ్వెత్తున ఎగిసిపడ్డాయి. ఉపశమన చర్యలతో కేంద్రం తెలంగాణ ఉద్యమాన్ని చల్లార్చే యత్నాలను తీవ్రతరం చేసింది. తెలంగాణ వచ్చుడో కేసిఆర్ సచ్చుడో అన్న నినాదంతో 2009, నవంబరు 29వ తేదీన ఆమరణ దీక్షకు పిలుపునిచ్చారు. 11 రోజుల సుదీర్ఘ దీక్షతో తెలంగాణను ఏకంచేసిన కేసిఆర్ తెలంగాణ ఏర్పాటు ప్రకటన తరువాత తన ఆమరణ దీక్షను విరమించాడని.. చావు నోట్లో తలపెట్టి తెలంగాణను తీసుకొచ్చిన కేసీఆర్‌ని, నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆరోజు కేసీఆర్‌ని పొగిడి ఈరోజేమో దుర్భాషలాడం, సోనియాగాంధీని ఒకప్పుడు బలిదేవత అని చెప్పి, ఇప్పుడు దేవతగా కొలవడం వారి రెండు నాలుకల ధోరణికి నిదర్శనం అన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన మీద దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. వారు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలు నెరవేర్చాలని కోరారు.

మనీష్ కుమార్ ఆద్వర్యంలో దీక్షా దివస్‌కు తరలిన ఉద్యమకారులు..

భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చి.. గాంధీ మహా త్ముడైతే తెలంగాణకు స్వాతంత్ర్యం తెచ్చింది కేసీఆర్ అని తెలంగాణ ఉద్యమకారుడు సిల్వర్ మనీష్ కుమార్ అన్నారు. మాజీ మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు.. ఏర్పాటు చేసిన దీక్షాదివస్ కార్యక్రమానికి ఉద్యమకారులు, బీఆర్ఎస్ నాయకులు, ముందుగా ఆల్విన్ కాలనీలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేశారు. అక్కడి నుంచి ర్యాలీగా.. దుండిగల్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద జరిగే దీక్ష దివస్ కార్యక్రమానికి తరలి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుడు మాచర్ల భద్రయ్య ఇతర ఉద్యమకారులు ఉన్నారు.

తెలంగాణకు స్వాతంత్ర్యం తెచ్చింది కేసీఆర్..

భారతదేశానికి స్వాతంత్రాన్ని తెచ్చింది గాంధీ మహాత్ముడు అయితే.. మన తెలంగాణకు స్వాతంత్రాన్ని తెచ్చింది తెలంగాణ జాతిపిత కేసీఆర్ అని ఎర్రబెల్లి సతీష్ రావు అన్నారు. ఎర్రబెల్లి సతీష్ రావు ఆధ్వర్యం లో.. ఆల్విన్ కాలనీ డివిజన్ నుంచి భారీగా తరలి వెళ్లిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు.. దీక్ష దివస్ కార్యక్రమాన్ని, గండి మైసమ్మలోని బీఆర్ఎస్ మేడ్చల్ జిల్లా కార్యాలయంలో, శాసనమండలి మాజీ ఛైర్మెన్ స్వా మి గౌడ్, మాజీ మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్సీ, జిల్లా అధ్య క్షులు శంభీపూర్ రాజు, ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, వివేకానంద గౌడ్, బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు మాధవరం రోజదేవి రంగారావు, అభిమానులు, బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులుతో కలసి దీక్ష దివస్ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు పాల్గొన్నారు.

కేపీహెచ్‌బీ: మాజీ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను చేసిన అభివృద్ధిని చరిత్రలో ఏ నాయకుడు చేయలేడని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. దీక్ష దివాస్ సందర్భంగా మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆధ్వర్యంలో.. ఏర్పాటు చేసిన దీక్ష దివస్ కార్యక్రమానికి మేడ్చల్ జిల్లాలోని ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు, జిల్లా ఇన్‌చార్జి స్వామి గౌడ్ హాజరయ్యారు. ప్రతి నియోజకవర్గం నుండి గులాబీ శ్రేణులు భారీగా తరలి రావడంతో కార్యకర్తలకు నాయకులకు నూతన ఉత్తేజం ఏర్ప డింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం రాకముందు నేను ఎప్పుడు తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమం చేపట్టలేదని ఎమ్మెల్యేగా గెలిచాక ముఖ్యమంత్రిగా కేసీఆర్ ప్రవేశ పెట్టిన పథకాలు అసెంబ్లీలో ఒక బాధ్యతగా కేసీఆర్ మాట్లాడిన మాటలకు ఆకర్షితులమై బీఆర్ఎస్ పార్టీలో చేరామన్నారు. రాష్ట్రం ఏర్పడిన పది సంవత్సరాలలో ముఖ్యమంత్రిగా కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో దేశంలోనే అగ్రగామిగా నిలిచిందన్నారు. మరో సారి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా మన కేసీఆర్‌ని చేసుకునే వరకు పోరాడుతానని అన్నారు. దీక్ష - దివస్ కార్యక్రమానికి కూకట్‌పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నాయకత్వంలో నియోజకవర్గంలోని అన్ని డివిజన్‌ల నుంచి కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, మహిళలు నాయకులు, కార్యకర్తలు అందరు భారీ గా తరళి వచ్చి దీక్షా దివస్ కార్యక్రమం విజయవంతం చేసారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు వివేకానంద, మల్లారెడ్డి, రాజశేఖరరెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, స్వామి గౌడ్, మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి లక్ష్మారెడ్డి, మున్సిపల్ చైర్మెన్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులు గందరగోళం
కాకుండా ప్రభుత్వ చర్యలుండాలి

- జీపీఏ స్థానంలో మార్కులు తీసుకొస్తే విద్యార్థుల మధ్య అసమానతలు
- ప్రభుత్వం తన నిర్ణయాన్ని వాయిదా వేసుకోవాలి
- ఎస్ఎఫ్ఐ మేడ్చల్-మల్కాజిగిరి ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఈ ఏడాది పదో తరగతి పరీక్షల్లో కొన్ని మార్పులు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం చేసిందనీ, పబ్లిక్ పరీక్షలకు 90 రోజుల ముందు ఇలాంటి నిర్ణయం తీసుకోవడం వల్ల విద్యార్థులు తీవ్ర గందరగోళం చెందే అవకాశం ఉందనీ, ప్రభుత్వం పరీక్షల పద్ధతి లో వచ్చే అకాడమిక్ ఇయర్ నుంచి నిర్ణయం తీసుకుంటే విద్యా ర్థుల ప్రిపేర్‌కు ఈజీగా ఉంటుందనీ, విద్యార్థులను పరీక్షల ముందు ఇలాంటి గందరగోళం సృష్టించకుండా చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్ కోరారు. మార్కులను తీసుకొచ్చి జీపీఎస్‌ను రద్దు చేస్తామని ప్రభుత్వం ప్రకటించిందనీ, ఈ మార్పుల వల్ల విద్యార్థుల మార్కుల్లో అసమానతలు పెరిగే అవకాశం ఉంటుందన్నారు. మార్కుల వేటలో విద్యార్థులు పోటీ పడి మార్కులు, ర్యాంకుల కోసం ప్రయివేటు, కార్పొరేట్ విద్యా సంస్థల చుట్టూ వెళ్లే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థల విద్యార్థులు కూడా ఈ మార్కుల వేటలో నష్టపో యే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం విద్యారంగంలో గందరగోలపర్చే నిర్ణయాలు కాకుండా ఈ విద్యా సంవత్సరం ప్రాక్టికల్స్ కోసం ఎఫ్.ఏ వన్ ఎఫ్.ఏ టూ ఎస్ఏ వన్ పరీక్షలు రాసిన విద్యార్థులు ప్రిపేరైన విద్యార్థులు ప్రస్తుతం ఎలా రాయాలో అనే గందరగోళానికి గురవుతున్నారనీ, ఈ విద్యా సంవత్సరం ప్రస్తుతం నడుస్తున్న విధానంలోనే పరీక్షలు నిర్వహించి వచ్చే అకాడమిక్ నుంచి పరీక్ష విధానంలో మార్పులు తీసుకురావాలని కోరారు.

కొలన్‌ను కలిసిన ఆర్ఎంపీలు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఆర్ఎంపీ డాక్టర్స్ శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి స్వగృహమున నందు కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కొలన్ మాట్లాడుతూ.. ఆర్ఎంపీ డాక్టర్లు గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో నిత్యం పేద ప్రజలకు వైద్యం అందించడంలో ముందు వరుసలో ఉన్నారని అన్నారు. వారికి ప్రభుత్వ నిబంధనలకు లోబడి మాత్రమే పనిచేయాలని సూచించారు. ఇలాంటి ఇబ్బందులు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో డా.నిరంజన్ రెడ్డి, డా.రవి కుమార్ రెడ్డి, డా.రాము, డా.అంజాన్ గౌడ్, డా.రాజు, డా.సుదర్శన్ 126 డివిజన్ అధ్యక్షులు గణేష్, జనరల్ సెక్రటరీ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతంలో కొలన్..

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, 130 డివిజన్ సుభాష్ నగర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోగికర్ కరణ్ స్వగృహమున శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం భక్తి శ్రద్ధలతో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి హాజరయ్యారు. ప్రత్యేక పూజలో కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఆయనతో పాటు డివిజన్ నాయకులు యూసుఫ్, అఫ్సర్ సీనియర్ కాంగ్రెస్ నాయకు లు గురువా రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, నాగరాజు, అనిల్ రెడ్డి, ఎస్ ఎం సి మైనారిటీ ప్రెసిడెంట్ అంజాద్, తదితరులు పాల్గొన్నారు.





జేఎన్‌టీయూ హెచ్ యూనివర్సిటీ బాక్సింగ్ మెన్ అండ్ ఉమెన్ జట్లను ఎంపికయ్యారు. సెక్రటరీ స్పోర్ట్స్ కౌన్సిల్ ప్రొఫెసర్ ఎన్ఎస్ దిలీప్, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ నల్లగొండ అశోక్ అధ్వర్యంలో.. నిర్వహించిన ఈ ఎంపిక కార్యక్రమంలో గురుకాశి యూనివర్సిటీ పంజాబ్‌లో జరిగే ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ బాక్సింగ్ ఛాంపియన్షిప్‌లో జేఎన్‌టీయూ జట్లు పాల్గొంటాయని సెక్రటరీ స్పోర్ట్స్ కౌన్సిల్ యన్ యస్ దిలీప్ తెలిపారు. నవంబర్ 18 నుండి 26 వరకు జరిగే ఆల్ ఇండియా బాక్సింగ్ ఛాంపియన్ షిప్‌లో ఈ యొక్క జట్లు పాల్గొననున్నాయని తెలిపారు. నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు కాలనీలకు చెందిన ప్రజలు, నాయకులు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ని తన నివాసం వద్ద కలిసి పలు సమస్యలపై వినతులు అందజేశారు. ఆయా సమస్యలు తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ వాటి పరిష్కారానికి కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. పలువురు పలు ఆహ్వాన పత్రికలు అందజేశారు.

అయ్యప్ప స్వామి మహా పడిపూజలో మాజీఎమ్మెల్యే.

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, 130 సుభాష్ నగర్ డివిజన్, సాయిబాబా నగర్ బస్తీలో రాష్ట్ర ఐఎన్‌టీయూ అధ్యక్షుడు గుంజ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శ్రీ కూన శ్రీశైలం గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. అయ్యప్ప స్వాములు పాడిన భక్తి, భజన గీతాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సెక్రటరీ పెండ్లి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ వైస్ ఛైర్మెన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, కృష్ణ గౌడ్, రమేష్ మంజుల్కర్, వీరేష్ గుప్తా, నాగరాజు, కే శంకర్, వాణి, స్వాములు భక్తులు పాల్గొన్నారు.



సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



- జగద్గిరిగుట్ట సీఐ కే.నరసింహ, కార్పొరేటర్ కే.జగన్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని జగద్గిరిగుట్ట సీఐ.కేతూరి నరసింహ, స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్‌లు ప్రజలకు సూచించారు. ఈ మేరకు గురువారం రాత్రి జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి వాంబే కాలనీలో "పోలీసుల భద్రత సైబర్ మోసాలు" పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా వాంబే కాలనిలో ఎదుర్కుంటున్న పలు అభివృద్ధి,సమస్యల పరిష్కారం గూర్చి చర్చించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రాంతాల్లో ఎవరైనా అపరిచిత వ్యక్తులు గానీ, గుంపులుగా కనబడితే తమకు సమాచారం అందించాలని సూచించారు. కాలనీలో సీసీ కెమెరాలు తప్పక ఏర్పాటు చేసుకోవాలని నేరాల అదుపుకు ఎంతో దోహదపడతాయని కాలనీవాసులకు తెలిపారు. తమ పోలీస్ పెట్రోలింగ్ వాహన సిబ్బందికి సహకరించాలన్నారు. ముఖ్యంగా పలు సంస్థలు రుణాల కోసం, బ్యాంకుల ద్వారా వచ్చే ఫోన్‌ల పట్ల జాగ్రత్తలు వహించాలన్నారు. ఏదైనా అనుమానం ఉంటే తమకు సంప్రదించాలన్నారు.స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ.. ప్రతి ప్రాంతాన్ని ఆదర్శవంతంగా అభివృద్ధి పథంలోకి నడిపిస్తున్నానని అందుకు డివిజన్ ప్రజలు ఎంతో సహకరిస్తున్నారన్నారు. సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే వీలైనంత త్వరగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ.శంకర్, బీసీ సెల్ అధ్యక్షుడు విఠల్ ముదిరాజ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు సిహెచ్.దాసు, న్యూ రాజీవ్ గాంధీనగర్ అధ్యక్షులు ఎన్.సాయిలు యాదవ్, వాంబే కాలనీ అధ్యక్షులు మురళి, ప్రధాన కార్యదర్శి శ్యామ్ రావు, మహిళ నాయకురాలు మౌనిక, వాంబే కాలనీ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

'టాస్' దరఖాస్తుల గడువు పెంపు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (టాస్) ఓపెన్ ఎస్ఎస్‌సీ, ఇంటర్ స్పెషల్ అడ్మిషన్ దరఖాస్తుల స్వీకరణ గడువు పొడిగించినట్టు వివేకానంద విద్యా మందిర్ హై, స్కూల్ స్టడీ సెంటర్ కో-ఆర్డినేటర్ మండవ శ్రీనివాస్ గౌడ్ శుక్రవారం ఓ ప్రకటన ద్వారా తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరానికి గాను, మరొక్కసారి చివరి అవకాశంగా డిసెంబర్ 2 నుండి 11వ తేదీ వరకు అపరాధ రుసుంతో చెల్లించి అడ్మిషన్స్ పొందవచ్చని పేర్కొన్నారు. ఆసక్తి గలవారు వివరాలకు స్టడీ సెంటర్ నెంబర్ 9866134372 కు సంప్రదించాలని సూచించారు. విద్య ద్వారా ఉద్యోగ అవకాశాలు, ఉద్యోగోన్నతులు, ఉన్నత చదువులు అవసరమైన.. చిన్నప్పుడు చదువుకోవాలని కోరిక ఉన్న.. ఆర్థిక పరిస్థితి సహకరించక, పెద్దయ్యాక హార్థిక పరిస్థితి మెరుగైన.. కుటుంబ పోషణ తప్పనిసరిగా మారటంతో చదువుకు స్వస్తి ..రెగ్యులర్‌గా బడికెళ్లని వారికి.. పది, ఇంటర్ వరకు వివిధ కారణాలతో చదువు కొనసాగించలేని వారికోసం ఉజ్వల భవిష్యత్తుకు సార్వత్రిక విద్యాపీఠం ఓపెన్ స్కూల్ విద్యా విధా నం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ముఖ్యంగా బాలికలు, మహిళలు, గ్రామీణ యువత, పనులు చేసు కునే మహిళలు, పురుషులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలు, ఇతరులకు విద్య అందించడమే దీని ముఖ్య ఉద్దేశం.. ఓపెన్ స్కూల్‌లో పదోతరగతి, ఇంటర్ ఉత్తీర్ణులైన వారికి ఇచ్చే సర్టిఫికెట్లు రెగ్యులర్‌గా చదివి పాసైన వారికిచ్చే సర్టిఫికెట్లతో సమాన ప్రాధాన్యాన్ని కలిగి ఉంటుందని వివేకానంద విద్యా మందిర్ హై, స్కూల్ స్టడీ సెంటర్ కో-ఆర్డినేటర్ మండవ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

'రైతు పండగకు' రైతులు భారీగా హాజరు కావాలి

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వ్యవయాసాధికారి చంద్రకళ

నవతెలంగాణ-సిటీబ్యూరో

మహబూబ్‌నగర్ జిల్లా అమిస్తాపూర్‌లో నేడు జరుగనున్న రైతు పండగ'కు జిల్లా నుంచి రైతులు భారీగా హాజరు కావాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వ్యవసాయాధికారి చంద్రకళ పిలుపునిచ్చారు. రైతులను తీసుకెళ్లడానికి మూడు చింతలపల్లి, అలియాబాద్, కీసర రైతు వేదికల వద్ద, మేడ్చల్ మండల వ్యవసాయ అధికారి కార్యాలయం వద్ద, ఎదులాబాద్ నుంచి ఆర్టీసీ బస్సులు అందుబాటులో ఉంటాయనీ, రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ రైతు బహిరంగ సభను ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగిస్తారనీ, సాయంత్రం 4 గంటల నుంచి మూడు చింతలపల్లి, అలియాబాద్ (శామీర్‌పేట) కీసర, ప్రతాపసింగారం (ఘట్‌కేసర్), రాయలాపూర్ (మేడ్చల్) రైతు వేదికల వద్ద వీడియో కాన్ఫరెన్స్ సెట్ల ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సభకు హాజరు కాని జిల్లా రైతులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా రైతు పండుగని నిర్వహించడానికి ప్రభుత్వం నిర్ణయించినట్టు తెలిపారు. ఈ ఏడాది కాలంలో ప్రజా ప్రభుత్వం రైతులకు రూ.50 వేల కోట్లకు పైగా రైతు రుణమాఫీ, రైతు భరోసా, ధాన్యం కొనుగోలు, సన్న వడ్లకు బోనస్, రైతు బీమా తదితర పథకాల ద్వారా అందించినట్టు తెలిపారు.

ప్రొఫెసర్ గోవర్ధన్‌కు శుభాకాంక్షలు



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

ఆర్.జీ.యు.కె.టి. ఇన్‌చార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎ.గోవర్ధన్ పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా.. జేఎన్‌టీయూహెచ్ జేఏసీ రాష్ట్ర నాయకులు వర్కింగ్ ప్రెసిడెంట్ బల్గర్ సందీప్, కార్యవర్గ సభ్యులు అంబటి తేజ, దాస్యం విక్రాంత్ ఆదిమల్ల పవన్ కుమార్ తన చాంబర్‌లో కలిశారు. శాలువా కప్పి పూల మొక్కను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. జేఎన్‌టీయూ హెచ్ జేఏసీ రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ.. ప్రపంచ వ్యాప్తంగా శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో అమోఘమైన ఫలితాలు సాధిస్తున్న తరుణంలో రాష్ట్ర నలుమూలల నుండి ప్రతిభా వంతులైన విద్యార్థులు ఆర్.జీ.యు.కె.టిలో చేరుతున్న విద్యార్థులకు గుణాత్మకమైన విద్యను అందుబాటులోకి తేవాలన్నారు. సామాజిక అవసరాలకు అనుగుణంగా నూతన కోర్సులు, నూతన కరిక్యులాన్ని ప్రవేశ పెట్టాలని కోరారు. యూనివర్సిటీలో విద్యార్థుల, ఉద్యోగుల ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించి.. పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. విద్యార్థులకు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన గుణాత్మకమైన విద్యను అభ్యసించే విధంగా తరగతి గదులను, యూనివర్సిటీ ప్రాంగణంలో మౌళిక సదుపాయాలు కల్పించి విద్యార్థులను నైపుణ్యం కలిగిన ఉద్యోగులుగా, వ్యాపార, వాణిజ్య వేత్తలుగా తీర్చిదిద్దుతూ నూతన పరిశోధనలకు శ్రీకారం చుట్టి విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడానికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని కోరారు. ఇన్‌చార్జీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎ.గోవర్ధన్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ విద్యార్థులకు ఉద్యోగులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా పలు అధునాతన సౌకర్యాలను, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని యూనివర్సిటీ తరపున సమకూర్చి విద్యార్థుల భవిష్యత్తుకు నాంది పలికేందుకు తన వంతు బాధ్యతను నిర్వహిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఎన్‌టీయూ హెచ్ జేఏసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బల్గర్ సందీప్, కార్యవర్గ సభ్యులు అంబటి తేజ, దాస్యం విక్రాంత్, పవన్ పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి పేదలకు వరం



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

ముఖ్యమంత్రి సహాయ నిధి ఆపదలో ఉన్న వారికి అప్పన్న హస్తంలా ఆదుకుంటుందని కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ అన్నారు. బేగంపేట్ డివిజన్‌లో నివాసం ఉంటున్న వెంకటేష్ రెడ్డికి ఆక్సిడెంట్ కావడంతో నిమ్స్ హాస్పిటల్‌లో చేరారు. వారి సోదరుడు అభినాశ్ రెడ్డి కూకట్‌పల్లిలోని జీవిఆర్ కార్యాలయంలో సంప్రదించగా కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. దీంతో వారికి రూ. 2,50,000 లక్షల ఎల్‌ఓసి మంజూరు అయ్యింది. అట్టి ఎల్‌ఓసి లెటర్‌ను బండి రమేష్ చేతుల మీదుగా వారి సోదరుడు అభినాష్ రెడ్డికి అందజేశారు. అనంతరం వారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బండి రమేష్‌కి, గొట్టుముక్కల వెంకటేశ్వర రావులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కూకట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అరుణ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ లక్ష్మయ్య, కాంగ్రెస్ నాయకులు తదితరులున్నారు.



సియాసత్ డైలీ సరికొత్త ఎస్‌హబ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్సీ అమెర్ అలీ ఖాన్ తదితరులు
నవతెలంగాణ-సిటీబ్యూరో

సోనియాగాంధీ బర్త్‌డే వేడుకల పోస్టర్స్ విడుదల

నవతెలంగాణ-ఓయూ



తెలంగాణ స్టూడెంట్స్ పొలిటికల్ జాక్ ఫౌండర్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు వలిగొండ నరసింహ ఆధ్వర్యంలో డిసెంబర్ 9న ఓయూలో నిర్వహించే సోనియా గాంధీ జన్మదిన వేడుకలు, ప్రజా పాలన వార్షికోత్సవ వేడుకలకు సంబంధించిన పోస్టర్ ను శుక్రవారం తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డా. రియాజ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టూడెంట్స్ పొలిటికల్ జాక్ స్టేట్ జనరల్ సెక్రెటరీ మామిడాల రవికుమార్, విద్యార్థులు సైదులు, పరశురాం ,శివాజీ, సానియా, షోయబ్ పాల్గొన్నారు.

నేడు, రేపు సీపీఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ 23వ మహాసభలు

- ఏర్పాట్లు చేసిన పార్టీ జూబ్లీహిల్స్ జోన్ నాయకులు

నవతెలంగాణ- జూబ్లీహిల్స్

నవంబర్ 30, డిసెంబర్ 1 తేదీల్లో వెంగళరావు నగర్ డివిజన్‌లోని శ్రీనివాస్ నగర్(వెస్ట్) కమ్యూనిటీ హాల్లో సీపీఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ 23వ మహాసభలు నిర్వహించనున్నారు. ఈ మహాసభల నేపథ్యంలో పార్టీ జూబ్లీహిల్స్ జోన్ నాయకులు చంద్రశేఖర రావు, సాయి శేషగిరిరావు, అశోక్‌లు నెల రోజులుగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో అన్ని బస్తీలలో కరపత్రాలు పంచుతూ ప్రజలను చైతన్యం చేసి మహాసభకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. సభకు వచ్చే వారు ఎస్సార్ నగర్ మెట్రో స్టేషన్ పక్కనగల శ్రీనివాస్ నగర్ వెస్ట్ కమాన్ లోపలికి రావాలని, ప్రధాన రోడ్డుకు అతి సమీపంలోనే కమ్యూనిటీ హాల్ ఉన్నట్టు తెలిపారు. సభ మొదటి రోజు ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందన్నారు. ముఖ్యఅతిథిగా సీపీఐ(ఎం) పోలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు పాల్గొంటారని తెలిపారు. అదేవిధంగా పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య, డీజీ నరసింహారావు, పి. ప్రభాకర్ పాల్గొంటున్నారన్నారు. అలాగే మొదటిరోజు హైదరాబాద్ కార్మిక ఉద్యమ దశ -దిశ మార్చిన కామ్రేడ్ ఎన్ వి భాస్కరరావు పాల్గొంటున్నట్టు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఉదయం 10 గంటలకు వరకు మహాసభ ప్రాంగణానికి చేరుకోవాలని పార్టీ జూబ్లీహిల్స్ జోన్ నాయకులు కోరారు.



నేడు ప్రభుత్వ పాఠశాలల బంద్

- ఎస్ఎఫ్ఐ-ఏఐఎస్ఎఫ్ నాయకులు

నవతెలంగాణ-ఓయూ

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో గురుకులాలలో,ఆశ్రమ పాఠశాలల్లో ,కేజీబీవీపీ హాస్టల్లో జరుగుతున్న ఫుడ్ పాయిజన్ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు వారి పట్ల ప్రభుత్వం వహిస్తున్న నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ నేడు వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జరిగే రాష్ట్రవ్యాప్త ప్రభుత్వ పాఠశాలల బంద్ ను విజయవంతం చేయాలని కోరారు. బంద్ పోస్టర్లను ఎస్ఎఫ్ఐ-ఏఐఎస్ఎఫ్ ఓయూ కమిటీ ల ఆధ్వర్యంలో ఆర్ట్స్ కాలేజ్ ముందు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ ఓయూ అధ్యక్షుడు లెనిన్, ఎస్ఎఫ్ఐ ఓయూ ఉపాధ్యక్షుడు ఆంజనేయులు మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యను పరిరక్షిస్తానని ప్రగల్భాలు పలికిందని గుర్తు చేశారు. కానీ ప్రభుత్వ పాఠశాలలో గురుకుల హాస్టల్‌లలో కేజీవీబీలలో తరచుగా ఫుడ్ పాయిజన్ జరిగి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా ప్రభుత్వం వారిపట్ల మొండి వైఖరి అవలంబిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని విడనాడి జరుగుతున్న సంఘటనలపై స్పందించి ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా హాస్టళ్లలో కనీస సౌకర్యాలను కల్పించాలని లేకపోతే భవిష్యత్తులో విద్యార్థి లోకాన్ని ఏకతాటిపైకి తీసుకువచ్చి ఉద్యమాలు ఉధృతంగా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ-ఏఐఎస్ఎఫ్ ఓయూ నాయకులు అశ్విన్, ప్రసాద్, రాకేష్, శ్రీనాథ్ వరప్రసాద్, సుధాకర్, నరేష్, మధు ,శ్రీకాంత్ పాల్గొన్నారు.



సియాసత్ డైలీ సరికొత్త ఎస్‌హబ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్సీ అమెర్ అలీ ఖాన్ తదితరులు
నవతెలంగాణ-సిటీబ్యూరో

వన రక్షణ ఎక్కడ..?

- ఖైరతాబాద్ నియోజకవర్గంలో వృక్షాల నరికివేత జోరు
- ఒక్క చెట్టు నరికితే 4చెట్లు పెంచాలనే నిబంధనలు బేఖాతరు





నవతెలంగాణ-బంజారాహిల్స్

గత ప్రభుత్వ ఆధ్వర్యంలో చేపట్టిన హరితహారంతో పచ్చదనం పెంచుతున్నామని వందల కోట్లు కేటాయించి భారతదేశంలోనే అగ్రస్థానంలో ఉందంటూ ప్రచారాలు చేసుకున్న రోజులు అందరికీ గుర్తున్నవే. ప్రస్తుత ప్రభుత్వ హాయంలో సైతం వనమహోత్సవమనే మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టి సంవత్సర కాలం అవుతున్నది. అయితే ఈ వన మహోత్సవంలో జరిగే లోపాలకు ప్రత్యామ్నాయం చూపకుండా ఇష్టానుసారంగా మొక్క దశ నుంచే కాదు, చిన్నపాటి వృక్షం మహావృక్షం ఏదైనా నరికివేత ఆగడం లేదు. ఖైరతాబాద్ నియోజకవర్గం పరిధిలోని హిల్స్ ప్రాంతంతో పాటు ఖైరతాబాద్, సోమాజిగూడ, వెంకటేశ్వర కాలనీ డివిజన్ల పరిధిలో ఈ వృక్షాల నరికివేత జోరు రోజురోజుకీ పెరిగిపోతోంది. ప్రధాన రహదారులపై నిర్మిస్తున్న భవనాల యజమాన్యాలు జీహెచ్ఎంసి ఇచ్చే రూల్స్ బేఖతారు చేస్తున్నారు. ఒక చెట్టు నరికితే నాలుగు చెట్లు పెంచాలని నిబంధనకు తూట్లు పొడిచి ప్రధాన రహదారుల్లో ఏర్పాటు చేసే నివాసాలు, వ్యాపార సముదాయాలు ఏవైనా కావచ్చు మొక్కలు లేకుండా అందరికీ కనిపిం చాలనే తాపత్రయం తో నరికివేతలే లక్ష్యంగా పనిచేస్తూ నిబంధ నలకు తూట్లు పొడుస్తు న్నారని విమర్శలు బాగా వినిపిస్తున్నాయి. జీహెచ్ఎంసీ అధికారులు ఫారెస్ట్ అధికారులు స్పెషల్ ప్రొటెక్షన్ ఆధ్వర్యంలో ఈ నరికివేతలు జరుగుతున్నాయని, ప్రభుత్వ ఆదాయానికి తూట్లు పొడుస్తూ జేబులు నింపుకుంటున్న వారిపై నిఘా లేదు చర్యలు లేవు అని పలువురు విమర్శిస్తున్నారు. వృక్షాల నరికివేత రాత్రికి రాత్రి జరుగుతున్నదని తెలుస్తోంది. ఉదయానికల్లా ఆ ప్రాంతం కాంక్రీట్‌తో నిండి పోయి. కిందిస్థాయి అధికారులు చేతివాటం వలన వృక్షాలన్నీ కనుమరుగవుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. ఇటీవలే వాతావరణ కాలుష్యం పెరిగిపో యిందంటూ పీసీబీ సైతం హెచ్చరికలు జారీ చేస్తోంది. వాతావరణంతో పాటు కాలుష్యం పెరిగిపోయి వృక్షాలు లేని నగరంగా మారే పరిస్థితి ఏర్పడు తుందని, ప్రభుత్వం కోట్ల రూపా యలు వెచ్చించి ఎన్ని కార్యక్రమాలు చేసినా ఇటువంటి చర్యల వల్ల అవన్నీ వృధా ప్రయాసమవుతున్నాయని ప్రజలు, సామాజిక వేత్తలు రాజకీయ విశ్లేషకులు స్వచ్ఛంద సేవకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం పునరాలచించి ఖైరతాబాద్ నియోజకవర్గంలోని పచ్చదనానికి పూర్వ వైభవం తీసుకురావాలని వారు కోరుతున్నారు. కేవలం కేబీఆర్ పార్క్ ఒక్కటే ఆక్సిజన్ ప్రాంతం అనేలా మాట్లాడుకుంటున్నారని మిగతా ప్రాంతాలని ఆక్సిజన్ ప్రాంతాలుగా మార్చే అవశ్యకత ఎంతైనా ఉందని అభిప్రాయాన్ని వ్యక్త పరుస్తున్నారు.





పట్టణ జీవవైవిధ్యాన్ని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత

- మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

నవతెలంగాణ-సిటీబ్యూరో

పట్టణ జీవవైద్యాన్ని సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. పట్టణ ప్రాంతాల్లో జీవవైవిధ్య ప్రాముఖ్యత, జీవవైవిధ్యాన్ని కాపాడటం, సంరక్షించడం పై సామాజికంగా మరింత అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకత ఉందని ఆమె అన్నారు. జాతీయ బయోడైవర్సిటీ అథారిటీ, ఐ.సి.ఎల్.ఇ.ఐ సంయుక్త ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు పట్టణ జీవవైవిధ్యంపై నిర్వహిస్తున్న జాతీయ సదస్సులో భాగంగా శుక్రవారం బేగంపేటలోని తాజ్ వివంత హోటల్‌లో నిర్వహించిన ప్రారంభ కార్యక్రమానికి మేయర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సదస్సులో పట్టణ ప్రాంతాల్లో జీవవైవిధ్యాన్ని కాపాడటం, సంరక్షించడం, దాని ప్రాముఖ్యతను తెలియజేయడం, అభివృద్ధి, పట్టణీకరణతో జీవవైవిధ్యం ఏ విధంగా ప్రభావితం అవుతుందో చర్చించడంతోపాటు పట్టణ జీవవైవిధ్యాన్ని సంరక్షించడానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించడం, జీవవైవిధ్యానికి సంబంధించిన వివిధ అంశాల పై అవగాహన కల్పించడం జరిగింది.

ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఆరోగ్యకర నగరాలు, స్థిరత్వమైన పట్టణాభివృద్ధిలో పట్టణ జీవవైవిధ్యం అత్యంత కీలకమైందన్నారు. వాతావరణ మార్పుల నేపథ్యంలో గాలి, నీటి నాణ్యత నుండి పట్టణ పర్యావరణ వ్యవస్థల మొత్తం స్థితిస్థాపకత వరకు ప్రభావితం చేస్తుందన్నారు. పట్టణ వ్యవస్థను మరింత పటిష్టంగా ఉండటానికి జీవవైవిధ్యం ఉపయోగపడుతుందన్నారు. ప్రపంచ ఆర్థిక ఫోరం మేరకు ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు నగరాలు గ్లోబల్ జీడిపిలో 80 శాతం కంటే ఎక్కువ వాటా కలిగి ఉంటాయన్నారు. అదే సమయంలో మూడు వంతుల గ్రీన్ హౌస్ వాయు ఉద్గారాలు ముఖ్యంగా ఢిల్లీ, ముంబాయి, బెంగళూరు వంటి కేంద్రాల నుండి వస్తున్నాయని, డబ్ల్యు.ఈ.ఎఫ్ నివేదిక ప్రకారం దాదాపు రూ.30 లక్షల కోట్ల విలువైన ఆర్థిక కార్యకలాపాలు బయోడైవర్సిటీ లోపం వల్ల ప్రమాదంలో ఉన్నాయని అంచనా గలదన్నారు. అర్బన్ బయోడైవర్సిటీ పరిరక్షణలో హైదరాబాద్ నగరం గుర్తింపు పొందిందన్నారు. విభిన్న పర్యావరణ వ్యవస్థలు, పచ్చదనం పెంపు, ప్రకృతితో అనుసంధానం చేసే ప్రణాళికలు అమలు చేయడం ద్వారా ఇతర నగరాలకు హైదరాబాద్ మోడల్‌గా నిలుస్తుందన్నారు. హైదరాబాద్ నగరం యు.ఎస్.ఇ.పి గ్రీన్ సిటీస్ ప్రోగ్రాం మరియు ఇంటర్నేషనల్ అర్బన్ పార్క్స్ అవార్డ్స్ ద్వారా అంతర్జాతీయంగా గుర్తింపు పొందిందన్నారు. నేషనల్ బయోడైవర్సిటీ అథారిటీ, ఐ.సి.ఎల్.ఈ.ఐ వంటి సంస్థల భాగస్వామ్యంతో పర్యావరణ సమతుల్యతను నిర్ధారించడంలో తెలంగాణ బయోడైవర్సిటీ బోర్డ్ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. బయోడైవర్సిటీ పరిరక్షణలో హైదరాబాద్ నగరం ముందుందని, ప్రజల భాగస్వామ్యంతో, ఆచరణాత్మక ప్రణాళికలతో మరింత ముందుకు తీసుకెళ్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎం.డి.ఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, జాతీయ బయోడైవర్సిటీ అథారిటీ ఛైర్ పర్సన్ సి.అచలేందర్ రెడ్డి మాట్లాడారు. సమిష్టి కార్యక్రమాలతో జీవవైవిధ్య పరిరక్షణ లో పెద్ద ఎత్తున మార్పులు తీసుకురావాలని సూచించారు. ఈ సదస్సులో మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్మెంట్ ఫారెస్ట్ అండ్ క్లైమేట్ చేంజ్ అడ్వైజర్ రఘు కుమార్ కొడాలి, జాతీయ బయోడైవర్సిటీ అథారిటీ సెక్రటరీ డా.బి.బాలాజీ, డా.బిక్షం గుజ్జ, డా.జి.చంద్రశేఖర్ రెడ్డి, హరీష్ చంద్ర ప్రసాద్ యార్లగడ్డ, ఐ.సి.ఎల్.ఈ.ఐ అసోసియేట్ డైరెక్టర్ డా.మోనాలిస సేన్, డా.సాయిరాం రెడ్డి పాలిచెర్ల, సంజీవ్ కార్పే, రోజ్ కోట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ నయాన్ బెన్ పెదాడియా, వివిధ కార్పొరేషన్ల మేయర్లు, మున్సిపల్ కమీషనర్లు, అటవీ శాఖ అధికారులు, ఇతర ఉన్నతాధికారులు, శాస్త్రవేత్తలు, ఎన్జీఓలు తదితరులు పాల్గొన్నారు.

'తప్పు చేసిన వారిని ప్రభుత్వం వదిలిపెట్టదు'

నవతెలంగాణ-బేగంపేట

తప్పు చేసిన వారెవరినీ కాంగ్రెస్ ప్రభుత్వం వదిలిపెట్టదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు స్పష్టం చేశారు. శుక్రవారం రాంగోపాల్‌పేట డివిజన్‌లో మీడియాతో వారు మాట్లాడుతూ బీజేపీ- బీఆర్ఎస్ పార్టీలు రెండు ఒకటే నన్నారు.నిర్మల్ జిల్లా దిలావర్ పూర్ ఇథనాల్ ఫ్యాక్టరీకి బీఆర్ఎస్ హయంలోనే అనుమతులు వచ్చాయని చెప్పారు. తనకు తన కుమారుడికి ఎలాంటి సంబంధం లేదని తలసాని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రభుత్వం దగ్గర అన్ని ఆధారాలు ఉన్నాయని.. ప్రభుత్వం ఎవ్వరినీ వదిలి పెట్టదన్నారు. మాజీ మంత్రి తలసాని అవకతవకలు, అన్యాయాలు బయటపడ్డప్పుడల్లా తాను కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నానని మీడియాకు లీకులు ఇస్తున్నారని ఆరోపించారు. త్వరలో కాంగ్రెస్‌లోకి తలసాని అని ఎన్నో సార్లు పత్రికల్లో వచ్చినా ఒక్కసారి కూడా తలసాని స్పందించలేదని చెప్పారు.కాంగ్రెస్ పార్టీలో మంచి పేరున్న నాయకులను, క్లీన్ చిట్ ఉన్న వారినే చేర్చుకుంటామని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ గత నాలుగు నెలలుగా కనబడటం లేదని, బన్సి లాల్ పేట డివిజన్‌కు చెందిన నాయకులు అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు త్రికాల మనోజ్ కుమార్ ముదిరాజ్,శివ కుమార్ లాల్, హేమత్ సింగ్ ఠాకూర్, మల్లం రమేష్, రాజా శేఖర్, రమేష్ బాబు, నస్రీన్ బేగం,దీపిక తదితరులు పాల్గొన్నారు.





న్యూ గోదావరి హాస్టల్ సమస్యలపై రోడ్డెక్కిన విద్యార్థులు

- నాసిరకం భోజనం ఎలా తినాలంటూ ధర్నా

నవతెలంగాణ-ఓయూ

నాసిరకమైన భోజనం ఎన్ని రోజులు తినాలని ప్రశ్నస్తూ న్యూ గోదావరి మెస్ విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. పలు సమస్యల పైన ఎన్ని సార్లు చెప్పినా పెడచెవిన పెడుతున్నారని తెలిపారు. శుక్రవారం ఉదయం టిఫిన్‌లో శనగల కర్రీ మొత్తం నీరు తప్ప ఎలాంటి రుచి లేదని ఆరోపిస్తూ అదే కర్రీ బౌల్‌తో ఆర్ట్స్ కాలేజీ ప్రధాన రహదారిపై విద్యార్థులు ధర్నా చేపట్టారు. స్పందించిన చీఫ్ వార్డెన్ డా.కొర్రెముల శ్రీనివాస్ అక్కడకు చేరుకుని విద్యార్థులతో మాట్లాడారు. హాస్టల్‌కు వచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. ఆయన మెస్ పరిశీలించి విద్యార్థులకు క్వాలిటీ ఆహారం ఇవ్వాలని సూచించారు.



తార్నాక నుంచి బీఆర్ఎస్ ర్యాలీ

నవతెలంగాణ-ఓయూ

తెలంగాణ భవన్‌లో శుక్రవారం జరిగిన దీక్ష దివాస్‌కు బీఆర్ఎస్ గ్రేటర్ హైదరాబాద్ యూత్ వింగ్ అధ్యక్షుడు అలకుంట హరి ఆధ్వర్యంలో ర్యాలీగా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో సునీల్ ముదిరాజ్, శంకర్ ,శివ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఊపిరితిత్తుల స్ట్రోక్ ఎటాక్‌కు గురైన యువకునికి

దేశంలో తొలిసారిగా పల్మనరీ థ్రోంబెక్టమీ చికిత్స



నవతెలంగాణ-బేగంపేట్

తెలుగు రాష్ట్రాల వైద్య చరిత్రలో ఇప్పటికే ఎన్నో అత్యాధునిక వైద్య విధానాలను అందుబాటులోకి తెచ్చి ఎంతో మంది పేషెంట్ల ప్రాణాలను కాపాడిన యశోద హాస్పిటల్స్ దేశంలో తొలిసారిగా "ఊపిరితిత్తుల" స్ట్రోక్ ఎటాక్ (పల్మనరీ ఎంబోలిజం)కు గురైన యువకునికి "పల్మనరీ థ్రోంబెక్టమీ" చికిత్సనందించి విజయం సాధించింది. కరీంనగర్ జిల్లాకు చెందిన 20 ఏండ్ల విద్యార్థి మాలి రిషికేష్‌కు గుండె నుంచి ఊపిరితిత్తులకు ఆక్సిజన్ లేని రక్తాన్ని తీసుకువెళ్లే రక్త నాళాలు "పల్మనరీ ఆర్టరీ" (పుపుస ధమనుల)లో ఏర్పడ్డ బ్లడ్ క్లాట్స్ వల్ల ఊపిరితిత్తులకు రక్తప్రవాహం ఆగిపోవడంతో "పల్మనరీ ఎంబోలిజం" ఏర్పడి తీవ్రమైన అస్వస్థతతో ప్రాణాపాయ స్థితిలో యశోద హాస్పిటల్‌కు వచ్చాడు. భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా అత్యాధునిక ఇనారీ మెడికల్ డివైస్ "పల్మనరీ థ్రోంబెక్టమీ"తో బ్లడ్ క్లాట్స్‌ను తొలగించి రిషికేష్‌కు యశోద హాస్పిటల్స్ కొత్త జీవితాన్నిచ్చారు.

ఈ సందర్భంగా యశోద హాస్పిటల్స్ గ్రూప్, డైరెక్టర్, డాక్టర్. పవన్ గోరుకంటి మాట్లాడుతూ... పల్మనరీ ఎంబోలిజం అనేది గుండెపోటు లేదా బ్రెయిన్ స్ట్రోక్ లాంటిదేనన్నారు. పల్మనరీ ఎంబోలిజంలో సాధారణంగా కాళ్లలోతైన సిరలలో ఏర్పడే బ్లడ్ క్లాట్స్(డీప్ వెయిన్ థ్రాంబోసిస్) రక్తప్రవాహం ద్వారా ఊపిరితిత్తులకు ప్రయాణించి, ఊపిరితిత్తుల ధమని అడ్డుకుంటుందని తెలిపారు. బ్లడ్ క్లాట్స్ ఊపిరితిత్తుల ధమనులను అడ్డుకోవడం వల్ల గుండె ఆగిపోవడం, పల్మనరీ ఇన్ఫార్క్షన్ (ఊపిరితిత్తుల స్ట్రోక్), గుండె వైఫల్యం, క్రానిక్ థ్రోంబోఎంబాలిక్ పల్మనరీ హైపర్‌టెన్షన్ (సీటీఈపీహెచ్), పల్మనరీ ఎంబోలిజం షాక్ వంటి తీవ్రమైన ప్రాణాపాయ పరిస్థితులకు దారితీయవచ్చని.. సరిగ్గా రిషికేష్ విషయంలో ఇదే జరిగిందని చెప్పారు. యూఎస్ఏలో అభివద్ధి చేసిన అత్యాధునిక ఇనారీ మెడికల్ డివైస్ "పల్మనరీ థ్రోంబెక్టమీ" భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా యశోద హాస్పిటల్స్‌లో అందుబాటులోకి తేవడం చాలా సంతోషంగా ఉందన్నారు. యశోద హాస్పిటల్స్-సికింద్రాబాద్, సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్, డాక్టర్. సి. రఘు మాట్లాడుతూ...రిషికేష్‌కు అక్టోబర్ 28న తీవ్రమైన ఛాతి నొప్పి, ఊపిరి తీసుకోలేని స్థిలో అత్యంత విషమపరిస్థితిలో ఆస్పత్రికి రాగా అత్యాధునిక క్యాథ్ ల్యాబ్‌కు తరలించి పరీక్షలు చేసిన తరువాత అతను తీవ్రమైన పల్మనరీ ఎంబోలిజంతో బాధపడుతున్నట్టు గుర్తించామన్నారు. అదే విషయాన్ని రిషికేష్ కుటుంబసభ్యులకు వివరించి వారి ఆమోదంతో అత్యాధునిక "పల్మనరీ థ్రోంబెక్టమీ" నిర్వహించి రిషికేష్ ను ప్రాణాపాయస్థితి నుంచి కాపాడినట్టు వివరించారు. పల్మనరీ ఎంబోలిజం సాంప్రదాయిక చికిత్స, థ్రోంబోలిటిక్స్ అని పిలువబడే బ్లడ్ థిన్నింగ్ మెడికేషన్స్, రక్తం మరింత గడ్డకట్టడాన్ని నిరోధించడానికి, కొత్త గడ్డలు ఏర్పడకుండా నిరోధించడానికి, ఇప్పటికే ఉన్న గడ్డ పెరగకుండా ఆపడానికి సహాయపడుతుందన్నారు. అయితే రక్తం గడ్డ కట్టడం అది అతుక్కొని గట్టిగా మారే ప్రారంభ దశలో కొన్ని రోజులలో మాత్రమే థ్రోంబోలిటిక్స్ ప్రభావవంతంగా పనిచేస్తుందని తెలిపారు.. తీవ్రమైన పల్మనరీ ఎంబోలిజం కేసులలో, సర్జికల్ ఎంబోలెక్టమీ, ఓపెన్ సర్జరీ లేదా పల్మనరీ ధమనుల నుండి నేరుగా గడ్డను తొలగించడానికి ఒక ఇన్వాసివ్ ప్రక్రియ నిర్వహిస్తారని... కానీ ఈ ఇన్వాసివ్ ప్రక్రియలో అధిక సంక్లిష్టతలు ఉన్నందున ఈ శస్త్రచికిత్సను ఎంపిక చేయడం రిస్క్ అన్నారు. యూఎస్ఏలో అభివద్ధి చేసిన అత్యాధునిక ఇనారీ మెడికల్ డివైస్ "పల్మనరీ థ్రోంబెక్టమీ" అనేది ఊపిరితిత్తుల నుండి బ్లడ్ క్లాట్స్ ను తొలగించడం ద్వారా పల్మనరీ ఎంబోలిజం పేషెంట్లకు చికిత్స చేయడంలో సహాయపడే అతితక్కువ ఇన్వాసివ్ ప్రక్రియ అన్నారు. ఇది ప్రస్తుతం గుండెపోటు, బ్రెయిన్ స్ట్రోక్‌కి ఇచ్చే చికిత్సకు సమానంగా ఉంటుందన్నారు. ఇది కాథెటర్ ఆధారిత బ్లడ్ క్లాట్ రిమూవల్, అత్యుత్తమ ఫలితాల కోసం ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. అత్యుతమ హై-ఎండ్ ఇమేజింగ్ టెక్నాలజీ, రిస్క్ స్ట్రాటిఫైయింగ్ టూల్స్ ద్వారా క్లాట్స్‌ను గుర్తించడం, హై-రిస్క్ పల్మనరీ ఎంబోలిజం పేషెంట్ల కోసం ఈ అత్యాధునిక ఇనారీ మెడికల్ డివైస్ "పల్మనరీ థ్రోంబెక్టమీ" ఒక అద్భుత వరం. మెకానికల్ థ్రోంబెక్టమీ ద్వారా ఊపిరితిత్తుల నుండి బ్లడ్ క్లాట్స్ ను తొలగించడం వలన పేషెంట్ వేగంగా కోలుకోవడం, తక్కువ సమయం ఐసీయూ, ఆస్పత్రిలో ఉండడం, రక్తస్రావం సమస్యలు, పల్మనరీ హైపర్‌టెన్షన్ అభివద్ధి వంటి దీర్ఘకాలిక సమస్యలు తగ్గుతాయని, డాక్టర్. సి. రఘు, తెలియజేసారు.

యశోద హాస్పిటల్ సికింద్రాబాద్‌లోని బహుళ విభాగాల వైద్యులు, డాక్టర్. సి. రఘు, సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్, డాక్టర్. హరి కిషన్ గోనుగుంట్ల, సీనియర్ ఇంటర్వెన్షనల్ పల్మనాలజిస్ట్, డాక్టర్. విక్రమ్ నాయుడు కార్డియో-థొరాసిక్ అనస్తీటిస్ట్, డాక్టర్. హేమలత కార్డియాక్ ఇంటెన్సివిస్ట్ కలిసి టీమ్ లీడ్ చేశారు. యశోద హాస్పిటల్స్‌లో ఉన్న అత్యాధునిక వైద్య సదుపాయాలు, నిపుణులైన వైద్య బృందం 24 గంటల పర్యవేక్షణతో రిషికేష్ చాలా తక్కువ సమయంలో అద్భుతమైన రికవరీ సాధించి కేవలం ఐదు రోజులలో హాస్పిటల్ నుండి డిశ్చార్జ్ చేయగలిగామని డాక్టర్. సి. రఘు, తెలిపారు.

తెలంగాణ ప్రజల కలను సాకారం చేసిన కేసీఆర్

- ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-బేగంపేట్



తెలంగాణ ప్రజల ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కలను సాకారం చేసిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం బేగంపేటలోని పాటిగడ్డ లో తెలంగాణ భవన్ వరకు సాగిన భారీ బైక్ ర్యాలీని ఆయన ప్రారంభించారు. అనంతరం పాటిగడ్డ నుండి తెలంగాణ భవన్ సమీపంలోని బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ వరకు సుమారు 5 కిలోమీటర్ల దూరం ఎమ్మెల్యే బైక్ నడిపి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర సాధనే లక్ష్యంగా కేసీఆర్ 2001 సంవత్సరంలో టీఆర్ఎస్ పార్టీని స్థాపించి రాష్ట్ర సాధన కోసం అనేక పోరాటాలు, ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు. అయినప్పటికీ నాటి పాలకులు స్పందించకపోవడంతో తెలంగాణ వచ్చుడో... కేసీఆర్ సచ్చుడో అనే నినాదంతో 2009 సంవత్సరంలో కరీంనగర్ జిల్లాలో కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారని పేర్కొన్నారు. ఈ ఆమరణ నిరాహార దీక్ష తెలంగాణ ఉద్యమాన్ని కీలక మలుపు తిప్పిందన్నారు. కేసీఆర్ ఆధ్వర్యంలో చేపట్టిన ఉద్యమాలు, పోరాటాలకు అన్ని పార్టీలు, అన్ని వర్గాల ప్రజలు పూర్తి మద్దతు తెలిపారని చెప్పారు. ఎన్నో సంవత్సరాల కల తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి చరిత్రలో గొప్ప నాయకుడిగా కేసీఆర్ నిలిచారని అన్నారు. ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి 15 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా పండుగ వాతావరణంలో దీక్షా దివస్ వేడుకలను జరుపుతున్నట్టు తెలిపారు. ఈ ర్యాలీలో రాష్ట్ర యువ నాయకులు తలసాని సాయి కిరణ్ యాదవ్, బీఆర్ఎస్ స్థానిక అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, అత్తిలి శ్రీనివాస్ గౌడ్, హన్మంతరావు, ఆకుల హరికష్ణ, కొలన్ బాల్ రెడ్డి, గుర్రం పవన్ కుమార్ గౌడ్, అత్తిలి మల్లికార్జున్ గౌడ్, వివిధ డివిజన్ లకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నిమ్స్ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ



నవతెలంగాణ - బంజారాహిల్స్

రాష్ట్ర సాధనే ధ్యేయంగా మాజీ ముఖ్యమంత్రి, ఉద్యమ నేత కేసీఆర్ దీక్షకు దిగిన రోజును బీఆర్ఎస్ శుక్రవారం ఉత్సవంగా నిర్వహించింది. నిమ్స్ ఆస్పత్రి నుంచి మొదలైన ఉద్యమ రోజులను గుర్తు చేసుకుంటూ నిమ్స్ ఆస్పత్రిలోని ఆంకాలజీ బ్లాక్‌లో చికిత్స పొందుతున్న రోగులకు ఎమ్మెల్సీ మధుసూదనా చారి, మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యేలు మాగంటి గోపీనాథ్, కాలేరు వెంకటేష్, ముఠా గోపాల్,కార్పొరేటర్లు రాజ్ కుమార్ పటేల్, దేదీప్య,వెల్దండ వెంకటేష్,మన్నే కవిత రెడ్డి, సీనియర్ నాయకుడు మన్నె గోవర్ధన్ రెడ్డి తదితరులు పండ్లను పంపిణీ చేశారు. అలాగే రోగుల చికిత్స విధానం గురించి వారి సహాయకులను అడిగి తెలుసుకున్నారు.

అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ కేసీఆర్ ఆనాడు తెలంగాణ వచ్చుడో కేసీఆర్ సచ్చుడో అనే నినాదంతో దీక్షకు దిగారని తెలిపారు. దీక్ష తెలంగాణ సమాజాన్ని కదిలించి తెలంగాణ ఏర్పాటుకు కీలకమైందని గుర్తు చేశారు. 2014 నుంచి 2023 వరకు రాష్ట్రంలో అద్భుత పాలన కొనసాగిందని ప్రస్తుతం చీకటి పాలన సాగుతోందని విమర్శించారు. అనంతరం మధ్యాహ్నం మూడు గంటలకు బంజారాహిల్స్ ఎల్వీ ప్రసాద్, బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రుల వద్ద రోగులకు పండ్లు పంపిణీ చేశారు. బసవతారకం ప్రధాన కూడలి నుంచి తెలంగాణ భవన్ వరకు సుమారు 5 వేలకు పైచిలుకు బీఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీగా వెళ్ళి అమరవీరులకు నివాళులర్పించారు. ఈ ర్యాలీతో సాయంత్రం కాస్త ట్రాఫిక్ జామ్ జరిగింది.

డిసెంబర్ 2 నుంచి దూరవిద్యలో ప్రత్యేక ప్రవేశాలు

- డీఈవో రోహిణీ

నవతెలంగాణ-సిటీబ్యూరో

డిసెంబర్ 2వ తేదీ నుంచి పది రోజుల పాటు టెన్త్, ఇంటర్ దూర విద్యలో ప్రత్యేకంగా ప్రవేశాల ప్రక్రియను నిర్వహిస్తున్నట్టు హైదరాబాద్ డీఈవో ఆర్. రోహిణి, కో-ఆర్డినేటర్ ప్రభాకర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వివిధ తరగతుల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం డిసెంబర్ 2వ తేదీ నుంచి 11వ తేదీ వరకు ప్రత్యేక ప్రవేశాల షెడ్యూల్‌ను ప్రకటించిందని వారు తెలిపారు. పూర్తి వివరాల కోసం అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ గానీ, సమీపంలోని ఓపెన్ స్కూల్ అధ్యయన కేంద్రాలు గల పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో ప్రిన్సిపాల్స్ లేదా జిల్లా డీఈవో కార్యాలయ సమీపంలోని దూర విద్యాకేంద్రంలో సంప్రదించాలని సూచించారు.

ఇంటి తాళాలు పగలగొట్టి భారీ చోరి

- 80 తులాల బంగారు ఆభరణాలు, రూ. 2 లక్షల నగదు అపహరణ

నవతెలంగాణ - కూకట్ పల్లి

కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని జయనగర్‌లో భారీ చోరీ జరిగిన ఈ ఘటన పై డీఐ వెంకటేశం తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పోలీస్ స్టేషన్ పరిధిలోని జయ నగర్‌లో ఇంటి యజమాని గురువారం సాయంత్రం మియాపూర్‌లోని బంధువుల ఇంటికి వెళ్లాడు. అయితే తాళాలు వేసి ఉన్న అతని ఇంట్లోని 80 తులాల బంగారు ఆభరణాలు, రెండు లక్షల రూపాయల నగదు చోరి జరిగింది. శుక్రవారం ఉదయం ఇంటి తాళాలు పగలగొట్టి ఉండటం గమనించిన వాచ్‌మెన్ ఇంటి యజమానికి సమాచారం ఇవ్వడంతో వెంటనే అతను వచ్చి చూడగా ఇంట్లోని వస్తువులను చిందర వందర గా పడి ఉన్నాయి. బీరువా, కప్‌బోర్డ్ తెరిచి ఉండటం గమనించి కూకట్ పల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు.వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.

అధికారుల మధ్య సమన్వయం అవసరం

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

నవతెలంగాణ-సిటీబ్యూరో

అధికారుల మధ్య సమన్వయం అవసరమనీ, రాపిడ్ రెస్పాన్స్ టీమ్ సమావేశాన్ని వెంటనే ఏర్పాటు చేసి వ్యూహాలను రూపొందించి, ఆచరణలో పెట్టాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఆహార విషపూరిత ఘటనల పెరుగుదలను దృష్టిలో పెట్టుకుని తెలంగాణ ప్రభుత్వ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్రీవెంటివ్ మెడిసిన్, పబ్లిక్ హెల్త్ ల్యాబ్స్, ఫుడ్ (హెల్త్) అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ ఆదేశాల మేరకు శుక్రవారం అదనపు కలెక్టర్ తన చాంబర్‌లో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా విజయేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్ర మం ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు, అత్యవసర పరిస్థితుల్లో సమయోచిత, సమర్థవంతమైన చర్యలను చేపట్టేందుకు జిల్లా పరిపాలన కట్టుబడి ఉందని తెలిపారు. ఈ సమావేశంలో భారత ఆహార భద్రత, ప్రమాణాల సంస్థ ప్రతిపాదించిన ఫుడ్ సేఫ్టీ ఎమర్జెన్సీ రెస్పాన్స్ వ్యవస్థ అమలుపై చర్చ జరిగింది. ఈ కార్యక్రమం ప్రజల ఆరోగ్యం, భద్రతను కాపాడేందుకు రాపిడ్ రెస్పాన్స్ టీమ్ ఏర్పాటు ద్వారా ఆహార విషపూరిత ఘటనలను సమర్థవంతంగా నిర్మూలించడం, నివారించడమే లక్ష్యంగా రూపొందించబడింది.



రాపిడ్ రెస్పాన్స్ టీమ్ సభ్యులు

1. డాక్టర్ విజయేందర్‌రెడ్డి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) - టీమ్ లీడర్
2. డాక్టర్ టి.రఘునాథస్వామి, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి - సభ్యులు
3. జగనాథం, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ - సభ్యులు
4. డాక్టర్ సునిత, డీసీహెచ్‌ఎస్, జిల్లా హాస్పిటల్ - సభ్యులు
5. విజయ కుమారి, జిల్లా విద్యాధికారి - సభ్యులు
6. రజనీకాంత్, గురుకుల్ పాఠశాలల జిల్లా కమిషనర్ - సభ్యులు
7. వినోద్ కుమార్, సామాజిక సంక్షేమ / గిరిజన సంక్షేమ విభాగం ప్రతినిధి -సభ్యులు
8. డాక్టర్ మల్లీశ్వరి, డిజిగ్నేటెడ్ ఆఫీసర్, ఫుడ్ సేఫ్టీ - సభ్యులు

'మొదటి ప్రయత్నంలో సివిల్ సర్వీసెస్ సాధించడం ఎలా'పై సెమినార్



నవతెలంగాణ-సిటీబ్యూరో

'మొదటి ప్రయత్నంలో సివిల్ సర్వీసెస్ సాధించడం ఎలా' అనే సెమినార్‌ను కీసరలోని గీతాంజలి ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కాలేజీలో 21వ సెంచరీ ఐఏఎస్ అకాడమీ, వింగ్స్ మీడియా, జీ5 మీడియా గ్రూప్ ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 21వ సెంచరీ ఐఏఎస్ అకాడమీ చైర్మెన్ పి.కృష్ణ ప్రదీప్ మాట్లాడుతూ ఇటీవల నిర్మల్ జిల్లాలో 60 గ్రామాల రైతులు ఎథనాల్ ఫ్యాక్టరీకు వ్యతిరేకంగా చేపట్టిన ఆందోళన ఉదాహరణగా ప్రస్తావిస్తూ, జానకి శర్మిల అనే లేడీ ఐపీఎస్ ఆఫీసర్, ఆమెకు సివిల్ సర్వీస్ ద్వారా లభించిన అధికారం, నిర్ణయాలతో ఆ సమస్యను ఎలా పరిష్కరించారో వివరించారు. జానకి షర్మిల తమ అకాడమీ పూర్వ విద్యార్థిని అని చెప్పడం గర్వకారణమని ఆయన తెలిపారు. ఈ ఉదాహరణ సివిల్ సర్వెంట్స్ సమాజంలో చూపించే ధైర్య సాహసాలకు నిదర్శనమన్నారు.

21వ సెంచరీ అకాడమీ చీఫ్ మెంటర్ డాక్టర్ భవాని శంకర్ మాట్లాడుతూ సమాజంలో గౌరవప్రదమైన జీవితం గడపడం ప్రాముఖ్యతను వివరించారు. యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ పరీక్ష కోసం మాత్రమే కాకుండా, దేశానికి సేవ చేయడంలో ఇది ఒక మార్గమని పేర్కొన్నారు. తన ప్రసంగంలో యూపీఎస్సీ పరీక్షలో అడిగే వివిధ ప్రశ్నలను పీపీటీ ద్వారా విద్యార్థులకు వివరించారు.

గీతాంజలి కాలేజీ రిజిస్ట్రార్ డాక్టర్ ప్రసన్న కుమార్, సెమినార్‌పై దృష్టి సారించి ముఖ్యమైన అంశాలను నోట్ చేసుకోవాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సివిల్ ఆస్పిరెంట్స్ క్లబ్, ఈ క్లబ్ పోస్టర్‌ను డాక్టర్ ప్రసన్న కుమార్, పి.కృష్ణ ప్రదీప్, ఇతరులు ఆవిష్కరించారు. ఈ క్లబ్ యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ పరీక్షకు సిద్ధమవుతున్న విద్యార్థుల కోసం ఏర్పాటు చేసినట్టు కృష్ణ ప్రదీప్ తెలిపారు. ఈ కార్యక్రమానికి చైర్మెన్ జి.రవీందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఉదయ్ కుమార్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నవీన్ రామ్, కెరీర్ గైడెన్స్ హెడ్ మంజుల, జీ5, వింగ్స్ మీడియా గ్రూప్ డైరెక్టర్ గిరి ప్రకాశ్, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

స్కూల్ ఇన్నోవేషన్ మారథన్ కాంపిటీషన్‌లో పేరు నమోదు చేసుకోండి

- నమోదుకు నేడు చివరి తేదీ
- జిల్లా విద్యాశాఖాధికారిణి రోహిణి



నవతెలంగాణ-సిటీబ్యూరో

స్కూల్ ఇన్నోవేషన్ మారథన్ కాంపిటీషన్‌లో పేరు నమోదు చేసుకో వాలని, భావి శాస్త్రవేతలుగా ఎదిగేందుకు విద్యార్థులకు ఇది చక్కటి అవకాశమని జిల్లా విద్యాశాఖాధికారిణి ఆర్. రోహిణి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 సంవత్సరానికి ఇన్నోవేషన్ మారథన్ కాంపిటీషన్‌లో పాల్గొనేందుకు దరఖాస్తులను ఈ నెల 30వ తేదిన ముగియనుందని, నీతి ఆయోగ్, అటల్ ఇన్నోవేషన్ మిషన్, యూనిసెఫ్ , కేంద్ర ప్రభుత్వం పరిధిలోని ఇన్నోవేషన్ విభాగం ఏఐసీటీఈ సహకారంతో ఈ కార్యక్రమం రూపొందించారని డీఈవో వివరించారు. https://schoolinnovation-marathon.org అనే వెబ్ సైట్‌లో వివరాలు నమోదు చేయాలని ఆమె చెప్పారు. విద్యార్థులు వారి ఆలోచనలు సైతం అందులో పొందుపర్చాల్సి ఉంటుందని పేర్కొన్నారు. సమాజం ఎదురుకొంటున్న సమస్యలకు పరిష్కారం చూపే విధంగా ప్రాజెక్టులు రూపకల్పన ఉండాలని తెలిపారు. వచ్చే ఏడాది జనవరిలో వెయ్యి మంది విజేతలను ప్రకటిస్తారనీ, అదే ఏడాది మే నెలలో విజేతలకు బహుమతులు అందజేస్తారని డీఈవో రోహిణీ చెప్పారు. ఈ పోటీలో ప్రతి రాష్ట్రం నుంచి 30 బృందాలను విజేతలుగా ప్రకటిస్తారనీ, జులై 29న దేశవ్యాప్తంగా నిర్వహించే అతి పెద్ద ఇన్నోవేషన్ పోటీలో వారు పాల్గొనాల్సి ఉంటుందని తెలిపారు. స్కూల్ ఇన్నోవేషన్ కార్యక్రమాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా ప్రధానోపాధ్యాయులు, గైడ్ టీచర్స్ విద్యార్థులను సంసిద్ధం చేయాలి, అధిక సంఖ్యలో పాల్గొనేలా విద్యార్థులకు ప్రోత్సహించాలని ఆమె సూచించారు. 6 వ తరగతి నుంచి 12వ తరగతి విద్యార్థులు పాల్గొనవచ్చని ఆమె తెలిపారు. సందేహాలకు ఫోన్ నెంబర్ 7799171277కు సంప్రదించాలని డీఈవో సూచించారు.



భారతదేశంలోనే అతి పెద్ద హైపర్ మార్ట్ వాల్యూ జోన్‌ను నాచారంలో గురువారం ప్రముఖ నటుడు, ఎమ్మెల్యే బాలకృష్ణ ప్రారంభించారు. నవతెలంగాణ-నాచారం

ఆర్టీసీ డిపోలో ఘనంగా వన భోజనాలు



నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ ఆర్టీసీ డిపోలో డిపో మేనేజర్ డి.కిషన్ రావు ఆధ్వర్యంలో శుక్రవారం కార్తీక మాసం పురస్కరించుకొని వనభోజనాలను నిర్వహించారు. ఈ వన భోజనాలలో ఆర్టీసీ ఉద్యోగులతో పాటు వారి వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు ఆట పాటల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హైదరాబాద్ రీజియన్ ఇన్‌చార్జ్ రీజినల్ మేనేజర్ సుచరిత, చార్మినార్ డివిజన్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ (మెకానికల్) జగన్ నాయక్ పాల్గొన్నారు. ఆటపాటలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డిపో సూపర్వైజర్‌లు, ఉద్యోగులు, డాక్టర్ అనూష, తదితరులు పాల్గొన్నారు

'ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలల సింహ గర్జన సభ'

● డిసెంబర్ 1న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో సభ

నవతెలంగాణ-హిమాయత్ నగర్

ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ వర్గీకరణ, క్రిమిలేయర్ కు వ్యతిరేకంగా డిసెంబర్ 1న సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్ లో "మాలల సింహ గర్జన సభ"ను నిర్వహిస్తున్నామని, ఈ సభకు మాలలు, మాల ఉపకులాలు పెద్ద ఎత్తున పాల్గొని, విజయవంతం చేయాలని ఆర్పీఐ రాష్ట్ర అధ్యక్షులు బి.మహేష్ బాబు, ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్ శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో కోరారు. ఈ సభ విజయవంతం కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఆర్పీఐ కృషి చేస్తుందన్నారు. ఇందులో భాగంగా సభలు, సమావేశాలు నిర్వహించి, మాలల్లో చైతన్యం తీసుకురావడం జరిగిందని ఈ సింహ గర్జన సభ ద్వారా మాలల బలాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియజేయాలని ఎస్సీ వర్గీకరణ, క్రిమిలేయర్‌ను ప్రభుత్వాలు వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. మాలలకు రాజ్యాధికారంలో వాటా కల్పించాలని, పెరిగిన జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్ల శాతాన్ని పెంచాలని, ఎస్సీ, ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు.లక్షలాది మంది మాలలు ఈ సభలో పాల్గొని, మాలలు ఐక్యతను చాటాలని వారు పిలుపునిచ్చారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడింది

● కాంగ్రెస్ అధికార ప్రతినిధి గౌరీ సతీష్



నవతెలంగాణ-ముషీరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాలు నుంచి ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుకున్న బీఆర్ఎస్ ఇప్పుడు బీసీ విద్యార్థుల గురించి మాట్లాడడం శోచనీయమని కాంగ్రెస్ అధికార ప్రతినిధి గౌరీ సతీష్ అన్నారు. శుక్రవారం సాయంత్రం బాగ్‌లింగంపలిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతూ సమస్యల పరిష్కారానికి ఏ రోజు కూడా కృషి చేయలేదన్నారు. నేటి ప్రజా ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకుని మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచుతూ నిర్ణయం తీసుకుందన్నారు. ఎక్కడో గోరంత సమస్య జరిగితే దానిని కొండంత చేసి చూపిస్తూ గ్లోబల్ ప్రచారం చేస్తుందన్నారు. యావత్ తెలంగాణ సమాజం బీఆర్ఎస్ ప్రజా వ్యతిరేక వైఖరిని గమనిస్తున్నారని ఈ గ్లోబల్ ప్రచారాన్ని తిరస్కరించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.

కుష్టు వ్యాధి నిర్మూలనపై అవగాహన..

● డిసెంబర్ రెండో తేదీ నుంచి 15 వరకు సర్వే..

● కింగ్ కోఠి క్లస్టర్ ఎస్‌పీహెచ్‌ఓ డాక్టర్ సాయి బాబా



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

కుష్టు వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కింగ్ కోఠి క్లస్టర్ ఎస్‌పీహెచ్‌ఓ డాక్టర్ సాయిబాబా అన్నారు. శుక్రవారం సుల్తాన్‌బజార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏఎన్‌ఎం, ఆశా వర్కర్లకు లెప్రసీ, అవగాహన, కేసుల నిర్ధారణపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమం డిసెంబర్ 2 తేదీ నుండి 15 వరకు ఇంటింటి సర్వే నిర్వహించాలన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా వైద్యారోగ్యశాఖ సిబ్బందితో సహకరించి ఒంటిపైన పాలిపోయిన, రాగి రంగులో, స్పర్శ జ్ఞానం లేని మచ్చలు ఉంటే వెంటనే వైద్య సిబ్బందికి చూపించాలని, చెవి వెనక, ముంజేతులు కాళ్లు, చెవివేలుపల నూనె రాసినట్లు బొడిపెలు ఉన్నచో, పరీక్షలు చేయించుకొని డాక్టర్ సలహా మేరకు తగిన చికిత్సలు తీసుకోవాలని కోరారు. కుష్టు వ్యాధి మైకోబాక్టీరియం లెప్ట్ అనే బ్యాక్టీరియా వలన వస్తుందని ఇది అన్ని రోగములవలనే నయమవుతుందని తెలిపారు. కుష్టి వ్యాధితో బాధపడుతూ అంగవైకల్యం కలిగిన వారికి ఉచితంగా శస్త్ర చికిత్సలతో సరి చేసి నయం చేయవచ్చునన్నారు. మొదటి దశలో గుర్తిస్తే వ్యాధిని తొందరగా నిర్మూలించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో పీఎంఓపీ వనిత, డీపీఎంఓ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ మనోజ్ రెడ్డి, పిహెచ్ఎన్ విజయమ్మ, ఏఎన్ఎంలు ,ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

కామ్రేడ్ పూనెం రమేష్‌ను కోర్టులో హాజరుపర్చాలి

● సీపీఐ(ఎం-ఎల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి సాధినేని వెంకటేశ్వర్‌రావు

నవతెలంగాణ-ముషీరాబాద్

అనారోగ్యంతో చికిత్స పొందుతున్న కామ్రేడ్ పూనెం రమేష్‌ను కోర్టులో హాజరు పర్చాలని సీపీఐ(ఎం-ఎల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి సాధినేని వెంకటేశ్వర్ రావు శుక్రవారం పత్రిక ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు. సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి, అజ్ఞాత దళ కమాండర్ అయిన కామ్రేడ్ పూనెం రమేష్‌ను ఇల్లెందు మండలం ఎల్లాపురం సమీపంలో అరెస్టు చేసినట్లుగా తెలిసింది. ఆయన ఆదివాసి, పీడిత ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న విప్లవ నాయకుడు కామ్రేడ్ రమేష్ ఆదివాసి, గిరిజన, దళిత, పీడిత పేద ప్రజల పక్షాన ఈ దేశం లో నూతన ప్రజాస్వామిక విప్లవ విజయం కోసం పోరాడుతున్న వృత్తి విప్లవ నాయకుడు అనారోగ్యంతో బాధపడుతున్న ఆయనను అరెస్టు చేయడం అక్రమం. ఆయన ప్రాణానికి ఎలాంటి హాని తలపెట్టకుండా పోలీసులు వెంటనే కోర్టుకు హాజరు పర్చాలని డిమాండ్ చేశారు. అరెస్టుల ద్వారా, నిర్బంధం ద్వారా ప్రజా, విప్లవోద్యమాలను ఆపలేరన్నారు.

పేట్ల బుర్జ్ ప్రసూతి ఆస్పత్రిలో ఎన్‌సీడీ క్లినిక్

● డబ్బులు వసూలు చేస్తే చర్యలు.. గోడ పత్రికలు, ఫిర్యాదు బాక్సులు ఏర్పాటు..

● మెరుగైన వైద్య సేవలు సద్వినియోగించుకోవాలి

● ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రజినీ









నవతెలంగాణ-ధూల్‌పేట్

రాష్ట్ర నగరంలోనే ప్రసూతి వైద్య సేవలను పేరొందిన పేట్ల బుర్జ్ ఆధునిక ప్రసూతి ఆస్పత్రిలో ఎన్‌సీడీ క్లినిక్ వైద్య సేవలు కొనసాగుతున్నాయి. ఆరోగ్య మహిళాతో అన్ని రకాల ఆధునాతన వైద్య సేవలు అందిస్తున్నారు. సాధారణ మహిళా, అన్ని రకాల మహిళా సమస్యలకు శస్త్ర చికిత్సలతో మెరుగైన వైద్య చికిత్సలు నిర్వహిస్తున్నారు.

ఆస్పత్రికి వచ్చిన మహిళలు బాడీ చెకప్ చేస్తున్నామని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రజినీ రెడ్డి పేర్కొన్నారు. చికిత్సలకు వచ్చిన రోగులకు హైట్, వెయిట్, బీపీ, షుగర్, థైరాడ్, మూత్ర పరీక్షలు మొదలు అన్ని రకాల పరీక్షలు, స్కానింగ్, మమోగ్రఫీ, అల్ట్రా సౌండ్, క్యాన్సర్ స్క్రీనింగ్ వంటి అన్ని విధాలా చికత్సలు నిర్వహిస్తున్నారు. వీటితో పాటు దీర్ఘకాలంగా పిల్లలు కానీ వారికి ప్రత్యేకంగా సంతాన సాఫల్య (ఇన్ఫర్టిలిటి) సేవలు, ట్రాన్స్ జెండర్, ముట్టు ఆగిపోయిన వారు, గర్భస్త సమస్యలతో బాధడుతున్న వారు, ఇతరత్రా మహిళా సమస్యలకు చికిత్సలు అందిస్తున్నారు. వారికి అన్ని రకాల శస్త్ర చికిత్సలు, అన్ని రకాల ఉచిత మం దులు అందించడం, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలు అందిస్తూ ఆరోగ్యం పట్ల అవగాహన కల్పిస్తున్నారు. ఆస్పత్రిలో రూం నంబర్ 13లో అన్ని అన్ని రకాల వైద్య సేవలు, రూం నంబర్ 14లో సంతాన సాఫల్య వైద్య సేవలు అందిస్తున్నారు.

టెలి మెడిసిన్‌లో..

రోగులకు తమ సమస్యలను ఫోన్‌లో అడిగి, వాటికి కావాల్సిన సూచనలు, సలహాలు అందించేందుకు టెలి మెడిసిన్ అందుబాటులోకి తీసుకువచ్చారు. ఇంతవరకు టీవీ, ఫోన్ సోషల్ మీడియాతో రోగ రుగ్మతలను తెలుసుకునే వారు. ప్రస్తుతం అనుభవమైన, నిష్ణాతులైన వైద్యులచే పేట్ల బుర్జ్ ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రిలో కొనసాగిస్తున్నారు. రోగులకు ఫోన్‌లో సమస్యలు తెలుసుకుని వాటికి సూచనలతో పాటు కావాల్సిన మెడిసిన్, అవసరమైతే డాక్టర్‌ను సంప్రదించాలో సూచిస్తారు.

ఈహెచ్‌ఎంఐఎస్‌తో..

ఆస్పత్రికి వచ్చిన రోగులు ఇంతక ముందు వైద్యులకు చూపించిన మందుల చిట్టి (ప్రిస్కిప్షన్) మరిచారా.. ఈ చికిత్సలు పొందారో.. ఈ మందులు వాడుతున్నారో తెలియదా.. అయితే ఇంకాపై ఆధార్ నంబర్ ఇస్తే చాలు ఆన్‌లైన్‌లో తెలుస్తుంది. రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, తీసుకుంటున్న మెడిసిన్‌ను ఈహెచ్‌ఎంఐఎస్‌తో ఆధార్ నంబర్ రోగుల సమాచారం ఆన్‌లైన్‌లో పొందుపరుస్తున్నాం. ఇది మొదటి నుండే కొనసాగుతుంది. దేశం, రాష్ట్రంలో రోగులు ఎక్కడైనా ఆస్పత్రిలో వైద్యులను ఇంత వరకు వాడిన మెడిసిన్, తీసుకున్న చికిత్సలు వివరాలు ఆన్‌లైన్‌లో ఉంటాయని మన ఆధార్ నంబర్ ఆన్‌లైన్‌లో ఎంటర్ చేస్తే తెలిసిపోతుంది. ఈహెచ్‌ఎంఐఎస్‌తో చికిత్సలు అందించేందుకు వైద్యులకు, రోగులకు మేలుగా ఉంటుంది. ఇలా అన్ని రకాల జాగ్రత్త చర్యలు తీసుకుంటూ మెరుగైన వైద్యం అందిస్తున్నారు.

అక్టోబర్ మాసంలోనే

ఒక్క వైపు డాక్టర్‌ల కొరత ఉన్న రోగులకు ఇబ్బందులు తలెత్తకుండా అక్టోబర్ మాసంలోనే సిజరిన్ 542, మేజర్ ఆపరేషన్‌లు 631, మైనర్ ప్రసవాలు 381, డీపీఎల్ఎస్ 210 చేశారు. వీటితో పాటు టీచింగ్, డీపీఎల్ ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ నిర్వహణ, వైద్య సేవలు కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు..

డబ్బులు అడిగితే చర్యలు..

ఆస్పత్రికి వచ్చిన రోగులు, రోగుల సహాయకులతో సిబ్బంది ఎవరైనా డబ్బులు అడిగితే చర్యలు తప్పవన్నారు. ఆస్పత్రిలో రోగులను డబ్బులు డబ్బులు అడిగితే ఇవ్వొద్దని, ఇప్పటికే అలా పాల్పడిన వారిపై చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఆస్పత్రి అవరణలో లిఫ్ట్‌లో వద్ద లంచం తీసుకోవడం.. నేరం పోస్టర్లు, ఫిర్యాదు బాక్సులు ఏర్పాటు చేశారు. ఎవరైనా అడిగితే ఆర్ఎంఓ నంబర్ 9849 902992 ఫిర్యాదు చేయాలని సూచించారు.

11 నెలలు గడిచినా మాకు న్యాయం జరగడం లేదు

● మా సమస్యపై సదరు పత్రికలో చిత్రీకరించేది మాని మా పై విషం చిమ్ముతారా

● గాంధీనగర్ శ్రీ స్వామి వివేకానంద నగర్ బస్తీ వాసుల ఆందోళన



నవతెలంగాణ-ముషీరాబాద్

కోర్టు ఆదేశాలను మేము కట్టుబడి ఉన్నాం.. పదకొండు నెలలు గడిచినా తమకు న్యాయం జరగడం లేదని తమ సమస్యపై పత్రికల్లో చిత్రీకరించేది మాని తమపై విషం చిమ్ముతారా అని శ్రీ స్వామి వివేకానంద నగర్ బస్తీ వాసులు శుక్రవారం ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బస్తీ నాయకుడు ఆనంద్ మాట్లాడుతూ గాంధీనగర్ డివిజన్‌లోని శ్రీ స్వామి వివేకానంద నగర్ బస్తీ వాసుల ఇండ్లు కూల్చి పదకొండు నెలలు గడుస్తున్నా వారికి న్యాయం జరగడం లేదని, న్యాయస్థానం తమకు న్యాయం చేస్తుందని ఎదురు చూస్తున్నామని అన్నారు. తమ సమస్యలపై చిత్రీకరించేది మాని ఓ దినపత్రికలో గురువారం రోజున అసత్యాలను ప్రచురించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బస్తీ వాసులు మూకుమ్మడిగా ఈ వార్తను ఖండిస్తున్నామన్నారు. పేద దళిత కుటుంబాలకు చెందిన తాము న్యాయం కోసం చేస్తున్న పోరాటాన్ని వక్రీకరించి వార్తను రాయటం ఏంటని ప్రశ్నించారు. తమ ఇండ్లు కూల్చిన చోట రోడ్డు వేసే విషయంలో అధికారు లను అడ్డుకుంటున్నట్టు అవాస్తావాలను ప్రచురించారని, వార్త రాసిన విలేఖరి ప్రలోభాలకు లోపడి, బాధిత దళిత కుటుంబాల ప్రమేయం లేకుండానే సొంతగా బస్తీవాసులపై ఆరోపణలు చేయడం సబబు కాదన్నారు. ఎక్కడా తాము అధికారులను అడ్డుకోలేదని, తమకు కోర్టు ఆదేశాలను చూపి రోడ్డు పనులు జరుపుకోవాలని కోరడంతో జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులు వెనుతిరిగి వెళ్లారని స్పష్టం చేశారు. ఇంకా కోర్టులో వాదనలు జరుగుతున్నాయని కోర్టు ద్వారా తమకు న్యాయం జరిగే వరకూ పనులను నిలిపివేయాలని అధికారులను కోరినట్లు తెలిపారు. తమకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో తమకు సహకరిస్తున్న డివిజన్ కార్పొరేటర్ బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్ మీద ఆరోపణలు చేస్తూ వచ్చిన వార్తలపై సదరు విలేఖరి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇండ్లు కూల్చకముందు నుండి నేటీ వరకు స్థానిక కార్పొరేటర్ తప్ప మారే ప్రజాప్రతినిధి తమకు సహాయం చేయలేదని వివరించారు. తమ ప్రమేయం లేకుండా తమ దళిత బస్తీ గురించి వార్తను వ్రాస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందని, వార్త ప్రచురించిన విలేఖరిపై యాజమాన్యం చర్యలు తీసుకోవాలని, లేదంటే దళిత కుటుంబాలతో కార్యాలయం ఎదుట ధర్నా చేపడతామని హెచ్చరించారు. ఈ ధర్నాలో బస్తీ వాసులు ఎంబి కృష్ణ, జ్ఞానేశ్వర్, ఆనంద్ రావు, వసంత్, తిలక్ రాజ్, ఎల్లమ్మ, అన్నపూర్ణ, పద్మావతి,ఇందు, పూజ, ఉమామహేశ్వరి, చంద్రకళ, బుచ్చమ్మ పాల్గొన్నారు.

ఫీజు రియంబర్స్‌మెంట్ ఎత్తివేసే కుట్ర

● మాజీ రాజ్యసభ సభ్యులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రియంబర్స్ మెంట్ ఎత్తివేసేందుకు కుట్ర చేస్తుందని మాజీ రాజ్యసభ సభ్యులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేముల రామకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో 'ఫీజుల పోరు' అనే అంశంపై సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ ప్రభుత్వ గురుకుల, కస్తూర్బా సంక్షేమ హాస్టల్‌లో 1,200 మంది విద్యార్థులు కల్తీ భోజనం తిని అస్వస్థతకు గురయ్యారని, అందులో 40 మంది విద్యార్థులు చనిపోయిన ప్రభుత్వం నేటికీ స్పందించకపోవడం శోచనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రియంబర్స్‌మెంట్ ఎత్తివేసేందుకు కుట్ర చేస్తుందని ఆరోపించారు. ప్రభుత్వ కుట్రలను తిప్పికొట్టేందుకు విద్యార్థుల మరో ఉద్యమం చేపట్టక తప్పదని హెచ్చరించారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్ షిప్ బకాయిలు రూ.5,000 కోట్లు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై సీఎం ఎ.రేవంత్‌రెడ్డి జోక్యం చేసుకోవాలన్నారు లేనిపక్షంలో మంత్రులను, ఎమ్మెల్యేలను గ్రామాల్లో తిరగనీయమని హెచ్చరించారు. బకాయిలు చెల్లించకపోతే స్కూల్స్, కళాశాలలను బంద్ చేస్తామని హెచ్చరించారు. ఫీజు రియంబర్స్‌మెంట్ జోలికి వస్తే ఎంతటి వారినైనా సహించేది లేదని హెచ్చరించారు. వెంటనే ప్రభుత్వం బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమ ంలో తెలంగాణ నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీల వెంకటేష్, బీసీ సంక్షేమ సం ఘం రాష్ట్ర నాయకులు గుజ్జ సత్యం, నంద గోపాల్, గొరిగె మల్లేష్, సతీష్, బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచాన్ని భయపెడుతున్న ఎలక్ట్రానిక్ వేస్టేజ్

● ఇంజనీరింగ్ టెక్నాలజీ అంతర్జాతీయ సమావేశంలో పలువురు వక్తలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎలక్ట్రానిక్ వేస్టేజ్ ప్రపంచాన్ని భయపెడుతోందని వక్తలు తెలిపారు. గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాలో ఇన్నోవేషన్స్ ఇన్ ఇంజనీరింగ్ టెక్నాలజీ మీద రెండు రోజుల అంతర్జాతీయ సమావేశంలో శుక్రవారం డాక్టర్ భక్తియార్ చౌదరి మాట్లాడుతూ ఈ వెస్ట్ మేనేజ్ మెంట్‌లో గత మూడు దశాబ్దాలుగా చేసిన పరిశో ధనలో 2022 చివరి నాటికి ప్రపంచంలో 66 బిలియన్ టన్నుల ఈ వెస్ట్ ఉత్పత్తి కాగా, ఇందులో 31 బిలియన్ టన్నుల మెటల్స్, 21 బిలియన్ టన్నుల ప్లాస్టిక్ వేస్టేజ్ మరొక 14 బిలియన్ టన్నుల మెటీరియల్స్ వెస్టేజ్ ఉందని, ఏటా 2.6 మిలియన్ టన్నుల ఎలక్ట్రానిక్ వెస్టేజ్ ఉత్పత్తి కావడం వలన భూమి, సముద్రాలూ, నదులు, చెరువులు అన్నీ కూడా కలుషితం అవుతున్నాయని వచ్చే రెండవ తరానికి ఈ వేస్టేజ్ తప్ప మనం భూమి మీద పండించే ఆహార పదార్థాలు ఏమీ ఉండవన్నారు. నాడు ప్రపంచానికి ఎలక్ట్రానిక్ డివైసెస్ ద్వారా జరుగుతున్న నష్టం అపారంగా ఉందన్నారు. ఇందుకోసం గ్రీన్ కల్టివేషన్ మాత్రమే భవిష్యత్ తరాన్ని కాపాడుతుందని డాక్టర్ భక్తియార్ చౌదరి అన్నారు. ఎలక్ట్రానిక్ వెస్టేజ్‌లో 42 శాతం గృహాల్లో నుండి వస్తుంటే 17 శాతం ఐటీ రంగం నుండి వస్తుందని, అత్యధికంగా చెట్లను నాటి వక్ష సంపదను పెంచితే గానీ భూతాపం నుండి రక్షించుకోలేమన్నారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ బీవీఆర్ సుశీల్ కుమార్ మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతంలో భూమిలో దొరికే ఖనిజాలు ప్రధాన పాత్ర వహిస్తున్నాయన్నారు. ఇనుము, మాంగనీస్, టీటీనియం మైకా, లైమ్ స్టోన్ తదితర మినరల్స్‌ను వెలికి తీయాలంటే ఇంజనీరింగ్ టెక్నాలజీ ద్వారా కోట్లాది టన్నుల ఉత్పత్తిని సాధిస్తున్నామన్నారు. ఇలాంటి అంతర్జాతీయ సమావేశాల ద్వార సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సులభంగా చేరుకోవచ్చన్నారు. కాలేజ్ డైరెక్టర్ డాక్టర్ జి.రామేశ్వర్‌రావు మాట్లాడు తూ గత నాలుగు దశాబ్దాల కాలంలో ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ అఫ్ ఇండియా అనేక జాతీయ అంతర్జాతీయ సమావేశాలు నిర్వహించిందని, దేశంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చే మేధావులు పరిశోధకులు హాజరయ్యే ఈ సమావేశాల ద్వారా వచ్చే ప్రతిపాదనలు, సిఫార్సులనును ప్రభుత్వాలకు పంపిస్తామన్నారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో ఇంజనీరింగ్, సాంకేతికత రంగంలో సాధించాల్సిన అంశాలపై గురువారం, శుక్రవారం జరిగిన రెండు రోజుల సమావేశా ల్లో దేశం లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వక్తలు అనేక విషయాలపై ప్రెసెంటేషన్స్ ఇచ్చారు. డీప్ సీ మైనింగ్ పై డాక్టర్ వి. బలరాం, నేవిగేటింగ్ పై డాక్టర్ ఆర్. ఏస్. శుక్లా, వాటర్ క్వాలిటీస్‌పై డాక్టర్ హరి సర్వోత్తమ్, జియో స్పెషియల్‌పై డాక్టర్ గుమ్మలూరి కష్ణ, పర్యావరణంపై ప్రొఫెసర్ జయ కుమార్, క్వాలిటీ ఎయిర్‌పై డాక్టర్ టీ.వీ. రజనీకాంత్, వాటర్ డిస్ట్రిబ్యూషన్ నెట్ వర్క్‌పై డాక్టర్ ఎస్.ఎం.పూజ, రిమోట్ సెన్సింగ్ పై డాక్టర్ హరి ప్రసాద్, ఆటోమేషన్‌పై డాక్టర్ కె. శ్రీనివాస్, ఇన్నోవేషన్స్ ఇన్ మైనింగ్ పై డాక్టర్ మహేష్ కుమార్, ఎలెక్ట్రిక్ వెహికల్స్‌పై మౌనిక శ్రీ, ఇండస్ట్రియల్ ఫ్లోర్స్‌పై పి.నవీన్ భూగర్భ జలాల కలుషితంపై డాక్టర్ వి. రామ కృష్ణ, ఎనర్జీ పవర్‌పై మౌనిక చక్రవర్తి, ఇంకా డాక్టర్ ఉమాపతి, డాక్టర్ ప్రణీత్ రావు, డా.రమేష్ కన్నెగంటి, అమర్‌నాథ్, విద్యాసాగర్, ప్రశాంత్, కష్ణ మోహన్ రావు, లక్ష్మి కాంతరావు పలువురు ఇంజనీరిం గ్ ప్రతినిధులు, శాస్త్రవేత్తలు, పరిశోధకులు పాల్గొన్నారు.

సీఎం తక్షణమే విద్యారంగంపై సమీక్ష జరపాలి



● ఫుడ్ పాయిజన్ ఘటన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

● నేడు రాష్ట్ర వ్యాప్త ప్రభుత్వ పాఠశాలల బంద్‌ను విజయవంతం చేయండి

● వామపక్ష విద్యార్థి సంఘాలు రాష్ట్ర కమిటీల ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-ముషీరాబాద్

రాష్ట్ర ముఖ్యమంత్రి తక్షణమే విద్యారంగంపై సమీక్ష జరపాలని ఫుడ్ పాయిజన్ ఘటనలకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని మధ్యాహ్న భోజనానికి అధిక నిధులు ఇచ్చి, పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రం వద్ద నేడు జరుగు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు బంద్ విజయవంతం చేయాలని పిలుపునిస్తూ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వామపక్ష విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టీ. నాగరాజు, రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, రాష్ట్ర సహాయ కార్యదర్శి అశోక్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు జే.రమేష్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి గ్యార నరేష్, పీడీఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.నవీన్, రాష్ట్ర నాయకులు టి.శ్యామ్, అనిల్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగరాజులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వరుసగా జరుగుతున్న ఫుడ్ పాయిజన్ ఘటనలు, విద్యార్థుల మరణాలపై సీఎం తక్షణమే రివ్యూ సమావేశం ఏర్పాటు చేసి సమీక్ష చేసి తక్షణమే చర్యలు తీసుకోవాలని వామపక్ష విద్యార్థి సంఘాలు కోరాయి. రాష్ట్రంలో వరుస ఘటనలు జరిగిన అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని నారాయణ పేట జిల్లాలో ఘటన జరిగిన వెంటనే డీఇఓను సస్పెండ్ చేసి వనపర్తి డీఇఓగా నియమించారని కఠిన చర్యలు తీసుకోలేదన్నారు. మధ్యాహ్న భోజనానికి ప్రస్తుతం ప్రభుత్వం ఇస్తున్న నిధులు సరిపోవడం లేదని తక్షణమే నిధులు పెంచి ఇవ్వాలని సంక్షేమ వసతిగృహాలు, గురుకులాలుల, ఆశ్రమ పాఠశాలలో ప్రధానంగా ట్రైబల్ వెల్ఫేర్‌లో జీసీసీ ద్వారా నాసిరకం సరుకులు సరఫరా చేస్తున్నారు. జీసీసీపై విచారణ జరిపించాలని కోరుతున్నామన్నారు. సరుకుల సరఫరాలో నిర్లక్ష్యం చేస్తున్న జీసీసీ మేనేజర్స్‌పై చర్యలు తీసుకోవాలన్నారు.పెంచిన మెస్, కాస్మోటిక్ బిల్లులను తక్షణమే విడుదల చేయడం లేదని, డైలీవేజ్ వర్కర్లను ప్రభుత్వం వారి జీతాలు కూడా విడుదల చేయాలని కోరారు. రాష్ట్రంలో ఆర్ఓ ప్లాంట్స్ అన్ని రిపేర్లలో ఉన్నాయని వాటిని రిపేర్లు చేయాలని, నాసిరకం భోజనం, సిబ్బంది లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే ఈ సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల బంద్ కోసం వామపక్ష విద్యార్థి సంఘాలు పిలుపునిస్తున్నాయి. ఈ బంద్ విద్యార్థులు జయప్రదం చేయాలని కోరారు.

హిమాయత్ నగర్ మలబార్ షోరూంలో బ్రైడల్ జ్యువెలరీ షో

● మలబార్ హిమాయత్‌నగర్ స్టోర్ హెడ్ షామెల్ రెహమాన్



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న అతి పెద్ద బంగారు నగల రిటైల్ వ్యాపార సంస్థల్లో ఒకటైన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్, తమ 'బ్రైడల్ జ్యువెలరీ షో'ను శుక్రవారం హిమాయత్‌నగర్‌లోని మలబార్ షోరూంలో ప్రారంభించారు. ఈ 'బ్రైడల్ జ్యువెలరీ షో' ఈ నెల 29 నుండి డిసెంబర్ 8వ తేదీ వరకు కొనసా గుతుందని స్టోర్ హెడ్ షామెల్ రెహమాన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భిన్న ప్రాంతాలు, విభిన్న సం స్కృతులు, సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ నవ వధువుల కోసం కళాత్మకంగా రూపొందించిన ఆభ రణాలు ఈ జ్యువెలరీ షోలో ప్రదర్శించబడతాయన్నారు. అంతే కాకుండా మలబార్ గోల్డ్, డైమండ్స్ ఇతర బ్రాండ్లు అయిన భారతీయ వారసత్వ ఆభరణాలు, హస్త కళారూ పాల ఆభరణాల బ్రాండ్ 'డివైన్', వజ్రాభరణాల బ్రాండ్ 'మైన్', అన్ కట్ వజ్రాభరణాల బ్రాండ్ 'ఎరా' మొదలైనవి దొరుకుతాయన్నారు.ఈ 'బ్రైడల్ షో'లో భాగంగా ప్రతి కొనుగోలుపై ప్రత్యేక ఆఫర్లను పొందే విధంగా బంగారు ఆభరణాల తరుగు చార్జీలపై 25 శాతం వరకు తగ్గింపు, జెమ్ స్టోన్, అన్ కట్ ఆభరణాల తరుగు చార్జీలపై ఫ్లాట్ 25 శాతం తగ్గింపు, వజ్రాల విలువపై 25 శాతం వరకు తగ్గింపు ఉంటుందని, ఈ ఆఫర్లు డిసెంబర్ 8వ తేదీ వర కు మాత్రమేనని, ఈ అవకాశాన్ని నగరవాసులు ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్టోర్ మేనేజర్లు అబ్దుల్ కలాం, విజయ్ కుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

నగరంలో గంజాయి సరఫరా.. ఆరుగురి అరెస్ట్

● రూ.3,90,000 విలువగల 14.5కిలోల గంజాయి పట్టివేత

నవతెలంగాణ-సిటీబ్యూరో

హుమాయూన్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గుట్టు చప్పుడు కాకుండా గంజాయి సరఫరా చేస్తున్న ఆరుగురిని టాస్క్‌ఫోర్సు, హుమాయూన్‌నగర్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి రూ.3,90,000 విలువగల 14.5 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. టాస్క్‌ఫోర్స్ అదనపు డీసీపీ ఆది శ్రీనివాసరావు తెలిపిన వివరాల మేరకు అమలాపూర్‌కు చెందిన హెచ్.దినేష్ సింగ్ ప్రస్తుతం హైద రాబాద్‌లో నివాసముటున్నాడు. ఓడిస్సా రాష్ట్రానికి చెందిన అజిత్ నాయక్, జే.మల్లీ, సుశీల్‌సింగ్, ముఖేష్ సింగ్, శివా సింగ్‌లు ఒక ముఠాగా ఏర్పాడ్డారు. ఓడిస్సా రాష్ట్రం నుంచి తక్కువ ధరకు గంజాయిని కొనుగోలు చేస్తున్న నిందితులు ఆంధ్రప్రదేశ్ మీదుగా హైదరాబాద్‌కు తరలిస్తున్నారు. గ్రేటర్ హైదరాబాద్‌లో కావాల్సిన వారికి అధిక ధరలకు గంజాయిని విక్రయిస్తున్నారు. సమాచారం అందుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు, హుమాయూన్‌నగర్ పోలీసులతో కలిసి ఈ ముఠాను అరెస్టు చేశారు. నిందితులపై నగరంలో వివిధ పోలీస్‌స్టేషన్లలో కేసులున్నాయని అదనపు డీసీపీ తెలిపారు.

ఆమె ఓపిక నశిస్తే..?



భర్తకు భార్యా, భార్యకు భర్త... చివరి వరకు ఈ బంధమే తోడుండేది. అయితే చాలా మంది భర్తలు తమ భార్యలను చులకనగా చూస్తారు. ఆమె పక్కన ఉన్నప్పుడు నన్ను వదిలి ఎక్కడకు పోతుందిలే అనే భావనతో ఉంటారు. అదే ఆమె ఒక్కసారి వదిలి వెళ్లిపోతే అప్పుడు ఆమె విలువేంటో తెలుస్తుంది. సాధారణంగా మగవారు భార్య తప్ప ప్రపంచం మొత్తం మనదే అనుకుంటారు. కానీ మహిళలు భర్తే తమ ప్రపంచంగా బతుకుతారు. ఇది భర్తలకు అర్థం కాదు. 'ఆమె నన్ను ఏమీ చేయలేదు, ఏమన్నా అలా పడుంటుంది' అనే ఆలోచనే ఉంటుంది. అందుకే ఆమంటే అంత చులకన. ఇలాంటి భర్తను ఆమె మాత్రం ఎన్ని రోజులని భరిస్తుంది. ఓపిక నశిస్తే ఏం చేస్తుందో తెలియజేసే కథనమే ఈ వారం ఐద్వా అదాలత్...

రాధికకు సుమారు 32 ఏండ్లు ఉంటాయి. 18 ఏండ్ల కిందట సందీప్‌తో పెండ్లి జరిగింది. వీరికి ఇద్దరమ్మాయిలు, ఒక అబ్బాయి. రాధిక వాళ్ల పెద్దమ్మకు ముగ్గురు మగపిల్లలు. ఆడపిల్లలు లేకపోవడంతో రాధికను దత్తత తీసుకుంది. అప్పటి నుండి వాళ్ల దగ్గరే పెరిగింది. పెండ్లి కూడా వాళ్లే చేశారు. అయితే ఆమెను పెద్దగా చదివించలేదు. సమాజం అంటే ఏమిటో తెలియకుండా, ఆ ఇల్లే ప్రపంచంగా పెరిగింది.

పెండ్లి చేసినప్పుడు 20 తులాల బంగారం, ఐదు లక్షల కట్నం, కిలో వెండి ఇచ్చి ఘనంగా పెండ్లి చేశారు. సందీప్ బీఎడ్ చేసి టీచర్‌గా ఉద్యోగం కోసం చాలా ప్రయత్నించాడు. కానీ రాలేదు. అతనికి ఓ తమ్ముడు, ఇద్దరు అక్కలున్నారు. సందీప్‌కి ఉద్యోగం రాకపోవడంతో రాధిక అన్నలు అతనికి పదిహేను లక్షలు ఇచ్చి బంగారం షాపు పెట్టించారు. అది బాగా నడిచింది. సందీప్‌తో పాటు వాళ్ళ తమ్ముడు కూడా షాపులో ఉండేవాడు. లాభాలు కూడా బాగా వచ్చాయి. అతని దగ్గర ఉన్న డబ్బుతో పాటు మరో పది లక్షలు అప్పు చేసి రెండు షాపులు కొన్నాడు. ఆర్థికంగా బాగానే ఉన్నారు.

కానీ రాధికను పెద్దగా పట్టించుకోడు. పెండ్లి అయిన దగ్గర నుండి 'నీకు చదువు రాదు, ఏమీరాదు. దేనికీ పనికి రావు' అంటూ అందరి ముందు అవమానించేవాడు. ఆమెను ఓ మనిషిగానే చూడడు. ఎప్పుడూ తిట్టడం, కొట్టడం. రాధికకు సరదాగా బయటకు వెళ్లాలని ఉండేది. పెండ్లయి ఇన్నేండ్లు అవుతున్నా ఒక్కసారి కూడా ఆమెను బయటకు తీసుకెళ్లలేదు. పైగా చాలా బాధపెట్టేవాడు. ఆ బాధలు భరించలేక పుట్టింటికి వెళదామన్నా వెళ్లలేకపోయేది. పెంచిన పెద్దమ్మ వాళ్లు తనకోసం ఎన్నో చేశారు. భర్తను వదిలి వెళితే ఏమనుకుంటారో అని భయం.

ఐద్వా అదాలత్
సెల్: 9490098024

కొన్నేండ్లకు సందీప్ తాగుడు, పేకాట, ఐపీఎల్ బెట్టింగ్స్ అంటూ తిరుగుతూ షాపును నిర్లక్ష్యం చేశాడు. దాంతో నష్టాలు వచ్చాయి. అప్పులు పెరిగిపోయాయి. దాంతో రాధిక బంగారం మొత్తం తీసుకెళ్లి అప్పులు తీర్చాడు. అయినా ఆమె ఒక్క మాట కూడా మాట్లాడలేదు. ఆమె పెద్దమ్మ వాళ్లే మళ్లీ కొంత సాయం చేసి వెండి వస్తువులు ఇప్పించి వాటితో వ్యాపారం చేసుకోమన్నారు. కానీ సందీప్ అది కూడా సరిగ్గా చేయలేకపోయాడు. అప్పులు ఇంకా పెరిగిపోయాయి. అతను ఇంత చేసినా రాధిక ఎంతో సహనంగా ఉండేది. అయినా ఆమెను ఏదో ఒకటని బాధపెడుతూనే ఉన్నాడు.

సందీప్ అప్పుల్లో కొంత అతని తమ్ముడు తీర్చాడు. దానికి బదులుగా షాపు, కారు తీసుకున్నాడు. ఇవేవీ రాధికకు చెప్పలేదు. ఒకవేళ ఆమె ఏమైనా అడిగినా 'నీకెందుకు చెప్పాలి' అంటాడు.

అప్పుల వాళ్లు ఇంటికి వచ్చి రాధికను బెదిరిస్తున్నారు. సందీప్ ఇవేవీ పట్టించుకోకుండా మద్యానికి బానిసయ్యాడు. రాధిక ఉద్యోగం చేస్తానంటే 'చదువు రాదు, ఏమీ చేయలేవు, నిన్ను పెండ్లి చేసుకోవడం వల్లే నా జీవితం ఇలా తయారయ్యింది' అంటూ తిట్టేవాడు. అతని అక్కలు కూడా రాధికనే నానా మాటలు అనేవారు. శారీరకంగా, మానసికంగా హింసించేవారు. పెద్దమ్మ వాళ్ల దగ్గర డబ్బులు తెచ్చి పిల్లల ఫీజులు కట్టేది. ఇలా ఇంట్లో పరిస్థితి దారుణంగా తయారయ్యింది. తినడానికి తిండి కూడా లేదు.

రాధిక తన మెడలోని తాళిపెట్టి ఇంట్లోకి సరుకులు తెచ్చింది. సందీప్ మాత్రం భార్యా పిల్లలను పట్టించుకోకుండా తిరుగుతున్నాడు. రాధిక మూడు నాలుగు సార్లు ఆత్మహత్య చేసుకునేందుకు ప్రయత్నించింది. ఇరు కుటుంబాల సమక్షంలో పంచాయితీలు కూడా జరిగాయి. అప్పుడు అందరూ రాధికనే తప్పు పట్టారు. దాంతో సందీప్ మరింత రెచ్చిపోయాడు. నోటికి వచ్చినట్టు మాట్లాడేవాడు. పిల్లలు కూడా ఆ మాటలు భరించలేకపోయేవారు. ఎప్పుడూ అసభ్య వీడియోలు చూసేవాడు. వాటి ప్రభావం పిల్లలపై పడుతుందని రాధిక అంటే పెద్ద గొడవ చేసి పంచాయితీ పెట్టించాడు. వీటన్నింటి ప్రభావం రాధిక ఆరోగ్యంపై పడింది. అయినా ఆమెను పట్టించుకోలేదు. పైగా తనను దగ్గరకు రానీయడం లేదంటూ ఊరంత చెప్పుకుంటూ తిరిగేవాడు.

ఈ విషయం గురించి సందీప్ అక్కలు కూడా ఆమెను నిలదీశారు. ఒకపక్క రాధిక నడవలేని స్థితిలో ఉంది. దీని గురించి మాత్రం ఎవ్వరూ పట్టించుకోలేదు. చివరకు తన 14 ఏండ్ల పాప 'అమ్మా నువ్వు నాన్నతో ఎందుకు ఉండటం లేదు. నాన్నకు కావల్సింది అదే కదా! ఆయనకు కావల్సింది చేస్తే సరిపోతుంది కదా!' అన్నది. ఆ మాటలకు రాధిక గుండె పగిలిపోయింది. 'నా బతుకు ఎందుకు ఇలా అయిపోయింది. భార్యగా కాదు కదా నన్ను ఓ మనిషిగా కూడా చూడడం లేదు. ఇక నేను ఇతనితో బతకలేను' అని నిర్ణయించుకుంది. పిల్లల్ని తీసుకొని హైదరాబాద్ వచ్చేసింది. ప్రస్తుతం ఇల్లు అద్దెకు తీసుకొని పిల్లలతో ఉంటుంది. ఐద్వా లీగల్‌సెల్ గురించి తెలుసుకొని తనకు విడాకులు ఇప్పించమంటూ వచ్చింది. మేము ఫోన్ చేసి సందీప్‌ను పిలిపించాము. రాధిక చెప్పిన విషయాల గురించి అడిగితే అంతా నిజమే అని ఒప్పుకున్నాడు.

'నా వల్ల ఆమె ఇంత బాధపడుతుందని అనుకోలేదు. నా కుటుంబం లేకుండా నేను బతకలేను. నా తప్పులు సరి చేసుకుంటాను. ఆమెను నాతో పాటు ఊరికి తీసుకెళతాను పంపించండి' అన్నాడు. మరి అప్పుల సంగతేంటి అంటే, 50 లక్షల అప్పులు ఉన్నాయి. నేను వాటిని సెటిల్ చేశాను. అప్పులు తీర్చడానికి 10, 15 ఏండ్ల సమయం తీసుకున్నాను. దానికి అందరూ ఒప్పుకున్నారు. ఉద్యోగం కూడా చేస్తాను. నేను తప్ప ఆమెకు ఇంకో ఆప్షన్ లేదు అనుకున్నాను. మా పెండ్లి జరిగిన ఇన్నేండ్లకు ఆమె ఇలా మొదటి సారి ఇల్లు విడిచి వచ్చేసింది.
తను వెళ్లిపోయిన తర్వాతనే తన విలువేంటో తెలిసింది. మీ వల్ల ఆమెను మళ్లీ కలిసే అవకాశం వచ్చింది. ఇక మీదట ఆమెకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా చూసుకుంటాను' అన్నాడు.

రాధిక మాత్రం 'అతను నన్ను ఓ మనిషిగానే చూడలేదు. తాగొచ్చి ఇష్టం వచ్చినట్టు తిడతాడు, కొడతాడు. భార్యా, పిల్లలంటే ప్రేమ, బాధ్యత వంటివి ఏమీ లేవు. అలాంటి వ్యక్తితో ఇక నేను బతకలేను. అతనిపై నాకు నమ్మకం లేదు. ఏదో ఒక పని చేసుకొని నా పిల్లల్ని బతికించుకుంటాను. ఆ ధైర్యం నాకు ఉంది. చదువుకున్న వాళ్లు మాత్రమే ఒంటరిగా బతకగలరా! నేను కూడా బతకగలనని నిరూపించుకుంటాను. దయచేసి నాకు అతనితో విడాకులు ఇప్పించండి' అంటూ కన్నీళ్లు పెట్టుకుంది.

మేము ఇద్దరికీ ఆరు నెలల సమయం ఇచ్చాము. సందీప్‌తో 'నిజంగా మీ భార్యపై ప్రేమ వుంటే బాధ్యతగా ఉండండి. ఆమెకు మీపై నమ్మకం వస్తే అప్పుడు ఆమే మీతో వస్తుంది. ఇష్టం లేకుండా ఇప్పుడు బలవంతంగా మీతో పంపించలేము' అన్నాము. రాధికతో 'ఆరు నెలలు సమయం ఉంది కాబట్టి బాగా ఆలోచించుకోండి. కోర్టులో విడాకులు కూడా అంత తొందరగా రావు. అతను మారతానంటున్నాడు. అతనిపై మీకు నమ్మకం వచ్చిన తర్వాతనే అతనితో వెళ్లొచ్చు. లేదంటే మీ బతుకు మీరు బతకండి. మీకు మా సహకారం ఉంటుంది' అని చెప్పి పంపించాము.

- వై వరలక్ష్మి
9948794051

ఈజీగా తీయొచ్చు..



వెల్లుల్లి గురించి ప్రత్యేకంగా పరిచయాలు అవసరం లేదు. వెల్లుల్లి లేకుండా వంటలను ఊహించుకోలేం. వేపుళ్లకు, చట్నీలకు మరింత రుచిని జోడించేది ఇవే. వీటితో కేవలం రుచి మాత్రమే కాదు ఆరోగ్యం కూడా. వెల్లుల్లి తీసుకోవడం వల్ల ఎన్నో లాభాలున్నాయి. ఈ విషయం పక్కన పెడితే.. వెల్లుల్లి తొక్క తీయడం చాలా కష్టం. ఈ విషయం ప్రతిరోజూ వంట చేసేవారికి అర్థమవుతుంది. . ఒకవేళ వెల్లుల్లి తొక్క తీసేటప్పుడు దాని జిగురు గోళ్లకు కూడా అంటుకుంటుంది. ఒకటి, రెండు అయితే తీయవచ్చు కానీ.. పచ్చళ్లు పెట్టేటప్పుడు మాత్రం చాలా ఇబ్బందిగా ఉంటుంది. కొన్ని టిప్స్ ఉపయోగించి వెల్లుల్లి తొక్కలను ఈజీగా తీయవచ్చు. ఆ టిప్స్ ఏంటో ఇప్పుడు చూద్దాం.

- వెల్లుల్లి తొక్కలు ఈజీగా రావడానికి మైక్రోవేవ్ చక్కగా సహాయ పడుతుంది. మీకు ఎన్ని వెల్లుల్లి రెబ్బలు కావాలో వాటిని మైక్రోవేవ్‌లో వేడి చేయాలి. ఆ తర్వాత బయటకు తీసి.. వేళ్లతో తీస్తే తొక్క వచ్చేస్తుంది.
- ఒక వెల్లుల్లి పాయ తీసుకుని దాని చేతితో గట్టిగా ప్రెస్ చేయండి. ఆ తర్వాత మూత ఉన్న ఒక బాక్స్ తీసుకుని అందులో వెల్లుల్లి పాయల్ని వేసి గట్టిగా షేక్ చేయండి. ఇలా చేసినా వెల్లుల్లి రెబ్బలు వచ్చేస్తాయి.
- వెల్లుల్లి రెబ్బ తీసుకుని చాకుతో ప్రెస్ చేయండి. ఆ తర్వాత చేతితో ప్రెస్ చేసి తీసేస్తే.. తొక్క ఈజీగా వచ్చేస్తుంది.
- వెల్లుల్లి మీద ఉండే పొట్టు ఈజీగా రావాలంటే వాటికి ఆయిల్ రాసి.. ఎండలో ఆరబెట్టండి. ఆ తర్వాత తీస్తే.. పొట్టు ఈజీగా వస్తుంది.

భగ్గుమన్న పార్లమెంట్

(మొదటిపేజి తరువాయి)

ప్రశ్నోత్తరాలు ప్రారంభించారు. కేంద్రం సమాధానం చెప్పాలంటూ ప్రతిపక్ష సభ్యులు తమ ఆందోళన కొనసాగించారు. దీంతో సభలో తీవ్ర గందరగోళం నెలకొనడంతో పది నిమిషాలకే సభను మధ్యాహ్నం 12 గంటలకు స్పీకర్ వాయిదా వేశారు. తిరిగి ప్రారంభమైన సభలో ప్రతిపక్షాలు తమ ఆందోళనను కొనసాగించాయి. ప్యానల్ స్పీకర్ దిలీప్ సైకియా అదానీ వ్యవహారం, మణిపూర్ హింస, సంభాల్ హింసపై ప్రతిపక్షాలు ఇచ్చిన వాయిదా తీర్మాన నోటీసులను తిరస్కరిస్తున్నట్టు ప్రకటించారు. దీంతో ప్రతిపక్షాలు తమ ఆందోళనను ఉధృతం చేశాయి. మరోవైపు నేషనల్ ఏఆర్‌టీ అండ్ సరోగసీ బోర్డులో ఇద్దరు మహిళా సభ్యులను నియమించాలని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి నడ్డా తీర్మానాన్ని లోక్‌సభలో ప్రవేశపెట్టారు. దీన్ని మూజువాణి ఓటుతో ఆమోదించారు. పది నిమిషాల్లో సభను సోమవారానికి వాయిదా వేశారు. మరోవైపు రాజ్యసభలోనూ ఇదే కొనసాగింది. సభను చైర్మెన్ జగదీప్ ధన్కర్ ప్రారంభించగా ప్రతిపక్షాలు ఆందోళన చేపట్టాయి. ప్రతిపక్ష సభ్యులు ఇచ్చిన 17 వాయిదా తీర్మాన నోటీసులను తిరస్కరించారు. దీంతో ప్రతిపక్షాల నినాదాలతో సభ హెూరెత్తింది. 13 నిమిషాల్లోనే సభను సోమవారానికి వాయిదా వేశారు.

ఢిల్లీలో శాంతి భద్రతలపై ఆప్ ఆందోళన

ఢిల్లీలో శాంతిభద్రతలు క్షీణించడాన్ని నిరసిస్తూ ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీలు పార్లమెంట్ ఆవరణలో ఆందోళన చేపట్టారు. ఈ ఆందోళనలో ఆప్ ఎంపీలు సంజయ్ సింగ్, రాఘవ్ చద్దా తదితరులు ప్లకార్డులు చేతబూని మోడీ సర్కార్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

తటస్థంగా వ్యవహరించాలి



న్యూఢిల్లీ : హింస, ప్రాణ నష్టం, అరెస్టులు, మతోన్మాద ఉద్రిక్తతలు నెలకొన్న నేపథ్యంలో పూర్తిగా తటస్థంగా వుంటూ శాంతి సామరస్యతలను కాపాడాల్సిందిగా ఉత్తరప్రదేశ్ పోలీసులకు, సంభాల్ జిల్లా యంత్రాంగానికి సుప్రీం కోర్టు శుక్రవారం కఠినమైన ఆదేశాలు జారీ చేసింది. 16వ శతాబ్దంలో ఆలయాన్ని ధ్వంసం చేసి దానిపై మసీదును నిర్మించారనే వాదనలను నిర్ధారించేందుకు సర్వే చేపట్టాల్సిందిగా సివిల్ కోర్టు ఉత్తర్వులు జారీ చేసిన తరుణంలో ఈ ఆదేశాలు వెలువడ్డాయి. కాగా, తమ ముందున్న కార్యకలాపాలను నిలిపివేయాల్సిందిగా సివిల్ కోర్టును ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్‌లతో కూడిన బెంచ్ ఆదేశించింది. సివిల్ కోర్టు అడ్వకేట్ కమిషనర్ రూపొందించిన మసీదు సర్వే నివేదికను సీల్డ్ కవర్‌లో వుంచాల్సిందిగా సుప్రీం కోర్టు ఆదేశించింది. పిటిషనర్, మసీదును నిర్వహించే సంభాల్ షాహి జామా మసీద్ కమిటీపై సుప్రీం కోర్టు పలు చట్టపరమైన చర్యలు తీసుకుంది. సర్వే నిర్వహించాలని లేదా ఆదేశాలు సవరించాలని లేదా అలహాబాద్ హైకోర్టును ఆశ్రయించాలని కోరుతూ నవంబరు 19న సివిల్ కోర్టు పరోక్షంగా ఇచ్చిన ఆదేశాలను తోసిపుచ్చేందుకు సివిల్ ప్రొసీజర్ కోడ్‌లోని 13వ నిబంధనలోని 9వ ఆదేశాల కింద కమిటీ పిటిషన్ దాఖలు చేయవచ్చని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఖన్నా చెప్పారు. కమిటీ దాఖలు చేసే పిటిషన్‌పై హైకోర్టు విచారించేవరకు ఎలాంటి కార్యకలాపాలను విచారణా కోర్టు చేపట్టరాదని బెంచ్ స్పష్టం చేసింది. సివిల్ కోర్టు ఆదేశాలపై పిటిషన్ దాఖలైతే మూడు రోజుల్లోగా దానిని విచారణాంశాల జాబితాలో చేర్చాలని కోరింది. ఈలోగా ఈ కేసులో ఎలాంటి పరిణామాలు జరుగుతున్నాయో సుప్రీం కోర్టు పర్యవేక్షిస్తూ వుంటుందని అధికారులు తెలుసుకోవాలని ప్రధాన న్యాయమూర్తి పేర్కొన్నారు. వచ్చే ఏడాది జనవరి 6తో ప్రారంభమయ్యే వారంలో కమిటీ పిటిషన్‌ను విచారణకు చేర్చాలని సీజేఐ ఆదేశించారు.

జీడీపీ ధమాల్



న్యూఢిల్లీ : భారత ఆర్థిక వ్యవస్థ ఉరుకులు పెడుతోందన్న బీజేపీ పాలకుల ఊకదంపుడు ఉపన్యాసాలు, రిపోర్టులు వాస్తవ రూపంలో కార్యరూపం దాల్చడం లేదు. స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) వృద్ధి మందగించడమే ఇందుకు నిదర్శనం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) జులై నుంచి సెప్టెంబర్‌తో ముగిసిన రెండో త్రైమాసికం (క్యూ2)లో వృద్ధి ఏకంగా 5.4 శాతానికి పడిపోయి.. దాదాపు రెండేండ్ల కనిష్టానికి క్షీణించింది. ఆర్‌బీఐ, రేటింగ్ ఏజెన్సీల అంచనాల కంటే ఘోరంగా క్షీణించడం గమనార్హం. కేంద్ర గణంకాల శాఖ (ఎన్ఎస్ఓ) శుక్రవారం జీడీపీ రిపోర్ట్‌ను వెల్లడించింది. మైనింగ్, గనుల రంగాలు అత్యంత పేలవ ప్రదర్శన కనబర్చాయి. గతేడాది ఇదే త్రైమాసికంలో జీడీపీ ఏకంగా 8.1 శాతం పెరుగుదల చోటు చేసుకుంది. గడిచిన ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో 6.7 శాతానికి పరిమితమయ్యింది. ఈ రెండింటితోనూ పోల్చినా జీడీపీలో భారీ తగ్గుదల నమోదుకావడం ఆందోళనకరం. మరోవైపు రేటింగ్ ఏజెన్సీలు కూడా 6 శాతం ఎగువన వృద్ధి ఉండొచ్చని చేసిన అంచనాల కంటే మరింతగా పడిపోవడం విశేషం. జీడీపీ 7 శాతం పెరగనుందని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) గవర్నర్ శక్తికాంత దాస్ అంచనా వేశారు. ఆర్‌బీఐ అంచనాలు మించి జీడీపీ పతనం కావడం ఆర్థిక వ్యవస్థ పట్ల తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. వీటిన్నిటీ పరిశీలనలోకి తీసుకుంటే భారత ఆర్థిక వ్యవస్థ బయటికి కనబడుతున్నంత బలంగా ఏమీ లేదని.. మందగమనం చాయలు స్పష్టమవుతున్నాయి. ఒక ఏడాదిలో దేశంలో ఉత్పత్తి అయిన సరకులు, సేవల మొత్తం విలువను జీడీపీగా పేర్కొంటారు. ఇది ఆర్థిక వ్యవస్థ పనితీరును తెలుపుతోంది. జీడీపీ పడిపోతుందంటే దేశంలో ఆర్థిక కార్యకలాపాలు సన్నగిల్లుతున్నాయని అర్థం.

రెండంకెల నుంచి మైనస్‌లోకి..

గడిచిన సెప్టెంబర్ త్రైమాసికంలో వ్యవసాయ రంగం 3.5 శాతం వృద్ధితో మెరుగైన ప్రగతిని కనబర్చింది. ఈ రంగం ఇంతక్రితం త్రైమాసికంలో 2 శాతంగా, గతేడాది సెప్టెంబర్ త్రైమాసికంలో 1.7 శాతంగా నమోదయ్యింది. గనుల రంగం గతేడాది రెండంకెల పెరుగుదలను సాధించగా.. ఈ ఏడాది ప్రతికూల వృద్ధిలోకి జారుకుంది. ఈ రంగం క్రితం క్యూ2లో మైనస్ 0.1 శాతంతో ప్రతికూల వృద్ధిని చవి చూసింది. ఏడాదిక్రితం ఈ రంగంలో 11.1 శాతం పెరుగుదల ఉంది. అదే సమయంలో తయారీ రంగం 14.3 శాతం వృద్ధిని సాధించగా.. గడిచిన క్యూ2లో ఏకంగా 2.2 శాతానికి పడిపోయింది. విద్యుత్ రంగం వృద్ధి 10.5 శాతం నుంచి 3.3 శాతానికి క్షీణించింది. క్రితం క్యూ2లో నిర్మాణ రంగం 7.7 శాతం వృద్ధితో సరిపెట్టుకుంది. గతేడాది ఇదే త్రైమాసికంలో 13.6 శాతం పెరుగుదలను సాధించింది. ఇదే సమయంలో వాణిజ్యం, హోటళ్లు, రవాణ రంగాల జీడీపీ 4.5 శాతంగా ఉండగా.. గడిచిన క్యూ2లో 5.7 శాతానికి పెరిగింది. ఫైనాన్సియల్, రియల్ ఎస్టేట్, నైపుణ్యాల సర్వీసులు ఏడాదికేడాదితో పోల్చితే 6.2 శాతం నుంచి 6.7 శాతానికి పెరిగాయి. ఊహించినదానికంటే బలహీనమైన వృద్ధి చోటు చేసుకోవడంతో భారత ఆర్థిక స్థిరత్వంపై ఆందోళనలను పెంచనుందని నిపుణులు పేర్కొంటున్నారు.. ముఖ్యంగా, తయారీ, మైనింగ్ లాంటి కీలక రంగాలు సవాళ్లను ఎదుర్కొంటున్నాయని స్పష్టమవుతోందన్నారు.

కీలక రంగాల నేల చూపులు

దేశ ఆర్థికవ్యవస్థలో అత్యంత ముఖ్యమైన ఎనిమిది కీలక రంగాలు డిమాండ్ లేక పడకేశాయి. ప్రస్తుత ఏడాది అక్టోబర్‌లో కీలక రంగాల వృద్ధి 3.1 శాతానికి పరిమితమయ్యింది. 2023 ఇదే మాసంలో బొగ్గు, ముడి చమురు, సహజ వాయువు, రిఫైనరీ ఉత్పత్తులు, ఎరువులు, స్టీల్, సిమెంట్, విద్యుత్ లాంటి ఎనిమిది కీలక రంగాలు ఏకంగా 12.7 శాతం శాతం వృద్ధిని సాధించాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి అక్టోబర్ కాలంలో ఈ రంగాలు 4.1 శాతం వృద్ధికి పరిమితమయ్యాయి. గతేడాది ఇదే త్రైమాసికంలో 8.8 శాతం శాతం వృద్ధిని కనబర్చాయి. మొత్తం పారిశ్రామిక ఉత్పత్తి సూచీలో ఈ రంగాలు ఏకంగా 40.27 శాతం వాటాను కలిగి ఉన్నాయి. ఇంతటి ప్రాధాన్యత గల రంగాల వృద్ధి పడిపోవడం ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపనుంది.

సీపీఎస్, యూపీఎస్ వద్దు..ఓపీఎస్‌ను పునరుద్ధరించాలి

(మొదటిపేజి తరువాయి)

భార్తి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో జరుగుతున్న పాఠశాలల మూసివేతను ఆపాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో పేదలకు నాణ్యమైన విద్యను దూరం చేసి, కార్పొరేట్లకు లాభాలను అందించే జాతీయ విద్యా విధానాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని అన్నారు. ఎస్‌టీఎఫ్ఐ ఉపాధ్యక్షులు, టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి మాట్లాడుతూ చందాతో కూడిన పింఛన్ పథకం (సీపీఎస్)ను రద్దు చేయాలని, ఇరవై ఏండ్లుగా చేస్తున్న పోరాటానికి తలొగ్గి కేంద్ర ప్రభుత్వం ఏకీకృత పింఛను పథకాన్ని (యూపీఎస్) ప్రతిపాదించిందని అన్నారు. అయితే పాత పింఛను విధానాన్ని (ఓపీఎస్) పునరుద్ధరించడం మినహా మరే పథకాన్ని అంగీకరించేది లేదని స్పష్టం చేశారు. ఇదే స్ఫూర్తితో ఉద్యోగులు, ఉపాధ్యాయులు దేశవ్యాప్తంగా ఐక్య పోరాటాన్ని మరింత ఉధృతం చేయాలని, పోరాటంతోనే ఓపీఎస్ సాధించుకోగలమని స్పష్టం చేశారు.

వామపక్ష ఎంపీల సంఘీభావం

ఉపాధ్యాయుల ధర్నాకు సీపీఐ(ఎం) రాజ్యసభ సభ్యుడు శివదాసన్, సీపీఐ(ఎంఎల్) లోక్‌సభ ఎంపీలు సుధామ ప్రసాద్, రాజారాం సింగ్ పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ఈపీ ప్రజల కోసం లేదని ,కార్పొరేట్ల కోసం మాత్రమే ఉందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా



సంక్షేమాన్ని విస్మరించిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రయివేటీకరణ అనుకూల విధానాలను ఉపాధ్యాయులు వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈ ధర్నాలో అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య (ఏఐఎస్‌జీఈఎఫ్) అధ్యక్షుడు సుభాష్ లాంబ, ఎస్ఎఫ్ఐ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి.పి సాను, మయూఖ్ బిశ్వాస్, విద్యావేత్తలు మధుప్రసాద్, నందితా నారాయణ్‌లు ప్రసంగిం చారు. తెలంగాణ రాష్ట్రం నుంచి టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె జంగయ్య, రాష్ట్ర కార్యదర్శి నాగమణి, రాష్ట్ర కమిటీ సభ్యులు బక్కా శ్రీనివాస చారి, సృజన్ కుమార్, ఎల్లయ్య, కిరణ్ కుమార్, టి కుమార్, రమేష్, శ్రీనివాసరెడ్డి, చిన్న వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

అదానీ వ్యవహారంపై సమాచారం లేదు

(మొదటిపేజి తరువాయి)

ఎలాంటి సమాచారం అమెరికాలోని భారతీయ ఎంబసీకి అందలేదని స్పష్టం చేశారు. బంగ్లాదేశ్‌లో నెలకొన్న పరిస్థితుల గురించి ప్రశ్నించగా, అక్కడి హిందువులు, ఇతర మైనారిటీలు ఎదుర్కొంటున్న బెదిరింపుల గురించి బంగ్లాదేశ్ ప్రభుత్వంతో కేంద్ర ప్రభుత్వం మాట్లాడుతోందని, తీవ్రంగా నిరసన కూడా తెలియచేశామని చెప్పారు. ఈ విషయంలో మన వైఖరి చాలా స్పష్టంగా వుందన్నారు. మైనారిటీలందరినీ కాపాడాల్సిన బాధ్యత అక్కడి తాత్కాలిక ప్రభుత్వంపై వుందన్నారు. తీవ్రవాద భావజాలం కలిగిన సంఘటనలు, హింస, కవ్వింపు చర్యలు పెరగడం పట్ల ఆందోళన చెందుతున్నామ న్నారు. ఈ పరిణామాలను కేవలం మీడియా అత్యుత్సాహంగా కొట్టిపారేయలేమని అన్నారు. సామాజిక సేవలో అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన సంస్థ ఇస్కాన్ అని పేర్కొన్నారు. మైనారిటీల రక్షణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాల్సిందిగా బంగ్లాదేశ్‌కు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. చిన్మయ్ దాస్ అరెస్టు గురించి స్పందిస్తూ, వ్యక్తులకు సంబంధించిన వరకు చూసినట్లైతే, చట్టపరమైన ప్రక్రియలు కొనసాగుతు న్నాయన్నారు. అంతా కూడా స్వేచ్ఛగా, సక్రమంగా పారదర్శకంగా జరుగతుందని ఆశిస్తున్నట్టు చెప్పారు.

ఇందిరమ్మ ఇండ్లలో నిరుపేదలకు తొలి ప్రాధాన్యం

(మొదటిపేజి తరువాయి)

ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలన్నారు. ఏ దశలోనూ లబ్ధిదారుకు ఇబ్బంది కలగవద్దన్నారు. అదే సమయంలో శాఖాపరంగా ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండా చూడాలని సీఎం ఆదేశించారు. ఆదివాసీ ప్రాంతాలు, ఐటీడీఏల పరిధిలో ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ప్రత్యేక కోటా ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్లకు అదనంగా గదులు నిర్మించుకునేందుకు లబ్ధిదారులు ఆసక్తి చూపితే అందుకు అవకాశం కల్పించాలని స్పష్టం చేశారు. పథకం సమర్థమంతంగా కొనసాగించేందుకు వీలుగా గృహ నిర్మాణ శాఖ బలోపేతం కావాలన్నారు. ఇందుకు అవసరమైన అధికారులు, సిబ్బందిని నియమించుకోవాలని శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. సమావేశంలో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ చంద్రశేఖర్‌రెడ్డి, గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి డాక్టర్ జ్యోతి బుద్ధప్రకాష్, ప్రత్యేక కార్యదర్శి వీపీ గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

వేగంగా తెలంగాణ తల్లి విగ్రహం

నవతెలంగాణ-అబ్దుల్లాపూర్‌మెట్

హైదరాబాద్‌లోని సెక్రటరియేట్‌లో డిసెంబర్ 9న రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ చేయనున్న సంగతి తెలిసిందే. అందుకు సంబంధించిన తెలంగాణ తల్లి విగ్రహం రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీలో ఓ విగ్రహ రూపకర్త వద్ద రూపుదిద్దుకుంటోంది. ఈ క్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీలోని ఔటర్ రింగ్ రోడ్డు దగ్గర తయారవుతున్న తెలంగాణ తల్లి విగ్రహాన్ని పరిశీలించారు. శిల్పిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. సీఎం వెంట ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి ఉన్నారు.

ఈ ఫలితాలు పెద్ద కుదుపే

(మొదటిపేజి తరువాయి)

ఆధారపడి ఉంటుందని భావించాలి. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ తన పనితీరుతో నూతనోత్సాహంతో పునరాగమనం చేసింది. మూడు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు మాత్రం పార్టీ ఆశించినట్లుగా లేవు. 'ఇండియా' కూటమి పార్టీలు రెండు రాష్ట్రాల్లో మాత్రమే ప్రభుత్వాలను ఏర్పాటు చేశాయి. ఇది భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీకి సవాల్‌గా మారుతుంది"

ఈ ఏడాది పాత పద్ధతిలోనే టెన్త్ పరీక్షలు

(మొదటిపేజి తరువాయి)

బుర్రా వెంకటేశం శుక్రవారం సవరణ ఉత్తర్వులను జారీ చేశారు. ప్రస్తుత విద్యాసంవత్సరంలో 20 ఇంటర్నల్ మార్కులను ఎత్తివేస్తున్నట్టు గురువారం ప్రకటించిన విషయం తెలిసిందే. వంద మార్కులకు వార్షిక పరీక్షలుంటాయని ప్రకటించిన మరుసటి రోజే వెనక్కి తగ్గడం గమనార్హం. ప్రస్తుత విద్యాసంవత్సరంలో పాత పద్ధతిలోనే పదో తరగతి వార్షిక పరీక్షలను నిర్వహిస్తామని తెలిపారు. వచ్చే విద్యాసంవత్సరం (2025-26) నుంచి 20 ఇంటర్నల్ మార్కులను ఎత్తివేస్తున్నట్టు ప్రకటించారు. వంద మార్కులకు వార్షిక పరీక్షలను నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ప్రస్తుత విద్యాసంవత్సరం నుంచే గ్రేడింగ్ విధానాన్ని అమలు చేస్తామని తెలిపారు. గ్రేడింగ్ విధానం అమల్లో ఎలాంటి మార్పు లేదని వివరించారు. పదో తరగతి పరీక్షల్లో చేసిన మార్పుల పట్ల ఉపాధ్యాయ, విద్యార్థి సంఘాల నుంచి విమర్శలు వచ్చిన విషయం తెలిసిందే. ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాల నుంచి కూడా వ్యతిరేకత వచ్చింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తగ్గడం గమనార్హం. అయితే ప్రస్తుత విద్యాసంవత్సరం నుంచే పదో తరగతి వార్షిక పరీక్షల్లో 24 పేజీల బుక్‌లెట్‌ను ఇచ్చే విధానం అమల్లోకి రానుంది. ఫిజికల్ సైన్స్, బయలాజికల్ సైన్స్ పేపర్లకు మాత్రం 12 పేజీల చొప్పున వేర్వేరుగా బుక్‌లెట్‌లను ఇస్తారు.



ఆశా వర్కర్లను రెగ్యులర్ చేయాలి

- కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి
- సామాజిక భద్రత, పెన్షన్ కల్పించాలి: జంతర్ మంతర్ వద్ద ఏడబ్ల్యూఎఫ్ఎఫ్ఐ 'ఆశా సంఘర్ష్ ర్యాలీ'
- జాతీయ స్థాయిలో పోరాటాలు ఉధృతం : కె. హేమలత

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఆశా వర్కర్లు, ఫెసిలిటేటర్లను రెగ్యులర్ చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని ఆశా వర్కర్స్ అండ్ ఫెసిలిటేటర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఏడబ్ల్యూఎఫ్ఎఫ్ఐ) డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం నాడిక్కడ జంతర్ మంతర్ వద్ద సీఐటీయూ అనుబంధ ఏడబ్ల్యూఎఫ్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వేలాది మంది ఆశా వర్కర్లు, ఫెసిలిటేటర్లు 'ఆశా సంఘర్ష్ ర్యాలీ' నిర్వహించారు. సామాజిక భద్రత కల్పించాలని, పెన్షన్ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ మార్చ్‌లో సీఐటీయూ అఖిల భారత అధ్యక్షురాలు కె.హేమలత మాట్లాడుతూ కార్పొరేట్, మతతత్వ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను మార్చేందుకు ఉమ్మడి పోరాటాలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే మోడీ సర్కార్ కార్మికుల హక్కులను హననం చేస్తోందని, అందులో భాగంగానే లేబర్ కోడ్‌లను తీసుకొస్తుందని విమర్శించారు. కార్మికుల సామాజిక భద్రతను గాలికి వదిలేసిన మోడీ సర్కార్ మెడలు వంచాలని అన్నారు. రాష్ట్ర స్థాయిలో అద్భుతమైన పోరాటాలు చేస్తున్న ఆశా వర్కర్లను ఆమె అభినందించారు. జాతీయ స్థాయిలో పోరాటాలను మరింత ఉధృతం చేయాలని పిలుపు నిచ్చారు. ఏడబ్ల్యూఎఫ్ఎఫ్ఐ ప్రధాన కార్యదర్శి మధుమిత బందోపాధ్యాయ మాట్లాడుతూ చార్టర్ ఆఫ్ డిమాండ్లు, సమస్యలను వివరించారు. సంఘం ఇప్పటివరకు చేసిన పోరాటాలు, విజయాలను తెలిపారు.

సీపీఐ(ఎం) ఎంపీల సంఘీభావం

ఆశా వర్కర్ల మార్చ్‌కు సీపీఐ(ఎం) ఎంపీలు సంఘీభావం తెలిపారు. సీపీఐ(ఎం) రాజ్యసభ ఎంపీలు బికాష్ రంజన్ భట్టాచార్య, వి. శివదాసన్ సంఘీభావం తెలిపి సభను ఉద్దేశించి ప్రసంగించారు. పార్లమెంటులో ఆశాల సమస్యలను లేవనెత్తుతామని స్పష్టం చేశారు. ఈ ర్యాలీలో విజ్జూ కృష్ణన్ (ఏఐకేఎస్) సంఘీభావం, మద్దతు తెలిపారు. సోదర సంఘాలు మధ్యాహ్నం భోజన కార్మిక సంఘం నేత జై భగవాన్, అంగన్‌వాడీ సంఘం నేత ఎఆర్ సింధు ఆశా వర్కర్ల పోరాటాలకు సంఘీభావం తెలుపుతూ దేశవ్యాప్తంగా స్కీమ్ వర్కర్ల ఉద్యమాన్ని, ఐక్యతను క్షేత్రస్థాయి వరకు బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

సహా నాయకులు ప్రసంగిస్తూ..ఆశాల పోరాటాలకు సంఘీభావం , మద్దతు తెలిపారు. ఈ ర్యాలీలో వివిధ రాష్ట్రాలకు చెందిన నాయకులు నోని లిక్సన్ (అసోం), ప్రసన్న కుమారి (కేరళ), మధుజా సేన్ రాయ్ (పశ్చిమ బెంగాల్), హసుమతి పర్మార్ (గుజరాత్), ఆనంది మణిక.. (మహారాష్ట్ర), కబితా సోలంకి (మధ్యప్రదేశ్), దిల్షాద (కాశ్మీర్), సంగీత (ఉత్తరప్రదేశ్), శివ దుబే (ఉత్తరాఖండ్), సీమా (పంజాబ్), లీలావతి (రాజస్థాన్) మాట్లాడారు. అధ్యక్ష వర్గంలో సునీత (హర్యానా), మమతా రభా (అసోం), ప్రభావతి ఎంబి (కేరళ), పుష్పా పాటిల్ (మహారాష్ట్ర), పూజా కనోజియా (మధ్యప్రదేశ్), కళావతి (ఉత్తరాఖండ్), మంగమ్మ (తెలంగాణ) ఉన్నారు.

వేతనాలు పెంచకపోతే సమ్మెకు సిద్ధం

ఏడబ్ల్యూఎఫ్ఎఫ్ఐ కార్యదర్శి సురేఖ మార్చ్‌ను ముగిస్తూ కార్యాచరణను ప్రకటించారు. తదుపరి బడ్జెట్‌లో వేతనాలు, ప్రోత్సాహకాలను పెంచకపోతే స్వతంత్రంగా, ఉమ్మడిగా సమ్మెతో సహా మిలిటెంట్ చర్యలు ఉంటాయని హెచ్చరించారు. సమస్యలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో కార్మిక-కర్షక ఐక్య ఉద్యమాన్ని బలోపేతం చేయాలని, రాష్ట్రాల్లో పోరాటాన్ని ఉధృతం చేయాలని ర్యాలీ పిలుపునిచ్చింది. మోడీ ప్రభుత్వంపై మార్చ్ ఆగ్రహం వ్యక్తం చేసింది. అందరికీ ఆరోగ్యం కోసం, మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఆశా వర్కర్లు అందరూ ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయాలని నిర్ణయించింది. కార్యక్రమం ప్రారంభంలో వివిధ రాష్ట్రాల్లో జరిగిన పోరాటాల సందర్భంగా రూపొందించిన సాంస్కృతిక కార్యక్రమాలు పాటలతో హాజరైన వారిని ఉత్సాహపరిచాయి.

జిల్లాల్లో పూర్తికావొస్తున్న సర్వే

- జీహెచ్ఎంసీలో కొనసాగుతున్న ప్రక్రియ
- వేగంగా కంప్యూటరీకరణ ప్రక్రియ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో కొనసాగుతున్న సామాజిక, ఆర్థిక, విద్యా, ఉద్యోగ, రాజకీయ, కుల గణన సర్వే జీహెచ్ఎంసీ మినహా దాదాపు అన్ని జిల్లాలలో 99 శాతానికి పై చిలుకు పూర్తయిందనీ, 19 జిల్లాల్లో వంద శాతం అయిపోయిందని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. శుక్రవారం ఈ మేరకు సమాచార, పౌరసంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ ఒక ప్రకటన విడుదల చేశారు. మరో వైపు కంప్యూటరీకరణ ప్రక్రియ కూడా అంతే వేగంగా కొనసాగుతున్నది. రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులు సర్వే ప్రక్రియను వంద శాతం పూర్తి చేసి అంతే వేగంతో కంప్యూటరీకరణ చేసేందుకు తగు చర్యలు చేపడుతున్నారు. శుక్రవారం నాటికి రాష్ట్ర వ్యాప్తంగా 49,79,473 నివాసాల సమాచారం కంప్యూటరీకరణ పూర్తయింది.

పింక్ బాల్ సన్నద్ధత!

- నేటి నుంచి రెండు రోజుల వార్మప్ మ్యాచ్
- ఆసీస్ పీఎం ఎలెవన్‌తో భారత్ ఢీ

ఉదయం 9.10 నుంచి స్టార్‌స్పోర్ట్స్‌లో..

నవతెలంగాణ-కాన్‌బెర్రా

పెర్త్ టెస్టులో సూపర్ విజయాన్ని ఆస్వాదిస్తున్న టీమ్ ఇండియా.. కంగారూ గడ్డపై మరో కఠిన సవాల్‌కు సిద్ధమవుతోంది. అడిలైడ్ వేదికగా డే నైట్ పింక్ బాల్ టెస్టు డిసెంబర్ 6 నుంచి ఆరంభం కానుంది. ఇప్పటి వరకు నాలుగు పింక్ బాల్ టెస్టుల్లో ఆడిన టీమ్ ఇండియా మూడింట విజయాలు సాధించింది. చివరగా అడిలైడ్‌లో జరిగిన పింక్ బాల్ టెస్టులో భారత్ దారుణ ఓటమి చవిచూసింది. దీంతో ఈసారి గులాబీ సవాల్‌కు మెరుగ్గా సన్నద్ధమయ్యేందుకు సిద్ధమైంది. ఆస్ట్రేలియా ప్రధానమంత్రి ఎలెవన్‌తో రెండు రోజుల వార్మప్‌తో మ్యాచ్ ప్రాక్టీస్ చేయనుంది. కాన్‌బెర్రా మనుకా ఓవల్‌లో శనివారం, ఆదివారం పింక్ బాల్ వార్మప్ జరగనుంది. అడిలైడ్ డే నైట్‌లో జరుగనుండగా.. వార్మప్ మ్యాచ్ మాత్రం పూర్తిగా డేలోనే జరుగుతుంది.

శుభ్‌మన్‌పై ఫోకస్

బొటనవేలి గాయంతో పెర్త్ టెస్టుకు దూరమైన శుభ్‌మన్ గిల్ వార్మప్ మ్యాచ్‌లో ఆడనున్నాడు. శుక్రవారం నెట్ సెషన్‌లో గిల్ మంచిగా కనిపించాడు. పది నిమిషాల పాటు త్రోడౌన్స్ ఎదుర్కొన్న గిల్.. ఆ తర్వాత ఫుల్ లెంగ్త్ బాల్స్‌ను ఆడాడు. బ్యాటింగ్ కోచ్ నుంచి డిఫెన్స్ సూచనలు తీసుకున్నాడు. బొటనవేలి గాయం గిల్‌ను ఇబ్బంది పెట్టినట్టు కనిపించలేదు. దీంతో గిల్ నేడు వార్మప్ మ్యాచ్‌లో ఆడే అవకాశాలు మెండుగా ఉన్నాయి. రోహిత్ శర్మ పెర్త్‌లోనే నెట్స్‌లో పింక్ బాల్‌పై సాధన చేశాడు. కాన్‌బెర్రాలోనూ అదే సాధన కొనసాగించాడు. విరాట్ కోహ్లి నెట్స్‌లో డ్రైవ్స్ ఆడగా.. ఎక్కువగా ఎడ్జ్ తీసుకున్నాయి. దీంతో ప్రాక్టీస్‌లో అసహనంగా కనిపించాడు. రిషబ్ పంత్, యశస్వి జైస్వాల్ బ్యాటింగ్ చేస్తూ ఉత్సాహంగా కనిపించారు. యువ బ్యాటర్ సర్ఫరాజ్ ఖాన్ పింక్ బాల్‌ను ఎదుర్కొనేందుకు ఇబ్బంది పడ్డాడు. జస్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, ఆకాశ్ దీప్, ముకేశ్ కుమార్, ప్రసిద్ కృష్ణలు సైతం పింక్ బాల్ వార్మప్‌లో ఆడనున్నారు.

స్పిన్నర్లు వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా, రవిచంద్రన్ అశ్విన్‌లు ఇటు బ్యాట్‌తో, అటు బంతితో వార్మప్‌లో అవకాశం అందుకునే వీలుంది. కెఎల్ రాహుల్ నెట్స్‌లో శ్రద్ధగా సాధన చేశాడు. రోహిత్ శర్మ రాకతో జట్టు బ్యాటింగ్ ఆర్డర్‌లో రాహుల్ స్థానంపై అనిశ్చితి నెలకొంది. నం.3 స్థానంలో ఆడిన దేవదత్ పడిక్కల్ బెంచ్‌కు పరిమితం కానుండగా.. ఆ స్థానంలో రాహుల్ వస్తాడా? లేదంటే యశస్వి, రాహుల్ జోడీ జోరు కొనసాగించేందుకు రోహిత్ శర్మనే మూడో స్థానంలో ఆడతాడా? అనేది చూడాలి.



వర్షం అంతరాయం?

రెండు రోజుల వార్మప్ మ్యాచ్‌కు వర్షం అంతరాయం పొంచి ఉంది. తొలి రోజు ఆట సాధ్యపడే వాతావరణం కనిపించటం లేదు. ఎడతెగని వర్షం సూచనలతో శనివారం రోజు ఆట సాగుతుందో? లేదా అనే అనుమానం నెలకొంది. రెండో రోజు మాత్రం ఎటువంటి వర్షం సూచనలు లేవు. ఆసీస్ పీఎం ఎలెవన్‌కు ఎడ్వర్డ్స్ సారథ్యం వహిస్తున్నారు. మ్యాచ్ ఉదయం 9.10 గంటలకు ఆరంభం కానుంది.

రాణించిన రవితేజ

బిహార్‌పై హైదరాబాద్ గెలుపు



రాజ్‌కోట్ : పేసర్ రవితేజ (4/26) నాలుగు వికెట్ల ప్రదర్శనతో మెరవటంతో సయ్యద్ ముస్తాక్ అలీ టీ20 టోర్నీలో బిహార్‌పై హైదరాబాద్ 9 వికెట్ల తేడాతో గెలుపొందింది. తొలుత బిహార్ 20 ఓవర్లలో 118/9 పరుగులే చేసింది. ఛేదనలో రోహిత్ రాయుడు (56 నాటౌట్, 33 బంతుల్లో 7 ఫోర్లు, 1 సిక్స్), తిలక్ వర్మ (51 నాటౌట్, 31 బంతుల్లో 1 ఫోర్, 4 సిక్స్‌లు) అజేయ అర్థ సెంచరీలతో చెలరేగటంతో 12.3 ఓవర్లలోనే హైదరాబాద్ 119/1 పరుగులు చేసింది. మరో 45 బంతులు ఉండగానే ఘన విజయం సాధించింది. రవితేజ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు. గ్రూప్-ఏలో హైదరాబాద్‌కు నాలుగు మ్యాచుల్లో ఇది రెండో విజయం.

సెమీస్‌లో సింధు

- లక్ష్యసేన్, అశ్విని-తనీశ జోడీ సైతం
- సయ్యద్ మోడీ ఇండియా ఓపెన్



లక్నో (ఉత్తరప్రదేశ్) : భారత అగ్రశ్రేణి షట్లర్ పి.వి సింధు సెమీఫైనల్లో ప్రవేశించింది. సయ్యద్ మోడీ ఇండియా ఇంటర్నేషనల్ ఓపెన్ సూపర్ 300 టోర్నీ మహిళల సింగిల్స్‌లో సింధు జోరు కొనసాగించింది. శుక్రవారం జరిగిన క్వార్టర్‌ఫైనల్ మ్యాచ్‌లో చైనా అమ్మాయి వాంగ్‌పై 21-15, 21-17తో వరుస గేముల్లో గెలుపొందిన సింధు సెమీస్‌కు చేరుకుంది. పురుషుల సింగిల్స్‌లో టాప్ సీడ్ లక్ష్యసేన్ సైతం సెమీఫైనల్‌కు చేరుకున్నాడు. సహచర షట్లర్ లువాంగ్‌పై 21-8, 21-19తో ఏకపక్ష విజయం సాధించాడు.

మరో క్వార్టర్స్‌లో ప్రియాన్షు రజావత్ 21-13, 21-8తో డాంగ్‌పై గెలుపొంది సెమీస్‌లో అడుగుపెట్టాడు. మహిళల డబుల్స్‌లో తనీశ క్రాస్టో, అశ్విని పొన్నప్ప జోడీ 21-12, 17-21, 21-16తో ప్రియ, శృతి జోడీపై మూడు గేముల మ్యాచ్‌లో గెలుపొందింది. మరో క్వార్టర్స్‌లో ట్రెసా జాలి, పుల్లెల గాయత్రి 21-8, 21-15తో వరుస గేముల్లో మలేషియా జోడీపై అలవోక విజయం సాధించింది. మిక్స్‌డ్ డబుల్స్‌లో ధ్రువ్ కపిల, తనీశ క్రాస్టోలు 21-16, 21-13తో మలేషియా జంటపై గెలుపొంది సెమీఫైనల్‌కు చేరుకున్నారు.

సమంతకు పితృ వియోగం




సమంత

కథానాయిక సమంత కుటుంబంలో విషాదం నెలకొంది. ఆమె తండ్రి జోసెఫ్ ప్రభు శుక్రవారం కన్నుమూశారు. ఈ విషయాన్ని ఇన్‌స్టా గ్రామ్ వేదికగా సమంత అందరితో షేర్ చేసుకున్నారు. తండ్రి మరణంతో తీవ్ర విచారంలో ఉన్న ఆమె హృదయం ముక్కలైన ఎమోజీని షేర్ చేస్తూ, 'నాన్నా.. మళ్లీ మనం కలిసేంత వరకూ..' అని పేర్కొన్నారు.

సమంత తాజాగా నటించిన వెబ్ సిరీస్ 'సిటాడెల్' ప్రమోషన్‌లో భాగంగా ఆమె తన తండ్రితో ఉన్న అనుబంధాన్ని తెలిపారు. 'చిన్న తనంలో నేను గుర్తింపు కోసం ఎక్కువగా పోరాటం చేస్తుండేదాన్ని. నేను ఏమీ తెలియని అమాయకురాలినని నా తండ్రి భావించేవారు. నన్నొక చిన్నపిల్లలా చూసేవారు. నటిగా రాణించిన తర్వాత నా తల్లిదండ్రులు నన్ను చూసి ఎంతో గర్వపడ్డారు. నా పని విషయంలో ఎంతో సంతృప్తి చెందారు. నా జీవితంలో మా అమ్మానాన్నలు కీలక పాత్ర పోషించారు' అని సమంత చెప్పారు. తండ్రి మరణం నేపథ్యంలో సమంతకు ధైర్యం చెబుతూ పలువురు సినీ ప్రముఖులతోపాటు ఆమె అభిమానులు సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెట్టారు.

సంక్రాంతి కానుకగా రిలీజ్



అజిత్

అజిత్‌కుమార్, మగిళ్ తిరుమేని దర్శకత్వంలో లైకా ప్రొడక్షన్స్ పతాకంపై రూపొందుతున్న చిత్రం 'విడాముయర్చి'. ఈ సినిమా వచ్చే ఏడాది సంక్రాంతికి విడుదలవుతుంది. ఈ సినిమా రీసెంట్‌గానే షూటింగ్‌తోపాటు పోస్ట్ ప్రొడక్షన్ వర్క్‌ను కంప్లీజ్ చేసుకుంది. తాజాగా ఈ చిత్ర టీజర్‌ను మేకర్స్ విడుదల చేశారు.

టీజర్‌ను గమనిస్తే, సినిమాలో హీరో అజిత్ కుమార్ డిఫరెంట్ అవతార్‌లో కనిపిస్తున్నారు. ప్రపంచమంతా నిన్ను నమ్మకపోయినా ఫర్వాలేదు. నిన్ను నువ్వు నమ్ముకో.. అనే కాన్సెప్ట్‌తో సినిమా యాక్షన్ బేస్డ్ మూవీగా తెరకెక్కింది. అజిత్ దేని కోసమో అన్వేషిస్తున్నారు. చివరకు తనకు కావాల్సిన దాని కోసం విలన్స్ భరతం పడుతున్నారు. తాను సాధించాల్సిన లక్ష్యం కోసం ఏం చేయటానికైనా, ఎంత దూరం వెళ్లటానికైనా, ఎవరినైనా ఎదిరించేలా ఇప్పటి వరకు కనిపించని ఓ వైవిధ్యమైన పాత్రలో ఆయన మెప్పించబోతున్నారు.

ఆద్యంతం ఆకట్టుకునే ఎంటర్‌టైన్మెంట్ చిత్రాలతో పాటు విలక్షణమైన చిత్రాలను తెరకెక్కించిన దర్శకుడిగా పేరున్న మగిళ్ తిరుమేని దర్శకత్వంలో సుభాస్కరన్ ఈ భారీ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అజిత్ కెరీర్‌లో బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ మూవీ 'మంగాత' (తెలుగులో గ్యాంబ్లర్)లో అజిత్ కుమార్, త్రిష, అర్జున్ త్రయం తమదైన నటనతో ప్రేక్షకులను అలరించారు. ఇప్పుడు మరోసారి వీరు ముగ్గురు ఆడియెన్స్‌ను మెప్పించనున్నారు. అలాగే ఇందులో ఆరవ్, రెజీనా కసాండ్ర, నిఖిల్ తదితరులు ఇతర కీలక పాత్రల్లో నటించారు. వారి పాత్రలను కూడా టీజర్‌లో రివీల్ చేశారు.

ఛాలెంజింగ్‌గా అనిపించింది..



గాయత్రి దేవి

నరేష్ అగస్త్య, మేఘా ఆకాష్ ప్రధాన పాత్రల్లో ప్రదీప్ మద్దాలి దర్శకత్వంలో ఎస్.ఆర్.టి.ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రామ్ తాళ్లూరి నిర్మించిన వెబ్ సిరీస్ 'వికటకవి'. ఈ వెబ్ సిరీస్ ఈనెల 28 నుంచి జీ5 ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతోంది. ఈ పీరియాడిక్ డిటెక్టివ్ వెబ్ సిరీస్‌లో తన వర్కింగ్ ఎక్స్‌పీరియన్స్ గురించి కాస్ట్యూమ్ డిజైనర్ జోశ్యుల గాయత్రి దేవి మీడియాతో సంభాషించారు.

'నేను పుట్టింది విజయనగరం. పెరిగిందంతా చెన్నై. కంప్యూటర్ సైన్స్‌లో ఇంజనీరింగ్ పూర్తి చేశాను. మూడేళ్ళు సాఫ్ట్‌వేర్‌గా జాబ్ చేసి మానేశా. ఆ సమయంలోనే ఫ్యాషన్ డిజైనింగ్‌లో జాయిన్ అయ్యాను. 'పలాస' మూవీకి నేను డిజైనింగ్ మాత్రమే చేసిచ్చాను. అయితే ఆహా చేసిన 'కుడిఎడమైతే' వెబ్ సిరీస్ ద్వారా కాస్ట్యూమ్ డిజైనర్‌గా నా కెరీర్ స్టార్ట్ అయ్యింది. తర్వాత 'పారాహుషార్', 'కళాపురం', 'సర్వం శక్తిమయం' వంటి సినిమాలు, వెబ్ సిరీస్‌కు వర్క్‌చేశాను. అలాగే పీపుల్ మీడియా బ్యానర్ సంస్థ నిర్మించిన సిరీస్ 'హరికథ'కు కూడా వర్క్ చేశాను. ఈ 'వికటకవి' సిరీస్ తెలంగాణ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కింది. అది కూడా పీరియాడిక్ కథాంశం కావటంతో చాలా రీసెర్చ్ చేశాను. 1940 సమయంలో అప్పటి ప్రజల వేషధారణ, సంస్కృతి, సాంప్రదాయాల గురించి తెలుసుకున్నాను. టెక్నీషియన్స్‌గా ఇదొక డిఫరెంట్ ఎక్స్‌పీరియెన్స్‌నిచ్చింది. కథకు తగ్గ మూడ్ ప్రకారం ఫ్యాబ్రిక్స్‌ను మార్చాల్సి రావడంతో నాకు పెద్ద ఛాలెంజింగ్ అనిపించింది. సతీష్ వేగేశ్న దర్శకత్వంలో 'మర్మయోగి', అలాగే 'మానసచోర'కు ప్రస్తుతం వర్క్ చేస్తున్నాను'.

నవచిత్రం

భిన్న కాన్సెప్ట్



మోక్షజ్ఞ

నందమూరి బాలకృష్ణ కుమారుడు నందమూరి మోక్షజ్ఞ ఓ క్రేజీ ప్రాజెక్ట్‌తో గ్రాండ్‌గా వెండితెరకు పరిచయం కాబోతున్నారు. ప్రశాంత్ వర్మ దర్శకత్వం వహిస్తున్నారు. తన నటనతో అలరించడానికి నటన, ఫైట్లు, డ్యాన్స్‌లలో మోక్షజ్ఞ ట్రైనింగ్ తీసుకున్నారు.

ఎం. తేజస్విని నందమూరి ప్రెజెంటర్‌గా, లెజెండ్ ప్రొడక్షన్స్‌తో కలిసి ఎస్ఎల్‌వి సినిమాస్‌పై సుధాకర్ చెరుకూరి ఈ భారీ బడ్జెట్ ప్రాజెక్ట్‌ను నిర్మించనున్నారు. మోక్షజ్ఞ పుట్టినరోజు సందర్భంగా అనౌన్స్ చేసిన ఈ చిత్రం ఇప్పటికే హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. పౌరాణిక, ఇతిహాసం నుంచి ప్రేరణ పొందిన ఈ చిత్రం ప్రీ-ప్రొడక్షన్ చివరి దశలో ఉంది. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కి సంబంధించిన ఇతర వివరాలను మేకర్స్ త్వరలో అనౌన్స్ చేస్తారు. నందమూరి నట వారసుడిగా మోక్షజ్ఞ త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతున్న తరుణంలో ఈ సినిమాపై అటు అభిమానుల్లోను, ఇటు ప్రేక్షకుల్లోనూ తీవ్ర ఆసక్తి నెలకొంది.

జనవరిలో షూటింగ్ షురూ..



సందీప్ కిషన్, జాసన్ సంజయ్

హీరో విజయ్ తనయుడు జాసన్ సంజయ్ దర్శకత్వంలో సందీప్‌కిషన్ కథానాయకుడిగా లైకా సంస్థ ఓ చిత్రాన్ని నిర్మించనుంది. తాజాగా ఈ మూవీ మోషన్ పోస్టర్‌ను చిత్ర నిర్మాణ సంస్థ అధికారికంగా విడుదల చేసింది.

ఈ సందర్భంగా లైకా ప్రొడక్షన్స్ హెడ్ జీకెఎం తమిళ్ కుమరన్ మాట్లాడుతూ 'మా సంస్థ ప్రారంభం నుంచి మంచి కథకులను ప్రోత్సహించడానికి ప్రయత్నిస్తూనే ఉంది. అందులో భాగంగానే జాసన్ సంజయ్‌ను దర్శకుడిగా పరిచయం చేస్తున్నాం. ఆయన తెరకెక్కించబోతున్న కథ, ఆయన నెరేషన్ విన్నప్పుడు డిఫరెంట్‌గా అనిపించింది. అన్నింటికంటే ముఖ్యంగా పాన్-ఇండియా దృష్టిని ఆకర్షించే ప్రధానమైన పాయింట్ ఉంది. మనం ఎక్కడ పోగొట్టుకున్నామో అక్కడే వెతకాలి అనటాన్ని మనం చాలా సందర్భాల్లో వినే ఉంటాం. కానీ దాని కోసం మనం ఏం వెచ్చిస్తామనేదే ప్రధాన పాయింట్‌గా సినిమా ఉంటుంది. సందీప్ కిషన్ కథానాయకుడిగా నటిస్తున్నారు. ఈ సరికొత్త కాంబో ప్రేక్షకులకు సరికొత్త అనుభవాన్నిస్తుందని మేం భావిస్తున్నాం. తమన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా షూటింగ్ జనవరి నుంచి స్టార్ట్ చేయబోతున్నాం' అని తెలిపారు.

వచ్చే నెలలోనే పెళ్ళి..



కీర్తి సురేష్

కథానాయిక కీర్తి సురేష్ పెళ్ళి ముహూర్తం ఖరారైంది. వచ్చేనెలలోనే ఆమె వివాహ బంధంలోకి అడుగు పెట్టబోతున్నారు. శుక్రవారం తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్న అనంతరం ఆమె మీడియాతో ముచ్చటించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, 'వచ్చే నెలలో ఆంటోనిని పెళ్ళి చేసుకోబోతున్నా. గోవాలో మా వెడ్డింగ్‌ని ప్లాన్ చేశాం. అలాగే నేను బాలీవుడ్‌లోకి అడుగు పెడుతూ నటించిన చిత్రం 'బేబీ జాన్'. ఈ సినిమా కూడా వచ్చేనెలలోనే విడుదల కానుంది' అని తెలిపారు. తన చిన్న నాటి స్నేహితుడు ఆంటోనీతో దాదాపు 15 ఏండ్ల నుంచి రిలేషన్‌షిప్‌లో ఉన్నట్లు ఇటీవల కీర్తి సురేష్ సోషల్ మీడియా వేదికగా అధికారికంగా ప్రకటించింది. అలాగే వీరిద్దరి ఫొటోని సైతం షేర్ చేసింది. తాజాగా పెళ్ళి ముహూర్తం ఖరారు నేపథ్యంలో వీరిద్దరి ఫొటో బాగా వైరల్ అయ్యింది. ఇదిలా ఉంటే, వరుణ్ ధావన్‌తో కీర్తిసురేష్ నటించిన చిత్రం 'బేబీ జాన్'. తమిళంలో విడుదలైన 'తేరి' చిత్రానికి రీమేక్‌గా దీన్ని తెరకెక్కించినట్టు సమాచారం.

మంచు విష్ణు ప్రోత్సాహంతో..



హీరో విష్ణు మంచు, ఆయన సతీమణి విరానికా మంచు వారి వ్యక్తిగత హెయిర్ స్టైలిస్ట్ మహేష్‌కి సంబంధించిన టొయో యునిసెక్స్ సెలూన్‌ను శుక్రవారం బంజారా హిల్స్‌లో ప్రారంభించారు. లాంచ్ స్పాట్‌లో ముఖ్య అతిథుల సమక్షంలో ఈ ప్రారంభోత్సవ వేడుక ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా హీరో విష్ణు మంచు మాట్లాడుతూ, 'నేను స్టోర్స్ ఓపెనింగ్స్‌కు చాలా అరుదుగా వెళ్తుంటాను. మహేష్ నా పర్సనల్ హెయిర్ స్టైలిస్ట్. చాలా టాలెంటెడ్ పర్సన్. 5 సంవత్సరాల క్రితం పర్మనెంట్ పర్సనల్ హెయిర్ స్టైలిస్ట్ కోసం వెతుకుతున్నప్పుడు నాకు ఈయన తారసపడ్డాడు. మహేష్ ఎంతో కష్టపడి ఈ స్థాయికి వచ్చాడు. హెయిర్ స్టయిలింగ్‌లో ఇంకా ఎక్కువగా మెళుకువలు నేర్చుకోవాలని దుబాయ్, యూరప్‌కు పంపాను. 'కన్నప్ప' చిత్రానికి కూడా స్టైలిస్ట్‌గా పని చేశాడు. ఇప్పుడు ఇలా కొత్తగా సెలూన్ ప్రారంభించడం ఆనందంగా ఉంది' అని అన్నారు.

'నేను సెలూన్ ప్రారంభించాలని అనుకున్నప్పుడు విష్ణుకి చెప్పాను. నా నైపుణ్యాన్ని పెంచుకోవడానికి ఆయన నాకు సలహా ఇచ్చారు. అలాగే 'కన్నప్ప' సినిమాకు అవకాశం ఇచ్చారు. ఇప్పుడు ఆయన ఆశీర్వాదంతో సెలూన్‌ని ప్రారంభించాను' అని టొయో యునిసెక్స్ సెలూన్ మహేష్ చెప్పారు.

గ్రామీణ నేపథ్యంలో

ప్రణయ గోదారి



సాయి కుమార్

విలేజ్ డ్రామాగా రాబోతున్న చిత్రం 'ప్రణయగోదారి'. సదన్ హీరోగా, ప్రియాంక ప్రసాద్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. పిఎల్ విఘ్నేష్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని పిఎల్‌వి క్రియేషన్స్‌పై పారమళ్ళ లింగయ్య నిర్మిస్తున్నారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన రిలీజ్ డేట్‌ను మేకర్లు ప్రకటించారు.

డిసెంబర్ 13న ఈ చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేస్తున్నట్టుగా మేకర్లు అధికారికంగా పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ పోస్టర్‌లో సినిమాలోని ప్రధాన పాత్రలను చూపించారు. ఇందులో సాయికుమార్ అత్యంత కీలకమైన పాత్రలో నటిస్తున్నారన్న సంగతి తెలిసిందే. ఆయన వేషధారణ, ఆహార్యం, నటన ఈ చిత్రానికి స్పెషల్ ఎట్రాక్షన్ కానున్నాయి. ఈ చిత్రం నుంచి ఇప్పటి వరకు రిలీజ్ అయిన కంటెంట్ ఆడియెన్స్‌ను ఆకట్టుకుంది. పాటలు, పోస్టర్‌లు ఇలా అన్నీ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ముున్ముందు మరింత మంచి కంటెంట్‌తో ఆడియెన్స్‌లో హైప్ పెంచేందుకు చిత్రయూనిట్ ప్లాన్ చేస్తోంది.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

అవాంఛిత ప్రకటనలపై ఉక్కుపాదం

సోషల్ మీడియాను నియంత్రించాల్సిందే
తల్లిదండ్రుల మనోగతం



న్యూఢిల్లీ : పిల్లల కోసం రూపొందించిన కార్యక్రమాలను అందించే సమయంలో సామాజిక మాధ్యమాలలో చూపిస్తున్న ప్రకటనలపై పలువురు తల్లిదండ్రులు అభ్యంతరాలు, ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాలో కన్పిస్తున్న అసభ్యకరమైన వ్యాఖ్యలు, అంశాలపై కఠిన చర్యలు తీసుకోవడానికి ఓ చట్టం అవసరమని కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ రెండు రోజుల క్రితమే పార్లమెంటుకు తెలియజేశారు. ఆ మర్నాడే 'లోకల్‌సర్కిల్స్' అనే సామాజిక సోషల్ మీడియా వేదిక తన సర్వే నివేదికను బహిర్గతం చేసింది. కొన్ని ఓటీటీలు, సామాజిక మాధ్యమ వేదికలు పెద్దలు లేదా పిల్లల కోసం కార్యక్రమాలు ప్రసారం చేసేటప్పుడు మధ్యలో ఇస్తున్న ప్రకటనలు అభ్యంతరకరంగా ఉంటున్నాయని సర్వేలో పాల్గొన్న ప్రతి 10 మంది తల్లిదండ్రుల్లో ఆరుగురు అభిప్రాయపడ్డారు.

పదహారు సంవత్సరాల లోపు పిల్లలు సోషల్ మీడియా మాధ్యమాలను వాడడంపై నిషేధం విధిస్తూ ఆస్ట్రేలియా ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న సమయంలోనే సర్వే నివేదిక బహిర్గతం కావడం కాకతాళీయమే. పిల్లల శారీరక, మానసిక ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని 16 సంవత్సరాల లోపు వయసున్న వారికి సోషల్ మీడియాను నిషేధిస్తూ ఆస్ట్రేలియా పార్లమెంట్ గురువారం రాత్రి బిల్లును ఆమోదించింది. అంటే ఇకపై వారు ఎక్స్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమ సైట్లను చూడకూడదు. సోషల్ మీడియాలో వస్తున్న అభ్యంతరకరమైన, అసభ్యకరమైన అంశాలపై ఉక్కుపాదం మోపాల్సిందేనన్న డిమాండ్ ప్రపంచవ్యాప్తంగా ఊపందుకుంటోంది. దీనిని దృష్టిలో పెట్టుకొని ఇప్పుడు అనేక దేశాలు ఆస్ట్రేలియా బాటలో నడవాలని యోచిస్తున్నాయి.

సోషల్ మీడియాలో అశ్లీల ప్రకటనలే కాకుండా గాంబ్లింగ్, గేమింగ్, మహిళల లోదుస్తులు, లైంగిక ఆరోగ్యం, గర్భస్థ శిశువును పెంచే మద్యం, పొగాకు ఉత్పత్తులు తదితర అంశాలపై కూడా అభ్యంతరకరమైన ప్రకటనలు వస్తున్నాయి. ఇలాంటి అవాంఛిత ప్రకటనలను నియంత్రించడంలో విఫలమయ్యే సామాజిక మాధ్యమాలపై భారీగా జరిమానాలు విధించాలని సర్వేలో పాల్గొన్న 88 శాతం మంది తల్లిదండ్రులు ముక్తకంఠంతో అభిప్రాయపడ్డారు. దేశంలోని 305 జిల్లాలకు చెందిన 30 వేల మంది అభిప్రాయాలను సేకరించి ఈ సర్వేను రూపొందించారు. ఏ అంశం మీద అయితే కార్యక్రమాన్ని ప్రసారం చేస్తున్నారో దానికి సంబంధించిన ప్రకటనలు మాత్రమే చూపాలని ప్రజలు కోరుతున్నారు. 'మన దేశంలో పిల్లలు తల్లిదండ్రులతో కలిసి కూర్చొని ప్రసారాలు వీక్షిస్తుంటారు. అలాంటప్పుడు మధ్యలో వచ్చే ప్రకటనల విషయంలో సామాజిక మాధ్యమ వేదికలు తగిన జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. తల్లిదండ్రుల అభిప్రాయాలను కాకుండా ప్రసారమయ్యే అంశాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రకటనలు వేయాల్సి ఉంటుంది' అని లోకల్‌సర్కిల్స్ వ్యవస్థాపకుడు సచిన్ తపారియా చెప్పారు.



మహ్మద్ జుబేర్‌పై ఎఫ్ఐఆర్‌ను వెనక్కి తీసుకోవాలి

- పత్రికా సంఘాల డిమాండ్
- యూపీ పోలీసుల చర్యను తప్పుబట్టిన ప్రెస్ క్లబ్ ఆఫ్ ఇండియా

ఇది.. రాష్ట్ర ఏజెన్సీల ప్రతీకార చర్య : డిజీపబ్

న్యూఢిల్లీ : ఆల్ట్ న్యూస్ సహవ్యవస్థాపకులు మహ్మద్ జుబేర్‌పై యూపీ పోలీసులు దాఖలు చేసిన ఎఫ్ఐఆర్ విషయంలో దేశవ్యాప్తంగా పలు పత్రికా సంఘాలు ఆగ్రహాన్ని వ్యక్తం చేశాయి. ఆయనపై ఉన్న ఎఫ్ఐఆర్‌ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశాయి. భారతదేశ సార్వభౌమత్వం, ఐక్యత, సమగ్రతకు హాని కలిగిస్తున్నారంటూ మహ్మద్ జుబేర్‌పై దాఖలు చేసిన ఎఫ్ఐఆర్‌లో పోలీసులు అభియోగాలు దాఖలు చేసి విషయం విదితమే. ఒక హిందూత్వ నాయకుడిపై సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో చేసిన ఒక పోస్టుకు సంబంధించి, భారతీయ న్యాయ సంహిత(బీఎన్ఎస్)లోని సెక్షన్ 152 కింద కేసు నమోదు చేసినట్టు బుధవారం పోలీసులు అలహాబాద్ హైకోర్టుకు తెలిపారు.

యూపీ పోలీసుల చర్యపై ప్రెస్ క్లబ్ ఆఫ్ ఇండియా స్పందించింది. బీఎన్ఎస్‌లోని సెక్షన్ 152పై అసంతృప్తిని వ్యక్తం చేసింది. స్వేచ్ఛా ఆలోచనాపరులు, మీడియాను నిశబ్ధం చేసే సామర్థ్యం ఉన్న ఈ సెక్షన్‌ను అందరూ వ్యతిరేకిస్తున్నారని వివరించింది. ప్రభుత్వాన్ని, వ్యవస్థను ప్రశ్నించినవారిపై దీనిని ప్రయోగించొచ్చని ఆరోపించింది. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేసింది. దేశద్రోహ చట్టానికి కొత్త అవతారంగా సెక్షన్ 152ను అభివర్ణించింది. ఇది అనేక కేసుల్లో దుర్వినియోగమవుతున్నదని ఆందోళనన వ్యక్తం చేసింది.

డిజిటల్ న్యూస్ సంస్థల అసోసియేషన్ అయిన 'డిజీపబ్'.. జుబేర్‌పై పెరుగుతున్న వేధింపులను ఖండించింది. జుబేర్‌పై ఉన్న ఆరోపణలు ఆధారం లేనివనీ, రాష్ట్ర ఏజెన్సీల ప్రతీకార, అసమంజస చర్యగా అభివర్ణించింది. ఎఫ్ఐఆర్ దాఖలైన రెండు నెలల తర్వాత ప్రయివేటు వ్యక్తుల ఫిర్యాదు ఆధారంగా అదనంగా అభియోగాలను మోపటాన్ని డిజీపబ్ తప్పుబట్టింది. మైనారిటీలపై ద్వేషపూరిత ప్రసంగాలు, అవి చేసేవారిని ఎత్తిచూపుతున్నవారిపై పోలీసు కేసులను నమోదు చేయాలనుకుంటున్నదా? అని యూపీ ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. జుబేర్‌పై కేసును వెనక్కి తీసుకోవాలని అసోసియేషన్ డిమాండ్ చేసింది. ద్వేషపూరిత ప్రసంగాలు చేసేవారిపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని యూపీ పోలీసులను కోరింది. యతి నరసింహానంద్ సరస్వతి ఫౌండేషన్ జనరల్ సెక్రెటరీ ఉతితా త్యాగి చేసిన ఫిర్యాదు ఆధారంగా యూపీ పోలీసులు జుబేర్‌పై ఎఫ్ఐఆర్ దాఖలు చేసిన విషయం విదితమే.

ఎస్ఏఎఫ్ సబబే

సమర్థించుకున్న కేంద్రం

- ఇటీవలే.. ఫీజు చెల్లించలేక ఐఐటీలో అడ్మిషన్‌కు నోచుకోని దళిత విద్యార్థి
- సుప్రీంకోర్టు జోక్యంతో దక్కిన సీటు



న్యూఢిల్లీ : చివరి నిమిషంలో సీటు కేటాయింపు ఫీజు(ఎస్ఏఎఫ్)ను చెల్లించటంలో విఫలమైనందుకు.. ప్రతిష్టాత్మక విద్యాసంస్థ ఐఐటీలో ఒక దళిత విద్యార్థికి అడ్మిషన్ నిరాకరించబడింది. చివరకు ఈ విషయం సుప్రీంకోర్టు వరకూ వెళ్లింది. సర్వోన్నత న్యాయస్థానం జోక్యంతో యూపీకి చెందిన అతుల్ కుమార్‌కు ఐఐటీ ధన్‌బాద్‌లో ఈ ఏడాది సీటు దక్కింది. అయితే, 2016లో కేంద్రం ఐఐటీ, ఎన్ఐటీలలో అడ్మిషన్లు కోరే ఎస్సీ, ఎస్టీ విద్యార్థుకు ఫీజులను రద్దు చేస్తూ ఆదేశాలిచ్చింది. అయినప్పటికీ, అది అమలు కావటం లేదు. పైగా కేంద్రం ఎస్ఏఎఫ్‌ను సమర్థించుకుంటున్నది. ఇలాంటి విధానం విద్యార్థులను వేధింపులకు గురి చేయటమే అవుతుందని విద్యావేత్తలు ఆరోపిస్తున్నారు.

కేంద్ర విద్యా శాఖ సహాయ మంత్రి సుకాంత మజుందార్ పార్లమెంటులో మాట్లాడుతూ.. ఎస్ఏఎఫ్ ఉద్దేశం.. అభ్యర్థులు ఒక సీటును అంగీకరించినపుడు వారు ఎంపిక చేసిన ప్రోగ్రామ్‌లో చేరేందుకు పూర్తిగా కట్టుబడి ఉండాలని నిర్ధారించటమేనని అన్నారు.

లేనిపక్షంలో, సీటును బుక్ చేసుకున్న విద్యార్థులు, ఇన్‌స్టిట్యూట్‌లో రిపోర్ట్ చేయక పోతే విలువైన సీట్లు వ్యర్థమవుతాయనీ, ప్రతిష్టాత్మ విద్యాసంస్థల్లో చేరే అవకాశం ఇతర అభ్యర్థులకు కలగటం లేదని రాజ్యసభలో ఒక లిఖితపూర్వక ప్రశ్నకు ఆయన సమాధాన మిచ్చారు. ఐఐటీ, ఎన్ఐటీలలో అడ్మిషన్లు కోరే ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల ఫీజులను రద్దు చేస్తూ 2016లో కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆదేశాలు జారీ చేసింది. అయినప్పటికీ, ఈ విద్యాసంస్థల్లో ప్రవేశానికి ఎస్సీ, ఎస్టీల విద్యార్థులు ఎస్ఏఎఫ్ చెల్లించే బాధ మాత్రం తప్పటం లేదు. ఐఐటీలలో అడ్మిషన్ కోరే జనరల్ అభ్యర్థి ఎస్ఏఎఫ్ రూ.35వేలుగా ఉండగా, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు ఇందులో సగం చెల్లించాల్సి ఉంటుంది.

రాజ్ కుంద్ర నివాసంలో ఇడి సోదాలు

ముంబయి : బాలీవుడ్ నటి శిల్పాశెట్టి భర్త, వ్యాపారవేత్త రాజ్‌కుంద్ర నివాసంతో పాటు అతనికి చెందిన 15 ప్రాంతాల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) గురువారం సోదాలు నిర్వహించింది. రాజ్‌కుంద్రపై నమోదైన పోర్నోగ్రఫీ కేసు, మనీలాండరింగ్ ఆరోపణలపై విచారణలో భాగంగా ఇడి ఈ సోదాలు నిర్వహించింది. 2021లో రాజ్‌కుంద్రాపై ముంబయి పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈ మనీలాండరింగ్ కేసును ఇడి నమోదు చేసింది. పోర్నోగ్రఫీ రాకెట్‌ను కుంద్రా నిర్వహిస్తున్నాడనే అభియోగాలు ఉన్నాయి. కుంద్ర రూపొందించిన ఫోర్న్ వీడియోలను వివిధ యాప్స్‌కు విక్రయించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

ముంబయిలో రికార్డు స్థాయికి కనిష్ట ఉష్ణోగ్రత

ముంబయి : మహారాష్ట్ర రాజధాని ముంబయిలో శుక్రవారం రికార్డు స్థాయిలో కనిష్ట ఉష్ణోగ్రత 16.5 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయింది. ముంబయిలో గత ఎనిమిదేళ్లలో ఇదే అత్యంత కనిష్ట ఉష్ణోగ్రత అని భారత వాతావరణ శాఖ తెలిపింది. ముంబయిలో 2016 నవంబర్ 11న నమోదైన 16.3 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత తరువాత ఇదే కనిష్టమని తెలిపింది. ఈ నెల 26న కూడా ముంబయిలో కనిష్ట ఉష్ణోగ్రత 16.8 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయింది. అయితే ఈ నెల 30 నుంచి డిసెంబర్ 3 వరకూ మహారాష్ట్రలో చలిగాలులు వీచే అవకాశం లేదని, ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

ఇమ్రాన్‌పై మరిన్ని అభియోగాలు

ఇస్లామాబాద్: జైలులో ఉన్న మాజీ ప్రధాని, పాకిస్తాన్ తెహ్రీక్ ఇన్సాఫ్ (పిటిఐ) చీఫ్ ఇమ్రాన్ ఖాన్‌పైన, ఆయన భార్య పైన, మరి కొందరు అనుచరులపైన పాక్ పోలీసులు గురువారం పలు అభియోగాఆలు మోపారు. ఇమ్రాన్‌ను జైలు నుంచి విడుదలజేయాలని కోరుతూ మూడు రోజుల క్రితం ఇస్లామాబాద్‌కు లాంగ్ మార్చ్ నిర్వహించిన సందర్భంగా ప్రజలను హింసకు ప్రేరేపించారంటూ పలు అభియోగాలను వీరిపై మోపారు. లాంగ్ మార్చ్ సందర్భంగా తలెత్తిన ఘర్షణల్లో ఆరగురు చనిపోయిన సంగతి తెలిసిందే.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన బిర్సా ముండా మునిమనవడు మృతి

రాంచీ: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ బిర్సా ముండా మునిమనవడు మంగళ్ ముండా గురువారం రాత్రి మరణించారు. ఈ నెల 25న జార్ఖండ్‌లోని కుంతి జిల్లాలో ప్రయాణీకుల వాహనం రూఫ్ నుంచి పడిపోవడంతో 45 ఏళ్ల మంగళ్ ముండా తీవ్రంగా గాయపడ్డారు. రాంచీలోని రాజేంద్ర ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (రిమ్స్)లో చికిత్స పొందుతూ గురువారం 12:30 గంటలకు 'హృదయ నాళ వైఫల్యం'తో మరణించినట్లు వైద్యులు తెలిపారు. 'తీవ్ర గాయాలతో వెంటిలేటర్‌పై ఉన్న మంగళ్ ముండాను రక్షించడానికి మేం తీవ్రంగా కృషి చేశాం. కానీ రక్షించుకోలేకపోయాం' అని రిమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ హిరెన్ బిరౌ తెలిపారు. ప్రమాదం తరువాత ముందుగా కుంతి జిల్లాలోని సదర్ ఆసుపత్రిలో చిక్సిత పొందిన మంగళ్ ముండాను మంగళవారం రిమ్స్‌కు తరలించారు. అప్పటి నుంచి ఇక్కడ చికిత్స పొందుతున్నారు. రిమ్స్ వైద్యులు తెలిపిన వివరాల ప్రకారం మంగళ్ ముండ తలకు గట్టిగా దెబ్బ తగలడంతో మెదడుకు తీవ్రమైన గాయమయింది. మెదడుకు రెండువైపులా రక్తం గడ్డకట్టింది. ఈ 27న ఆసుపత్రిని సందర్శించిన రాష్ట్ర ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ మంగళ్ ముండాను పరామర్శించారు. అత్యుత్తమ వైద్యం అందించాలని వైద్యుల్ని ఆదేశించారు. మంగళ్ ముండా మృతిపై ప్రధానిమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్, గవర్నర్ సంతోష్ గంగ్వార్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అంత్యక్రియలను ముండా పూర్వీకుల గ్రామం ఉలిహటు వద్ద నిర్వహించే అవకాశ ఉంది. కాగా, 1875లో జన్మించిన బిర్సా ముండా బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేశారు. సామ్రాజ్యావాదానికి వ్యతిరేకంగా గిరిజనులను సమీకరించి పోరాటం కొనసాగించారు. అయితే 25 ఏళ్ల వయస్సులోనే బ్రిటిష్ అధికారుల కస్టడీలో మరణించారు.

సరికొత్త ఆలోచనలు, ప్రణాళికలు

- డిజిటల్ హెల్త్ దిశగా అడుగులు
- వైద్యారోగ్య శాఖకు పట్టం
- ఆరోగ్యంపై స్పెషల్ ఫోకస్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 48 గంటల్లో రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రెండింతలు పెంచింది. సరికొత్త ఆలోచనలు, ప్రణాళికలతో డిజిటల్ హెల్త్ దిశగా అడుగులు వేస్తున్నారు. ఆరోగ్యంపై స్పెషల్ ఫోకస్ పెడుతూ వైద్యారోగ్యశాఖకు పట్టం కడుతున్నట్టు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. రాజీవ్ ఆరోగ్యశ్రీపై 2013 నుంచి 2023 వరకు నెలకు సగటున రూ.52 కోట్లు ఖర్చు చేస్తే, 2023 డిసెంబర్ నుంచి ప్రతి నెలా సగటున రూ.76 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం వ్యయం చేస్తున్నది. దాని పరిధిలో 1,375 వైద్య చికిత్సల ధరలను సుమారు 20 శాతం వరకూ పెంచింది. కొత్తగా 163 రకాల చికిత్సలను దీని పరిధిలోకి తీసుకొచ్చింది. దీంతో మొత్తం ఆరోగ్యశ్రీ చికిత్సల సంఖ్య 1835కి పెరిగింది. న్యూక్లియర్ మెడిసిన్, ఇంటర్‌వెన్షనల్ రేడియాలజి వంటివి ఇందులో ఉన్నాయి. పెరిగిన ధరలు, కొత్తగా అందుబాటులోకి వచ్చిన చికిత్సల కోసం అదనంగా రూ.487.29 కోట్లను ఆరోగ్యశ్రీ కోసం కేటాయించింది.

వైద్యారోగ్యశాఖలో 7,750 పోస్టులను భర్తీ చేసి, మరో 6,494 పోస్టుల భర్తీ ప్రక్రియ కొనసాగుతుంది. మరో 607 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు, 1,690 సివిల్ అసిస్టెంట్ సర్జన్ (స్పెషలిస్ట్) పోస్టులు, 308 ఫార్మసిస్ట్ (ఆయుష్) పోస్టుల భర్తీకి త్వరలోనే ఎంహెచ్ఎస్ఆర్‌బీ నోటిఫికేషన్లు ఇవ్వనున్నది. జూనియర్ డాక్టర్లకు సంబంధించిన స్టైఫండ్ చెల్లింపులు, పెండింగ్‌లో ఉన్న సమస్యలన్నింటికీ పరిష్కరించింది. ఎనిమిది నెలల్లో 8 మెడికల్ కాలేజీలను అనుమతి, ఒక్కో కాలేజీలో 50 సీట్ల చొప్పున మొత్తం 400 ఎంబీబీఎస్ సీట్లు విద్యార్థులకు అందుబాటులోకి వచ్చాయి. దీంతో ఎంబీబీఎస్ సీట్ల సంఖ్య 3,690 నుంచి 4,090కి పెరిగింది. వికారాబాద్ జిల్లాలోని కొడంగల్‌లో 50 ఎంబీబీఎస్ సీట్లతో మెడికల్ కాలేజీ, 50 సీట్ల కెపాసిటీతో ఫిజియోథెరపీ కాలేజీ, 30 సీట్ల కెపాసిటీతో పారామెడికల్ కాలేజీల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు జారీ చేసింది. 2025-26లో ఈ కాలేజీల్లో విద్యార్థులకు అడ్మిషన్లు ఇచ్చేందుకు, ఆరోగ్యశాఖ అధికారులు చకచకా ఏర్పాట్లు చేస్తున్నారు.కొడంగల్‌లో 50 బెడ్ల హాస్పిటల్‌ను, 220 బెడ్ల హాస్పిటల్‌గా అప్‌గ్రేడ్ చేసింది. మంచిర్యాలలో 600 బెడ్ల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, ఉస్మానియా, గాంధీ, కాకతీయ మెడికల్ కాలేజీ విద్యార్థుల కోసం కొత్త హాస్టల్ భవనాలను ప్రభుత్వం మంజూరు చేసింది. హాస్టల్ భవనాల నిర్మాణం కోసం రూ.204.85 కోట్లను ప్రజా ప్రభుత్వం కేటాయించింది. ఏడాది కాలంలోనే 16 నర్సింగ్ కాలేజీలను, 28 పారామెడికల్ కాలేజీలను విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొచ్చింది. ఒక్కో నర్సింగ్ కాలేజీలో 60 బీఎస్సీ సీట్ల చొప్పున మొత్తం 960 సీట్లు ఈ అకడమిక్ ఇయర్ నుంచే విద్యార్థులకు అందుబాటులోకి వచ్చాయి. ఒక్కో పారామెడికల్ కాలేజీలో 60 సీట్ల చొప్పున, 28 కాలేజీల్లో ఏడాదికి 1,680 మంది విద్యార్థులు పారామెడికల్ కోర్సులను అభ్యసించబోతున్నారు. రూ.2 వేల కోట్లతో ఉస్మానియా నూతన ఆసుపత్రికి గోషామహల్‌లో సుమారు 32 ఎకరాల విస్తీర్ణంలో కొత్త ఉస్మానియా దవాఖాన నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. నూతన ఆసుపత్రి కోసం పోలీస్ శాఖ నుంచి ఆరోగ్యశాఖకు భూబదలాయింపు ప్రక్రియ పూర్తయింది. అత్యాధునిక వసతులు, ఆపరేషన్ థియేటర్లతో పాటు కొత్త ఆసుపత్రిలో 28 వైద్య విభాగాల సేవలు అందనున్నాయి.

రాష్ట్రంలో కొత్తగా 16 డయాలసిస్ సెంటర్లను మంజూరు చేసింది. ఇప్పటికే అందుబాటులో ఉన్న 20 డయాలసిస్ సెంటర్లలో అదనంగా 89 డయాలసిస్ మిషన్లను పేషెంట్లకు అందుబాటులోకి తీసుకొచ్చింది. డయాలసిస్ పేషెంట్లకు అవసరమైన సర్జరీలు చేయడానికి, సుమారు రూ.33 కోట్లతో వాస్క్యులర్ సెంటర్లను ప్రభుత్వం మంజూరు చేసింది. హైదరాబాద్‌లోని నిమ్స్, గాంధీ, ఉస్మానియా, వరంగల్‌లోని ఎంజీఎం, ఖమ్మం గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, మహబూబ్‌నగర్ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, ఆదిలాబాద్ రిమ్స్ హాస్పిటల్‌లో వాస్క్యులర్ సెంటర్ల ఏర్పాటు ప్రక్రియ ప్రారంభమైంది. రూ.లక్షల ఖరీదైన ఐవీఎఫ్ సేవలను ఉచితంగా అందజేయాలని నిర్ణయించింది. గాంధీ హాస్పిటల్‌లో ఐవీఎఫ్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది. పేట్లబుర్జు దవాఖాన, సుల్తాన్‌బజార్ మెటర్నిటీ హాస్పిటల్, వరంగల్ ఎంజీఎంలోనూ ఐవీఎఫ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. రోడ్డు ప్రమాదాల్లో, ఇతర ఎమర్జన్సీ సమయంలో బాధితుల ప్రాణాలు కాపాడుకునేలా రాష్ట్ర, జాతీయ రహదారులపై ప్రతి 30 కిలోమీటర్లకు ఒకటి చొప్పున 74 ట్రామా కేర్ సెంటర్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. సుమారు రూ.వెయ్యి కోట్లతో రెండు సంవత్సరాల్లో ట్రామా కేర్ సెంటర్లను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. అన్ని ప్రభుత్వ టీచింగ్ హాస్పిటళ్లలో ఆర్గాన్ రిట్రైవల్ సెంటర్లను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దశలవారీగా అన్ని టీచింగ్ హాస్పిటళ్లలో ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ సేవలను విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. రూ.30 కోట్లతో 222 నూతన అంబులెన్సులను ప్రభుత్వం అందించనుంది. 136 నూతన 108 అంబులెన్సుల్లో గిరిజన ప్రాంతాలకు 45కు కేటాయించనున్నారు. మిగిలినవి సేవలు అందని మండలాలు, జాతీయ, రాష్ట్ర రహదారుల ప్రాంతాలకు కేటాయించినట్టు ఉన్నతాధికారులు తెలిపారు.

ట్రంప్ 'సేఫ్ కాదు' - పుతిన్



అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ సురక్షితంగా లేరని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అభిప్రాయపడ్డారు. రెండ్రోజుల కలెక్టివ్ సెక్యూరిటీ ట్రీటీ ఆర్గనైజేషన్ (సీఎస్ టిఓ) శిఖరాగ్ర సమావేశం అనంతరం కజకిస్తాన్ రాజధాని అస్తానాలో గురువారం విలేకరుల సమావేశంలో వ్లాదిమిర్ పుతిన్ ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికా ఎన్నికల ప్రచారం జరిగిన తీరు తనను ఆశ్చర్యపరిచిందని, ట్రంప్‌నకు వ్యతిరేకంగా పోరాడటానికి పదేపదే హత్యా ప్రయత్నాలతో సహా ఉపయోగించిన అనాగరిక పద్ధతులు ఇందుకు ఉదాహరణలు అని అన్నారు. అమెరికా చరిత్రలో వివిధ సంఘటనలు జరిగాయి. నా అభిప్రాయం ప్రకారం, అతను ఇప్పుడు సురక్షితంగా లేడు అని పుతిన్ నొక్కిచెప్పారు. రష్యా అధ్యక్షుడు ట్రంప్‌ను అనుభవజ్ఞుడైన, తెలివైన రాజకీయవేత్త అని కొనియాడారు. అధ్యక్షుడిగా ఎన్నికైనవారు జాగ్రత్తగా ఉంటారని, దీనిని అర్థం చేసుకుంటారని తాను ఆశిస్తున్నానని అన్నారు. జులై 13న పెన్సిల్వేనియాలోని బట్లర్‌లో జరిగిన ప్రచార ర్యాలీలో 150 మీటర్ల దూరం నుంచి పేలిన బుల్లెట్ అతని చెవిని తాకినప్పుడు ట్రంప్ హత్యాయత్నం నుంచి బయటపడ్డారు. సీక్రెట్ సర్వీస్ సదరు షూటర్‌ను హతమార్చింది. తరువాత అతను 20 ఏండ్ల థామస్ క్రూక్స్‌గా గుర్తించబడ్డాడు. అతను సమీపంలోని పిట్స్ బర్గ్ శివారులో నివసిస్తున్నాడు. ట్రంప్‌నకు చెందిన ఫ్లోరిడా గోల్ఫ్ కోర్స్‌లో ఆకస్మిక దాడికి పాల్పడిన తర్వాత ర్యాన్ రౌత్ అనే మరో హంతకుడు సెప్టెంబర్‌లో అరెస్టయ్యాడు. కోర్టు పత్రాలను ఉటంకిస్తూ ట్రంప్, అతని కుటుంబాన్ని చంపేస్తానని రోజువారీ ప్రాతిపదికన పోస్ట్ చేసిన ఫేస్‌బుక్ వీడియోల శ్రేణి ద్వారా బెదిరించిన అరిజోనాకు చెందిన వ్యక్తిని అమెరికా ఫెడరల్ అధికారులు అరెస్టు చేశారని బుధవారం ఏబీసీ న్యూస్ ప్రసారం చేసింది. ట్రంప్ రాజకీయ ప్రత్యర్థులు ఆయన కుటుంబాన్ని, పిల్లలను లక్ష్యంగా చేసుకున్నందుకు తాను మరింత ఆశ్చర్యపోయానని పుతిన్ అన్నారు. పుతిన్ అలాంటి ప్రవర్తనను 'ఏహ్యమైనది' అని పేర్కొన్నాడు. అది అమెరికన్ రాజకీయ వ్యవస్థ క్షీణతను సూచిస్తుందని, క్రిమినల్ గ్యాంగ్స్ కూడా అలాంటి పద్ధతులను ఆశ్రయించవని ఆయన అన్నారు. రష్యాతో ట్రంప్ సంబంధాలలో బైడెన్ పరిపాలన ఇబ్బందులను సృష్టించడానికి ప్రయత్నించటాన్ని తాను తోసిపుచ్చలేనని పుతిన్ అన్నారు. అయినప్పటికీ, మాస్కో రాబోయే ట్రంప్ పరిపాలనతో సహా అమెరికాతో చర్చలకు సిద్ధంగా ఉంది అని పుతిన్ నొక్కిచెప్పారు.

రష్యాతో వెస్ట్ 'ప్రాక్సీవార్'

- బోరిస్ జాన్సన్



రష్యాతో పోరాడేందుకు పశ్చిమ దేశాలు ఉక్రెయిన్‌ను సాధనంగా ఉపయోగిస్తు న్నాయని బ్రిటీష్ మాజీ ప్రధాని బోరిస్ జాన్సన్ అంగీకరించారు. కీవ్‌ను సాయుధం చేయడంలో వెనుకడుగు వేయకూడదని ఆయన గట్టిగా కోరారు. గురువారం నాడు డైలీ టెలిగ్రాఫ్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో.. ఉక్రెయిన్‌కు మద్దతు ఇవ్వడంలో సంకల్పం లేకపోవడాన్ని జాన్సన్ పాశ్చాత్య దేశాలను నిందించారు. సంభావ్య తీవ్రత గురించి ఆందోళనలను పక్కన పెట్టాలని నొక్కి చెప్పారు. "సమస్య తీవ్రతరం కావటం సమస్య కాదు. సమస్యల్లా తగినంత వేగంగా పెరగకపోవడమే. సకాలంలో తగినంత మద్దతు ఇవ్వకపోవటమే అసలు సమస్య అని చెప్పారు. 2023 చివరిలో, 2024 ప్రారంభంలో అమెరికా కాంగ్రెస్‌లో గ్రిడ్‌లాక్ కారణంగా కీవ్‌కు సహాయం అందకుండా నిరోధించబడింది. ఇది ఉక్రెయిన్‌కు ఒక పీడకల అని అన్నారాయన. బ్రిటీష్, ఫ్రెంచ్, అమెరికా దేశాలు తయారు చేసిన సుదూర క్షిపణులను ఉపయోగించి రష్యాలోకి లోతుగా ఉక్రేనియన్ దాడులను ఆమోదించడానికి మొదటి అయిష్టత కూడా ఇదే కోవకు చెందుతుందని జాన్సన్ పేర్కొన్నారు. జర్మనీ ఇప్పటికీ ఇటువంటి చర్య తీసుకోవడానికి సంకోచిస్తుందని ఆయన పేర్కొన్నారు.'ఇది దయనీయంగా ఉంది. దీనిని ఎదుర్కొందాం. మేము ప్రాక్సీ యుద్ధం చేస్తున్నాము. కానీ మా ప్రాక్సీలకు పని చేసే సామర్థ్యాన్ని మేము ఇవ్వడం లేదు. కొన్నేళ్లుగా మేము ఒక చేతిని వెనుక కట్టిపడేసి, ఒకే ఒక చేతితో పోరాడటానికి అనుమతిస్తున్నాము. ఇది క్రూరమైనది"అని జాన్సన్ పేర్కొన్నారు. బ్రిటీష్ మాజీ ప్రధాన మంత్రి ప్రకారం, పశ్చిమ దేశాలు నాటోలో కీవ్ చేరికపై పురోగతి సాధించాలి. రష్యాతో ప్రత్యక్ష వివాదంలోకి రాకుండా ఉక్రెయిన్‌కు వివిధ సైనిక, ఇతర సాధన సంపత్తి మద్దతును అందించాలి. ఎక్కువ డబ్బు పంపాలి. అదనంగా, రష్యా, ఉక్రెయిన్‌తో సహా అంతర్జాతీయ సమాజం, మనం ఎక్కడ ఈ విషయాన్ని ముగించాలనుకుంటున్నామో తెలుసుకోవాలి' అని జాన్సన్ పేర్కొన్నారు. మేము దానిని స్పష్టం చేసేంత వరకు మీరు రష్యన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ను వెనక్కి తగ్గేలా ఒప్పించలేరు అని ఆయన పేర్కొన్నారు. 2022 వసంత కాలంలో ఇస్తాంబుల్‌లో ఉక్రెయిన్ శాంతి చర్చలను ముందుకు సాగకుండా జాన్సన్ చేశారని మాస్కో ఆరోపించింది. అతను కీవ్‌కు పోరాటం కొనసాగించాలని సలహా ఇచ్చారని పేర్కొంది. ఉక్రేనియన్ నాయకుడు వ్లాదిమిర్ జెలెన్స్కీకి సన్నిహిత సిబ్బంది జాన్సన్ పోషించిన ప్రభావవంతమైన పాత్రను అంగీకరించారు.ఉక్రేనియన్ సైన్యాన్ని తగ్గించడం, ప్రాదేశిక నష్టాలను వాస్తవికంగా గుర్తించడం వంటి రష్యా నిబంధనలకు కీవ్ ఎప్పటికీ అంగీకరించలేదని వాదిస్తూ, మాజీ ప్రధాన మంత్రి ఈ ఆరోపణను ఒక పచ్చి అబద్ధం అని ఖండించారు. రష్యాకు వ్యతిరేకంగా ఉక్రెయిన్‌ను ఆయుధంగా ఉపయోగిస్తున్నట్టు మాస్కో పదే పదే ఆరోపించింది. అయితే ఆయుధాల పంపిణీ యుద్ధం ఫలితాన్ని మార్చదని హెచ్చరించింది. విదేశీ-నిర్మిత దీర్ఘ శ్రేణి ఆయుధాలను ఉపయోగించి రష్యాలో లోతైన దాడులను ఆమోదించడం సమస్య తీవ్రతరం అవుతుందని కూడా హెచ్చరించింది. కీవ్ అటువంటి అనేక దాడులు చేసిన తర్వాత, రష్యా తన తాజా ఒరెష్నిక్ మధ్యస్థ-శ్రేణి హైపర్సోనిక్ క్షిపణితో ఉక్రేనియన్ రక్షణ కేంద్రంపై దాడి చేయడం ద్వారా ప్రతీకారం తీర్చుకుంది.

బిజినెస్



తప్పుడు ప్రకటనల్లో రియాల్టీనే టాప్

- బెట్టింగ్ యాడ్స్ ఎక్కువే : ఎస్ఎస్‌సీఐ రిపోర్ట్

ముంబయి : రియల్ ఎస్టేట్, ఆఫ్‌షోర్ బెట్టింగ్ రంగాలలో వినియోగదారులను తప్పుదోవ పట్టించే చట్టవిరుద్ధ ప్రకటనలు భారీగా పెరిగాయని అడ్వర్టైజింగ్ స్టాండర్డ్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎఎస్‌సీఐ) వెల్లడించింది. 2024-25 తొలి అర్ధవార్షిక ఫిర్యాదుల రిపోర్ట్‌ను ఎస్ఎస్‌సీఐ విడుదల చేసింది. ఏప్రిల్-సెప్టెంబర్ 2024 మధ్య కాలంలో మొత్తంగా 4016 ఫిర్యాదులను సమీక్షించినట్టు తెలిపింది. ఉల్లంఘనలకు పాల్పడిన మొత్తం ప్రకటనల్లో రియల్టీ 34 శాతం, చట్టవిరుద్ధమైన బెట్టింగ్ 29 శాతం, ఆరోగ్య సంరక్షణ 8 శాతం, వ్యక్తిగత సంరక్షణ 7 శాతం, ఆహారం, పానీయాలు 6 శాతం చొప్పున వాటాలు కలిగి ఉన్నాయని తెలిపింది. 3031 ప్రకటనలకు కొంత సవరణలు అవసరమని గుర్తించినట్టు పేర్కొంది. 2087 ప్రకటనలు చట్టాన్ని ఉల్లంఘించినట్టు గుర్తించామని పేర్కొంది. రియాల్టీకి సంబంధించి 1027 ప్రకటనలు, అక్రమ బెట్టింగ్‌ను ప్రోత్సహించే మరో 890 ప్రకటనల సమాచారాన్ని సమాచార, మంత్రిత్వ శాఖకు పంపించినట్టు వెల్లడించింది.

అమెజాన్ బ్లాక్ ఫ్రైడే ఆఫర్లు

న్యూఢిల్లీ : ప్రముఖ ఈ-కామర్స్ దిగ్గజం అమెజాన్ బ్లాక్ ఫ్రైడే సేల్‌ను ప్రారంభించినట్టు తెలిపింది. నవంబర్ 29 నుంచి డిసెంబర్ 2 వరకు ఆఫర్ల సేల్ ఉంటుందని శుక్రవారం ఆ సంస్థ వెల్లడించింది. నాలుగు రోజుల పాటు సాగే సేల్‌లో స్మార్ట్ ఫోన్లు, టీవీలు, ఇతర గృహోపకరణాలు, ఫ్యాషన్ ఉత్పత్తులపై ఆకర్షణీయ ఆఫర్లు పొందవచ్చని పేర్కొంది. యాక్సిస్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ కార్డులపై 10 శాతం డిస్కౌంట్‌ను ఆఫర్ చేస్తోన్నట్టు తెలిపింది.

తరుగుతున్న విదేశీ మారకం నిల్వలు

ముంబయి : భారత విదేశీ మారకం నిల్వలు తగ్గిపోతున్నాయి. అమెరికా డాలర్‌కు డిమాండ్ పెరగడం.. రూపాయి విలువ పడిపోవడంతో మారకం నిల్వలపై ఒత్తిడి పెరిగింది. నవంబర్ 22తో ముగిసిన వారానికి ఫారెక్స్ నిల్వలు 1.31 బిలియన్ డాలర్లు తరిగి పోయి 656.58 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. ఇంతక్రితం వారంలో ఏకంగా 17.761 బిలియన్ డాలర్లు కరిగిపోయాయి. సెప్టెంబర్‌లో ఆల్‌టైం రికార్డ్ 704.89 బిలియన్లుగా ఉన్న ఫారెక్స్ రిజర్వుల నుంచి 47 బిలియన్లు కరిగిపోయాయి.

డైమ్లర్ నుంచి భారత్ బెంజ్ టార్క్‌షిఫ్ట్ టిప్పర్లు

న్యూఢిల్లీ : డైమ్లర్ ఇండియా కమర్షియల్ వెహికల్స్ (డిఐసివి)కి చెందిన సబ్సిడరీ డైమ్లర్ ట్రక్ ఎజి కొత్తగా భారత్ బెంజ్ హెవీ డ్యూటీ ట్రక్ శ్రేణీలో టార్క్‌షిఫ్ట్ టిప్పర్లను ఆవిష్కరించినట్టు తెలిపింది. ఇవి 12స్పీడ్ ఆటోమేటెడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్ (ఎఎంటి) సామర్థ్యంతో రూపొందించబడ్డాయని పేర్కొంది. గనుల తవ్వకం కోసం భారీ ఆర్డర్ గెలుచుకున్నట్టు తెలిపింది. 3532సిఎం మైనింగ్ టిప్పర్లకు సంబంధించి 80 యూనిట్ల తొలి ఆర్డర్ దక్కినట్లు వెల్లడించింది.

ఏపీలో మరో రూ.9,412 కోట్ల భారం

పబ్లిక్ హియరింగ్ లేకుండానే విద్యుత్ 'సర్దుపోటు' ఉత్తర్వులు విడుదల చేసిన ఎపిఇఆర్‌సి



అమరావతి : మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా విద్యుత్ వినియోగదారులపై డిస్కంలు భారాలపై భారాలు మోపుతున్నాయి. ఇప్పటికే ట్రూఅప్‌తో పాటు రెండు ఫ్యూయల్ అండ్ పవర్ పర్చేజ్ కాస్ట్ అడ్జస్ట్‌మెంట్ (ఎఫ్‌పిపిసిఎ) ఛార్జీలతో నడ్డివిరుస్తున్న విద్యుత్ సంస్థలకు మరో భారాన్ని మోపేందుకు ఎపి విద్యుత్ నియంత్రణ మండలి (ఎపిఇఆర్‌సి) అనుమతి ఇచ్చింది. పబ్లిక్ హియరింగ్ నిర్వహించకుండానే ఎఫ్‌పిపిసిఎ ఛార్జీలను కూడా వసూలు చేసుకోవచ్చని చడిచప్పుడు లేకుండా ఇఆర్‌సి కార్యదర్శి పి కృష్ణ శుక్రవారం ఉత్తర్వులు విడుదల చేశారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి రూ.12,844 కోట్లు ఎఫ్‌పిపిసిఎ కింద వసూలు చేసుకునేందుకు అనుమతినివ్వాలని ఇఆర్‌సికి డిస్కంలు ప్రతిపాదించిన విషయం తెలిసిందే. ఈ ప్రతిపాదనలపై ఈ నెల 19లోపు అభ్యంతరాలు, సలహాలు, సూచనలు పంపాలని ఇఆర్‌సి ఈ నెల 4న బహిరంగ ప్రకటన విడుదల చేసింది. వేల కోట్లకు సంబంధించిన భారంపై కనీసం బహిరంగ విచారణ జరపకుండా రూ.9,412 కోట్లు వసూలు చేసుకునేందుకు అనుమతి ఇచ్చింది. ఇఆర్‌సి అనుమతించిన దానిలో గత ఆర్థిక సంవత్సరం ప్రతినెలా 40 పైసలు చొప్పున రూ.2,868.90 కోట్లు డిస్కంలు వినియోగదారుల నుంచి ఇప్పటికే వసూలు చేశాయి. మిగిలిన రూ.6,543.60 కోట్లను వచ్చే డిసెంబర్ నుంచి 2026 నవంబర్ వరకూ వసూలు చేసుకోవాలని ఎపిఇఆర్‌సి ఉత్తర్వుల్లో పేర్కొంది. ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఎపిఎస్‌పిడిసిఎల్) పరిధిలో యూనిట్‌కు 0.9132 పైసలు, ఆంధ్రప్రదేశ్ మధ్య ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఎపిసిపిడిసిఎల్) పరిధిలో 0.9239 పైసలు, ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఎపిఇపిడిసిఎల్) పరిధిలో 0.9049 పైసలు చొప్పున వినియోగదారుల నుంచి డిస్కంలు వసూ లు చేయనున్నాయి. గడిచిన ఆర్థిక సంవత్సరంలో ఒక నెలకు సంబంధించిన ఎఫ్‌పిపిసిఎ భారాన్ని రెండు నెలల్లో వసూలు చేసుకోమంది.

ఛార్జీల వసూలు ఇలా..

పంపిణీ సంస్థ పేరు	భారం (రూ.కోట్లలో)	రెండేళ్లపాటు వసూలు (నెలకు యూనిట్‌కు)
ఎపిఎస్‌పిడిసిఎల్	4473.21	0.45
ఎపిసిపిడిసిఎల్	1865.70	0.46
ఎపిఇపిడిసిఎల్	3073.59	0.45

నేడు తీరం దాటనున్న ఫెంగల్

తమిళనాడులోని ఏడు జిల్లాలకు హెచ్చరికలు

స్కూళ్లకు సెలవు, పరీక్షల వాయిదా

పలు జిల్లాల్లో రెడ్ అలెర్ట్



చెన్నై : ఫెంగల్ తుపాను శుక్రవారం మధ్యాహ్నం తమిళనాడులోని మమల్లపురం (మహాబలిపురం), కరైకల్ (పుదుచ్చేరి) మధ్య తీరం దాటనుందని చెన్నైలో ప్రాంతీయ వాతావరణ కేంద్రం అంచనా వేసింది. ఈ ప్రభావంతో తమిళనాడులోని ఏడు తీర ప్రాంతా జిల్లాల్లో శక్రవారం సాయంత్రం చెన్నయ్ తదితర ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిశాయి. శనివారం సాయంత్రం వరకూ అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని, తుపాను తీరం దాటే సమయంలో గంటకు 70 -80 కి.మీ వేగంతో గాలులు వీచే అవకాశముందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. కొన్ని డెల్టా, ఉత్తర కోస్తా జిల్లాలో 24.4 సెంమీలకు పైన అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని రెడ్ ఎలర్ట్ జారీ చేసింది. శుక్రవారం మధ్యాహ్నం విడుదల చేసిన సమాచారం ప్రకారం ఆ సమయానికి ఫెంగల్ తుపాను బంగాళాఖాతంలో చెన్నైకు 480 కిమీ, నాగపట్నానికి 310 కిమీ దూరంలోనూ ఉన్నట్లు తెలిపింది. ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి తీరాలపై కదులుతున్నట్లు తెలిపింది. శనివారం మధ్యాహ్నానికి తీరం దాటుందని, తమిళనాడులోని ఏడు జిల్లాలు పుదుచ్చేరిలోనూ భారీ లేదా కుండపోత వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. వాతావరణ కేంద్రం హెచ్చరికలతో తమిళనాడు ప్రభుత్వం ప్రజలకు హెచ్చరికలు జారీ చేసింది.

గురుకులాల ఘటనపై రాజకీయ రాద్ధాంతమా?

బీఆర్ఎస్‌పై చనగాని దయాకర్ ఫైర్


నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్



పదేండ్లు అధికారంలో ఉండి ఒక్కరోజైన గురుకులాలను సందర్శించారా? వారి సమస్యల పరిష్కారం ఎప్పుడైనా ఆలోచించారా? అని టీపీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్ బీఆర్ఎస్ నేతలను ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం గురుకులాలు ఎదుర్కొంటున్న సమస్యల ప్రక్షాళన కోసం ఎన్నో సంస్కరణలు చేపడుతుంటే, బీఆర్ఎస్ నేతలు తట్టుకోలేక రాజకీయ రాద్ధాంతం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. గురుకుల విద్యార్థులకు కాస్మోటిక్, మెస్ ఛార్జీలు పెంచడంతో విద్యార్థుల తల్లిదండ్రులు సీఎం రేవంత్‌రెడ్డిని ఎంతో కొనియాడుతున్నారని గుర్తు చేశారు. దాన్ని బీఆర్ఎస్ నేతలు తట్టుకోలేకపోతున్నారని చెప్పారు. ఆరు లక్షల మంది విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం తమ ప్రభుత్వం బాటలు వేస్తున్నదని చెప్పారు. విద్యా, ఉద్యోగ అవకాశాలు పెంపుదల కోసం నిరంతరం వ రి శ్ర మి స్తు న్న ద ని చెప్పారు. బీఆర్ఎస్ పాలనలో 36 మంది గురుకుల విద్యార్థులు పాముకాట్లకు గురై మరణించినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గురుకులాల్లో జేజేలు కొట్టించుకునేందుకు తాపత్రాయ పడుతున్నారని ఎద్దేవా చేశారు. విద్యార్థుల కోసం ప్రభుత్వం నాణ్యామైన భోజనం పెట్టేందుకు కృషి చేస్తున్నదని చెప్పారు. పేద బిడ్డలపై బీఆర్ఎస్ నేతలు రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. ప్రజా సంక్షేమమే పరమావధిగా పని చేస్తున్న ప్రభుత్వంపై అవాక్కులు, చవాకులు పేలితే తీవ్ర ప్రతిఘటన తప్పదని ఆయన హెచ్చరించారు.

వచ్చే నెల 9న ప్రజాభవన్ ముట్టడి

జీఎంపీఎస్ పిలుపు



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రెండు లక్షల నగదు బదిలీ ద్వారా రెండోవిడుత గొర్రెల పంపిణీ చేస్తామంటూ రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చి మోసం చేస్తున్నదనీ, అందుకు నిరసనగా వచ్చే నెల 9న 'ప్రజాభవన్ ముట్టడి' కార్యక్రమాన్ని నిర్వహించాలని గొర్రెలు మేకల పెంపకందార్ల సంఘం (జీఎంపీఎస్) పిలుపునిచ్చింది. శుక్రవారం హైదరాబాద్‌లో జీఎంపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు కిల్లె గోపాల్ అధ్యక్షతన జరిగిన రాష్ట్ర ఆఫీస్ బేరర్ల సమావేశంలో ప్రధాన కార్యదర్శి ఉడుత రవీందర్ మాట్లాడుతూ గొల్ల కురుమల పట్ల గత బీఆర్ఎస్ ప్రభుత్వం వ్యవహరించినట్టే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా నెరవేర్చడం లేదని విమర్శించారు. పథకంలో భాగంగా 80 వేల మంది మూడేండ్ల క్రితం లబ్దిదారుల వాటా కింద ఒక్కొక్కరు రూ.43,750 చొప్పున డీడీలు తీశారని తెలిపారు. మూడేండ్లుగా డీడీలు దగ్గర పెట్టుకుని అవినీతి సాకుతో నేటి ప్రభుత్వం వారికి గొర్రెలివ్వకుండా డీడీలను వాపస్ ఇవ్వడం విడ్డూరంగా ఉందని చెప్పారు. అప్పులు చేసి వడ్డీలు కట్టుకుంటూ ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రెండేండ్ల నుంచి గొర్రెలకు కనీసం నట్టల మందులు కూడా ఇవ్వడంలేదని చెప్పారు. పశువైద్యశాలల్లో ఎలాంటి మందులు అందుబాటులో ఉండటంలేదన్నారు. గొర్రెల దొంగతనాలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతీరోజు కుక్కల దాడులు, రకరకాల ప్రమాదాల్లో వందలాది గొర్రెలు చనిపోతున్నా పట్టించుకునే నాధుడే లేడని చెప్పారు. గొర్రెల కాపరులపై రాష్ట్ర వ్యాప్తంగా ఫారెస్టు అధికారుల దాడులు పెరుగుతున్నాయని చెప్పారు. రైతు బీమా ఉందనే కారణం చూపి ప్రమాదవశాత్తు మరణిస్తున్న గొర్రెల కాపరులకు ఎక్స్‌గ్రేషియో ఇవ్వడంలేదన్నారు. మహబూబ్‌నగర్‌లో ఉన్న దక్కని జాతి గొర్రెల పరిశోధన కేంద్రానికి చెందిన భూములను ఇతర ప్రభుత్వ సంస్థలకు కేటాయించడాన్ని ఆయన తప్పుపట్టారు. నేటికీ ప్రభుత్వానికి గొల్లకురుమల సంక్షేమం పట్ల ఒక స్పష్టమైన విధానం లేదని చెప్పారు. ఇప్పటికీ పశుసంవర్ధక శాఖకు ప్రత్యేక మంత్రి లేరనీ, సీఎం దగ్గరే ఆ శాఖ ఉండటంతో ఎవరని కలిసే అవకాశం ఇవ్వటం లేదన్నారు. శాఖకు శాశ్వత డైరెక్టర్‌ను, ఇతర అధికారులను నియమించడంలేదన్నారు. సమస్యలను ఎవరికి మొర పెట్టుకోవాలో అర్థం కాని స్థితి ఏర్పడిందన్నారు. సమావేశంలో రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ కాడబోయిన లింగయ్య, మద్దెపురం రాజు, అమీర్‌పేట్ మల్లేష్, తుషాకుల లింగయ్య, ఆలేటి యాదగిరి, కాల్వ సురేష్, పరికి మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఏఎస్‌సీఐ కింద రామప్ప, సోమశిల పర్యాటక సర్క్యూట్ల అభివృద్ధి

రూ.142 కోట్ల విడుదలకు కేంద్రం ఆమోదం : కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్



భారత పర్యాటక రంగానికి ఊతమిచ్చేలా కేంద్ర ప్రభుత్వం స్పెషల్ అసిస్టెన్స్ టూ స్టేట్స్/యూనియన్ టెరిటరీస్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్(ఎస్ఏఎస్‌సీఐ) పథకం కింద రూ.142 కోట్లతో రామప్ప, సోమశిల పర్యాటక సర్క్యూట్లను అభివృద్ధి చేయనున్నట్టు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఆ రెండు పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రధాని మోడీ, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ఆమోదం తెలపడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ ప్రమాణాలతో పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయడంలో భాగంగా 23 రాష్ట్రాల్లోని 40 ప్రాజెక్టులకు ఆమోదం లభించిందనీ, రూ.3,295.76 కోట్ల విలువైన ఆ ప్రాజెక్టులకు 50 సంవత్సరాల కాలవ్యవధితో వడ్డీరహిత రుణాలు అందిస్తామని తెలిపారు. సుస్థిరమైన పర్యాటకంతో ఉపాధి సృష్టి జరుగుతుందని పేర్కొన్నారు. అందులో భాగంగా సుస్థిర పర్యాటక సర్క్యూట్ కింద రామప్ప ప్రాంతాన్ని రూ.74 కోట్లతో అభివృద్ధి చేయనున్నట్టు తెలిపారు. వెల్‌నెస్, స్పిర్చ్యువల్ రిట్రీట్ నల్లమల కింద రూ.68 కోట్లతో సోమశిల ప్రాంతాన్ని అభివృద్ధి చేయనున్నట్టు ప్రకటించారు. సందర్శకులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వ, ప్రయివేటు భాగస్వామ్యాన్ని ప్రోత్సహిసామని తెలిపారు. ఇప్పటికే స్వదేశ్ దర్శన్ కింద చేపట్టిన పర్యాటక అభివృద్ధి పనుల గురించి వివరించారు. ప్రసాద్ పథకం కింద రూ.42 కోట్లతో భద్రాచలం రామాలయం, రూ.37 కోట్లతో ఆలంపూర్ జోగులాంబ ఆలయం, రూ.4.5 కోట్లతో బల్కంపేట ఎల్లమ్మ ఆలయాల అభివృద్ధి నిధులు విడుదల చేశామని పేర్కొన్నారు. స్వదేశ్ దర్శన్ 2.0 పథకం కింద రూ.57 కోట్లతో భువనగిరి కోటను, రూ.38 కోట్లతో అనంతగిరి ఎకో టూరిజం ప్రాజెక్టులను, ఛాలెంజ్ బేస్డ్ డెస్టినేషన్ డెవలప్మెంట్ పథకం కింద రూ.25 కోట్లతో నల్లగొండ కల్చర్, హెరిటేజ్ ప్రాజెక్టు, రూ.10 కోట్లతో కామారెడ్డి (కల్కి చెరువు) ఎకో టూరిజం ప్రాజెక్టులను తెలంగాణకు మంజూరు చేశామని ప్రకటించారు. తెలంగాణలో పర్యాటక రంగం అభివృద్ధికి తమ ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు.

317 జీవో బాధితులకు మోక్షం!

- దస్త్రంపై సీఎం రేవంత్‌రెడ్డి సంతకం
- నేడో, రేపో ఉత్తర్వులు విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న 317 జీవో బాధితులకు మోక్షం లభించనుంది. 317 జీవో బాధితుల సమస్యలను పరిష్కరిస్తూ రూపొందించిన దస్త్రంపై మ్యుమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం సంతకం చేసినట్టు విశ్వసనీయంగా తెలిసింది. దీంతో ఒకటి, రెండు రోజుల్లో ఉత్తర్వులు విడుదలయ్యే అవకాశమున్నది. 317 జీవో బాధితుల సమస్యపై రాష్ట్ర ప్రభుత్వం మంత్రి దామోదర రాజనర్సింహ చైర్మెన్‌గా మంత్రులు పొన్నం ప్రభాకర్, డి శ్రీధర్‌బాబులతో మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించింది. ఆ కమిటీ అధికారులు, ఉదోగ్య, ఉపాధ్యాయ సంఘాలతో చర్చించింది. బాధిత ఉద్యోగుల నుంచి దరఖాస్తులను స్వీకరించింది. పలు అంశాలపై చర్చించి గతనెల 20న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మంత్రివర్గ ఉపసంఘం తుది నివేదికను సమర్పించింది. స్పౌజ్, పరస్పర (మ్యూచువల్), ఆరోగ్య సమస్యలున్న 317 జీవో బాధితుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వనున్నట్టు తెలిసింది. వచ్చేనెల మొదటి వారంలో స్పౌజ్, పరస్పర, ఆరోగ్య సమస్యలున్న బాధిత ఉద్యోగ, ఉపాధ్యాయులు వారు కోరుకున్న స్థానాలకు బదిలీ అయ్యే అవకాశమున్నది. ఈ దిశగా ప్రభుత్వం ఆలోచన చేస్తున్నది. అయితే 317 జీవో ద్వారా స్థానికత కోల్పోయిన ఉద్యోగులకు సంబంధించి తర్వాత నిర్ణయం తీసుకునే అవకాశమున్నది.

లగచర్ల భూసేకరణ నోటిఫికేషన్ రద్దు చేయడం పట్ల తెలంగాణ రైతు సంఘం హర్షం

- రైతు సంఘం, ప్రజాసంఘాల, భూనిర్వాసితుల పోరాట ఫలితం

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రైతు సంఘాలు, ప్రజా సంఘాలు, భూ నిర్వాసితుల పోరాట ఫలితంగా లగచర్ల ఫార్మా కంపెనీ భూసేకరణ నోటిఫికేషనను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయడం పట్ల తెలంగాణ రైతు సంఘం హర్షం ప్రకటించింది. లగచర్ల, హకీంపేట్, రోటి బండ తండా, పులిచెర్ల తండాలో ప్రభుత్వం ఫార్మా కంపెనీ ఏర్పాటుకు 1374 ఎకరాల భూసేకరణ చేయాలంటూ ప్రభుత్వం భావించిందని పేర్కొంది. శుక్రవారం ఆ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పోతినేని సుదర్శన్‌రావు, టి. సాగర్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఫార్మా కంపెనీలకు భూసేకరణ నిర్ణయానికి వ్యతిరేకంగా రైతాంగానికి మద్దతుగా రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కొడంగల్‌లో 500 మంది రైతులతో భూసదస్సు నిర్వహించి రైతులను సంఘటితం చేసిందని తెలిపారు. పోలేపల్లి నుంచి హకీంపేట వరకు పాదయాత్ర, దీక్షలు, గ్రామాల్లో సభలు, సమావేశాలు నిర్వహించి రైతులకు రైతు కుటుంబాలకు భరోసా కల్పించామని గుర్తు చేశారు. అనేక రూపాల్లో పోరాటాలు నిర్వహించామని తెలిపారు. ఈనెల 11 జరిగిన లగచర్ల ఘటన అనంతరం రైతు సంఘం రాష్ట్ర నాయకులు గ్రామానికి సందర్శించి ఆ కుటుంబాలను పరామర్శించడంతోపాటు భరోసా కల్పించిందని తెలిపారు. గ్రామాల్లో ఉన్నటువంటి వాస్తవ పరిస్థితులు ఫార్మా కంపెనీకి రైతులు భూములు ఇవ్వడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారంటూ సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని వివరించారు. వామపక్షాల రాష్ట్ర నాయకత్వం కృషి చేసిన ఫలితంగా ఫార్మా భూసేకరణ నోటిఫికేషన్లు రద్దు చేయడం జరిగిందని పేర్కొన్నారు. తమ సమస్యల పరిష్కారం కోసం రైతులు, ప్రజలు సంఘటితంగా పోరాడాలని వారు పిలుపునిచ్చారు.

పాలిటెక్నిక్ లెక్చరర్ అభ్యర్థులకు నేడు ధ్రువపత్రాల పరిశీలన

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని సాంకేతిక విద్యాశాఖ పరిధిలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీల్లో లెక్చరర్‌కు సంబంధించి ప్యాకేజింగ్ టెక్నాలజీ పోస్టుకు తాత్కాలింగా ఎంపికైన అభ్యర్థులకు రెండో విడత ధ్రువపత్రాల పరిశీలన శనివారం ఉదయం 10.30 గంటలకు హైదరాబాద్‌లోని నాంపల్లి టీజీపీఎస్సీ కార్యాలయంలో జరగనుంది. ఈ మేరకు టీజీపీఎస్సీ కార్యదర్శి నవీన్ నికోలస్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వచ్చేనెల ఒకటిన కూడా ధ్రువపత్రాల పరిశీలన చేపడతామని తెలిపారు. శనివారం వెబ్‌ఆప్షన్ల నమోదు లింక్‌ను ఇస్తామని పేర్కొన్నారు. ఇతర వివరాల కోసం ఞఞఞ.ంజూంఎ.స్త్రశీఙ.ఱఅ వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు. పాలిటెక్నిక్ కాలేజీల్లో 247 లెక్చరర్ పోస్టుల భర్తీకి 2022, డిసెంబర్ ఏడో తేదీన టీజీపీఎస్సీ నోటిఫికేషన్‌ను జారీ చేసిన విషయం తెలిసిందే.

రూ. 5వేలు జరిమానా

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తప్పుడు సర్టిఫికెట్‌తో ఉత్తర్వులు పొందిన విషయాన్ని చెప్పకుండా తనకు జీతాలు చెల్లించడం లేదంటూ సూర్యాపేట జిల్లాకు చెందిన షేక్ జానీమియాకు హైకోర్టు రూ.5 వేలు జరిమానా విధించింది. సీఎం రిలీఫ్ ఫండ్‌కు చెల్లించాలని సూచించింది. చిలుకూరు పీఎస్‌లో స్వీపర్‌గా 1991 నుంచి పని చేస్తున్నప్పటికీ జీతం చెల్లించడం లేదన్న పిటిషన్‌లో గతంలో హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. అయినా జీతం చెల్లించడం లేదంటూ కోర్టు ధిక్కరణ పిటిషన్‌ను విచారించిన హైకోర్టుకు ప్రభుత్వం, పిటిషనర్ వాస్తవాలు చెప్పలేదని ఆధారాలను చూపింది. దీంతో రూ.5 వేల జరిమానాను విధించింది.

గ్రామస్థాయి నాయకుల కృషితోనే కాంగ్రెస్‌కు విజయం : మహేష్‌కుమార్‌గౌడ్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

గ్రామ స్థాయి నాయకుల కృషి ఫలితంగానే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించిందని టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ చెప్పారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో నిర్వహించిన పంచాయతీ రాజ్ సంఘటన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. అనుబంధ సంఘాల చైర్మెన్లలో చాలా మందికి కార్పొరేషన్ పదవులు వచ్చాయన్నారు. 73, 74 రాజ్యాంగ సవరణతోనే గ్రామాలకు హక్కులు వచ్చాయన్నారు. దీంతో పంచాయతీలకు గౌరవం పెరిగిందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పంచాయతీలను నిర్లక్ష్యం చేసిందదన్నారు. బిల్లులు ఇవ్వకపోవడంతో సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రజావాణికి 416 దరఖాస్తులు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణిలో మొత్తం 416 దరఖాస్తులు అందాయి. మైనార్టీ వెల్ఫేర్ శాఖకు 158, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు 73, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 60, విద్యుత్ శాఖ కు 53, హెూం శాఖకు 17, ప్రవాసి ప్రజావాణికి 02, ఇతర శాఖలకు 53 దరఖాస్తులు అందినట్టు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్.చిన్నారెడ్డి దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్‌కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

ఎలక్ట్రానిక్ వేస్టేజ్‌తో సమస్తం కలుషితం

డాక్టర్ భక్తియార్ చౌదరి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎలక్ట్రానిక్ వేస్టేజ్‌తో భూమి, సముద్రాలూ, నదులు, చెరువులు అన్ని కలుషితమవుతున్నాయని డాక్టర్ భక్తియార్ చౌదరి ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం హైదరాబాద్ గచ్చిబౌలిలోని స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాలో ఇన్నోవేషన్స్ ఇన్ ఇంజనీరింగ్ టెక్నాలజీ అనే అంశంపై జరుగుతున్న అంతర్జాతీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఇలాగే కొనసాగితే భూమిపై పండించే ఆహార పదార్థాలు ఏమి ఉండబోవని హెచ్చరించారు. చెట్లను పెంచితేనే భూతాపం నుంచి రక్షిస్తాయని తెలిపారు. సమావేశంలో తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ సుశీల్ కుమార్, కాలేజ్ డైరెక్టర్ డాక్టర్ రామేశ్వర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

53 డీఏవో పోస్టులకు అభ్యర్థుల ఎంపిక

టీజీపీఎస్సీ కార్యదర్శి నవీన్ నికోలస్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్ (డీఏవో) గ్రేడ్-2 పోస్టులకు 53 మంది అభ్యర్థులను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ఎంపిక చేసింది. ఈ మేరకు టీజీపీఎస్సీ కార్యదర్శి నవీన్ నికోలస్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. మల్టీ జోన్ల వారీగా ఎంపికైన అభ్యర్థుల వివరాలను ఞఞఞ.ంజూంఎ.స్త్రశీఙ.ఱఅ వెబ్‌సైట్‌లో పొందుపర్చామని వివరించారు. 53 డీఏవో పోస్టుల భర్తీకి 2022, ఆగస్టు నాలుగో తేదీన టీజీపీఎస్సీ నోటిఫికేషన్‌ను జారీ చేసిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 1,06,253 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారని పేర్కొన్నారు. రాతపరీక్షలు, ధ్రువపత్రాల పరిశీలన పూర్తయ్యాక 53 డీఏవో పోస్టులకు అభ్యర్థులను ఎంపిక చేశామని వివరించారు.

జేఎల్ అభ్యర్థులకు నేడు ధ్రువపత్రాల పరిశీలన

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ఇంటర్ విద్యాశాఖ కమిషనరేట్ పరిధిలో 1,392 జూనియర్ లెక్చరర్ (జేఎల్) పోస్టులకు సంబంధించి హిందీ సబ్జెక్టుకు ఎంపికైన అభ్యర్థులకు నాలుగో విడత ధ్రువపత్రాల పరిశీలన శనివారం ఉదయం 10.30 గంటలకు హైదరాబాద్‌లోని నాంపల్లి టీజీపీఎస్సీ కార్యాలయంలో జరగనుంది. ఈ మేరకు టీజీపీఎస్సీ కార్యదర్శి నవీన్ నికోలస్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వచ్చేనెల ఒకటిన కూడా ధ్రువపత్రాల పరిశీలన చేపడతామని తెలిపారు. శనివారం వెబ్‌ఆప్షన్ల నమోదు లింక్‌ను ఇస్తామని పేర్కొన్నారు. ఇతర వివరాల కోసం www.tspsc.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

డిసెంబర్ 4న పెద్దపల్లిలో సీఎం సభ

- ఏర్పాట్లపై మంత్రి శ్రీధర్ బాబు ఉన్నతస్థాయి సమీక్ష

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పెద్దపల్లిలో డిసెంబర్ 4న నిర్వహించే యువ శక్తి సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరై దాదాపు 9,000 మందికి ఉద్యోగ నియామక పత్రాలను అందజేస్తారని రాష్ట్ర పరిశ్రమలు,ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. ఆ సభ ఏర్పాట్లపై శుక్రవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ఆయన ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో యువత కై ప్రత్యేకంగా నిర్వహిస్తున్న ఈ సభలో ఇటీవల గ్రూప్ 4లో ఎంపికైన 8,143 మందికి, 442 సివిల్ అసిస్టెంట్ సర్జన్లు, సింగరేణిలో ఉద్యోగాలు పొందిన వారికి రాష్ట్ర ముఖ్యమంత్రి నియామక పత్రాలను అందచేస్తారని వివరించారు. ఈ సభలోనే స్కిల్ యూనివర్సిటీలో భాగస్వామ్యమయ్యే 7 ఏజెన్సీలతో ఒప్పంద పత్రాలను సంతకాలు చేస్తారనీ, డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ప్రారంభోత్సవం, సీఎం కప్ ప్రారంభంతో పాటు వందలాది కోట్ల రూపాయల విలువైన అనేక కార్యక్రమాలను ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని వెల్లడించారు. వివిధ రంగాల్లో ఉన్న ఉద్యోగ అవకాశాలను తెలియచేసే దాదాపు 40 స్టాళ్లను ఈ సభా వేదిక వద్ద ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. పెద్దపల్లి సభకు విస్తృత ఏర్పాట్లను చేయాలని అధికారులను మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

అనుదినం... జనస్వరం PRAJASAKTI Regd.No. 15795/68

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

ప్రత్యేక సంచిక



అవినీతి కిలాడీలు రక్షణలో పాలకులు



ఎంత ముందుచూపో!



ఎంతైనా అదానిలకు ముందు చూపు ఎక్కువే! అందుకే అవినీతిపై వాటాదారులను ముందుగానే హెచ్చరించారు. 'మేము ప్రభుత్వంలోని అధికారులకు, రాజకీయ నాయకులకు చట్ట వ్యతిరేక చెల్లింపులకు వ్యతిరేకం. ఎటువంటి అవినీతిని, లంచాలను ప్రోత్సహించం. మా ఉద్యోగులకు అదే విషయాన్ని చెబుతాం. మేం ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా మా ఉద్యోగులు అటువంటి చర్యలకు పాల్పడే అవకాశం ఉంది. అలాంటి పరిస్థితుల్లో అవినీతి వ్యతిరేక చట్టాలు ప్రభావం చూపుతాయి. అదే జరిగితే, సంస్థపై పెనాల్టీలు విధించడంతో పాటు, అనేక ఆర్థిక, ఆర్థికేతర చర్యలు తీసుకునే అవకాశం ఉంది' అని అదాని గ్రీన్ సంస్థ ఆఫర్ లెటర్లో వినియోగదారులను హెచ్చరించినట్లు దర్యాప్తు అధికారులు తెలిపారు.

అదానీ అవినీతి పాలకుల మూగనోము

బి. తులసీదాస్

అదాని గ్రూపు సంస్థలు ఉత్పత్తి చేసే సౌర విద్యుత్తును దేశంలోని వివిధ విద్యుత్ పంపిణీ సంస్థలు కొనుగోలు చేయడానికి ఆయా రాష్ట్ర ప్రభుత్వ పెద్దలకు అదాని గ్రూపు భారీగా ముడుపులు చెల్లించిందని అమెరికా కోర్టులో కేసు నమోదు కావడం పెను సంచలనం కలిగించింది. ముడుపుల మొత్తం రూ. 2,029 కోట్లు కాగా అందులో అప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పెద్దకు రూ.1,750 కోట్లు ముట్టజెప్పారన్నది ప్రధాన అభియోగం. దీంతో గౌతం అదాని ఒక అంతర్జాతీయ మోసగాడని మరోసారి రుజువయింది.

మోడీ సర్కారు వింత వాదన

ఈ కుంభకోణంతో కేంద్రానికి సంబంధం లేదనీ ఆ ఐదు రాష్ట్రాలదేననీ కేంద్ర ప్రభుత్వమూ, బిజెపి పెద్దలూ అంటున్నారు. కానీ ఈ పాపాల పుట్ట కేంద్రం నుండి పుట్టిందే కదా! దేశంలోని విద్యుత్ పంపిణీ సంస్థలు తాము వినియోగించే మొత్తం విద్యుత్తులో కనీసం 10 శాతాన్ని కేంద్రీకృత సౌర విద్యుత్ ప్లాంట్ల నుంచి కొనుగోలు చేయాల్సిందేనని, (రెన్యువబుల్ ఎనర్జీ పర్చేజ్ ఆబ్లిగేషన్(ఆర్‌పిపిఓ)) కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ ఆదేశించిన మాట నిజం కాదా? కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోనే ఏర్పడిన సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఇసిఐ–సెకి)యే కదా ఈ ఒప్పందాలు చేసింది. కార్పొరేట్ల నుంచి విద్యుత్తును ఎక్కువ ఖరీదుకు కొనుగోలు చేసి బలవంతంగా రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థలకు అంటగట్టే బ్రోకర్ గా సెకి తయారైంది. ఇందుకోసం యూనిట్‌కు ఏడు పైసల కమిషన్ కూడా తీసుకుంటామని ఈ ఒప్పందాల్లో సైతం పేర్కొంది కూడా! ఆర్‌పిపిఓ ను కండిషన్‌గా చూపి, ఇతర ఆశలు పెట్టి సెకి రాష్ట్రాల డిస్కంలతో ఒప్పందాలు చేసుకుంటోంది. కనుక ఈ ఒప్పందాలకు మూల కారకులు కేంద్ర పాలకులేనన్నది నిర్వివాదాంశం. అదాని అవినీతికి ప్రధాన రక్షకులు వారే!

వైసిపి బుకాయింపులు

మేం కేంద్ర ప్రభుత్వ సంస్థయైన సెకితో ఒప్పందం చేసుకున్నాం తప్ప అదానితో కాదన్న వైసిపి అధినేత, మాజీ సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాట వాదనకు నిలబడేది కాదు, వాస్తవ విరుద్ధమైనది కూడా! రాష్ట్ర ప్రభుత్వ రంగంలోని మూడు డిస్కంల సిఎండిలు చేసుకున్న ఒప్పందంలో విద్యుత్ సరఫరా అదాని గ్రీన్ నుండి జరుగుతుందనీ, కమిషన్‌గా సెకి కి యూనిట్‌కు ఏడు పైసలు చెల్లిస్తామనీ సంతకాలు చేశారు కదా! ఇక ఒప్పందం అదానితో కాదంటూ బుకాయిస్తే ఎలా? జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం సౌర విద్యుత్ ఒప్పందమేగాక అదానికి అనేక రూపాల్లో ఈ రాష్ట్ర సంపదను హారతి పళ్లెంలో పెట్టి అప్పగించిన మాట వాస్తవం కాదా? విశాఖపట్నం మధురవాడలో డేటా సెంటర్ పేరిట రూ. వేల కోట్ల విలువ చేసే 270 ఎకరాల ప్రభుత్వ భూమిని అప్పగించారు. గంగవరం పోర్టు యజమాని డివిఎస్ రాజు కుటుంబాన్ని ఇడి, సిబిఐ ద్వారా బెదిరించి అదాని గుంజుకున్నారు. ఆ తరువాత రాష్ట్ర ప్రభుత్వానికున్న 10.4 శాతం వాటాను జగన్ సర్కారు అదానికే కారుచౌకగా అప్పగించింది. శ్రీకాకుళం జిల్లాలో కొత్తగా నిర్మిస్తున్న మూలపాడు పోర్టు కూడా అదే అదాని గ్రూపునకు కట్టబెట్టారు. ఐదు జిల్లాల్లో 6,200 మెగావాట్ల పంప్డ్ స్టోరేజి పవర్ ప్రాజెక్టులను ఎలాంటి టెండర్లూ లేకుండానే కట్టబెట్టారు. అంతకుమించి ఏజెన్సీ (ఐదవ షెడ్యూల్ ప్రాంతం)లో రాజ్యాంగాన్ని, పీసా చట్టాన్ని సైతం ఉల్లంఘించి అదానీకి ఇచ్చేశారు కదా! ఇన్ని చేసి మళ్లీ బుకాయింపులా?

చంద్రబాబు మౌనం వెనుక...!

ప్రతిపక్షంలో ఉండగా సెకి ఒప్పందంపై విమర్శలు చేసిన టిడిపి నాయకులు ఇప్పుడు నోరెత్తడం లేదు. ఒప్పందంలో రూ.2029 కోట్ల అవినీతి ఉందని, అందులో రూ.1757 కోట్లు జగన్‌కు అందినట్లు అమెరికా న్యాయ విభాగం తేల్చిన నేపథ్యంలో ఒప్పందంలో ఏముందో వివరించే పత్రాలను బయటపెట్టాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది. రూ.1.99 పైసలకు వచ్చే విద్యుత్‌ను రూ.2.49 పైసలకు గత ప్రభుత్వం ఎందుకు కొన్నదో బయటపెట్టాలి. రాష్ట్ర ప్రభుత్వం ఆ పనిచేయకపోతే ఈ విషయంలో జగన్ మోహన్ రెడ్డిని సమర్థించినట్లే భావించాల్సి ఉంటుంది. చంద్రబాబు, జగన్ విధానాలు ఒక్కటేననీ, ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు వచ్చారు తప్ప, రాష్ట్రంలో ఇంకేమీ మారలేదని ఎవరైనా అంటే కాదనలేము కదా! పాత విధానాలే అమలవుతున్నాయని, అదానీతో జగన్ చేసుకున్న ఒప్పందాలను చంద్రబాబు కొనసాగిస్తున్నారని జనం భావించక తప్పదు. అలాగే, మోడీ, జగన్ ఇద్దరూ మంచి స్నేహితులు కనుక కేంద్రంలోనూ దీనిపై చర్చ లేదు. కేంద్రంలో భాగస్వామిగా ఉన్న టిడిపి కూడా ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఈ కుంభకోణం గురించి కానీ అదాని పేరు కానీ ప్రస్తావించేందుకు కూడా సాహసించ లేదు. చంద్రబాబు, పవన్‌కల్యాణ్ మౌనం వీడి జగన్‌పై చర్య తీసుకోవాలన్నది జన వాక్యం.

సెకి తో డిస్కంలు ఒప్పందం చేసుకోవడాన్ని సిపిఎం, ఇతర వామపక్ష పార్టీలు వ్యతిరేకించాయి. రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి ఎదుట పబ్లిక్ హియరింగ్‌లలో ఆయా సందర్భాల్లో లేవనెత్తారు. అయితే, ఈఆర్‌సి యథావిధిగా బుల్డోజ్ చేసింది.

ప్రజలపై భారాలు

సోలార్ విద్యుత్ యూనిట్ రూ.1.99 కి టెండర్లు పడిన రోజుల్లో సెకితో రూ.2.49 కి కొంటామని ఒప్పందం చేసుకున్నారు. దానికి తోడు అంతర్రాష్ట్ర రవాణా (ఐఎస్‌టిఎస్) చార్జీల పేరిట యూనిట్‌కు రూ.1.70 అదనం. 25 ఏళ్లపాటు రాష్ట్ర ప్రజలు లక్ష కోట్ల రూపాయలు చెల్లించాల్సి వుంటుంది. ఇది మోయలేని భారమే! రాష్ట్రంలో ఇటీవల తీసుకొచ్చిన ప్రీ పెయిడ్ స్మార్ట్ మీటర్లు కూడా అదాని కంపెనీవే! ఇప్పుడున్న మీటర్లు కచ్చితంగా పని చేస్తున్నాగాని మీటర్ మార్చాల్సిందే! దాని విలువ 13 నుండి 18 వేల రూపాయలు ఏడు నుండి తొమ్మిదేళ్లలో నెలనెలా వినియోగదారులే చెల్లించాలి. మోడీ సర్కారు తెచ్చిన ఆర్‌పిపిఓ పర్యవసానంగా రాష్ట్రంలో విద్యుత్ సంస్థలు కచ్చితంగా వినియోగించాలనే (మస్ట్ రన్) కేటగిరీ కింద సెకీతో ఒప్పందాలు చేసుకున్నాయి. రాష్ట్రప్రభుత్వం జెన్‌కో ఆధ్వర్యంలో వేలాది కోట్ల రూపాయలు వెచ్చించి నెలకొల్పిన థర్మల్ ప్లాంట్ల పూర్తి సామర్థ్యాన్ని వినియోగించుకోకుండా, ప్రైవేటు కంపెనీల సోలార్ తప్పనిసరిగా వినియోగించుకోవలసిన కేటగిరీ కింద ఒప్పందం చేసుకోవడం ప్రభుత్వ రంగాన్ని దెబ్బతీయడానికే! ఈ ఒప్పందాల పర్యవసానంగా విద్యుత్ కొనుగోలు ఖర్చు పెరిగింది. ఇలాంటి నిర్ణయాలమూలంగా విధిస్తున్న ఎఫ్‌పిపిసిఎ చార్జీలను వ్యతిరేకించాల్సిందే. గతంలో కొన్న విద్యుత్‌కు ఇప్పుడు చార్జీలు విధించడం అంటే గత విద్యుత్ చార్జీల టారిఫ్‌ను ఇప్పుడు పెంచడమే అవుతుంది. ఇది వాయిదా వేసిన చార్జీల టారిఫ్ పెంపుదలగా భావించాలి. ఏ సరుకుకూ లేని విధంగా గతంలో వాడిన దానికి ఇప్పుడు రేట్లు పెంచి వసూలు చేయడం దారుణం. అందువల్ల ఈ ట్రూఅప్, సర్దుబాటు చార్జీల విధానాన్ని వ్యతిరేకించాలి.

అమెరికా కోర్టులో కేసు నమోదైన వెంటనే కెన్యా ప్రభుత్వం అదాని గ్రూపుతో చేసుకున్న ఎయిర్‌పోర్ట్ ఒప్పందాన్ని రద్దు చేసింది. శ్రీలంక ప్రభుత్వం అదాని గ్రూపుతో ఒప్పందాలపట్ల పునరాలోచన చేస్తున్నట్టు ప్రకటించింది. బంగ్లాదేశ్ సర్కారు విద్యుత్ కొనుగోలు ఒప్పందాలను రద్దు చేసింది. అదే విధంగా మన రాష్ట్రంలో అదాని గ్రూపుతో చేసుకున్న విద్యుత్, పోర్టులు, డేటా సెంటర్ తదితర ఒప్పందాలన్నిటినీ ప్రభుత్వం రద్దు చేయడం అవశ్యం. గౌతం అదాని, ఇతర నిందితులను అరెస్టు చేయాలి. ఈ దిశగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలి. కానీ వారంతట వారు చేస్తారని ఆశించలేం కనుక ప్రజా ఉద్యమాలతో ఒత్తిడి పెంచాలి. కార్పొరేట్లకు, ప్రభుత్వాధినేతలకు మధ్యగల 'బలమైన బంధాన్ని' బద్దలుకొట్టాలి.



మహా కుంభకోణం

ఒప్పందాల రద్దు - అదానీని అరెస్టు చేయాలి

వి. శ్రీనివాసరావు'(సీపీఐ(ఎం) ఏపీ కార్యదర్శి



అదాని చేసింది మామూలు కుంభకోణం కాదని. అది మహాకుంభ కోణమని సీపీఐ (ఎం) ఏపీ రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు అన్నారు. అదాని కుంభకోణంపై ఆయన అనేక అంశాలు వెల్లడించారు. రాష్ట్ర చరిత్రలోనే ఎన్నడూ ఇలాంటి కుంభకోణం జరగలేదని చెప్పారు.

ప్రజాధనం దుర్వినియోగంతోపాటు ప్రజలపై పాతికేళ్లపాటు రూ.లక్షలకోట్ల భారాలు మోపడానికి ఈ ఒప్పందాలు కారణమయ్యాయని చెప్పారు.

ప్రశ్న: ఇటీవల జరిగిన అదాని కుంభకోణం వల్ల రాష్ట్రానికి జరిగిన నష్టం ఏమిటి?

జ: రాష్ట్ర చరిత్రలోనే ఎన్నడూ లేని కుంభకోణంగా భావిస్తున్నాం. రూ.1750 కోట్లు లంచం తీసుకుని చేసిన ఒప్పందాల వల్ల ప్రజల భూములను లాగేసుకోవడంతో పాటు రూ.లక్షల కోట్ల భారాలు ప్రజలపైనే పడుతున్నాయి. ఏజన్సీ ప్రాంతాల్లో భూములను బలవంతంగా అదానికి కట్టబెట్టారు. యూనిట్ విద్యుత్ రానున్న కాలంలో సోలార్ విద్యుత్ యూనిట్ ఇరవై ఐదు పైసలకే వచ్చే అవకాశం ఉంది. అయినా గత ప్రభుత్వం పాతికేళ్ల పాటు యూనిట్‌ను రూ.2.49లకు కొనుగోలు చేసేందుకు ఒప్పందం చేసుకుంది. అదిగాక అంతర్రాష్ట్ర రవాణా ఛార్జీలు (ఐఎస్‌టిఎస్) రూ.1.70 ఛార్జీ అదనం. ప్రజలపై తీవ్ర భారాలు పడతాయి.

ప్ర: మేము సెకీతో ఒప్పందం చేసుకున్నాం.. అదానీతో కాదని వైసిపి చెబుతోంది కదా? మీరేమంటారు?

జ : సెకితో ఒప్పందం తప్ప అదానీతో కాదని జగన్ చెప్పడం అవాస్తవం. అదానీతో ఒప్పందం కోసమే కేంద్రం సెకీని రంగంలోకి దించింది. రాష్ట్రాల వారీగా మాట్లాడుకునే దానికన్నా సెకితో ఒప్పందం చేసుకుంటే సులువుగా ఉంటుంది. సెకీ మాట వింటారనే భావనతోనే రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. పైగా సెకీ ఒప్పందంలో కొనుగోలుతోపాటు సరఫరా కూడా చేసేలా గత ప్రభుత్వం అదాని కంపెనీతో ఉత్తరప్రత్యుత్తరాలు జరిపింది.

ప్ర: కుంభకోణంలో కేంద్రం పాత్ర ఏమిటి?

జ : కుంభకోణం సుత్రధారే కేంద్రం. మోడీ, అదాని ఇద్దరూ కలిసి ఆపరేషన్ చేశారు. రాష్ట్రంలో సోలార్ విద్యుత్ టెండర్లు పిలిచినా వాటిని రద్దు చేశారు. అదానీతో జగన్ మూడుసార్లు సమావేశం జరిపి ఒప్పందం చేసుకున్నారు. అదానీని రాష్ట్రానికి పంపి మోడీ కథ నడిపారు. పైగా సెకీ కేంద్ర సంస్థ. కేంద్రం అనుమతిలేకుండా ఒక్క అడుగు కూడా వేయదు.

ప్ర : చంద్రబాబునాయుడు, జగన్‌మోహన్‌రెడ్డి ఎప్పుడూ ఉప్పు నిప్పులా ఉంటారు కదా? అడ్డంగా దొరికిన జగన్‌పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు?

జ : అదానీని ఆదుకునేందుకు జగన్‌ను కూడా పరోక్షంగా ఆదుకుంటున్నారు. కేంద్రంలో అదానీకి పట్టుంది. మోడీ, అదానీ కలిసి మోదానిగా మారి పాలన సాగిస్తున్నారు. గత ప్రభుత్వం అదానీకి రాష్ట్రంలోని వనరులన్నీ కొల్లగొట్టిపెట్టింది. విద్యుత్ ఒప్పందాలతోపాటు పోర్టులు, హైవేలను దౌర్జన్యంగా లాగేసుకున్నారు. మోడీకి తలొగ్గి అదానీని రాష్ట్రంలో అందలం ఎక్కించారు. జగన్‌పై కేసులు పెడితే అదానీకి నష్టం. ఇద్దర్ని రక్షించేందుకు చంద్రబాబు ప్రభుత్వంపై మోడీ వత్తిడి ఉంది. మోడీ పెత్తనానికి భయపడే అదానీని, జగన్‌ను చంద్రబాబు కాపాడుతున్నారు.


ప్ర: ఇపుడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకోవాల్సిన చర్యలు ఏమిటి?

జ: రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యగా అదానీ మహా కుంభకోణం నేపథ్యంలో ఒప్పందాలు అన్నీ రద్దు చేసుకోవాలి. వారికి కేటాయించిన భూములను వెనక్కు తీసుకోవాలి. గంగవరం పోర్టును విశాఖ ఉక్కుకు కేటాయించాలి. అవినీతిపరులపై చర్యలు తీసుకునేందుకు వీలుగా లంచం తీసుకున్న వారిపేర్లను రాబట్టాలి. అమెరికా కోర్టులో ఉన్నందున అదానీకి నోటీసులు ఇచ్చారు. వెంటనే అదానీని అరెస్టు చేయాలి. న్యాయవిచారణకు ఆదేశించాలి.

ప్ర: ఈ అంశంపై సిపిఎం తదుపరి కార్యాచరణ ప్రణాళిక ఏమిటి?

జ: సిపిఎం మొదటి నుంచీ సెకీ ఒప్పందాలను వ్యతిరేకిస్తోంది. ఆనాడే ఆధారాలతోసహా లెక్కలు చూపి విచారణ జరపాలని డిమాండు చేసింది. అదానీతో ముడిపడి ఉన్న స్మార్ట్‌మీటర్లను వ్యతిరేకించడం జరిగింది. నేడు అవి పెనుభారంగా మారాయి. ఈ నష్టాలపై ఆనాడు తెలుగుదేశం మౌనంగా ఉంది. ఇపుడు అదానీతో ఒప్పందాలు రద్దు చేసుకోవడానికి సిద్ధంగా లేదు. ఆనాడు వ్యతిరేకించిన స్మార్ట్‌మీటర్లను అధికారంలోకి రాగానే ఇపుడు పెడుతున్నారు. ప్రజలకు ఇచ్చిన హామీని కూడా ఉల్లఘించారు. ఒప్పందాలు రద్దు, స్మార్ట్‌మీటర్లు వద్దు.. ట్రూ అప్‌ఛార్జీలు రద్దు, అదాని అరెస్టు, అవినీతిపై న్యాయవిచారణ జరపాలనే డిమాండ్లతో ప్రజలను చైతన్యం చేసేందుకు రాష్ట్రంలో సెమినార్లు, సదస్సులు నిర్వహిస్తున్నాం. వామపక్ష పార్టీలు, మేధావులు, ప్రజా సంఘాలతో సంప్రదించి ఉమ్మడి కార్యాచరణ ప్రణాళికకు పూనుకుంటాం.

అధ్యయనం చేసి స్పందిస్తాం



అమెరికా కోర్టులో వేసిన ఛార్జిషీట్ మా వద్ద ఉంది. దానిని అధ్యయనం చేసి స్పందిస్తాం. జగన్ చేసిన అవినీతి అంశం ప్రస్తావించడానికి కూడా ఇబ్బందికరమైన పరిస్థితి. రాష్ట్రప్రభుత్వం ఈ విషయాన్ని జాగ్రత్తగా గమనిస్తోంది. మరింత సమాచారం తీసుకుని తగిన విధంగా స్పందిస్తాం..

- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు


నా పేరు ఎక్కడా లేదు



అమెరికాలో నమోదైన డాక్యుమెంట్‌లో ఎక్కడా నా పేరు లేదు. కేంద్రానికి చెందిన సెకి, రాష్ట్రప్రభుత్వ డిస్కమ్‌ల మధ్య ఒప్పందం కుదిరింది. మధ్యలో థర్డుపార్టీ ఎక్కడ? నేను సంపద సృష్టిస్తే బాబు ఖాళీ చేస్తున్నారు.

- వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి

ముగ్గురూ దోస్తులే



మోడీ, చంద్రబాబు, జగన్‌మోహన్‌రెడ్డి ముగ్గురూ దోస్తులే. కానీ పక్షంలో జగన్‌పై మోడీ, చంద్రబాబు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? చిన్న వ్యక్తులపై ఇడి,సిబిఐలను ప్రయోగించిన మోడీ అదాని విషయంలో ఎందుకు మౌనంగా ఉన్నారు?

- బివి రాఘవులు, సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు

మౌనం సరికాదు



అదాని అవినీతి వ్యవహారాల గురించి రాష్ట్రప్రభుత్వం మౌనంగా ఉండటం మంచిది కాదు. కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలో వైసిపి నాయకులు ఈ దోపిడీలో పాలుపంచుకున్నారు. శాసనసభలో చంద్రబాబు అదాని పేరు కూడా ప్రస్తావించలేకపోయారు

- కె రామకృష్ణ, సిపిఐ రాష్ట్రకార్యదర్శి

విచారణ జరపండి



అదానితో జగన్ చేసుకున్న ఒప్పందాలన్నింటిపై విచారణ జరగాలి. అదాని కంపెనీని రాష్ట్రంలో బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలి. అదానీ దేశ పరువు తీస్తే, జగన్ రాష్ట్రపరువు తీశారు.

- వైఎస్ షర్మిల, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు

రాష్ట్రంలో కేసు పెట్టాలి




అదానీపైనా, జగన్‌పైనా రాష్ట్రంలో కేసు పెట్టి విచారణ జరపాలి. రాష్ట్రప్రభుత్వం కేవలం జగన్‌పై కేసు నమోదు చేసి చేతులు దులుపుకోవాలనుకుంటోంది. అదానీని పెంచి పోషిస్తోంది మోడీ, అమిత్‌షాలే. అమెరికాలో నమోదైన కేసులో అదానీకి శిక్ష పడటం దాదాపు ఖాయం.

- వడ్డే శోభనాద్రీశ్వరరావు, మాజీ మంత్రి

వైఫల్యానికి నిదర్శనం

ఇఎఎస్ శర్మ



(అదాని కుంభకోణంపై మాజీ కేంద్ర ప్రభుత్వ ఇంధన శాఖ కార్యదర్శి ఇఎఎస్ శర్మ కేంద్ర ఆర్థిక శాఖామాత్యులు నిర్మలా సీతారామన్ కు రాసిన లేఖ .. ఆయన మాటల్లోనే)

కేంద్ర ఆర్థికశాఖా మాత్యులు
నిర్మలా సీతారామన్ గారికి,

భారత దేశంలోనూ, అమెరికాలో కూడా గౌతమ్ అదానీ, మరికొందరు దురుద్దేశపూర్వకంగా చట్టవ్యతిరేకంగా ఆర్థికనేరాలకు పాల్పడినట్టు అమెరికన్ జిల్లా కోర్టు చేసిన నేరారోపణను నేను ఇక్కడ ప్రస్తావిస్తున్నాను. ఆ క్రమంలో ఉభయ దేశాల్లోని మదుపుదారుల దృష్టికి రాని విధంగా లంచగొండితనానికి, అవినీతికి గౌతమ్ అదానీ తదితరులు పాల్పడ్డారని ఆ ఆరోపణ పేర్కొంది.


అమెరికాలో జిల్లా కోర్టు, సెక్యూరిటీ ఎక్స్ఛేంజ్ కమిషన్ అక్కడి చట్ట వ్యవస్థ అధికారులు. అమెరికాలో ఎస్ఇసి మాదిరిగానే భారతదేశంలో సెబి (సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా) కూడా ఇక్కడి అధికార వ్యవస్థ. అందుచేత అమెరికాలో అక్కడి అధికార వ్యవస్థలు చేసిన ఆరోపణలను ఇక్కడ మొత్తంగా తోసివేయడం కుదరదు. ఐతే ఇప్పటివరకూ మీరు, మీ సహచరులు అదే చేస్తూవస్తున్నారు. ఎఫ్‌బిఐ సంస్థ అటు అమెరికాలో, ఇటు ఇండియాలో చాలా శ్రమకోర్చి సాక్ష్యాధారాలను సేకరించి ఆ ప్రాతిపదికన ఈ నేరారోపణ చేసింది.

మన మదుపరులకేది రక్షణ?

అమెరికన్ మదుపరుల ప్రయోజనాలను పరిరక్షించడం కోసం, అవినీతిని నిరోధించడం కోసం అదానీ గ్రూపు మీద చర్యలు తీసుకోడానికి ఎస్ఇసి సిద్ధపడుతోంది. అదే మాదిరిగా ఇక్కడ ఆర్థిక మంత్రిత్వ శాఖ, సెబి, సిబిఐ, ఇడి తదితర సంస్థలు కూడా మన మదుపరుల ప్రయోజనాలను, ముఖ్యంగా మీ ఆధ్వర్యంలో నడిచే ప్రభుత్వ రం బ్యాంకుల ప్రయోజనాలను, అంతకన్నా ముఖ్యంగా ప్రభుత్వ ఖజానాకు నిధులను సమకూర్చే మన టాక్స్ పేయర్ల ప్రయోజనాలను పరిరక్షించడానికి పూనుకోవాలని నేను కోరుకుంటున్నాను. నిరంతరం ఆత్మరక్షణ దశలో పడిపోయి, ఎంతసేపూ నిరాకరించడమే పనిగా పెట్టుకున్న మీ మంత్రిత్వ శాఖ ఎందుకు పక్షవాతంతో పడివుందో వివరణకు కూడా అందని స్థితి ఉంది. దీని ఫలితంగా దేశీయ మదుపరుల, దేశీయ టాక్స్ పేయర్ల ప్రయోజనాలు దెబ్బ తింటున్నాయి.

ఈ అదానీ ఉదంతం దురదృష్టవశాత్తూ దేశంలోను, రాష్ట్రాలలో సైతం వ్యవస్థలు కుప్పకూలిపోయాయని సూచిస్తున్నది. దీని ప్రభావం ఇంతింతై ఇటు దేశీయంగా టాక్స్ పేయర్లను మోసం చేయడంతోబాటు, అటు దేశవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది, ఏ పాపమూ ఎరుగని విద్యుత్ వినియోదారుల ప్రయోజనాలను దెబ్బ తీస్తుంది. నా దృష్టిలో ఆందోళన కలిగిస్తున్న విషయాలను దిగువన ఇస్తున్నాను:

1. దేశం లోని ఆ యా రాష్ట్రాల విద్యుత్ పంపిణీ సంస్థలు తాము వినియోగించే మొత్తం విద్యుత్తు లో కనీసం 10 శాతాన్ని అదానీ గ్రూపు వంటి కార్పొరేట్ సంస్థలు స్థాపించిన కేంద్రీకృత సౌర విద్యుత్ ప్లాంట్ల నుంచి, విదేశీ సంస్థ అయిన ఎజ్యూర్ నుంచి ఎంత ఖరీదుకైనా సరే కొనుగోలు చేయాల్సిందేనని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ ఆదేశించింది. 2003 విద్యుత్ చట్టం లోని సెక్షన్ 11 కింద ఇచ్చిన ఈ ఆదేశం చట్ట విరుద్ధం. ఈ ఆదేశాల ద్వారా కేంద్రమే అవినీతికి అవకాశాలు కల్పించింది. ఇప్పుడు ఆ రెండు సంస్థలూ అమెరికన్ కోర్టు లో నేరారోపణను ఎదుర్కొంటున్నాయి. భవనాల పైకప్పులమీద ఏర్పాటు చేయగల చిన్న చిన్న సౌర విద్యుత్ ప్లాంట్ల ద్వారా, వ్యవసాయ మోటారు పంపుసెట్లను నడిపించగల ప్లాంట్ల ద్వారా సౌర విద్యుత్ ఉత్పత్తిని, పంపిణీని వికేంద్రీకరించే విధానానికి బదులు కేంద్రీకృతంగా భారీ సౌర విద్యుత్ ప్లాంట్లను కార్పొరేట్లు నిర్వహించడానికి కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖే స్వయంగా పూనుకోవడం కన్నా అన్యాయం ఉండదు. కేంద్రీకృత సౌర విద్యుత్ ప్లాంట్లు స్వత:సిద్ధంగానే ఆర్థికంగా లాభసాటిగా నడవడం అసాధ్యం. వీటికి ఎక్కువ పెట్టుబడులు అవసరం అవుతాయి. చాలా తక్కువ లోడ్




మిగతా 2లో

అదానీ ముడుపులు - అడ్డగోలు సమర్థనలు

కె.గడ్డెన్న

ఆసియాలోనే అతిపెద్ద వ్యాపారవేత్త, ప్రధాని నరేంద్ర మోడీ అనుంగు మిత్రుడు గౌతమ్ అదాని, ఆయన ఆరుగురు ఎగ్జిక్యుటివ్ అధికారులపై అమెరికా న్యాయ శాఖ పేల్చిన బాంబు దేశం లోపల, బయటా ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ అంశంపై గత మూడు నాలుగు రోజులుగా పార్లమెంటు స్తంభించిపోయింది. స్టాక్ మార్కెట్ తీవ్ర ఒడుదుడుకులకు గురైంది. అదానీ వ్యాపార మోడల్ డొల్లతనం మరోసారి బయటపడింది. క్రోనీ కేపిటలిజానికి ఇదొక అత్యుత్తమ ఉదాహరణగా నిలిచింది. వచ్చే ఇరవై ఏళ్లలో 17వేల కోట్ల మేర లాభాలు పోగుపడేలా 12 గిగావాట్ల సోలార్ విద్యుత్ కాంట్రాక్టులను అడ్డదారిలో చేజిక్కించుకునేందుకు, వాటి అమలుకు ఎలాంటి అడ్డంకులు లేకుండా చూసుకునేందుకు ప్రభుత్వాల్లో ఉన్న పెద్దలకు, అధికారులకు రూ. 2029 కోట్ల లంచాలను ఎలా ఎరగా వేసినదీ, కేటగిరీల వారీగా ఎవరెవరికి ఎంతెంత ముడుపులు ముట్టజెప్పినదీ, ఈ మొత్తం అవినీతి, మోసాలను దాచి పెట్టి అమెరికన్ ఇన్వెస్టర్ల నుంచి, బ్యాంకుల నుంచి పెట్టుబడులు ఎలా సేకరించిందీ అమెరికా న్యాయ శాఖ న్యూయార్క్ కోర్టుకు సమర్పించిన 54 పేజీల అభియోగ పత్రంలో వివరించింది. గౌతమ్ అదానీ మేనల్లుడు సాగర్ అదానీ నుండి స్పష్టమైన ఆధారాలు లభించిన మీదటే అదానీపై ఈ అభియోగాలు మోపినట్లు అమెరికన్ న్యాయశాఖ, స్టాక్ ఎక్స్ఛేంజ కమిషన్ (ఎస్ఇసి) తెలిపాయి. దీంతో ఆత్మ రక్షణలో పడిన మోదానీ (మోడీ+అదాని), వారి అధీనంలోని గోడీ మీడియా ఎదురు దాడికి దిగాయి. అడ్డగోలు వాదనలతో విమర్శకుల నోళ్లు మూయించాలని చూస్తున్నాయి. సోషల్ మీడియాను దుర్వినియోగపరుస్తున్నాయి. ఈ అభినవ గోబెల్స్ సాగిస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టక పోతే అదే నిజమనుకునే ప్రమాదముంది.



మొదటి వాదన: భారత దేశ అభివృద్ధిని చూసి ఓర్వలేకనే దేశ ప్రతిష్టను దెబ్బతీసేందుకు ఈ విధమైన కుట్ర పన్నారు. అదాని వ్యాపార కార్యకలాపాలు భారత్‌లో జరిగితే అమెరికాకు సంబంధమేంటి? ఇది భారత్‌పై దాడి కాదా?

వాస్తవం: అదాని వ్యాపార సామ్రాజ్యం భారత్‌కే పరిమితమైనట్టిది కాదు.. ఆసియా నుంచి ఆఫ్రికా దాకా ఖండాంతరాలకు ఇది విస్తరించింది. కేంద్రంలోని నరేంద్ర మోడీ పదేళ్ల పాలనలో బిజెపి అవినీతితో బాటు అదాని అవినీతి కూడా పెనవేసుకుని పోయింది. ఆశ్రిత పెట్టుబడిదారీ విధానానికి (క్రోనీ కేపిటలిజం) ఇదొక పరాకాష్ట. అదానీ కంపెనీల అవినీతిని బయటపెట్టే సాహసం దేశంలో మీడియా చేయడం లేదు. ఒక వేళ ఎవరైనా ప్రయత్నిస్తే ఏం జరుగుతుందో ఎన్‌డి టివి ఉదంతం, న్యూస్ క్లిక్ ఎడిటర్ అరెస్టు, ఆల్ట్ న్యూస్ ఎడిటర్ పై వేధింపులు మచ్చుకు కొన్ని ఉదాహరణలు. ఇప్పటికే మీడియాలో అత్యధిక భాగం అదాని, అంబాని గుప్పెట్లోకి పోయింది. ఈ స్థితిలో భారత్‌లో జరిగిన కార్పొరేట్ల అవినీతి అక్రమాలను విదేశీ సంస్థలు బయటపెడితే కానీ తెలియని దుస్థితి ఏర్పడింది. ఇది మనకు దేశ ప్రతిష్టను పెంచుతుందా?

అదాని కంపెనీల అవినీతి అక్రమాలపై దేశంలో ఏ వ్యాపార సంస్థపైన లేనన్ని ఫిర్యాదులు వచ్చాయి. వీటిలో ఏ ఒక్క దానిపైనా బిజెపి ప్రభుత్వం చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ప్రభుత్వం ఇచ్చిన అలుసుతోనే ఆ కార్పొరేట్ దిగ్గజం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తోంది. దీనిని ప్రశ్నిస్తే దేశ అభివృద్ధిని ఓర్వలేకే ఇటువంటి ఆరోపణలు చేస్తున్నారని ఎదురు దాడికి దిగుతున్నారు. ఇటువంటి చర్యల వల్ల దేశ ప్రతిష్ట పెరుగుతుం దా?. అమెరికాలో ఇన్వెస్టర్ల నుంచి, బ్యాంకుల నుంచి, అదానీ కంపెనీలు పెట్టుబడులు సేకరించేటప్పుడు అక్కడి ఇన్వెస్టర్లకు, బ్యాంకులకు వాస్తవాలు తెలియ జేయకుండా దాచిపెట్టడం అమెరికా చట్టాల ప్రకారం నేరం. అందుకే ఫారిన్ కరప్షన్ ప్రాక్టీసెస్ యాక్టు కింద అమెరికా న్యాయశాఖ అదానిపైన, మరో ఆరుగురి అధికారులపైన అభియోగాలు మోపింది. దీనిలో కుట్ర ఏముంది?

రెండవ వాదన: అదానిపై సంచలనాత్మక ఆరోపణలు పార్లమెంటు సమావేశాలు ప్రారంభానికి ముందే తేవడం రాజకీయ దురుద్దేశంతో చేస్తున్నదేనని బిజెపి కేంద్ర మంత్రి ఒకరు సెలవిచ్చారు.

వాస్తవం: గతంలో బోఫోర్స్, హర్షద్ మెహతా స్టాక్, బొగ్గు కుంభకోణాలు ఇదే విధంగా పార్లమెంటు సమావేశాలకు ముందే బయటకొచ్చాయి. అప్పుడు లేని అభ్యంతరం ఇప్పుడే ఎందుకు తెస్తున్నట్టు. మహారాష్ట్ర, జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలకు ముందే మోదానీ అవినీతి భాగోతం బయటపడి వుంటే అప్పుడు బిజెపి ఇంకా గగ్గోలు పెట్టేది. అదీగాక పార్లమెంటు నడవకపోవడానికి కారణం మోడీ ప్రభుత్వ జవాబుదారీ రాహిత్యమే.. అదానీ సచ్చరితుడు అని ప్రధాని భావించి ఉంటే అదే విషయాన్ని పార్లమెంటులో ప్రకటన చేయవచ్చు. ఈ వ్యవహారంపై జెపిసి విచారణతో సహా దేనికైనా ప్రభుత్వం సిద్ధమని ప్రకటించవచ్చు. తనకెలాంటి అభ్యంతరం లేదని స్పష్టమైన ప్రకటన చేయడానికి పార్లమెంటును వేదికగా ప్రధాని ఉపయోగించుకోవచ్చు కదా. తద్వారా మోడీ ప్రతిష్ట, దేశ ప్రతిష్ట పెరుగుతుంది. పోనీ, అమెరికా న్యాయ శాఖ చేసిన అభియోగాలు తప్పు అని మోడీ ప్రభుత్వం నిజంగా భావిస్తే దానిని ఖండించవచ్చు. లేదా నిరసన తెలియజేయొచ్చు.తప్పు జరిగిందని భావిస్తే విచారణకు ఆదేశించవచ్చు. ఆ పని చేయకుండా ఏం చెప్పినా ప్రజలు విశ్వసించరు.

మూడవ వాదన: అదాని ఆర్థిక నేరాలకు పాల్పడినట్లు ఎలాంటి నిర్దిష్ట ఆధారాలు లేవు. దీనివల్ల భారత ప్రజలకు వచ్చిన నష్టమేమీ లేదు. ఇదంతా గ్లోబల్ మీడియా సృష్టేనని అదాని మద్దతుదారులు చెబుతున్నారు.

వాస్తవం: అదాని విదేశాల్లో డొల్ల కంపెనీలు పెట్టి వాటిని స్టాక్‌మార్కెట్‌లో లిస్టింగ్ చేసి షేర్ల విలువను కృత్రిమంగా పెంచేసిన వైనాన్ని హిండెన్‌బర్గ్ నివేదిక ఇంతకుముందు బయటపెట్టినప్పుడూ ఇదే రకమైన వాదనతో అదానీని ప్రభుత్వం కాపాడింది. ప్రతిపక్షాలు ఎంత గీ పెట్టినా విచారణకు మోడీ ససేమిరా అన్నారు.. తాజా కుంభకోణంలో కూడా అదానీని కాపాడేందుకు మోడీ ప్రభుత్వం కంకణం కట్టుకున్నట్లుగా ఉంది. అందుకే పార్లమెంటు స్తంభించినా సరే దీనిపై నోరు విప్పేది లేదని భీష్మించుక్కూర్చొన్నారు. మోడీకి అత్యంత సన్నిహితుడైన అదానీ జోలికి వెళ్లే సాహసం దేశంలో మీడియా చేయడం లేదు. అంతర్జాతీయ పత్రికా స్వేచ్ఛ సూచీలో భారత్ స్థానం 161కి పడిపోయిందంటేనే మీడియాపై ప్రభుత్వ నియంత్రణ ఎంత తీవ్రంగా ఉందో తెలుస్తూనే ఉంది. ఇటువంటి స్థితిలో గ్లోబల్ మీడియా ఈ వార్తలను ఇస్తే దానిని తప్పుబట్టడం ఎంతవరకు సబబు? ఇక భారత ప్రజలకు జరిగే నష్టం విషయానికొస్తే ఇంతకు ముందు బొగ్గు కుంభ కోణం కానీ, మరొకటి కానీ జరిగినప్పుడు అది ప్రభుత్వ సహకారంతో సహజ వనరులను కొల్లగొట్టుకుపోవడానికే పరిమితం. ఇప్పుడీ కుంభకోణం అంతకంటే తీవ్రమైనది. అటు దేశ సంపదను, ఇటు నేరుగా ప్రజల జేబులకు చిల్లులు పెడుతుంది. సోలార్ విద్యుత్ కాంట్రాక్టులను చేజిక్కించుకోవడానికి విద్యుత్ యూనిట్ రేటు ఎంత ఉండాలో ముందుగానే నిర్ణయించి ప్రభుత్వాలను అందుకు ఒప్పించేందుకు లంచాల ఎర వేస్తున్నది.

ఈ ఒప్పందాల ద్వారా అప్పనంగా రూ. 17 వేల కోట్ల లాభాలను అదానీ కంపెనీ మూటగట్టుకుంటుంది. ఆ విధంగా విద్యుత్ బిల్లులు మోత మోగించేందుకు ఈ ఒప్పందాలు రాచమార్గం ఏర్పరుస్తున్నాయి. ఇప్పటికే ట్రూ ఆప్ చార్జీల పేరుతో వినియోగదారులపై విపరీతమైన భారాన్ని మోపుతున్నారు. రేపు ఈ ఒప్పందాలు అమల్లోకి వస్తే విద్యుత్ ఛాలా ఖరీదైపోతుంది. ఇది ప్రజలకు నష్టం కాదా?

కొత్త ప్రతిజ్ఞ

దేశ సకల జనులారా,
సంతోషించండి సంబరాలు చేసుకొండి
దేశంలో దొంగలు పడ్డారు!
ఇంతింతై ఎదిగి, ప్రపంచమంతా విస్తరించారు
దేశ భక్తులారా,
హృదయాలను ఉప్పొంగించి, గర్వపడండి..

నీదనో నాదనో మనందరిదీ అనో
ఇన్నేళ్లుగా అనుకున్న
ప్రభుత్వరంగపు పాడియావులన్నీ
మోళీజాలపు మాయాగానానికి
పరవశమవుతున్నందుకు మీరూ తలలూపండి
తన్మయులవ్వండి తరించండి!
మన సాగర తీరాలూ, సకల ప్రకృతి వనరులూ
ఆ ఇద్దరి ఇంటికి లాభాతోరణాలు అవుతున్నందుకు
మీ ఛాతులను యాభయ్యారు అంగుళాలకు
మించి విస్తరించండి
చేతులు చాచి, కళ్ల మూసి, మిమ్మల్ని మీరు
స్వీయ సమాధిలోకి చేర్చుకొని
పురాతన శిథిలాలతో చితిని పేర్చుకొండి
తరువాతి తంతును మన ప్రియతమ జోడీల
చిత్తాలకు, ఉన్మత్తాలకు వదిలి పెట్టండి...
స్వతంత్ర భారతావని ధరించిన నవరత్నాలను
ఒక్కొక్కటిగా వొలిచేస్తూ
భారం తగ్గిస్తున్నామని నమ్మకంగా
నమ్మబలుకుతున్న
నవ నవీన నవనీత చోరకళను
నోరారా కీర్తించండి చప్పట్లు కొట్టండి
కైంకర్యానికి కూడా కమ్మని కతలు వినిపిస్తున్న
నయవంచక శిల్పానికి జేజేలు పలకండి
మీ ఇంట్లో బాజాభజంత్రీలు సిద్ధంగా లేకపోతే
చిప్పలూ, అప్పలతోనైనా ఘనంగా వాయించండి
మీ దెబ్బకు మీ చెవులే మొద్దుబారేలా
యుద్ధ రావాలు మోగించండి!

సంభావన పారవశ్యంతో,
అమితానందపు అజ్ఞానంతో
కళ్ల బైర్లు కమ్మే స్వాహా సందోహాన్ని వీక్షించండి
అహా ఓహో అని పరవశించండి
మన గజ దొంగ జగత్ కిలాడీగా
అవతరించినందుకు
ఆనందించండి అర్చనలు జరిపించండి
మోషాల నిషాపర్వంలో
మొత్తం హరించుకుపోయేదాకా
ఎవరు కూర్చున్న కొమ్మను వాళ్లే
తెగ ఉత్సాహంగా తెగ నరుక్కొండి!

వాడికి వీడు వీడికి వాడు
సంబరంగా ఆదాన ప్రదానాలు చేసుకుంటున్నారు
అంతరాయం కలిగించకండి
ప్రశాంత ఏకాంత మోషాంతాల సేవకి
వీలైతే ఒక కొత్త భజన పాట కూర్చండి
"మా గజదొంగ మాకు గర్వ కారణం
మా దేశ సర్వ సంపదా వాడికి సమర్పణం" అని
కొత్త ప్రతిజ్ఞ జోడించండి!
అంధభక్తి వర్ధిల్లినంత కాలమూ
అంతా దొంగల స్వాహేమ్మమని ఆఘోరించండి!

\- సత్యాజీ

"పర్యావరణ, ఆర్థిక జవాబుదారీతనం యొక్క అవసరాన్ని అదానీ స్కామ్ పూర్తిగా గుర్తుచేస్తుంది. అధికారంలో ఉన్నవారి నుండి మరింత పారదర్శకతను డిమాండ్ చేయాలి."

\- లియోనార్డో డికాప్రియో

"వ్యాపారం, ప్రభుత్వంలో పారదర్శకత, జవాబుదారీతనం యొక్క ఆవశ్యకతకు అదాని స్కామ్ ఒక అద్భుతమైన ఉదాహరణ. అధికారంలో ఉన్న వారి నుండి మరింత జవాబుదారీతనం డిమాండ్ చేయాలి."

\- ఎలన్ మస్క్

వైఫల్యానికి నిదర్శనం

(మొదటిపేజీ తరువాయి)

ఫాక్టర్‌తో వీటిని నడపాలి. ఉత్పత్తి జరిగే స్థలం నుంచి వివిధ ప్రాంతాలకు విద్యుత్తును పంపిణీ చేసే క్రమంలో చాలా విద్యుత్తును నష్టపోవలసివస్తుంది. ఈ నష్టం అంతా వినియోదారులే భరించాల్సివస్తుంది. లదే వినియోగ దారుల గృహాలమీద గనుక సౌరవిద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తే వారే తిరిగి విద్యుత్ గ్రిడ్ కు అమ్ముకునే వీలుంటుంది. దాని వలన వారిమీద పడే భారం తగ్గుతుంది. గత దశాబ్ద కాలంలో కార్పొరేట్ సౌర విద్యుత్ ప్లాంట్ల వ్యవహారాన్ని గనుక సమీక్షిస్తే వీటిని ఏర్పాటు చేయడం వెనుక ఎంత పెద్ద స్థాయిలో రాజకీయ అవినీతి చోటు చేసుకుందో స్పష్టంగా కనపడుతుంది. 2022 ఎలక్ట్రిసిటీ(సవరణ) చట్టం 2022 లో కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ "రెన్యూబుల్ ఎనర్జీ ఆబ్లిగేషన్" పేరుతో ఒక క్లాజ్ ను చేర్చడానికి ప్రయత్నించింది. దాని ప్రకారం వినియోదారులమీద ఏటికేడాదీ చార్జీలు పెరిగే విధానం అమలౌతుంది. వినియోదారులకు అది ఊహకందనంత పెనుభారం అవుతుంది. వినియోగదారులను బలిపెట్టి కార్పొరేట్లకు సేవ చేయడమే కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ ఏకైక లక్ష్యం లా కనిపిస్తోంది. (జాతీయ స్థాయిలో జరిగిన చరిత్రాత్మక రైతుల పోరాటం వలన ఈ సవరణ చట్టం రద్దు అయింది)

రెండు వైపులా వడ్డింపు

2. విద్యుత్ మంత్రిత్వ శాఖతో బాటే కూడబలుక్కున్నట్టు ఎంఎన్ఆర్ఇ (మినిస్ట్రీ ఆఫ్ న్యూ అండ్ రెన్యువబుల్ ఎనర్జీ) అదానీ గ్రీన్, ఎజ్యూర్ తదితర కార్పొరేట్ కంపెనీలకు, అవి లాభాలార్జిస్తున్నప్పటికీ, విచ్చలవిడిగా సబ్సిడీల పేరుతో ఆర్థిక సహాయాన్ని మంజూరు చేసింది. ఇందుకోసం ప్రత్యేకించి స్కీములు రూపొందించింది. ఆ స్కీముల్లో వినియోదారులు భరించలిగే విధంగా చార్జీలు ఉండాలన్న నిబంధనలు ఏవీ లేవు. ఈ మంత్రిత్వ శాఖ వెబ్‌సైట్లను బట్టి చూస్తే అదానీ సంస్థకు రు.863 కోట్లు, ఎజ్యూర్ కు రు.186 కోట్లు చెల్లించినట్టు ఉంది. ఈ సొమ్మంతా బడ్జెట్ నుంచే కేటాయించారు. అంటే టాక్స్ పేయర్ల సొమ్ము ఇది. మరోవిధంగా చెప్పాలంటే, టాక్స్ పేయర్ల సొమ్మును సబ్సిడీల రూపంలో మళ్ళిస్తున్నారు. ఇంకోవైపు వినియోదారులుగా అదే టాక్స్ పేయర్లు ఎక్కువ ఖరీదు చెల్లించి విద్యుత్తు కొనుగోలు చేయవలసివస్తోంది. అంటే రెండు వైపులా వడ్డింపు అన్నమాట. కేంద్ర ప్రభుత్వానికి ఎటువంటి జవాబుదారీ తనమూ ఉన్నట్టు కనిపించడంలేదు.
3. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పడిన సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఇ సిఐ-సెకి) ఇదే కార్పొరేట్లనుంచి విద్యుత్తును ఎక్కువ ఖరీదుకు కొనుగోలు చేసి బలవంతంగా రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థలకు అంటగట్టే బ్రోకర్ గా తయారైంది. ఈ క్రమంలో కొన్ని రాష్ట్రాల్లో రాజకీయ నాయకులు కొందరు ఆ కార్పొరేట్లతో లాలూచీ పడి ఖరీదైన విద్యుత్తును కొని వినియోదారులమీద ఆ భారాన్నంతటినీ రుద్దే విధంఆ ఒప్పందాలు చేసుకోడానికి అవకాశం ఏర్పడింది.

చర్యలు ఏవీ!

4. వినియోగదారుల ప్రయోజనాలను రక్షించడం కోసం ఏర్పడిన కేంద్ర, రాష్ట్రాల ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ అథారిటీస్ అధికధరలకు విద్యుత్తును కొనుగోలు చేయడానికి ఒప్పందాలు చేసుకున్న రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థలమీద ఎటువంటి చర్యలూ తీసుకోకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. కార్పొరేట్లు వినియోదారులను కొల్లగొడుతూంటే ఈ సంస్థలు మౌన ప్రేక్షకులుగా ఉండిపోయాయి.
5. అమెరికన్ దర్యాప్తు సంస్థలు, అక్కడి ఎస్ఇసి, అదానీ గ్రూపు సంస్థలమీ దర్యాప్తు చేపట్టినట్టు వార్తలు ఏడాది క్రితమే వార్తలు వచ్చాయి. మీ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నడిచే సెబి గనుక స్పందించివుంటే, మన దేశీయ స్టాక్ మార్కెట్ లోని మదుపుదారుల ప్రయోజనాలను పరిరక్షించే ఆలోచనే ఉంటే, వెంటనే అమెరికాలోని ఎస్ఇసి ని సంప్రదించివుండాలి. ఆ వెంటనే ఇక్కడ కూడా తగు చర్యలు తీసుకుని వుండాలి. ఈ విషయం లో అదానీ సంస్థ కాని, ఎజ్యూర్ కాని సెబి ముందు వాస్తవాలు వెల్లడించారా? చట్టప్రకారం ఆ విధంగా చేయవలసిన బాధ్యత ఆ కంపెనీలకు ఉంది. ఇదేదీ జరగలేదు. అంటే సెబి మదుపుదారుల ప్రయోజనాల రక్షణ విషయంలో తన బాధ్యతను ఉల్లంఘించినట్టు కాదా? ఈ ముఖ్యమైన ప్రశ్నలకు సెబి సమాధానాలు చెప్పాల్సిందే.

అదానిపై నియంత్రణ లేదా?

6. సెబి ఛైర్‌పర్సన్ కు అదానీ గ్రూప్ తో పరోక్షంగా లింకులు ఉన్నాయన్న ఆరోపణలు వెల్లడయ్యాయి. కాని ఆమె తనకు తానే ఏదోషమూ లేదన్న సర్టిఫికెట్ ఇచ్చుకున్నారు. సెబి నిబంధనల ప్రకారం పదవుల్లో ఉన్నవారి వ్యక్తిగత ప్రయోజనాలు సెబి విశాల ప్రయోజనాలకు భిన్నంగా ఉండే సందర్భాల్లో పాటించవలసిన విధానాలను విస్మరించారు. మీరు, మీ సహచరులు శిలావిగ్రహాలమాదిరిగా నిశ్చేష్టంగా ఉన్నారు. ఒక నియంత్రణ సంస్థగా సెబి ప్రతిష్ట మీద ఆధారపడి దేశీయ స్టాక్ మార్కెట్ పట్ల ప్రజల విశ్వాసం ఉంటుందన్న వాస్తవాన్ని కూడా విస్మరించారు. సెబి అందరిపైనా నియంత్రణ చలాయిస్తోంది కాని అదానీ గ్రూపు వరకు, తనవరకు వచ్చేసరికి ఆ నియంత్రణ ఏదీ లేకపోవడం విస్మయం కలిగిస్తుంది. నేను గతంలో కూడా పలుమార్లు ఈ విషయం మీద లేఖలు రాసినా, మీరు ఎటువంటి చర్యలూ తీసుకోనేలేదు.
7. అదాని గ్రూపు కు సంబంధించి మరికొన్ని దర్యాప్తుల ప్రతిపాదనలు కూడా సెబి ముందు ఉన్నాయి. కాని ఇంతవరకూ అవేవీ వెలుగు చూడనేలేదు. సెబి ని ఏదైనా అదృశ్య హస్తం ప్రభావితం చేస్తోందా?

దర్యాప్తు సంస్థల ప్రేక్షక పాత్ర

8. ప్రతిపక్ష పార్టీలలోని రాజకీయ నాయకుల విషయంలో క్షణాలమీద సిబిఐ, ఇడి, డిఆర్ఐ, ఇన్‌కంటాక్స్ అధికారులు రంంలోకి దిగిపోతున్నారు. కాని, అదానీ విషయంలో మాత్రం ఏడాది క్రితమే వార్తలు వెలువడ్డా ఇంతవరకూ ఆ దర్యాప్తు సంస్థల ఉలుకూ లేదు, పలుకూ లేదు. అదాని గ్రూపు బొగ్గు, విద్యుత్ ఉత్పత్తి పరికరాల ధరలను కృత్రిమంగా పెంచి చూపిన విషయమై దర్యాప్తు కొనసాగుతోంది. అదే విధంగా సోలార్ పానెల్స్ కొనుగోలు ధరలను. సౌరవిద్యుత్తు కొనుగోలు ఒప్పందాలలో అధిక ధరలను చూపించిన విషయాల్లో కూడా దర్యాప్తు మొదలైంది. కాని ఈ దర్యాప్తులన్నీ ముందడుగు పడకుండా వెనక్కి పోయాయి.
9. భారతదేశంలో విద్యుత్ వినియోదారులు అనేక విధాలుగా మోసగించబడుతున్నారు. కేంద్ర బొగ్గు, రైల్వే మంత్రిత్వ శాఖలు కూడబలుక్కుని కృత్రిమంఆ దేశ వ్యాప్తంగా బొగ్గు కొరతను గత కొన్ని సంవత్సరాలుగా సృష్టించడం కూడా వాటిలో ఒకటి. ఆ వెంటనే ఇంధన మంత్రిత్వ శాఖ రంగంలోకి దిగి తనకు అధికారం లేకపోయినా, సెక్షన్ 11 ప్రకారం రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థలకు ఆదేశాలను జారీ చేసింది. వాటి ప్రకారం రాష్ట్ర విద్యుత్ సంస్థలు బొగ్గు కొరతను పూడ్చడానికి బొగ్గు దిగుమతి చేసుకోవాలి. ఆ విదేశీ కంపెనీల యజమానులు దేశీయ కార్పొరేట్లే నన్న సంగతి ఇంధన శాఖ కు బాగా తెలుసు. విదేశీ కంపెనీలు చుక్కలనంటే ధరలకు బొగ్గును రాష్ట్ర సంస్థలకు అమ్ముతున్నాయి. ఆ భారం మళ్ళీ వినియోదారులపైనే భారీగా పడుతోంది. ఇదంతా ఒక లోతైన పథకం ప్రకారం కేంద్ర, రాష్ట్రాల రాజకీయ నాయకుల పాత్రతో సాగుతున్న కుంభకోణం. బొగ్గు కొరత కొనసాగుతూనేవుంది. కుంభకోణం కూడా సాగుతూనేవుంది. ఈ మహా మోసంలో ఏమీ తెలియని వినియోగదారులు మాత్రం మోసపోతూనేవున్నారు.

ఈ నేపథ్యంలో ప్రస్తుతం గౌతమ్ అదాని అభేద్యమైన ఒక కోటలోపల ఉన్నవాడిలా భద్రంగా రక్షింపబడుతూవున్నాడని నాకనిపిస్తోంది. ప్రజా ప్రయోజనాలను, జాతీయ ప్రయోజనాలను కాపాడవలసిన కేంద్ర ప్రభుత్వం, వివిధ సంస్థలు ఆ బాధ్యతను విస్మరించి, అదాని సామ్రాజ్యాన్ని బహు జాగ్రత్తగా కాపలా కాస్తున్నాయి. అధికార రాజకీయ పార్టీ పల్లకీ మోసేవారు, దాని భట్రాజులు అదాని గ్రూపు చేస్తున్న మోసాలను సమర్థిస్తూ, అదేదో కొన్ని ప్రతిపక్ష రాష్ట్రాలకు పరిమితమైన కుంభకోణంగా చిత్రిస్తున్నారు. అందులో కేంద్రానికి ఎటువంటి పాత్రా లేదన్నట్టు మాట్లాడుతున్నారు. అదానీ గ్రూపు భారతీయ "స్వావలంబన"కు ప్రతీక అయినట్టు, "విదేశాల"నుండి దానికి సవాలు ఎదురైతే అదేదో మన దేశ స్వావలంబనకే ముప్పు అన్నట్టు అభివర్ణిస్తూ ఈ కుంభకోణానికి "దేశభక్తి" రంగు పులుముతున్నారు. తద్వారా వాస్తవాలను మసకబరచి ప్రజానీకాన్ని తప్పు దోవ పట్టిస్తున్నారు.

కేంద్ర ప్రభుత్వం లో ప్రధాన స్థానాల్లో ఉన్నవారు ఎప్పుడు విదేశాల్లో పర్యటించినా, ఈ బడా కార్పొరేట్ సంస్థలనే మన దేశ వ్యాపార, పారిశ్రామిక శక్తి అన్నట్టు చూపిస్తున్నారు. అందుచేత ఆ బడా సంస్థలు ఏ విధమైన తప్పుడు పద్ధతులను అనుసరించినా దాని ఫలితంగా దెబ్బ తినేది మన దేశ ప్రతిష్టే. అంతర్జాతీయంగా మన పరువు ప్రతిష్టలు నిలబడాలంటే ఈ కుంభకోణం మీద దర్యాప్తు ఎంత తొందరగా ఆదేశిస్తే అంత మంచిది.

బడా కార్పొరేట్ సంస్థలు బాగా పని చేయగలుగుతున్నాయా అన్నది ప్రభుత్వ సమర్థతకు ఋజుత్వం కాబోదు. ఏ మేరకు చట్టబద్ధంగా పాలన సాగింది, ఏ మేరకు ప్రజా ప్రయోజనాలను రక్షించగలిగారు అన్న దానిని బట్టి సుపరిపాలన అనేది నిర్ధారించబడుతుంది.

సెబి మీద ఇటీవల వచ్చిన ఆరోపణల విషయంలో గాని ఇతర ఆరోపణలమీద గాని కేంద్ర ఆర్థికమంత్రిత్వ శాఖ ఎటువంటి చర్యలూ చేపట్టలేదు. దీని తర్వాత ఒకవేళ ఇప్పుడు తీరుబడిగా ఈ విషయంలో మీ మంత్రిత్వ శాఖ విచారణ మొదలుపెట్టినా దానికి ఏ విశ్వసనీయతా ఉండబోదు.

అదాని గ్రూపు మీద అమెరికన్ కోర్టు చేసిన ఆరోపణలు ప్రజల దృష్టికి వచ్చిన మరుక్షణమే మా "పీపుల్స్ కమిషన్ ఆన్ పబ్లిక్ సెక్టర్ అండ్ పబ్లిక్ సర్వీసెస్" (పిసిపిఎస్‌పిఎస్) కు చెందిన మాలో కొంతమంది ఒక ప్రకటన జారీ చేశాం. అందులో ఈ విధంగా డిమాండ్ చేశాం:



సమగ్ర విచారణ జరిపించండి

ఒక స్వతంత్ర న్యాయ వ్యవస్థ పర్యవేక్షణలో అదాని వ్యవహారం మీద సిబిఐ, ఇడి, డిఆర్ఐ, సిబిడిటి వంటి దర్యాప్తు సంస్థలతో సమగ్రమైన విచారణ చేపట్టాలి. దేశీయంగాను, విదేశాలలోను సేకరించిన సాక్ష్యాల ఆధారంగా ఈ విచారణ జరగాలి. ఇంధన మంత్రిత్వ శాఖ ప్రజలకు నష్టం, బడా కార్పొరేట్లకు అనుకూలం అయిన ఇటువంటి విధానాలను ఏ పరిస్థితుల్లో చేపట్టాయన్నది, రాష్ట్రాల విద్యుత్ సంస్థలకు చట్టవిరుద్ధంగా ఏ విధంగా ఆదేశాలను జారీ చేశాయన్నది ఆ విచారణలో భాగంగా ఉండాలి. అవినీతి, మోసాలు వీటి కారణంగానే సాధ్యం అయ్యాయి. ఆ విచారణలో విద్యుత్ వినియోగదారులమీద ఈ అవినీతి, మోసాల కారణంగా ఎంత భారం పడిందో ఆ మొత్తాన్ని నిర్ధారించాలి. ఏవిధంగా వినియోగదారులకు పరిహారం చెల్లించాలో తేల్చాలి. ఇటువంటి కుంభకోణాలు భవిష్యత్తులో జరగకుండా ఉండేందుకు ఎటువంటి శిక్షలు, అపరాధ రుసుములు విధించాలో నిర్ణయించాలి. అంతేగాక, ఈ కుంభకోణంలో కేంద్ర మంత్రులు, సెబి తదితర సంస్థలు పోషించిన పాత్ర ఏమిటో తేల్చాలి. అటువంటివి భవిష్యత్తులో జరిగేవీలు లేకుండా ఎటువంటి ముందస్తు జాగ్రత్తలు, దిద్దుబాట్లు చేపట్టాలో తేల్చాలి.

ఆ విచారణ కమిషన్ నివేదికను ఆరు మాసాలలోఆ పార్లమెంటుముందు ప్రవేశపెట్టాలి.


మా కమిషన్ అభిప్రాయాలను, ఆందోళనను కేంద్ర ఆర్థికమంత్రిత్వ శాఖ పట్టించుకోకుండా ఉంటే పర్యవసానాలు తీవ్రంగా మారుతాయని నా అభిప్రాయం. మొండిగా అదానీ గ్రూపును సమర్థిస్తూ, సెబి పోషించిన పాత్రను బలపరుస్తూవుంటే ఈ ప్రభుత్వం మీద ప్రజలు ఉంచిన నమ్మకం మరింతగా దిజారిపోతుంది.

పైన వివరించిన విషయాలు చాలా తీవ్రమైన ప్రభావం కలిగించేవి. వాటిమీద ప్రజల్లో చర్చలు పెద్దఎత్తున జరగాలని భావిస్తున్నాను.

కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ కు కూడా ఈ లేఖ ప్రతిని పంపుతున్నాను. పై లేఖలో వ్యక్తం అయిన అంశాలమీద వారు సమగ్రంగా ఆడిట్ నిర్వహించాలని ఆశిస్తున్నాను.

ప్రజలమధ్య చర్చలు జరిగేందుకు వీలుగా ఈ లేఖను బహిరంగంగా విడుదల చేస్తున్నాను.

ఎందుకు అరెస్టు చేయరు?




అదాని కుంభకోణం క్రోనీ క్యాపిటలిజానికి ఒక ఉదాహరణ. బాధ్యులపై నిర్దయాత్మక చర్యలు తీసుకోవాలి. న్యాయం జరిగేలా చూడాలి. తక్షణమే అదానిని అరెస్టు చేయాలి."

\- "చిన్నచిన్న ఆరోపణలకే ప్రజల్ని అరెస్టు చేస్తున్నారు. అదే జెంటిల్‌మెన్ గౌతమ్ అదాని వేలకోట్ల అవినీతికి పాల్పడ్డారని ఆరోపణలు వచ్చినా అరెస్టు చేయరా? జైల్లో వుండాల్సిన అదానిని కేంద్రప్రభుత్వమే కాపాడుతోంది.

\- రాహుల్ గాంధీ

అందరికీ మేలుకొలుపు



అదాని కుంభకోణం మనందరికీ మేల్కొలుపు. అధికారంలో ఉన్న వారి నుండి మరింత పారదర్శకత, జవాబుదారీతనం డిమాండ్ చేయాలి.

\- అరవింద్ కేజ్రీవాల్



జాతీయ పత్రికల వ్యాఖ్యానాలు

అమెరికా సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ (ఎస్ఇసి) అభియోగాలు, నిధుల సమీకరణపై గల ప్రభావాల దష్ట్యా ఈసారి అదానీలు మరింత క్లిష్టమైన సమయాన్ని ఎదుర్కొనాల్సి వుంటుంది. చాలా తక్కువ సమయంలోనే ఇన్ని వివాదాల్లో ఒక బడా కార్పొరేట్ సంస్థ చిక్కుకోవడం చాలా అరుదు.

\- టైమ్స్ ఆఫ్ ఇండియా

అదాని గ్రూపుపై ఆరోపణలు వచ్చినప్పుడల్లా బిజెపి ప్రత్యక్షంగానో, పరోక్షంగానో సమర్థించాలనే చూస్తోంది. కానీ, ఇప్పుడు 'చట్టం తన పని తాను చేసుకుపోతుంది. అయితే అది జరిగేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే వుంది.

\- డెక్కన్ హెరాల్డ్ పత్రిక

ఈ విషయంపై స్పష్టత రావాలంటే సుప్రీంకోర్టు పర్యవేక్షణలో విచారణ అవసరం.

\- ట్రిబ్యూన్

భారతీయ మార్కెట్లను దెబ్బతీయడానికి అంతర్జాతీయంగా పన్నిన కుట్రలో భాగమే ఇది అంటూ బిజెపి ప్రతినిధి వ్యాఖ్యానించడం చూస్తుంటే భారతీయ ఇన్వెస్టర్ల తెలివితేటలను అవమానించడమే అవుతుంది.

ఇండియన్ ఎక్స్‌ప్రెస్

ముడుపులు ఇతరులకు అందాయా? లేదా?, సెకీ కేవలం ఒక సాధనంగా మాత్రమే వుందా? లేదా? అన్న విషయాలను భారత పౌరులు కచ్చితంగా తెలుసుకోవాల్సి వుంది.

\- ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్

కలవరపెడుతోంది

బాలీవుడ్ సెలబ్రిటీలు




అదాని కుంభకోణం యొక్క పరిమాణం కలవరపెడుతోంది. న్యాయం జరుగుతుందని, బాధ్యులు జవాబుదారీగా ఉంటారని ఆశిస్తున్నాను.

\- రణవీర్ సింగ్



బాధ్యత గల పౌరురాలుగా, అదాని స్కామ్‌తో నేను దిగ్భ్రాంతికి గురయ్యాను. అటువంటి మోసాలను నిరోధించడానికి బలమైన నిబంధనలు, పర్యవేక్షణ అవసరం.

\- ప్రియాంక చోప్రా



అదాని కుంభకోణం మనందరికీ మేల్కొలుపు. మనం అధికారంలో ఉన్నవారి నుండి మరింత పారదర్శకత, జవాబుదారీ తనం డిమాండ్ చేయాలి.

\- షారూఖ్ ఖాన్

దిగ్భ్రాంతికరం : క్రికెటర్లు



అదాని స్కామ్‌తో దిగ్భ్రాంతికి గురయ్యాను. ఒక సెలబ్రిటీగా, ఆర్థిక అక్షరాస్యత, పారదర్శకతను ప్రోత్సహిం చడం అవసరమని నేను నమ్ముతున్నాను.

\- విరాట్ కోహ్లి



అదాని కుంభకోణం మనం అప్రమత్తంగా ఉండాలని, అధికారంలో ఉన్నవారి నుండి మరింత డిమాండ్ చేయాల్సిన అవసరం ఉందని గుర్తు చేస్తుంది. న్యాయం జరుగుతుందని ఆశిద్దాం.

\- రోహిత్ శర్మ



బాధ్యత కలిగిన పౌరుడిగా, అదాని స్కామ్‌తో నేను నిరాశకు గురయ్యాను. మనం పారదర్శకత, జవాబుదారీ సంస్కృతిని ప్రోత్సహించాలి.

\- సచిన్ టెండూల్కర్

అవినీతి చీకటి

అవినీతి, చీకటి మూసివేసే మార్గం
దేశాలను ద్రోహపూరితంగా నడిపిస్తుంది
ప్లేగు, క్యాన్సర్‌లా పెరుగుతూ
విస్తరిస్తోంది
స్వాతంత్య్రం పోయే కొద్దీ నమ్మకం
సన్నగిల్లుతోంది

అధికార మందిరాల్లో దురాశ
పట్టుకుంది
అవినీతిపరులు, మోసగాళ్ల రాజ్యంలో..
నిధులు మేసేస్తూ పెద్దలు గద్దలతో
స్నేహం..
వాటి గూళ్ళను చేరుతూ..
న్యాయం కుంటుపడుతుంది
పేదరికం ఆకలితో అలమటిస్తోంది

కానీ ఇప్పటికీ మేము
ప్రకాశవంతమైన రోజు కోసం
ఆశిస్తున్నాం
చిత్తశుద్ధి, నిజాయితీ ఉన్నప్పుడు
నేతలు కల్మషం లేని హృదయాలతో
సేవ చేసినప్పుడు
అవినీతి పట్టు ఎట్టకేలకు
సడలిపోతుంది

– శాంతిశ్రీ

అదాని అవినీతి బాగోతం

ధ్వారాలన్నీ తెరిచే ఉన్నాయి
పాలకులు పాలికాపులైన వేళ
అవినీతి అనకొండలే
రాజ్యమేలుతాయ్...

ఇప్పుడు. ఎప్పుడు జరిగేది అదే
బోఫోర్స్ అవినీతి బోర్డర్ దాటితే
అదానీ అవినీతి ఎల్లలు దాటింది

బహుశా ఒలింపిక్స్‌లో వెనుకబడ్డ
భారత దేశాన్ని అవినీతిలో విశ్వవిజేతగా
నిలబెట్టాడు అదానీ

నమో కాలికింద దేశభక్తి నలిగి
సంపన్నుల అమ్ములపొదిలో
అవినీతి ఆయుధమై ఎగిసింది

డాలర్ డేగలు ఎప్పుడో
భారత భూమిని బుక్కేసాయి
పచ్చని పశుపుకొమ్ము, వేపచెట్టునీ
పేటెంటు భూతం మింగేసింది...

ఇప్పుడు ఇండియా ముఖచిత్రం
అవినీతి అనకొండ అదానీ రూపమై
విపణి వీధిలో పతంగమై
ఎగురుతుంది.. నమో పాలనలో

దేశభక్తులారా...రండీ... ఒక్కొక్కరూ
రండీ
రూపాలు మార్చుకుని రండి...
రైతు ఉద్యమాన్ని గుర్తుకుతెచ్చుకుని
అవినీతి రాబందులను మట్టు
పెట్టేందుకు
గుండెను రాయి చేసుకుని రాజ్యంతో
తలపడదాం... రంగ్ దే భారత్ అని
నినదిద్దాం....

– రెడ్డి శంకరరావు
9494333511

మోడీ వెంటే అదానీ

పొగడదొరువు



'ప్రధానమంత్రి నరేంద్రమోడీ వెళ్లిన ప్రతి దేశానికి అదాని తప్పకుండా వెళ్తారు' ఇది ఇప్పటి మాట కాదు. 2015లోనే ఒక జాతీయపత్రిక ఈ విషయాన్ని ప్రముఖంగా ప్రచురించింది. అయితే, ఈ పర్యటనలు దేశానికి ఎంత వరకు ఉపయోగపడ్డాయన్నదే ప్రశ్న! సమాధానమేమిటంటే, దేశానికన్నా అదాని వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించుకోడానికి, గుత్తాధిపత్యాన్ని నెలకొల్పడానికే ఇవి ఎక్కువగా ఉపయోగపడ్డాయి.

కెన్యా అధ్యక్షుడు, డిసెంబర్ 2023లో న్యూఢిల్లీని సందర్శించారు. మూడు నెలల తర్వాత, మార్చిలో, అదానీ గ్రూపు నైరోబీ విమానాశ్రయాన్ని అప్‌గ్రేడ్ చేయడానికి ప్రతిపాదనను సమర్పించింది. జూన్‌లో, కెన్యా అధికారులు అప్పటి వరకు ఉన్న జాతీయ విమానయాన విధానాన్ని మార్చారు. అవినీతికి వ్యతిరేక పోరాట కార్యకర్త (విజిల్ బ్లోయర్) ఒకరు ఈ ఒప్పందానికి సంబంధించి వెలుగులోకి తెచ్చారు. దీంతో కెన్యా మానవ హక్కుల కమిషన్, బార్ అసోసియేషన్‌లు ఈ ఒప్పందాన్ని సవాల్‌చేస్తూ న్యాయస్థానాన్ని ఆశ్రయించాయి. 'వ్యూహాత్మక, లాభదాయకమైన జాతీయ విమానాశ్రయాన్ని ప్రైవేట్ సంస్థకు లీజుకు ఇవ్వడం అహేతుకం' అని ఆ సంస్థలు వాదించాయి. ఎటువంటి పోటీ బిడ్డింగ్ లేకుండా ఈ వ్యవహారం రహస్యంగా జరుగుతున్నట్లు అవి నిరూపించాయి. మరోవైపు ప్రజలు కూడా ఆందోళనలకు దిగారు. దీంతో ఆ ఒప్పందాన్ని అక్కడి హైకోర్టు తాత్కాలికంగా నిలిపివేసింది. కెన్యా పార్లమెంటులో ఈ విషయమై నిలదీయడంతో అక్కడి ప్రభుత్వ సలహాదారు అదానికి విమానాశ్రయం కోసం ఎటువంటి కాంట్రాక్టు ఇవ్వలేదని, అయితే, అధిక వోల్టేజి విద్యుత్ లైను నిర్మించేందుకు 1.3 బిలియన్ డాలర్ల విలువైన రాయితీలు మాత్రం ఇచ్చినట్లు ప్రకటించారు.


బంగ్లాదేశ్‌లో...

వివాదాస్పదంగా మారిన బంగ్లాదేశ్ ఒప్పందం కూడా మోడీ దౌత్యపరమైన చర్యల్లో భాగంగానే కుదిరింది. 2015 జూన్‌లో ప్రధానమంత్రిగా ఢాకాకు మోడీ తన మొదటి పర్యటన చేశారు. ఈ సందర్భంగా, బంగ్లాదేశ్‌కు విద్యుత్ అవసరాలను తీర్చడంలో భారతదేశం ప్రధాన భాగస్వామి అవుతుందని ఆయన చెప్పారు. ఈ పర్యటన ముగిసిన రెండు నెలల తర్వాత, జార్ఖండ్ నుండి విద్యుత్ ఎగుమతి కోసం అదానీ గ్రూపుతో బంగ్లాదేశ్ అవగాహన ఒప్పందంపై సంతకం చేసింది. దీనిలో భారీ అవినీతి ఉందని కొన్ని సంవత్సరాలుగా బంగ్లాదేశ్‌లో ప్రతిపక్షాలు ఆందోళనలు చేస్తున్నాయి. అయితే, హసీనా ప్రభుత్వం వాటిని పట్టించుకోలేదు. ప్రజా తిరుగుబాటుతో అధికారం చేతులు మారడంతో ఆ ఒప్పందాన్ని సమీక్షించాలని అక్కడి తాత్కాలిక ప్రభుత్వం నిర్ణయించింది.

శ్రీలంకలో...

బంగ్లాదేశ్‌లో మాత్రమే అదానీ ప్రాజెక్టులను వివాదాలు ముంచెత్తలేదు. అనేక దక్షిణాసియా దేశాల్లో ఇదే స్థితి. శ్రీలంకలో ఎలక్ట్రిసిటీ బోర్డు అధికారి ఒకరు ఆ దేశ పార్లమెంటరీ కమిటీకి అదానీ గ్రూప్‌నకు పవన విద్యుత్ ప్రాజెక్టును అప్పగించాలని మోడీ ఒత్తిడి తెస్తున్నట్లు దేశాధ్యక్షుడు గొటబయ రాజపక్సే తనతో చెప్పారని తెలిపారు. 2021 నవంబర్‌లో గ్లాస్గోలో జరుగుతున్న వాతావరణ మార్పుల సదస్సులో భాగంగా మోడీని రాజపక్సే కలుసుకున్న కొద్ది రోజుల తర్వాత ఇది జరిగింది. ఈ

మోడీ సమావేశాల నుండి అదానికి లబ్ధి వరకు



ప్రకటన శ్రీలంకలో కలకలం రేపింది. దీంతో ఆ అధికారి తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవడంతోపాటు, పదవికి రాజీనామా చేశారు. అంతకుముందు, ఫిబ్రవరి 2020లో, ప్రధాని మహింద రాజపక్స ఢిల్లీలో మోడీని కలుసుకున్నారు 'ఆర్థికంగా ముఖ్యమైన విషయాల' గురించి చర్చించినట్లు ఆయన ప్రకటించారు..

నేపాల్‌లో ...

ఈ ఏడాది నేపాల్‌లోని అంతర్జాతీయ విమానాశ్రయాలను స్వాధీనం చేసుకునేందుకు అదానీ గ్రూప్ అక్కడి అధికారులతో చర్చలు జరుపుతోంది. చైనా నుండి రుణం తీసుకుని నిర్మించిన పోఖారా మరియు భైరహవాలోని రెండు కొత్త విమానాశ్రయాలు నేపాల్‌కు ఆర్థికంగా లాభసాటిగా లేవు. జెట్ విమానాల రాకపోకల కోసం ఎత్తైన మార్గాలను మన దేశం తెరవకపోవడం దీనికి కారణం, జూన్ 2023లో జరిగిన సమావేశంలో నేపాల్ ప్రధాని మోడీతో ఈ సమస్యను లేవనెత్తారు, ఆ తర్వాత అదానీ గ్రూప్ అధికారులు ఖాట్మండును సందర్శించి నేపాల్ పౌర విమానయాన అధికారులతో వాటిని స్వాధీనం చేసుకునే విషయమై చర్చలు జరిపారు.

టాంజానియా నుండి వియత్నాం వరకు....

2017 మార్చిలో మలేషియా ప్రధాన మంత్రి నజీబ్ తున్ రజాక్‌కు న్యూఢిల్లీలో మోడీ ఆతిథ్యం ఇచ్చారు. ఈ భేటీ జరిగిన ఒక నెల తర్వాత, అదానీ గ్రూపు కారీ ద్వీపంలో మెగా కంటైనర్ పోర్ట్ ప్రాజెక్ట్‌ను అభివృద్ధి చేయడానికి మలేషియా మౌలిక సదుపాయాల సంస్థతో ఒక అవగాహన ఒప్పందంపై సంతకం చేసింది.2018 జూన్‌లో మోడీ సింగపూర్‌కు వెళ్లి అక్కడ ప్రధాని లీ సీన్ లూంగ్‌ను కలిశారు. ఒక నెల తరువాత, సింగపూర్ ప్రభుత్వ యాజమాన్యంలోని పెట్టుబడి సంస్థ టెమాసెక్ అదానీ పోర్ట్‌లలో రూ.1,000 కోట్లు పెట్టుబడి పెట్టింది.

అక్టోబర్ 2023లో టాంజానియా ప్రెసిడెంట్ సమీహా సులుహుకు ఢిల్లీలో మోడీ ఆతిథ్యం ఇచ్చారు. ఎనిమిది నెలల తర్వాత, మే 2024లో అదానీ గ్రూపు దార్ ఎస్ సలామ్ పోర్ట్‌లో కంటైనర్ టెర్మినల్‌ను నిర్వహించడానికి 30 సంవత్సరాల రాయితీ ఒప్పందాన్ని పొందింది. టెర్మినల్ సేవలను అందించే ఎడి పోర్ట్సు గ్రూపు కంపెనీలో 95% వాటాను కొనుగోలు చేయడానికి అబుదాబితో జాయింట్ వెంచర్‌ను కూడా కుదుర్చుకుంది.

. వియత్నాం ప్రధాన మంత్రి ఫామ్ మిన్ చిన్ 2024 జూలై-ఆగస్టులో ఢిల్లీకి వచ్చారు. మోడీని కలిసిన అదే రోజు, గౌతమ్ అదానీని కూడా ఆయన కలిశారు. ఈ భేటీ తరువాత అదానీ గ్రూపు వియత్నాంలోని రెండు విమానాశ్రయాలలో పెట్టుబడులు పెట్టనున్నట్లు ప్రకటించింది. ఓడరేవును నిర్మించే ప్రణాళికలు ఆమోదం దిశలో ఉన్నట్లు తెలిపింది,

. జూలై 2017లో ఇజ్రాయిల్‌ను నరేంద్రమోడీ సందర్శించారు. ఆ దేశాన్ని సందర్శించిన మొదటి భారత ప్రధానిగా ఆయన గుర్తింపుపొందారు. ఆ తర్వాత అదానీ గ్రూప్ ఇజ్రాయిల్‌తో గణనీయమైన వ్యాపార సంబంధాలను ఏర్పరచుకుంది. జనవరి 2018లో ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుకు మోడీ ఢిల్లీలో ఆతిథ్యం ఇచ్చారు. అదే సంవత్సరం డిసెంబర్‌లో, అదానీ గ్రూప్ ఇజ్రాయిల్ సంస్థ ఎల్బిట్ సిస్టమ్స్‌తో కలిసి మిలటరీ అవసరాల కోసం డ్రోన్‌లను తయారు చేసే యూనిట్‌ను తెలంగాణలో ప్రారంభించింది. 2022లో, అదానీ గ్రూప్ ఇజ్రాయిల్‌లోని హైఫా పోర్టును కొనుగోలు చేసింది.

ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఉదాహరణలు. నరేంద్రమోడీతో పాటు అదాని గ్రూపు అధినేత గౌతమ్ అదాని కూడా గుజరాత్‌కు చెందిన వారే అన్నది అందరికీ తెలిసిన విషయమే. వారిద్దరి మధ్య ఉన్న సన్నిహిత సంబంధాల గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. 2014లో మోడీ ప్రధాని అయిన తరువాత అదాని గ్రూపు వ్యాపార సామ్రాజ్యం అనూహ్యంగా పెరిగింది. వివిధ రంగాలకు విస్తరించింది. మన దేశంలో విమానాశ్రయాలు, ఓడరేవులు, బొగ్గుగనులు, విద్యుత్, గ్యాస్ రంగాల్లో అతి పెద్ద ప్రైవేటు యాజమాన్య సంస్థగా విస్తరించింది. ఈ పరిణామం మోడీ ప్రభుత్వం అనుసరించిన ఆశ్రిత పెట్టుబడిదారి విధానం (క్రోని క్యాపిటలిజం)కు నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది. గత ఏడాది విడుదలైన హిండెన్‌బర్గ్ నివేదిక అదాని అక్రమాలను వెలుగులోకి తెచ్చింది. ఆ నివేదిక వెలువడిన తరువాత స్విస్ అధికారులు తైవాన్ నివాసి ఒకరిని అదాని తరుపున మనీ లాండరింగ్‌కు పాల్పడుతున్నారంటూ ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అమెరికన్ కోర్టు చొరవతో తాజాగా మరిన్ని అక్రమాలు వెలుగులోకి వచ్చాయి.

(స్క్రోల్ ఆధారంగా)

వ్యాపార సామ్రాజ్య విస్తరణ ఇలా..

1978 : దేశ ఆర్థిక రాజధాని ముంబైలో డైమండ్ సార్టర్‌గా వృత్తి ప్రారంభం, ఆ తరువాత కొన్ని సంవత్సరాలు సోదరుడు మహాసుఖ్‌భాయ్ అదానికి ప్లాస్టిక్ తయారీ వ్యాపారంలో సహకారం

1988 : అదాని ఎక్స్‌పోర్ట్సు పేరుతో కమోడిటి ట్రేడింగ్ వ్యాపారం ప్రారంభం. త్వరలోనే ఎగుమతులు, దిగుమతులకు వ్యాపార విస్తరణ. ఆ సమయంలో ఆ సంస్థ టర్నోవర్ రెండు కోట్ల రూపాయలు.

1994 : అదాని ఎంటర్‌ప్రైజెస్ స్థాపన. ముంబాయి స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో నమోదు. ఆహార సంస్థ కార్గిల్‌తో కలిసి ముంద్రా నుండి ఉప్పును ఎగుమతి చేయడానికి గుజరాత్ ప్రభుత్వంతో జాయింట్ వెంచర్ ఒప్పందం. కార్గిల్ ఆ ఒప్పందం నుండి తప్పుకున్న తరువాత కూడా అదాని సంస్థ కొనసాగింది. ఆ సమయంలో కంపెనీ టర్నోవర్ 150 కోట్ల రూపాయలు.

1998 : ముంద్రా పోర్టులో అదాని చేతికి కొన్ని ఓడరేవులు లభ్యం. ఆ రంగంలో అదాని మొదటి అడుగులు ఇవి. దాదాపుగా ఆ సమయంలోనే కేంద్రంలో వాజ్‌పేయి నేతృత్వంలోని మొదటి బిజెపి ప్రభుత్వం ఏర్పడటం గమనార్హం.

1999 : బొగ్గు వ్యాపారానికి విస్తరణ. కంపెనీ టర్నోవర్ 2,853 కోట్ల రూపాయలకు చేరిక

2000 : అదాని ఎంటర్‌ప్రైజెస్ భారతదేశంలో అతి పెద్ద ప్రైవేటురంగ వ్యాపార సంస్థగా అవతరణ. అదానికి చెందిన ముంద్రా ఓడరేవుకు దేశంలో అతి పెద్ద ప్రైవేటు ఓడరేవుగా గుర్తింపు.

2001 : సహజ వాయువు పంపిణీ వ్యవస్థ పూర్తిగా అదాని చేతుల్లోకి. దేశంలో అతి పెద్ద సహజవాయువు పంపిణీదారుగా అవతరణ.

2002 : గుజరాత్‌లో మతోన్మాద హింస చెలరేగిన సంవత్సరం. కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రి (సిఐఐ) కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్తలు పలువురు ముస్లింలపై జరిగిన హింసకు నరేంద్రమోడీని విమర్శించారు. అయితే, గౌతమ్ అదాని మోడీని సమర్థించారు. సిఐఐ కన్నా అధికంగా 'వైబ్రెంట్ గుజరాత్' అంతర్జాతీయ వ్యాపార శిఖరాగ్ర సదస్సును నిర్వహించడంలో మోడీకి సహకరించారు.

2006 :దేశపు అతిపెద్ద బొగ్గు దిగుమతిదారుగా అదాని సంస్థ అవతరణ

2007 : నరేంద్రమోడీ నేతృత్వంలోని గుజరాత్ ప్రభుత్వం ముంద్రాలో అదానికి 140 చదరపు మైళ్ల భూమిని నామమాత్రపు ధరకు (చ.మీ ఒక్క రూపాయి నుండి 32 రూపాయల వరకు) కేటాయించింది. ఈ ప్రాంతం చుట్టూ ఉన్న భూమిని ప్రత్యేక ఆర్థికజోన్‌గా ప్రకటించింది. కంపెని సులభంగా వృద్ధి చెందడం కోసం పన్నులను కూడా తగ్గించింది.

2008 : విదేశాలలో తొలి వాణిజ్య అడుగు. ఇండోనేషియాలో బొగ్గు గని కొనుగోలు

2009 : విద్యుత్ రంగంలోకి ప్రవేశం. ఆస్ట్రేలియాలోని గెలీలీ బొగ్గుగని, అబాట్ పాయింట్ పోర్టు స్వాధీనం.

2012 : దేశంలోని అతిపెద్ద విద్యుత్ ఉత్పత్తిదారుల్లో ఒకటిగా గుర్తింపు

మోడీ ప్రధాని అయిన తరువాత

2014 : సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో గౌతమ్ అదానికి చెందిన కార్పొరేట్ జెట్‌లో మోడీ ప్రయాణం. ఎన్నికలలో గెలిచి ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేయడానికి గుజరాత్ నుండి ఢిల్లీకి అదే విమానంలో వెళ్లిన మోడీ. ఆ సమయానికి అదాని గ్రూపు టర్నోవర్ 75,659 కోట్ల రూపాయలుగా అంచనా!

నవంబర్ 19, 2014 : ఆస్ట్రేలియాలోని కార్మైకేల్ మైన్ ప్రాజెక్టు కోసం అదాని గ్రూపునకు ఒక్క బిలియన్ డాలర్ల రుణం ఇవ్వడానికి సిద్ధమైన ఎస్‌బిఐ. దీనిపై వివాదం చెలరేగడంతో వెనక్కి తగ్గినప్పటికీ ఆ తరువాత నుండి కొంత కాలం క్రితం వరకు 21వేల కోట్ల రూపాయల వరకు రుణంగా ఇచ్చింది.

2015 : ప్రధానమంత్రిగా కెనడా, ఫ్రాన్స్‌లలో మోడీ మొదటి పర్యటనలలో ఆయనతోపాటు గౌతమి అదాని కూడా ఉన్నారు. ఆ తరువాత వివిధ దేశాల పర్యటనలో ఇదే పద్ధతి కొనసాగింది.

2015: పర్యావరణ మంత్రిత్వ శాఖ 2013లో అదానీ గ్రూపునకు ముంద్రాలో వాటర్‌ఫ్రంట్ అభివృద్ధి ప్రాజెక్టును అమలు చేస్తున్నప్పుడు చట్టాలను ఉల్లంఘించినందుకు 200 కోట్ల జరిమానా విధించింది. మోడీ ప్రభుత్వం దీనిని రద్దు చేసింది.

2017: బొగ్గు కొరత, విద్యుత్ కొరత నేపథ్యంలో దేశీయ బొగ్గు ధర కంటే పది రెట్లు ఎక్కువ చెల్లించి బొగ్గును దిగుమతి చేసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ కాంట్రాక్టు అదానీ గ్రూప్‌నకు దక్కింది.

2019: విదేశాంగ శాఖ, నీతి ఆయోగ్ అధికారులు అభ్యంతరాలు వ్యక్తం చేసినప్పటికీ, విమానాశ్రయాలను నడపడంలో ముందస్తు అనుభవం లేని అదానీ గ్రూపునకు ఆరు విమానాశ్రయాలను నిర్వహించడానికి మోడీ ప్రభుత్వం అనుమతించింది. అహ్మదాబాద్, లక్నో తిరువనంతపురం, మంగళూరు, జైపూర్, గౌహతి విమానాశ్రయాలను అదానికి అప్పగించారు.

2021: ముంబై అంతర్జాతీయ విమానాశ్రయం కార్యకలాపాలను అదానీ గ్రూప్ స్వాధీనం చేసుకుంది.

ఆగస్ట్ 2022: అదానీ డేటా నెట్‌వర్క్స్ లిమిటెడ్ స్పెక్ట్రమ్ బ్యాండ్ కోసం బిడ్‌ను గెలుచుకుంది. కంపెనీ తన డేటా సెంటర్‌లు, ఇతర వ్యాపార కార్యకలాపాల కోసం ప్రైవేట్ నెట్‌వర్క్‌ను రూపొందించడానికి ఈ స్పెక్ట్రమ్ బ్యాండ్‌ని ఉపయోగించాలని భావిస్తోంది.

సెప్టెంబర్ 2022: అదానీ గ్రూప్ రెండు ప్రధాన సిమెంట్ కంపెనీలను కొనుగోలు చేసింది.

డిసెంబర్ 2022: మహారాష్ట్ర ప్రభుత్వం అదానీకి ధారవి రీడెవలప్‌మెంట్ ప్రాజెక్ట్‌ను అప్పగించింది.

నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా ఉన్న రెండు పర్యాయాలలో, అదానీ గ్రూప్ వృద్ధి 4500శాతంగా అంచనా వేస్తున్నారు.


ఆర్థిక విధానాల దుష్ఫలితమే !

ఒక వైపు అసమానతలు - మరో వైపు ఆర్థిక నేరగాళ్లు

వివికె సురేష్



గత మూడు దశాబ్దాలుగా ప్రభుత్వాలు అనుసరించిన సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ విధానాల ఫలితంగా గతంలో ఎన్నడూ లేని విధంగా తీవ్రమైన ఆర్థిక అసమానతలకు, అత్యధిక స్థాయి ఉపాధి కొరతకు మన దేశం నిలయమైంది. ఒక వైపు సంపద పెరుగుతున్నప్పటికీ దానిలో అత్యధిక భాగం సంపద కొంత మంది చేతుల్లో మాత్రమే కేంద్రీకృతమైంది. ప్రభుత్వ విధానాలు కోట్లమంది సామాన్యుల కన్నా కొద్దిమంది సంపన్నులకే మేలు చేశాయని స్పష్టమైంది. మానవాభివృద్ధి నివేదిక, ఆక్స్‌ఫామ్ నివేదిక, ఆకలి సూచి, అసమానతల సూచి, సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ (సి.ఎం.ఐ.ఇ) నివేదికలను పరిశీలిస్తే.... కోట్లాది మంది ప్రజానీకం తీవ్రమైన దుర్భర జీవితాలను గడుపుతున్నారని అర్థమవుతోంది. సుమారు 83 కోట్ల మందికి ప్రతి నెలా ఆహార గింజలు సరఫరా చేస్తున్నామని కేంద్ర ఆర్థికమంత్రి స్వయంగానే ప్రకటించారు. విద్య, ఆరోగ్యం, మంచినీటి వంటి జీవితావసరాలు పెనుభారమయ్యాయి. ఆర్థికాభివృద్ధి అంటే జి.డి.పి గణాంకాలు, స్టాక్ మార్కెట్ల సూచీలు వంటివి కావు. ప్రజల జీవన స్థితిగతులు మరింత మెరుగుపడటం. ఆక్స్‌ఫామ్ నివేదిక ప్రకారం కేవలం 1 శాతం మంది బడా సంపన్నుల వద్ద 47.5 శాతం సంపద కేంద్రీకృతమైతే, అట్టడుగు 50 శాతం మంది ప్రజల వద్ద కేవలం 3 శాతం సంపద మాత్రమే ఉన్నది. ప్రభుత్వాలకు పన్నులు చెల్లిస్తున్నది కూడా కోట్లమంది సామాన్య ప్రజలే. మొత్తం జి.ఎస్.టి పన్నుల్లో 64 శాతం చిట్టచివరనున్న 50 శాతం మంది నుండి వసూలవుతోంది. బడా కార్పొరేట్లు బకాయి పడ్డ దాదాపు 14 లక్షల కోట్ల రూపాయల రుణాలను ప్రభుత్వం మాఫీ చేయడం దుర్మార్గం కాదా! ప్రజల సొమ్ము కదా అది.



2013-22 కాలంలో బడా కార్పొరేట్లకు ఇచ్చిన పన్ను రాయితీల ఫలితంగా ప్రభుత్వం 8.22 లక్షల కోట్ల రూపాయల ఆదాయాన్ని కోల్పోయింది. కేవలం ఒక్క కార్పొరేట్ టాక్స్ రూపంలోనే గత ఐదేళ్లలో కార్పొరేట్ వర్గాలు 3.14 లక్షల కోట్ల మేరకు లాభపడ్డాయి. అందువల్ల ఏ ఆర్థిక విధానాలు ఘోరంగా విఫలమయ్యాయో ఆ విధానాలనే బిజెపి నాయకత్వంలోని ప్రభుత్వం మరింత వేగవంతంగా అమలు చేయడం ఈ రకమైన తీవ్ర అనర్థాలకు దారి తీస్తోంది. ఫలితంగా దేశస్వావలంబన అత్యంత ప్రమాదంలో పడింది.

రెండో వైపు రాజకీయ, ఆర్థిక వ్యవస్థలను కొద్దిమంది ఆర్థికవేత్తలు శాసిస్తున్నారు. విజయ్ మాల్యా, నీరవ్‌మోడీ, లలిత్‌మోడీ వంటి బడా వ్యాపారవేత్తలు తీవ్రమైన ఆర్థిక నేరాలకు పాల్పడి విదేశాలకు పారిపోయారు. ఇప్పుడు గౌతమ్ అదానీతో సహా మరికొంత మందిపై అమెరికాలోని న్యూయార్క్ తూర్పు రీజియన్ కోర్టులో కేసులు నమోదయ్యాయి. డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్ మరియు సెక్యూరిటీస్ & ఎక్స్ఛేంజ్ కమీషన్ (ఎస్.ఇ.సి) వారిపై తీవ్రమైన అభియోగాలు మోపాయి. సోలార్ విద్యుత్ ఒప్పందాల్లో తీవ్ర అవకతవకలు జరిగినట్లు, ప్రభుత్వ పెద్దలకు, అధికారులకు రూ. 2029 కోట్ల లంచాలు ముట్టజెప్పినట్లు వారిపై ఆరోపణలు చేశాయి.

గతంలో అమెరికాకు చెందిన ఇన్వెస్ట్‌మెంట్స్ రీసెర్చి సంస్థ హిండెన్‌బర్గ్ కూడా ఒక నివేదిక ఇచ్చింది. ఆ నివేదికలో కూడా అదానీ విషయాన్ని ప్రస్తావించింది. ఎయిర్ పోర్ట్‌లు, పోర్టులు, విద్యుత్, బొగ్గు వంటి కీలక రంగాల్లో అదానీ గ్రూప్ ఎలా ప్రవేశించిందో, వేల ఎకరాల భూమిని వారికి ఎలా కేటాయించారో ప్రభుత్వ పెద్దలకే తెలియాలి. 2014 తర్వాత కొద్ది సంవత్సరాల్లోనే ప్రపంచ సంపన్నుల జాబితాలో రెండో స్థానానికి గౌతమ్ అదానీ ఏ విధంగా చేరగలిగాడన్నది ప్రజల ముందున్న పెద్ద ప్రశ్న. దేశ సంపదను ఆయన అంతసులువుగా ఎలా చేజిక్కించుకున్నాడన్నది ప్రజలందరూ ఆలోచించాల్సిన విషయమే.

ప్రభుత్వ విధానాల వల్ల నష్టపోతున్నది సామాన్య ప్రజానీకం. ప్రభుత్వ నిర్వాకాల వల్ల అధిక ధరలు, పన్నుల భారాలు, విద్యుత్ ఛార్జీలు ప్రజలకు పెనుశాపంగా మారాయి. సోలార్ విద్యుత్ ఒప్పందాలలో జరిగిన కుంభకోణాల వల్ల 30 సంవత్సరాల పాటు ప్రజలు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది. ఈ భారాలు సుమారు లక్ష కోట్ల వరకూ ఉంటుందని ఒక అంచనా. కెన్యా, బంగ్లాదేశ్, శ్రీలంక వంటి దేశాలు అదానీ గ్రూప్‌తో చేసుకున్న ఒప్పందాలను సమీక్షించే దిశగా ఆలోచన చేస్తున్నట్లు మీడియాలో కథనాలు వచ్చాయి. అందువల్ల మన దేశంలో కూడా అదానీతో కుదుర్చుకున్న ఒప్పందాలపై తక్షణం విచారణ జరగాలి. ప్రజావ్యతిరేక ఒప్పందాలను తక్షణమే రద్దు చేయాలి. అవినీతికి పాల్పడ్డ వారందరిపై కఠిన చర్యలు తీసుకోవాలి.

మన ప్రజాస్వామ్య, రాజకీయ, ఆర్థిక వ్యవస్థలపై బడా కార్పొరేట్ల దుష్ప్రభావాన్ని నిలువరించేందుకు ప్రజానీకం సన్నద్ధం కావాలి. ప్రత్యామ్నాయ ఆర్థిక విధానాలకై సమైక్యంగా ఉద్యమించాలి.

(రచయిత మధ్యతరగతి ఉద్యోగ సంఘాల సమన్వయ కమిటీ కన్వీనర్, గుంటూరు జిల్లా)

అదాని ప్రదేశ్‌గా రాష్ట్రం



మంచికలపూడి శివాజి

అదానీకి అత్యంత విలువైన ప్రజల ఆస్తులను రాష్ట్ర ప్రభుత్వం కేటాయిస్తోంది. 2014-19 మధ్య టిడిపి ప్రభుత్వ హయాం చివరలో మొదలైన ఈ తంతుకు గత వైసిపి ప్రభుత్వం పూర్తిగా సహకరించింది. ఇప్పుడు మళ్లీ అదే ప్రక్రియ జరుగుతోంది. దీంతో ఆంధ్రప్రదేశ్ కాస్తా అదాని ప్రదేశ్‌గా మారిపోతోంది.

కేంద్రప్రభుత్వం రీవ్యాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీం(ఆర్‌డిఎస్‌-ఎస్)ను తీసుకొచ్చింది. బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాలు కూడా అంగీకరించని ఈ స్కీంను వైసిపి ప్రభుత్వం అంగీకరించింది. ఇందులో ప్రధానమైన అంశం వ్యవసాయానికి, ఇళ్లకు, స్మార్ట్‌మీటర్లు ఏర్పాట్లు. ఈ స్కీం ప్రకటించిన సమయంలోనే అదానీ గ్రూప్ స్మార్ట్ మీటర్ల ఉత్పత్తి రంగంలోకి అడుగుపెట్టింది. రాష్ట్రంలో ఈ మీటర్లను బిగించే కాంట్రాక్టులను షిర్డిసాయి ఎలక్ట్రికల్స్‌తో పాటు అదానీకి రాష్ట్రప్రభుత్వం కట్టబెట్టింది. దేశవ్యాప్తంగా 2.3 కోట్లు స్మార్ట్‌మీటర్లను ఈ ఏడాది మార్చి వరకు అదాని కంపెనీ బిగించింది. రాష్ట్రంలో 41.80 లక్షల మీటర్లను రూ.5200 కోట్లతో ఇళ్లు, ప్రభుత్వ కార్యాలయాలకు బిగిస్తోంది. అదానీ ఉత్పత్తి చేసే సోలార్ పవర్‌ను వ్యవసాయ విద్యుత్ పేరుతో సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ (సెకి) నుంచి యూనిట్‌కు రూ.2.49లకు తీసుకునేలా ఏడు వేల మెగావాట్ల ఒప్పందం విద్యుత్ పంపిణీ సంస్థలు కుదుర్చుకున్నాయి. ఈ ఒప్పందంలో అవినీతి జరిగినట్లు అమెరికాలో కేసు నమోదైన సంగతి తెలిసిందే. అదేవిధంగా 6,200 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసే 5 పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులను అప్పగించింది. జెన్‌కో థర్మల్ కేంద్రాలకు విదేశీ బొగ్గు సరఫరా సరఫరా టెండర్లనూ అదానీ సంస్థ వదలడ్లేదు. కృష్ణపట్నం ప్లాంట్‌కు 7.5 లక్షల టన్నుల విదేశీ బొగ్గు టన్నుకు రూ.13,100 చొప్పున సరఫరా చేసే పనులనూ అదానీకే ప్రభుత్వం కట్టబెట్టింది. ఇది కాకుండా వైఎస్ జగన్ సిఎం హోదాలో వెళ్లిన దావోస్ పెట్టుబడుల సదస్సులో 10వేల మెగావాట్లకు సంబంధించిన సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టుకు ఒప్పందం కుదిరింది.

పోర్టులు

కృష్ణపట్నం పోర్టులో 75 శాతం వాటాను 2020 అక్టోబరులో అదాని సంస్థ దక్కించుకుంది. మిగిలిన 25 శాతాన్ని 2021 ఏప్రిల్ 5వ తేదిన రూ.2800 కోట్లకు అదాని దక్కించుకుంది. గంగవరం పోర్టు లిమిటెడ్‌లో రాష్ట్రప్రభుత్వానికి ఉన్న 10.4 శాతం ఈక్విటీని రూ.645.10 కోట్లకు అదాని సంస్థకు ప్రభుత్వం విక్రయించింది.

విశాఖలో డేటా సెంటర్

2014-19లో చంద్రబాబు ప్రభుత్వ హయాంలో 2019 జనవరి 14న విశాఖలో గ్రీన్ డేటా సెంటర్ పేరుతో విశాఖలో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ప్రాజెక్టు విలువ రూ.70వేల కోట్లు. అనంతరం జగన్ ప్రభుత్వం రెండుసార్లుగా రూ.3058 కోట్లు విలువ చేసే 190.29 ఎకరాలను భూములను కట్టబెట్టింది.

మైనింగ్

ఎపి ఖనిజాభివృద్ధి సంస్థ(ఎపిఎండిసి)కు మధ్యప్రదేశ్‌లోని సులియారీలో ఉన్న బొగ్గు ప్రాజెక్టు నుంచి తవ్వితీసే బొగ్గును కొనుగోలు చేసే టెండర్లను ప్రభుత్వం అడ్డగోలుగా అదానికే కట్టబెట్టింది. రాష్ట్రంలో మూడు బీచ్ శాండ్ లీజుల్లో తవ్వకాలను అదాని సంస్థలకు కట్టబెట్టేందుకు గత ప్రభుత్వం విశ్వప్రయత్నాలు చేసింది. ఎపిఎండిసి పేరుతో శ్రీకాకుళం జిల్లా గారలో రెండు లీజుల్లో 909.85 హెక్టార్లు, విశాఖ జిల్లా భీమునిపట్నం పరిధిలోని 90.15 హెక్టార్లలో ఒక లీజు మొత్తం వెయ్యి హెక్టార్లలో ప్రాజెక్టు డెవలపర్ అండ్ ఆపరేటర్ ఎంపికకు గత ఏడాది డిసెంబర్‌లో టెండర్లు పిలవగా అదాని కాకుండా మరో రెండు సంస్థలు వచ్చాయి. బిడ్ దక్కితే వారంలో రూ.100కోట్లు జమ చేయాలనే నిబంధనపై హైకోర్టులో పిల్ వేయడంతో ఈ ప్రక్రియ ఆగింది.


పంప్డ్ స్టోరేజ్ ప్లాంట్ ప్రాజెక్టుల వివరాలు

ప్రాజెక్టు సామర్థ్యం (మెగావాట్లు)	ప్రాంతం
1000	గండికోట, కడప
500	చిత్రావతి, సత్యసాయి
1200	కురుకుర్తి, విజయనగరం జిల్లా
1000	కర్రివలస, విజయనగరం జిల్లా
1500	పెదకోట, అల్లూరి జిల్లా
1000	రైవాడ, అనకాపల్లి జిల్లా

ఆపరేషన్ సేవ్ అదానీ

తెలకపల్లి రవి

అమెరికాలో బహిర్గతమైన అదాని లంచాల కుంభకోణంపై సమగ్ర దర్యాప్తు జరపాలనీ, ఆ సౌర విద్యుత్ సరఫరా ఒప్పందాన్ని రద్దు చేయాలనీ ప్రతిపక్షాలు కోరుతున్నాయి. అయితే మీడియాలో పెద్ద భాగం అదాని చేతుల్లో వుండగా, మొత్తంగా బిజెపి ప్రాబల్యం సాగుతుంది. అందుకే పరిమితంగా వార్తలు తప్ప జాతీయంగా ఆయన కుంభకోణాలపై ఎలాంటి నిశిత పరిశోధన గానీ, అక్రమాల వివరాలు గానీ రావడం లేదు. బయటకు వచ్చిన వాటిని కూడా తొక్కిపట్టే, వెనక్కు నెట్టే కుట్రలు సాగుతున్నాయి. మొత్తంగా అదానిని రక్షించే ప్రక్రియ నడుస్తున్నది.



కేంద్రం మూగనోము

ఈ వ్యవహారం ప్రధాని మోడీతో మొదలవుతుంది. అవినీతిపై సింహస్వప్నం నేనేనంటూ వీరంగం తొక్కే మోడీ హయాంలోనే అదానీ అమాంతం పెరిగిపోవడం మొదలైంది. చిన్న ఆరోపణలకే ప్రత్యర్థి నేతలపై సిబిఐ, ఇడి, ఐటి లతో త్రిశూల వ్యూహం ప్రయోగించే ఆయన అదానిపై కొండంత ఆరోపణలు వచ్చినా చలించలేదు. తన విదేశీ పర్యటనలలో అదానీలకు అనుకూలంగా పనిచేసిన సందర్భాలున్నాయి. ఆస్ట్రేలియా బొగ్గు గనుల కేటాయింపు, శ్రీలంకలో కాంట్రాక్టుల విషయంలో ఆయన పాత్ర చర్చకు కారణమైంది. అదాని గ్రూపు రుణాల సేకరణలోనూ, షేర్ల మార్కెట్‌లో విలువలు పెంచి చూపుతూ మాయ చేయడంలోనూ మోసాలకు పాల్పడిందని నివేదికలు వచ్చినా, కేసులు నడిచినా కేంద్రం జోక్యం చేసుకోకుండా వారు కోలుకోవడానికే తోడ్పడింది. ఇప్పుడు కూడా అమెరికాలో వచ్చిన ఆరోపణలకు ఇండియాలో చట్టబద్ధత లేదని, కేంద్రం గురించి ఏమీ చెప్పలేదని బుకాయిస్తున్నది. ఆరోపణలకు గురైనవన్నీ బిజెపియేతర ప్రభుత్వాలేనని రాజకీయంగా మాత్రం దాడి చేస్తున్నది. మరి ప్రతిపక్ష రాష్ట్రాలపై ఎందుకు దర్యాప్తు చేయడం లేదు? అదానికి నష్టం గనక. సెకీ కేంద్ర సంస్థ అయినప్పుడు రాజ్యాంగపరంగా, నైతికంగా దాని చర్యలకు బాధ్యత తీసుకోవాలి కదా? గతంలోలాగే ఇప్పుడూ పార్లమెంటులో అదానిపై చర్చకు తిరస్కరిస్తూ వాయిదాలతో కాలక్షేపం చేస్తోంది. ఆరోపణల్లో అధిక మొత్తానికి సంబంధించిన ఎ.పిలో ఎన్‌డిఎ సర్కారు వున్నా ఏ చర్యకూ సిద్ధపడటం లేదంటే అభయం ఇస్తున్నారనేది స్పష్టం. విశ్వగురు బిరుదాంకిత మోడీజీ విశ్వవ్యాపితంగా అప్రతిష్ట తెచ్చే అదానిని మాత్రం అంటుకోరనేది ప్రపంచమంతటికీ తెలిసిన రహస్యం. అదానిపై ఆరోపణలు జార్జి సొరోస్ కావాలనే చేయిస్తున్న అంతర్జాతీయ కుట్ర అని సంఘ పరివార్ ప్రచారం చేస్తోంది. హిండెన్ బర్గ్ నివేదికపైనా గతేడాది మంత్రి స్మృతి ఇరానీ నేరుగా ఇదే ఆరోపణ చేశారు. అదానీని సమర్థించడం దేశభక్తికి నిదర్శనమని వారి భావన.

డోనాల్డ్ ట్రంప్, అమెరికా

మరోసారి అమెరికా అధ్యక్షుడుగా ఎన్నికైన ట్రంప్ కూడా ఇంతటి ఆరోపణలపైన పెదవి విప్పింది లేదు. అధ్యక్షుడికి వుండే విశేష అధికారాలతో ఆయన అధికారం చేపట్టాక అదానీపై కేసులు రద్దు చేసే అవకాశం వుందని రవి బాత్రా అనే సీనియర్ కౌన్సిల్ ప్రకటించారు. కోర్టుల్లో విచారణ గాక న్యాయశాఖ వీటిని నమోదు చేసింది గనక మందలింపు, జరిమానా వంటి వాటితోనూ ముగించవచ్చునని కొన్ని వార్తలు. ఇక వైట్‌హౌస్ ప్రతినిధి జీన్ పియర్ ... ఈ ఆరోపణల వల్ల భారత అమెరికా సంబంధాలపై ఎలాంటి ప్రభావం వుండబోదని చెప్పేశారు. మామూలు భాషలో చెప్పాలంటే మోడీకి నచ్చని పని చేయబోమని భరోసా ఇస్తున్నారనుకోవాలి. విదేశీ వ్యాపారాలను అధిక సుంకాలతో హడలగొడతానంటున్న ట్రంప్ అదానీపై ఇంత ఉదారంగా వుండటం వెనక రహస్య బంధాలేమిటి?

రంగంలోకి రోహత్గీ

జగన్ తమ సర్కారు తప్పు చేయలేదని సమర్థించుకోవడం ఒకటైతే- అసలు అదానిలకే వంత పాడటం మరింత విపరీతం. సూపర్ సీనియర్ అడ్వకేట్ ముకుల్ రోహత్గీ, మహేష్ జెఠ్మలానీ అదానీ కంపెనీపై అవినీతి ఆరోపణలే రాలేదని వింత వాదనతో ముందుకొచ్చారు. వారి పత్రిక ఆ వాదనలను దాదాపు పతాక స్థాయిలో ప్రచురించింది. రోహత్గీ స్కిల్ కేసులో చంద్రబాబుకు వ్యతిరేకంగా జగన్ ప్రభుత్వం తరపున వాదించిన సీనియర్ అని తెలుసుకుంటే ఆశ్చర్యం కలగొచ్చు. కానీ కార్పొరేట్ లాయర్ల లావాదేవీలు అలానే వుంటాయి. యుఎస్ 'ఫారిన్ కరప్ట్ ప్రాక్టీసెస్ యాక్ట్' (ఎఫ్‌సిపిఎ) కింద ఆరోపణలకు ఆధారాలు లేవనీ, అదానీల పేర్లే లేవని పల్లవి ఎత్తుకున్నారు. ఆధారాలు లేకపోతే కోర్టుల దాకా వెళ్లే పని లేకుండా న్యాయశాఖ తానే కొట్టేయవచ్చు. ట్రంప్ పగ్గాలు చేపట్టాక అదానీల కేసు రద్దు చేయొచ్చని రవి బాత్రా చెప్పింది మరింత సూటిగా వుంది. ఈ మేరకు మోడీ సర్కారు సంకేతాలు వుండొచ్చని కూడా భావిస్తున్నారు. ఒక వేళ అమెరికా సమన్లు జారీ చేసినా, అవి సాంకేతికంగా ఇండియాలో చెల్లవని మీడియాలో భారీ ప్రచారం సాగింది.

సెకి స్పందన

ఈ మొత్తం వ్యవహారంలో కేంద్ర బిందువు లాంటిది సెకి. చాలా ఆలస్యంగా, అదీ అనేక విమర్శల తర్వాతనే స్పందించింది. పునరుత్పాదక ఇంధనాలు (రెన్యూవబుల్ ఎనర్జీ) కొనుగోలు చేయాలనుకునే రాష్ట్రాల విద్యుత్ సంస్థలకూ, అమ్మడానికి ముందుకొచ్చే కంపెనీలకు మధ్యవర్తిగా వుండటం, వారి వారి ప్రతిపాదనలను తీసుకుని తుది ఒప్పందం ఖరారు చేయడం, అందుకు అవసరమైన రుణాలు సమకూర్చడం, అవసరమైతే వనరులతో తేడాలు భర్తీ చేయడం, సరఫరా వ్యవస్థను అమర్చడం తన పనిగా చెప్పింది. అంటే అమ్మేవారికి ముందు పవర్ అవార్డు ఒప్పందాలు (పిఎఎ) జారీ చేస్తుంది. పవర్ సేల్స్ ఒప్పందాలు (పిఎస్ఎ లు), కొనేవారితో పవర్ పర్చేజ్ ఒప్పందాలు (పిపిఎ లు) కుదురుస్తుంది. అదాని వివాదంతో సంబంధం లేనట్టు సాధారణ ప్రకటనగా ఈ సమాచారం విడుదల చేయడం గమనించ దగింది. అదానీలకే భారీగా పిఎఎలు ఇవ్వడం ఒక పథకం ప్రకారమే జరిగింది. వారి రేట్లు ఎక్కువగా వుండటంతో ఎవరూ కొనడానికి సిద్ధం కాలేదు. దాంతో రేటు తగ్గించి మరో రూపంలో ముందుకొచ్చారు. వారితో పాటు తక్కువ పరిమాణంలో సరఫరాకు అవార్డు పొందిన అజూర్ కంపెనీకి భారీ ముడుపులు చేత కాలేదు. దాంతో అదానిలు అజూర్‌ను కూడా కలుపుకున్నారు. గౌతం అదాని స్వయంగా జగన్‌ను మూడుసార్లు కలిసి రేట్లు మాట్లాడుకున్నారు. తర్వాత మొత్తం తామే తీసుకున్నారు. అంతా కుదిరిన తర్వాత సెకితో పిపిఎలు ఖరారు చేశారు. అమెరికా కేసులో తమ పేరే రాలేదని సెకీ చైర్మన్ సమర్థించుకోవడం నిజంగా హాస్యాస్పదం. కేంద్ర సంస్థగా సమన్వయం, నిధుల కల్పన, లోటు భర్తీ వంటి పనులు ఏ పాత్ర లేకపోతే ఎందుకు చేస్తారు? కనుక నిమిత్త మాత్రులమేనన్నట్టు సెకీ మాట్లాడటం తప్పించుకునే ప్రయత్నమే. తాము సెకీతోనే సంతకాలు చేశామని జగన్ అంటుంటే, మా బాధ్యత లేదని వారనడంలో పొంతనేదీ?

జగన్, వైసిపి మీడియా

మరోవైపు జగన్ అదాని ఎనర్జీతో సౌర విద్యుత్ కొనుగోలుపై సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సెకి) లేఖ రాసిన తర్వాత నెల రోజుల పైన ఆలోచించి వారితోనే ఒప్పందానికి సంతకాలు చేశామని, అదానీలతో తమకు సంబంధం లేదని వాదించారు. చంద్ర బాబు హయాంలో రూ.5కు పైన వున్న యూనిట్ ధరను తాము రూ.2.49 పైసలకు తగ్గించామని, దీనివల్ల పాతికేళ్లలో రూ.లక్ష కోట్లు మిగులుతాయి గనక సంపద సృష్టి అని చెప్పారు. అయిదేళ్ల పాలనకు ఎన్నికైన సర్కారు పాతికేళ్ల ఒప్పందాలకు కట్టుబడటమే ఒక విపరీతం. గుజరాత్‌లోనే ప్లాంటు వుంది గనక ఆ రాష్ట్రానికి ట్రాన్స్‌మిషన్ చార్జీలు తక్కువంటున్న జగన్ తమకు సరఫరా చార్జీల భారం సెకీ రద్దు చేసింది గనక వారు ఎక్కడి నుంచి తీసుకొస్తారనేది అనవసరమన్నారు. రివర్స్ టెండరింగ్ అంటూ ముందు టెండర్లను పూర్తిగా తిరగదోడిన జగన్ భవిష్యత్తులో ఇది మక్కీకి మక్కీగా అమలై లక్ష కోట్లు వస్తాయని ఎలా వాదించగలుగుతున్నారు? మిగిలిన అయిదు రాష్ట్రాలు కూడా ఆరోపణలకు గురవుతున్న సంగతి చెప్పడం లేదు. అప్పుడూ ఇప్పుడూ బిజెపికి లోబడి వున్నారు గనక కేంద్రం బాధ్యత వహించాలనీ చెప్పడానికి సాహసించలేరు. అమెరికాలో దర్యాప్తు సంస్థలకు తమ పార్టీ మీద లేదా తన మీద ఎందుకు కోపముంటుంది? టిడిపి కుట్రల గురించి ఎంతైనా చెప్పొచ్చు గానీ వారు అమెరికానూ మేనేజ్ చేసి ఆరోపణలు తెప్పించగలరా? అదానీలపై ఆరోపణలే అబద్ధమని ఆయన అంటున్నారా? చాలా రివర్స్ టెండర్లలో పాత కంపెనీలను మార్చిన ఆయన ఇక్కడ మాత్రం ఎందుకు కొనసాగించారు? కృష్ణపట్నం, గంగవరం వంటివి కూడా కట్టబెట్టడానికి కారణమేమిటి? అమెరికా ఆరోపణలలో ఎక్కడా తన పేరు రాలేదని చెబుతున్న మాజీ సిఎం ఎపిలో నెంబర్1 అఫిషియల్ అంటే తానుగాక మరెవరో చెప్పాలి కదా? తనపై వ్యక్తిగత ఆరోపణలు చేసిన పత్రికల మీద కేసు వేయడానికి ఆయనకు హక్కు వుంది గానీ ఈ ఆరోపణల తీగ లాగిన అమెరికా సంస్థలను ఏం చేస్తారు?

చంద్రబాబు, పవన్ సన్నాయి నొక్కులు

ఈ వ్యవహారంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆయన ప్రభుత్వం సన్నాయి నొక్కులు అన్నిటికన్నా ఆశ్చర్యం అనిపించవచ్చు గానీ ఎన్‌డిఎ కూటమిలో మోడీ నాయకత్వంలో వారి పరిస్థితి అది. పైగా జగన్ ఓడిపోయాక కూడా అదానితో టిడిపి ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందాలు, కేటాయింపులు తక్కువ కాదు. మోడీతో అవగాహన సరేసరి. తలకు గాయం తగలకుండా నెత్తి మీద కాయ కొట్టినట్టు మోడీని నొప్పించకుండా, తాము చేసిన వాటికి ఇబ్బంది లేకుండా జగన్‌ను మాత్రమే టార్గెట్‌గా చేసుకొని చర్య తీసుకోవడం సంక్లిష్ట వ్యవహారం. సాధారణ అవినీతి ఆరోపణల కింద సెక్షన్ 17(ఎ) గవర్నర్ దగ్గర అనుమతి తీసుకుని కేసు పెట్టాలని చూస్తున్నట్టుంది. అదానితో మొత్తం ఒప్పందాలను కనీసం సౌర విద్యుత్ కొనుగోలును రద్దు చేయాలని వామపక్షాలు, సిపిఎం ఎంతగా పోరాడుతున్నా... అందుకు సాహసించడం లేదు. ఆ ఆలోచనే లేదని కూడా మీడియాకు కథనాలు లీక్ చేశారు. ఒప్పందం రద్దు చేయాలని కోర్టులో కేసు వేసిన పయ్యావుల కేశవ్ ప్రస్తుతం ఆర్థికమంత్రిగా వున్నా నోరు మెదిపింది లేదు. సనాతన ధర్మం రక్షణ కోసం సమర శంఖాలు పూరించే పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రిగా వున్నా చర్చించి నిర్ణయం తీసుకుంటామంటున్నారు. ఈ వివాదం తర్వాత శాసనసభ రెండు రోజులు జరిగినా మమ అనిపించారే గాని నిప్పులు కక్కడం, చొక్కాలు చించుకోవడం ఏమీ జరగలేదు. అదానితో ఒప్పందాలు రద్దు చేసుకోవడం పెట్టుబడులు పెట్టే వారికి తప్పుడు సంకేతం అవుతుందని ప్రభుత్వ వర్గాలు మీడియాకు చెప్పాయి. సరఫరా చార్జీలు లేనే లేవని జగన్ అంటుంటే, వాటిని రద్దు చేయించుకుని ఒప్పందాన్ని కొనసాగించుకుందామని సర్కారు భావిస్తున్నట్టు టైమ్స్ ఆఫ్ ఇండియా వివరమైన ప్రత్యేక కథనం ఇచ్చింది. మోడీ, బాబు, జగన్, పవన్, రోహత్గీ, ట్రంప్ ఇలా ప్రపంచ కార్పొరేట్ కుబేర సామ్రాజ్య బంధాలు ఎలాంటివో, ప్రపంచీకరణలో ద్రవ్య పెట్టుబడుల పట్టు ఎంత బలంగా పాతుకుపోయిందో వీటిని బట్టి స్పష్టమవుతుంది.


అదాని ఎనర్జీ పాట

ఇక అదాని గ్రీన్ ఎనర్జీస్ లిమిటెడ్ (ఎజిఇఎల్) కూడా స్వయంగా ముందుకొచ్చి తమపై అవినీతి నిరోధక చట్టం ఆరోపణలేమీ రాలేదని ప్రకటించుకుంది. చైర్మన్ గౌతం అదాని, సోదరుడి కుమారుడైన సాగర్ అదాని, సీనియర్ డైరెక్టర్ వినీత్ జైన్‌లపై వచ్చినవి కుట్ర, మోసం, ఆరోపణలు మాత్రమేనని, వాటికి కొద్దిపాటి జరిమానాలు మాత్రమే వుంటాయని వివరణ ఇచ్చింది. ఏదో భరోసా లభించింది గనకే వారు ఇలా చెప్పి వుంటారనేది తథ్యం. అలాంటి ప్రకటన ఏదో త్వరగా వస్తే మొత్తం చాప చుట్టేయొచ్చునని చూస్తున్నట్టు కనిపిస్తుంది.

రేవంత్ వివాదం, కేరళ అనుభవం

ఇతర రాష్ట్రాలలోనూ అదానీ వివాదం సెగలు రేపింది. ముఖ్యంగా కాంగ్రెస్ పాలించే తెలంగాణలో రేవంత్ ప్రభుత్వం అదానితో ఒప్పందాలు చేసుకోవడంపై రాహుల్ గాంధీకి ప్రశ్నలు ఎదురయ్యాయి. సాధారణ తరహాలో కుదిరే పెట్టుబడి ఒప్పందాలకు తాము వ్యతిరేకం కాదని రాహుల్ జవాబు చెప్పారట. అయితే హైదరాబాద్‌లో స్కిల్ యూనివర్సిటీకి విరాళంగా అదాని గ్రూపు పంపిన వంద కోట్లు మాత్రం తిప్పి పంపేస్తున్నట్టు రేవంత్ ప్రకటించారు. అంటే మిగిలిన ఒప్పందాలను కనీసంగా పున:పరిశీలిస్తామని కూడా చెప్పలేదు.

ఇందుకు భిన్నంగా కేరళలో పినరయి విజయన్ ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం విజినం రేవుపై కుదుర్చుకున్న ఒప్పందాన్ని సమీక్షించి అనుబంధ ఒప్పందంలో అనేక రాయితీలను సాధించడం చూస్తాం. 2045లోగా పూర్తి చేయాలని వున్నదాన్ని 2028కే పూర్తి చేయాలని మార్చారు. మొదటి దశలో 10 లక్షల టన్నుల సామర్థ్యం అన్న కంటైనర్లను 30 లక్షల టన్నులకు పెంచారు. ఇక రేవుపై ఆదాయం పంచుకునే విషయంలోనూ 2039 గడువును 2034 నాటికి తీసుకొచ్చారు. ప్రభుత్వ వాటా చెల్లింపు రూ.774 కోట్లు వుండగా, దాన్ని రూ.365 కోట్లకు తగ్గించారు. ఇలా రాష్ట్రాలు తమ ప్రయోజనాలు సాధించుకునేలా ఒప్పందాలను మళ్లీ మార్చుకునే హక్కు వుంటుంది. అలాంటి సమీక్ష చేస్తామని చంద్రబాబు ప్రభుత్వం సూటిగా చెప్పడం లేదంటే మోడీ సర్కారు అదాని లాభం తగ్గించడానికి ఒప్పుకోవడం లేదని భావించాలి.



ఏకోదర నీతి !

పేదోళ్ల ప్లేటులో మాయమౌతున్న
అన్నం మెతుకులు
పెద్దోళ్ల జేబుల్లో పోగుబడుతున్న
అమెరికా డాలర్లు
కర్మాగారాలు కార్మికుల
శ్రమశక్తికి దేవాలయాలు
విమానాశ్రయాలు ఓడరేవులు
ప్రభుత్వరంగంలోని ప్రజల సొమ్ములు
ప్రతిదీ వీడి జేబుల్లోకే ఇప్పుడు
ప్రజలెన్నుకున్న నాయకులూ
వీడి చేతుల్లోనే ఎప్పుడూ...

అదృశ్య హస్తాలతో ప్రజల సొమ్మును
ఆవాహన చేసుకునే రాక్షసాధముడు వీడు
అవకాశాల అవసరాలకు
లంచాల మరుగుమందులిచ్చి
అధ:పాతాళ గంగను కూడా
చుక్క లేకుండా చేదే
మహా మాయగాడు వీడు
ప్రకృతి వనరులన్నీ వీడి గుప్పెట్లోనే
ప్రజల మానప్రాణాలూ వీడి చెరలోనే

గనుల దొంగ వీడు...
బూర్జువా ఆర్థికాసురుడు వీడు
అవినీతికి అసలుసిసలు
వారసుడు వీడు
బొగ్గు నుంచి పోర్టుల దాకా...
సముద్రం నుంచి ఆకాశం దాకా
వీడి అవినీతి పుట్టలోంచి
పుట్టుకొచ్చిన స్కాములే...
కాదేదీ వీడి దోపిడీకి అనర్హం
లేదెక్కడా వీడ్ని అడ్డుకునే యంత్రాంగం
వీడి ప్రజాస్వామ్య ముసుగు మోదానీ
వీరి చరిత్ర అంతా మోసాలమయమే...

వారే...
స్కాముల సూత్రధారి అదాని
స్కాముల్లో పాత్రధారి బిజెపీ
అవినీతి దోపిడీ రెండు తలల కాలసర్పం
అదానీ బిజెపీ ఏకోదర సంతానం
ఆర్థికవ్యవస్థను తొలిచే వేరుపురుగులు
మట్టికాళ్ల మహారాక్షసి క్రోనీ క్యాపిటలిజం
మట్టిలో బోలు మొదలయ్యేంతవరకే
దాని ప్రతాపం

– రాజాబాబు కంచర్ల

సిఎంతో మాట్లాడతాం



అదానీతో జగన్ చేసుకున్న సౌరవిద్యుత్ ఒప్పందానికి సంబంధించిన అవినీతి ఆరోపణలపై నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఈ అంశంపై రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో సిఎం చంద్రబాబునాయుడుతో మాట్లాడతాం. అదానీ అంశంపై లోతైన దర్యాప్తు జరగాలని వ్యక్తిగతంగా నా అభిప్రాయం. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైఖరికి సంబంధించినది కాదు. ఏదైనా తప్పులు జరిగితే న్యాయం జరిగేలా సమగ్ర విధానాన్ని రూపొందించాలని కోరుతున్నాను.

కె.పవన్ కల్యాణ్, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి



ఇంత వేగంగానా...!?



అదాని గ్రూపు విస్తరణ జరిగిన తీరుపై అమెరికా దర్యాప్తు అధికారులు విస్మయం వ్యక్తం చేశారు. కోర్టుకు సమర్పించిన ఛార్జిషీట్‌లో ఈ విషయాన్ని ప్రస్తావించారు. 2016వ సంవత్సరం ప్రారంభంలో ఈ గ్రూపునకు చెందిన అదాని గ్రీన్‌కు ఒక పవర్ ప్రాజెక్టు మాత్రమే ఉందని, దాని సామర్థ్యం కేవలం 20 మెగావాట్లు మాత్రమేనని తెలిపారు. రెండు సంవత్సరాల కాలంలో 2018 నాటికి .ఆ సంస్థ 1,998 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యాన్ని సంతరించుకుందని పేర్కొన్నారు. 2022వ సంవత్సరాంతానికి ప్రారంభ ఉత్పత్తికి ఐదు రెట్లు అదనపు ఉత్పత్తి సామర్థ్యాన్ని సాధించాలని లక్ష్యంగా పెట్టుకుని, దానిని సాధించడంతోపాటు, భారతదేశంలోనే అతి పెద్ద ఉత్పత్తి సంస్థగా ఆవిర్భవించిందని తెలిపారు.

గంప కింద గజదొంగ

అక్కడ ...
ఇక్కడి గంప కింద గజదొంగ
అగ్ర దేశానికి దొరికాడు
అంతర్జాతీయ వేదికపై
వికసిత్ భారత్ పరువు పతాకను
ఎంచక్కా ఎగరేశాడు!
మన ముక్కును తాకని ఆ అవినీతి కంపు
అంతటా విస్తరించి
విశ్వగాలిని కలుషితం చేస్తోంది!
చీ.. చీచీ.. అంటూ ఆ దేశాలు
ఆ అధ్వానాన్ని కడుక్కుంటున్నాయి
దొంగను బోనులో నిలబెట్టి
అసలు రంగు బయటపెట్టాలని
గుర్రుగా చూస్తున్నాయి!
ఇక్కడ...
ఆ దొంగ పరివారం
హైరానా పడిపోతోంది
"మోషా"లం మేముండగ
దొంగకేమిటి బెంగ
మసి అంటనిస్తామా?
మచ్చ కనబడనిస్తామా?
వాణ్ని బోను ఎక్కనివ్వం
ఎవ్వరికీ చిక్కనివ్వం
ఆ దొంగ ధనమే
మాకు ఇంధన స్వరం
వాని దర్జానే మా దర్పం

అతడే మేము..
మేమే అతడు..
ఇంకెలా పట్టుకుంటారు
మా బంగారు దొంగని
మా 'ఆమ్‌ఆదాని'ని!' అంటూ
దేశభక్తి చాటుతోంది!

– ఎల్.శాంతి


సెకి గులాంగిరీ మాటేమిటి?

ఆ ఏజెన్సీ కేంద్రంగానే అదాని అడ్డగోలు దోపిడీ

మోడీ ప్రభుత్వ అండ లేకుండా అసాధ్యం • సిపిఎస్‌యు పాత్రను కప్పిపుచ్చుతున్న బిజెపి సర్కారు

కెఎస్‌వి ప్రసాద్

విద్యుత్ అమ్మకాల కాంట్రాక్టులను దక్కించుకొని ప్రభుత్వ, ప్రజాధనాన్ని లూటీ చేసేందుకు అదాని, ఆయన సంస్థలు పలు రాష్ట్ర ప్రభుత్వాధీశులకు భారీగా లంచాలు ముట్టజెప్పారన్న అభియోగాల కేసుపై అమెరికా ఫెడరల్ కోర్టులో విచారణ జరుగుతోంది. అదానీతో నేరుగా ఒప్పందాలు లేవు, మేం కుదుర్చుకున్నది కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ అయిన సౌర శక్తి కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సెకి)తోనని లంచాల ఆరోపణలెదుర్కొంటున్న పెద్దలు చేస్తున్న వాదన. కేంద్ర ప్రభుత్వమేమో, నాడు ఆయా రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న విపక్ష పార్టీ ప్రభుత్వాలే అదాని నుంచి ముడుపులు తీసుకున్నాయని, ఆ రాష్ట్ర ప్రభుత్వాలపై చర్యలు తీసుకోవాలని, తమకు సంబంధం లేదని 'గజం మిథ్య పలాయనం మిథ్య' వలే జారుకుంటోంది. కానీ తప్పుడు పద్ధతుల్లో సౌర విద్యుత్ రంగంలో అదాని అడ్డగోలు దోపిడీకి కేంద్ర బిందువు సౌర శక్తి కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సెకి). పిపిఎల వ్యవహారం అంతటికీ కర్త కర్మ క్రియ అన్నీ ఆ సంస్థేనన్న వాస్తవానికి మసిపూసి మరుగున పడేయాలని మోడీ సర్కారు నానా తంటాలూ పడుతోంది. దేశంలో పవన, సౌర, ఇతర సంప్రదాయేతర పునరుత్పాదక ఇంధన సామర్థ్యం అభివృద్ధి, విస్తరణ ఉద్దేశంగా 2011లో నెలకొల్పబడ్డ 'నవరత్న' హోదా కలిగిన కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ సెకి. కొత్త, పునరుత్పాదక ఇంధన మంత్రిత్వశాఖ పరిధిలోనిది. తొలుత ఈ సంస్థను లాభాపేక్ష లేని కార్పొరేషన్‌గా 1956 కంపెనీల చట్టంలోని సెక్షన్ 25 కింద నెలకొల్పారు. మోడీ ప్రభుత్వం వచ్చాక 2015లో కంపెనీల చట్టం- 2013లోని సెక్షన్ 3 కింద పక్కా కమర్షియల్ సంస్థగా మార్పు చేశారు. సెకి, దేశంలో సౌర, పవన, ఇతర పునరుత్పాదక ఇంధన అభివృద్ధికి జాతీయంగా సహకారం అందించే ఏజెన్సీ. విద్యుత్ సేకరణ, వర్తకం, మార్కెట్ పెట్టుబడులతో పునరుత్పాదక ఇంధన వనరుల విస్తరణను వేగవంతం చేయడం ఈ సంస్థ విధుల్లో ముఖ్యమైనవి. అందుకోసం దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ప్రాజెక్టులు స్థాపించడానికి, డెవలపర్లను ఎంపిక చేస్తుంది. బిడ్డర్లను ఎంపిక చేశాక, వారితో పాతికేళ్లకు పిపిఎలు కుదుర్చుకుంటుంది. టారిఫ్ (యూనిట్ ధర) ప్రాతిపదికన డెవలపర్లను ఎంపిక చేస్తుంది. ఎంపికైన డెవలపర్స్‌తో విద్యుత్ అవసరమయ్యే ప్రభుత్వ సంస్థలను అనుసంధానం చేసి విద్యుత్ సరఫరా ఒప్పందాల (పిఎస్ఎ)లు కుదుర్చుతుంది. సెకీది మధ్యవర్తి పాత్రగా పైకి కనిపించినా ఒప్పందాలు ఆ సంస్థ వేదికగానే జరుగుతాయి.



దాసోహం

అదానీతో సౌర విద్యుత్ ప్రాజెక్టులను పెట్టించి, అవి ఉత్పత్తి చేసే విద్యుత్‌ను అధిక ధరలపై రాష్ట్ర ప్రభుత్వాల డిస్కంలు కొనుగోలు చేసేలా దోహదం చేసేది సెకీనే. సెకి వద్ద అదాని కోట్ చేసిన టారిఫ్ రేట్లు మార్కెట్ ప్రమాణాల కంటే చాలా అధికంగా ఉండటంతో డిస్కంలు విద్యుత్ కొనుగోలు చేసేందుకు ముందుకు రాలేదు. దాంతో అదాని ఉత్పత్తి చేసే విద్యుత్ అమ్ముడుపోని పరిస్థితి తలెత్తింది. అందుకే ఇద్దరు అదానీలు, అదాని పవర్ సిఇఒ వినిత్ జైన్ సహా మరికొందరు కలిసి రాష్ట్ర ప్రభుత్వాల్లోని అత్యున్నత వ్యక్తులను కలిసి భారీ లంచాలు ఆఫర్ చేసి, తాము ఉత్పత్తి చేసే సౌర విద్యుత్‌ను పెద్ద మొత్తంలో, మార్కెట్‌లో కంటే అధిక టారిఫ్‌పై పాతికేళ్ల సుదీర్ఘకాలంపాటు కొనుగోలు చేసేందుకు చక్రం తిప్పారని వరుస పరిణామాలు తెలుపుతున్నాయి. మొట్టమొదట 2021లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో ఇటువంటి అడ్డదారి ఒప్పందాలు కుదిరాయని, ఆ తర్వాత మరికొన్ని రాష్ట్రాలతో ఒప్పందాలు కుదిరాయని యుఎస్ కోర్టుకు తెలిపిన నేరారోపణ పత్రంలో పేర్కొన్నారు. కాగా లంచాల ఆరోపణలెదుర్కొంటున్న మాజీ సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సైతం సెకినే అంతా చేసిందంటున్నారు. సెకి అంటే కేంద్రంలోని మోడీ ప్రభుత్వమే. అదానీ వ్యాపారాభివృద్ధి కోసం సెకి పలు సందర్భాల్లో స్వామిభక్తి ప్రదర్శించింది. 2020లో 'అదాని గ్రీన్ ఎనర్జీ'కి సోలార్ పవర్ ప్రాజెక్టును అందించింది. సెకి అందించిన తొలి సౌర విద్యుత్ ప్రాజెక్టు ఇదే. అదాని కంపెనీకి 'ప్రపంచ నెంబర్‌వన్ గ్రీన్ ఎనర్జీ' ఖ్యాతిని సెకి కట్టబెట్టింది. ఆ అవార్డును అదానీ తన దోపిడీకి బాగా ఉపయోగపెట్టుకున్నారు. అంతేకాదు, వాతావరణ మార్పులపై 2015లో పారిస్‌లో జరిగిన 'కాప్ 21' సమ్మిట్‌లో భారత్‌ను పునరుత్పాక ఇంధన రంగంలో మేటిగా నిలబెడతామని ప్రధాని మోడీ హామీ ఇచ్చారని, ఆ హామీని సాకారం చేస్తామని అదాని ప్రకటించారు. అదానీకి అధిక ప్రాధాన్యతనిచ్చి, ప్రమోషన్ కల్పించి, అదాని సంస్థలు ఉత్పత్తి చేసే విద్యుత్‌ను కొనుగోలుదార్లు ప్రముఖంగా అధిక ధరలకు కొనేలా ఒప్పందాల్లో షరతులు విధించింది కూడా సెకీయే.

అంతర్గత పత్రాలు లీక్

సెకి అంతర్గత పత్రాలు అదానీకి చేరాయని అమెరికాలో నమోదైన లంచాల కేసు నేరారోపణ పత్రాల్లో ఉంది. సెకి అంతర్గత పత్రాలను చదవడంతోపాటు అవసరమైన సందర్భాల్లో సవరణలు చేశారని పేర్కొంది. సెకి అంతర్గత పత్రాలు బయటకు వెళ్లాయంటే ఆ సంస్థపై అదాని ప్రభావం ఏ మేరకు ఉందో అర్థం చేసుకోవచ్చు. కేంద్ర ప్రభుత్వ పెద్దల అండ లేకుండా ప్రభుత్వరంగ సంస్థ అదానీకి అంతగా దాసోహం కాగలదా? సెకి చైర్మన్ ఆర్‌పి గుప్తా, అదాని కేసులో సెకి పాత్ర ఉన్నట్లు యుఎస్ కోర్టు పత్రాల్లో ఎక్కడా పేర్కొనలేదని తప్పించుకుంటున్నారు.